అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం 16-06-2024
సంపుటి : 10 సంచిక : 167
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
16 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00




దుండిగల్ : కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో విన్యాసాలు



భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

20 మంది కలెక్టర్లకు స్థానచలనం

నలుగురు అదనపు కలెక్టర్లకు ప్రమోషన్

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ శాంతి కుమారి


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. 20 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసి, వారి స్థానంలో కొత్త కలెక్టర్లను నియమించింది. నలుగురు అదనపు కలెక్టర్లకు కలెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సర్కార్ మళ్లీ పెద్ద ఎత్తున ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ ఝూను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ ...15లో

మీ కమిషనే తప్పు...విచారణ నుంచి తప్పుకోండి

జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్‌కు మాజీ సీఎం కేసీఆర్ లేఖ

- యాదాద్రి, భద్రాద్రి థర్మల్ స్టేషన్ల నిర్మాణంపై వివరణ
- ఛత్తీస్‌గఢ్‌పై కూడా...
- మీకేం చెప్పినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య
- విచారణ పూర్తికాకముందే, తీర్పు ఎలా చెప్తారని ప్రశ్న
- కచ్చితంగా ఇది రాజకీయ కక్షసాధింపే...



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఛత్తీస్‌గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్ పూర్తిగా చట్ట వ్యతిరేకమనీ, ఆయన స్వచ్ఛందంగా ఆ బాధ్యతల నుంచి తప్పుకోవాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ...15లో

రుణమాఫీ ఎట్లా ?

కష్టమే గానీ.. అసాధ్యమైతే కాదు.. ప్రభుత్వ వర్గాల కసరత్తు

- రూ.35 వేల కోట్లలో ఏడాదికి రూ.7 వేల కోట్ల చెల్లింపులు
- ఈ మేరకు బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు
- భూములను తనఖాపెట్టి నిధులను సమకూర్చుకునే యోచన
- బాండ్ల రూపంలో ఆర్బీఐ వద్ద రుణాలకు ప్రయత్నం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'కష్టమేగానీ.. అసాధ్యమైతే కాదు...' ముఖ్యమంత్రి రేవంత్ ప్రతిష్టాత్మకంగా చెబుతున్న రైతు రుణమాఫీపై అధికార వర్గాల అభిప్రాయమిది. ఆరు నూరైనా ఆగస్టు 15లోగా రూ.2 లక్షల మేర రుణమాఫీ చేసి తీరతామంటూ సీఎం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం సుమారు రూ.35 వేల కోట్లు కావాలంటూ ఆర్థిక శాఖ లెక్కలేసింది. ఆ మేరకు నిధుల సమీకరణ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందుకోసం ఉన్న అన్ని మార్గాలనూ అన్వేషించాలంటూ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సైతం దీనిపై సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తున్నారు. 'రైతు పాసుబుక్కులో రుణం సున్నా అని చూపించాలి.. వారికి బ్యాంకుల నుంచి వేధింపులు ఉండొద్దు...' అనే పద్ధతుల్లో బ్యాంకర్లతో రేవంత్ సర్కార్ సంప్రదింపులు జరుపుతోంది. తద్వారా రాజకీయంగా రైతుల్లో తమకు మంచి మైలేజ్ వస్తుదని సీఎం అంచనా వేస్తున్నారు. అలా చేస్తే తమ వెసులుబాటునుబట్టి ఏడాదికి కొంత మేర దశల వారీగా రూ.35 వేల కోట్లను చెల్లిస్తామంటూ బ్యాంకులకు హామీ ఇచ్చే విధంగా ఉన్నతాధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా ఏడాదికి రూ.7 వేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.35 వేల కోట్లను చెల్లించేలా బ్యాంకర్లతో సంప్రదింపులు జరపాలనే ఆలోచనలో సర్కారు ఉన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ సర్కారు 2018 ముందస్తు ఎన్నికలకు ముందు రూ.లక్ష వరకూ ఉన్న రుణాలను మాఫీ చేసింది. అయితే ఏకకాలంలో కాకుండా నాలుగు దశల్లో (విడతకు రూ.25 వేల చొప్పున) మాఫీ చేయటం వల్ల రైతులకు పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. మొదటి విడత తర్వాత రెండో విడత చెల్లించేలోపు మిగిలున్న రూ.75 వేల అప్పుపై రైతుకు వడ్డీ మీద వడ్డీ పడింది. ఈ రకంగా నాలుగు విడతల నాటికి 'రుణాలు మాఫీ' అయ్యాయని అనిపించినప్పటికీ వడ్డీ మాత్రం అలాగే మిగిలిపోయింది. ఈ భారానికి తోడు మొత్తం అప్పు ...6లో



అధికారులకు సూచనలిస్తున్న సీఎం

వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోండి

మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వర్షాకాల జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. శనివారంనాడాయన మంత్రులు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి ...5లో

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

8 మంది మావోయిస్టులు మృతి



ప్రాణాలు కోల్పోయిన జవాన్..

మరో ముగ్గురికి గాయాలు

నారాయణ్‌పూర్ జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఘటన

ఈ ఏడాది ఇప్పటి వరకు 131 మంది మృతి

రాయ్‌పూర్ : ఛత్తీస్‌గడ్‌లో పోలీసులు-మావోయిస్టుల మధ్య వరుస ఎన్‌కౌంటర్లు ఆందోళనను కలిగిస్తున్నాయి. తాజాగా నారాయణ్‌పూర్ జిల్లాలోని కుతుల్, ఫరస్ భేడ, దంతెవాడ, కొడతమెట్ట అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. ఒక జవాను కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురికి గాయాలు అయినట్టు సమాచారం. కాల్పుల తీవ్రతను బట్టి చూస్తే భారీగానే మావోయిస్టులు చనిపోయి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 12 నుంచి అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆపరేషన్‌ను చేపట్టటానికి భద్రతా బలగాలు రంగంలోకి దిగాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని చెప్పారు. నితేశ్ అనే జవాన్ చనిపోగా, అయెక్క(27), కైలాశ్ నేతమ్ (33), లెఖ్రామ్ ...6లో

పోటీ పరీక్షల్లో విశ్వసనీయత ఏది ?

నీట్ అవకతవకలపై విచారణ జరపాలి



మాట్లాడుతున్న ఎస్. వీరయ్య

కేంద్రం మౌనం వీడాలి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల విద్య, ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించే ప్రవేశ, పోటీ పరీక్షలంటేనే విశ్వసనీయత లేకుండా పోయిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం ఆయన సీపీఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ప్రారంభించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పాలకులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షపై న్యాయవిచారణ నిర్వహించాలని చాలా మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు. ఆగస్టు నెలలో ...15లో

మేడిగడ్డ కేసీఆర్ ప్రణాళికే

మా రిపోర్టును పట్టించుకోలేదు

- తుమ్మడిహెట్టి వద్దప్రతిపాదిస్తే పక్కన పడేశారు
- ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక
- కాళేశ్వరంపై విచారణ వేగవంతం
- పిలిస్తే ఎవరైనా రావాల్సిందే :కాళేశ్వరం జ్యూడీషియల్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్
- లేకపోతే ఏం చేయాలో తనకు తెలుసని వ్యాఖ్య



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్నది కేసీఆర్ ప్రణాళికేనని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్‌కు నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో కీలక అంశాలను ప్రస్తావించింది. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రతిపాదించినా వద్దని పక్కన ...6లో

పేదలపై పోలీసుల జులుం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను తొలగించేందుకు యత్నం



భయబ్రాంతులకు గురిచేసిన పోలీసు బలగాలు

ప్రతిఘటించిన పేదలు

వెనక్కితగ్గబోమన్న గుడిసెవాసులు

అణచివేతలతో భూపోరాటాలను అడ్డుకోలేరన్న నేతలు

బచ్చన్నపేటలో మళ్లీ ఉద్రిక్తత

నవతెలంగాణ-జనగామ

పేదలపై పోలీసుల దాడులు ఆగడం లేదు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారిని భయపెట్టి ఖాళీ చేయించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరెన్ని దాడులు చేసినా ఉన్నచోట నుంచి ...15లో

భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ ప్రమోట్ చేస్తాం

ప్రకటించిన జీ 7 దేశాలు



బరి (ఇటలీ) : భారత్-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ (ఐఎంఈసీ) వంటి నిర్దిష్టమైన మౌలిక వసతులను ప్రమోట్ చేస్తామని జీ 7 దేశాలు నిబద్ధతను ప్రకటించాయి. మూడు రోజుల పాటు చర్చలు జరిపిన అనంతరం శుక్రవారం తుది డిక్లరేషన్ విడుదల చేశారు. చట్టబద్ధ పాలన ప్రాతిపదికగా స్వేచ్ఛా, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంతం వుండాలని కూడా నేతలు పునరుద్ఘాటించారు. సాంప్రదాయంగా తీసుకునే జీ 7 నేతల ఫ్యామిలీ ఫోటో తీసుకున్న అనంతరం డిక్లరేషన్ విడుదలైంది. మార్గనిర్దేశన చొరవగా పేర్కొంటున్న ఐంఎఈసీలో సౌదీ అరేబియా, భారత్, అమెరికా, యూరప్‌ల మధ్య విస్తారమైన రోడ్డు, రైల్‌రోడ్, షిప్పింగ్ నెట్‌వర్క్ వుంటుంది. ఆసియా, మధ్యప్రాచ్యం, పశ్చిమ దేశాల మధ్య సమగ్ర విలీనానికి హామీ కల్పించేలా ఈ నెట్‌వర్క్ ...15లో

531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు...

- 193 ల్యాబ్ టెక్నీషియన్
- 31 స్టాఫ్ నర్సుల భర్తీకి రంగం సిద్ధం
- త్వరలోనే నోటిఫికేషన్ల జారీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆస్పత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టిసారించింది. ప్రస్తుత వర్షాకాలంలో డెంగీ, ఇతర విషజ్వరాలు ప్రబలుతున్న ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీల భర్తీపై సర్కారు ఫోకస్ పెట్టింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. ఈ సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు 531 భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్ఎస్ ఆర్‌బీ) త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సీల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వీటితోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే, వివిధ ఆస్పత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్ఎస్ ఆర్‌బీ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- ఇంటర్నేషనల్ పాఠశాలలకు ధీటుగా సమీకృత రెసిడెన్షియల్ స్కూళ్లు : డిప్యూటీ సీఎం భట్టి
- సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యార్థుల నడుమ విక్రమార్క జన్మదిన వేడుకలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే ఇందిరమ్మ రాజ్యంలోని తమ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డిలోని సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ ప్రతిభ కేంద్రం బాలికల పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఆయన తన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు విద్యార్థులతో కలిసి అక్కడే భోజనాలు చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులకు భట్టి ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థుల నడుమ జన్మదిన వేడుకలు చేసుకోవటాన్ని అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం కోసం వారి మధ్యకు వచ్చానన్నారు. నేటి విద్యార్థుల భవిష్యత్తు రేపటి రాష్ట్ర భవిష్యత్తు అనీ, అందుకోసం రాష్ట్ర సంపదను విద్యకు పెద్ద ఎత్తున ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

ప్రపంచంతో పోటీపడే విధంగా అద్భుతమైన మానవ వనరులుగా విద్యార్థులను తీర్చిదిద్దటమే తమ సర్కార్ లక్ష్యమన్నారు. విద్యార్థుల అభివృద్ధిని రాష్ట్ర అభివృద్ధిగా తమ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల్లో భాగంగా ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామనీ, ఇందుకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించామని గుర్తు చేశారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా ప్రతి మండలంలో 20 నుంచి 25 ఎకరాల్లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలను విజిట్ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

విద్యా వైద్య రంగాలను ప్రక్షాళన చేయటానికి రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మంత్రులు పర్యటన చేయనున్నారని చెప్పారు. సంక్షేమ విద్యకు బడ్జెట్ కేటాయించటం ప్రభుత్వానికి పెద్ద సమస్య కాదన్నారు. విద్యా వ్యాప్తికి ఖర్చు చేయటానికి సిద్ధంగా ఉన్నామని భట్టి తెలిపారు..

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
షార్ట్ టెండరు ప్రకటన

ఆర్‌సి. నెం.1483/2024/ఎ1 తేది: 14.06.2024

పని పేరు: కెబిఆర్, ఎన్‌పి, హైదరాబాద్‌లో వివిధ మ్యాన్‌పవర్ సర్వీసులు (20 నెం.లు) సుమారుగా ఏర్పాటుచేయుట. ఈసివి: రూ.59,45,284/-, బిడ్‌పత్రం డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 18.06.2024. బిడ్ల స్వీకరణకు చివరితేది& సమయం: 25.06.2024న మ.1.00గం.వరకు. టెక్నికల్/ ఫైనాన్షియల్ బిడ్ తెరుచుతేది: 25.06.2024న మ.3.00 గం.లకు. బిడర్లు తెరుచు తేది: 25.06.2024న సా.4.00గం.లకు. సంప్రదించు చిరునామా: జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్, 3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్, పిన్-500001.

సం/- జిల్లా అటవీ అధికారి, హైదరాబాద్

DIPR R.O.No.744-PP/CL/ADVT/1/2024-25, Dt. 15-06-2024

మాజీ సీఎం కేసీఆర్‌పై సమగ్ర విచారణ జరపాలి

- మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



విద్యుత్ కొనుగోళ్ల విషయంలో పెద్ద కుంభకోణం జరిగిందనీ, దానిపై సమగ్ర విచారణ జరిపించాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. అందుకే ఆయనకు భయం పట్టుకున్నదని పేర్కొన్నారు. చేసిన తప్పులు బయటకొస్తాయనీ, వాటికి శిక్ష పడుతుందనే భయం కేసీఆర్‌ను వెంటాడుతున్నదని తెలిపారు. విద్యుత్ కొనుగోళ్లపై 12 పేజీల లేఖ రాసిన కేసీఆర్...అదే విషయాన్ని కమిషన్ ముందు హాజరై వివరించడం ద్వారా తన నిజాయితీని నిరూపించుకోవాలని సూచించారు.

బడులు మూసేసి...బార్లు తెరిచిందు: చనగాని దయాకర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడులను మూసేసి...బార్లు తెరిచిందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి విశేష స్పందన వస్తున్నదని తెలిపారు. రాష్ట్రాన్ని తెచ్చిన సిపాయి అని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వ విద్యను పాతరేసి, విద్యను కార్పొరేట్‌మయం చేశారని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 12 ప్రయివేటు యూనివర్సిటీలకు అనుమతిచ్చారని విమర్శించారు.

21న పీవీ మార్గ్‌లో అంతర్జాతీయ యోగా వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న హైదరాబాద్‌లోని పీవీ మార్గ్‌లో ఉదయం 7 నుంచి 8.30 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలంగాణ యోగాధ్యాన్ పరిషత్ కార్యదర్శి ఎం.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఈ నెల 18న నెక్లెస్ రోడ్, 19న చార్మినార్, 20న దుర్గం చెరువు వద్ద జరిగే వేడుకల్లో నగరంలోని పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

చివరి రోజు పీవీ మార్గ్‌లో నిర్వహించే ఈవెంట్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఇతర సెలబ్రెటీలు మొదలు 1000 మంది వరకు హాజరవుతారని పేర్కొన్నారు.

మణిపూర్ సీఎం నివాసం సమీపంలో భారీ అగ్నిప్రమాదం

ఇంఫాల్ : మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ బంగ్లా సమీపంలో ఎవరూ లేని ఒక భవంతిలో శనివారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో నాలుగు ఫైర్ ఇంజన్లు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశాయి. అయితే ఇంఫాల్‌లోని కుకీ ఆన్ (కుకీల కమ్యూనిటీ హాల్) కార్యాలయానికి పక్కనే ఉన్న ఈ భవనంలో మంటలు చెలరేగినట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

YES BANK

బ్రాంచ్ ఆఫీస్ : నెం.1-8-387, HUDA లేను, అగ్రవన్షి ప్లాజా, 2వ అంతస్తు, off ఎస్.పి.రోడ్డు, సికింద్రాబాద్-500003. తెలంగాణ.

SARFAESI చట్టం నిబంధన 13(2) ప్రకారం నోటీసు ప్రకటన

ఈ క్రింద చెప్పబడిన ఋణగ్రహీత(లు), హామీదారు(లు)/తనఖాదారు(లు) తమ ఋణ ఖాతా అసలు మరియు వడ్డీ చెల్లింపుతో విఫలమైనందున పై బ్యాంకు వారిచే నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఏ)గా గుర్తించబడినవి. కనుక పై చట్టం, నిబంధన 13(2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం, వీరికి మా వద్ద గల చివరిగా తెలిసిన చిరునామాలతో నోటీసు పంపగా మాకు తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన జారీచేయడమైనది.

1. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : మెస్సర్స్ గ్లోబల్ కంప్రెస్సర్స్ ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ రావుల సరేందర్ (ఋణగ్రహీత) మరియు శ్రీ రావుల సరేందర్ (హామీదారు)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. Cust Id 11962446, Working Capital loan account No. 113563300000527
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.35,00,000/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.05.05.2024 నాటికి రూ.15,98,961.25 పై (అక్షరాలా పదిహేను లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 01-ఏప్రియల్-2024 నోటీసు తేది: 14-మే-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా, కరీంనగర్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ (తిమ్మాపూర్), కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మున్సిపాలిటీ, అలుగునూర్ రెవెన్యూ వద్ద గల సర్వే నెం.299/సి, విస్తీర్ణం 150.12 చ॥అ॥, మొత్తం ఏరియా 85.15 చ॥గ॥ లేదా 71.18 చ॥మీ॥ల ఇంటి నెం.4-100/55 (పిటిఐఎన్ నెం.1102100879) యావదాస్తికు హద్దులు: ఉత్తరం: రొద్దా శోభారాణి గారికి చెందిన ఇంటి నెం.4-100/55 భాగం, దక్షిణం: శ్యామలా సిస్టర్ గారికి చెందిన ఖాళీ భూమి, తూర్పు: బి.రామచంద్రం గారికి చెందిన ఖాళీ భూమి, దక్షిణం: 13' వెడల్పు రోడ్డు.

2. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ పచ్చిపాల యాదయ్య (ఋణగ్రహీత) మరియు శ్రీమతి పచ్చిపాల దానమ్మ (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. AFH000600800891, Affordable Home Loan
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.32,75,000/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2024 నాటికి రూ.33,70,382.65 పై (అక్షరాలా ముప్పై మూడు లక్షల డెబ్బై వేల మూడు వందల ఎనభై రెండు రూపాయల అరవై ఐదు పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 14-ఏప్రియల్-2024 నోటీసు తేది: 17-మే-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ నగర పంచాయితీ, బాలాపూర్ రెవెన్యూ మండలం (మునుపు సరూర్ నగర్ రెవెన్యూ మండలం), అల్మాస్‌గుడా గ్రామ కాలనీ, మధురా నగర్ వద్ద గల సర్వే నెం.109, విస్తీర్ణం 121 చ॥గ॥ లేదా 101.16 చ॥మీ॥లతో 387 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్‌తో గల ప్లాట్ నెం.21 భాగం మరియు 22 భాగంలోని ఇంటి నెం.9-21 యావదాస్తికు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.12, దక్షిణం: ప్లాట్ నెం.22 భాగం & 21 భాగం మరియు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.20, పడమర: ప్లాట్ నెం.22 భాగం & 21 భాగం.

3. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ అదిపూడి సాయిరాం ప్రసాద్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి యర్రపాత్రుని నాగ రమ్య (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. HLN000600985201 & Home Loan
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.70,40,000/- (అక్షరాలా డెబ్బై లక్షల నలభై వేల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2024 నాటికి రూ.72,42,898.99 పై (అక్షరాలా డెబ్బై రెండు లక్షల నలభై రెండు వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 14-ఏప్రియల్-2024 నోటీసు తేది: 17-మే-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ, హయత్‌నగర్ సబ్ జిల్లా రిజిస్ట్రేషన్, హయత్‌నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి బ్లాక్ నెం.12, వార్డు నెం.4, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, బాగ్ హయత్‌నగర్ గ్రామం, అరుణోదయ నగర్‌లోని సర్వే నెం.271, 272 మరియు 273, విస్తీర్ణం 125 చ॥గ॥ లేదా దానికి సమానమైన 104.51 చ॥మీ॥లతో 551.25 చ॥అ॥లతో ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి రూఫింగ్, ప్లాట్ నెం.15 (భాగం)లో నిర్మితమైన గ్రౌండ్ ఫ్లోర్‌తో రెసిడెన్షియల్ మున్సిపల్ ఇంటి నెం.4-12-51/2 (పిటిఐఎన్ నెం.1030403821) యావదాస్తికు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.15 భాగం, దక్షిణం: ప్లాట్ నెం.17, తూర్పు: ప్లాట్ నెం.16, పడమర: 25అ॥ వెడల్పు రోడ్డు.

4. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ గన్నవరపు నిహారిక (ఋణగ్రహీత), శ్రీమతి గన్నవరపు దీప (సహ-ఋణగ్రహీత) మరియు శ్రీ గజ్జెల శైలేంద్ర గౌడ్ (హామీదారు)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. AFH000601418586 & Affordable Home Loan
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.50,00,000/- (అక్షరాలా యాభై లక్షల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.16.05.2024 నాటికి రూ.52,07,243.35 పై (అక్షరాలా యాభై రెండు లక్షల ఏడు వేల రెండు వందల నలభై మూడు రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 13-ఏప్రియల్-2024 నోటీసు తేది: 17-మే-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, బాలా నగర్ మండలం, ఐబ్యుగడ్డ గ్రామం, మోతీనగర్, స్నేహపురి కాలనీ వద్ద గల సర్వే నెం.28లో 4582 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 48 చ॥గ॥ లేదా 40.12 చ॥మీ॥లతో 1494 చ॥అ॥ (కామన్ ఏరియాతో కలుపుకుని) కార్ పార్కింగ్‌తో మున్సిపల్ ఇంటి నెం.1-156, 1-157, 1-158, 1-150/1, క్రొత్త ఇంటి నెం.13-1-150/ఎ-304 (మున్సిపల్ ట్యాక్స్ ఇంటి నెం.13-1-150/ఎ/304, పిటిఐఎన్ నెం. 1141305290)గా గల వంశీ ఎన్‌క్లేవ్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.304నకు హద్దులు: ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.ఎ-305 & కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నెం.ఎ-303, పడమర: ఓపెన్ టు స్కై.

5. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ గాచి హిమత్ కుమార్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి రింకూ కుమారి (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. AFH000600705582 & Affordable Home Loan
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.27,54,000/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల యాభై నాలుగు వేల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.05.2024 నాటికి రూ.28,39,619.35 పై (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 02-మే-2024 నోటీసు తేది: 28-మే-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి, ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలో, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ మండలం, గడ్డి అన్నారం గ్రామం, కోదండ రామ్‌నగర్ వద్ద గల సర్వే నెం.198, 201 మరియు 202లో గల ప్లాట్ నెం.15 అంది 309 చ॥గ॥ లేదా 258.35 చ॥మీ॥లలోని అవిభాజ్యపు వాటా 26 చ॥గ॥ లేదా 21.73 చ॥మీ॥లలో 765.00 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో కలుపుకుని) ప్లింత్ ఏరియాతో గల హ్యాపీ హోమ్స్, ఇంటి నెం.13-20-84/303 (పిటిఐఎన్ 1039910152), మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.303 ఆస్తికు హద్దులు: ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.302 మరియు కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.

6. ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు, తనఖాదారుల పేర్లు : శ్రీ హరి దేవ ప్రసాద్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి హ్యారీ సరళ (సహ-ఋణగ్రహీత)
ఒప్పందం నెం.: లోన్ ఖాతా నెం. HLN000601533330 & Home Loan
ఋణ విధానం & లోన్ అమౌంట్: రూ.92,00,000/- (అక్షరాలా తొంభై రెండు లక్షల రూపాయలు మాత్రమే)
13(2) నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.29.05.2024 నాటికి రూ.94,44,772.78 పై (అక్షరాలా తొంభై నాలుగు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)
ఎన్‌పిఏ తేది: 15-మే-2024 నోటీసు తేది: 04-జూన్-2024
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఎల్‌బినగర్ జిహెచ్ఎంసి, ఉప్పల్ మండలం, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ, కొత్తపేట గ్రామం, క్రొత్త మున్సిపల్ కాలనీ, సర్వే నెం.లు.182 మరియు 182/2, ప్లాట్ నెం.73, 130 చ॥గ॥ లేదా 108 చ॥మీ॥ల విస్తీర్ణంలోని 820 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ బిల్టప్ ఏరియా మరియు 820 చ॥అ॥ల ఫస్ట్ ఫ్లోర్ బిల్టప్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్, ఇంటి నెం.8-46/44/బి, (పిటిఐఎన్ నెం.1030101678)నకు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.74, దక్షిణం: ప్లాట్ నెం.72, తూర్పు: రోడ్డు, పడమర: ప్లాట్ నెం.76.

కనుక పైన చెప్పిన ఋణగ్రహీత(లు) మరియు / లేదా, హామీదారు(లు) తనఖాదారు(లు), పై బ్యాంక్ వారికి బకాయి మొత్తం ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులలోపుగా చెల్లించవలెను. ఒక వేళ పై వ్యక్తులు విఫలమైనచో SARFAESI చట్టం యొక్క నిబంధన 13 యొక్క సబ్ సెక్షన్ (4) ప్రకారం, నోటీసు గడువు 60 రోజులు పూర్తి అయిన తరువాత (గడువు ముగిసిన) ఆ తదుపరి చర్యలు తీసికొనబడును.

మరియు, SARFAESI చట్టం యొక్క నిబంధన 13(8) ప్రకారం మా బకాయి వసూలు అగునంత వరకు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు కాస్ట్ కలిపి అమ్మకం తేదీ ప్రకటన ముందువరకు, ఈ సెక్యూర్డ్ ఆస్తులను ఎట్టి అమ్మకం, బదలాయింపు జరుపరాదని మీ దృష్టికి తెలియపరచడమైనది.

తేది: 14-06-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యస్ బ్యాంక్ లిమిటెడ్

Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

కాజీపేట్ బ్రాంచ్, 25-6-389/1, గ్రౌండ్ ఫ్లోర్, విష్ణుపురి, కాజీపేట్, తెలంగాణ-506003. warangalkazipet@kvbmail.com Ph: 0870-2422998/2452998

డిమాండ్ నోటీసు ప్రచురణ

టు,

1) రుణగ్రహీత/తనఖాదారు: శ్రీ. సుగంధరాగం లేదళ్ల, తండ్రి లేదళ్ల పుష్ప రంగం, ఇ.నెం.1-1-2022, సిద్ధార్థనగర్, హన్మకొండ, వరంగల్, ఆర్ట్స్ కాలేజ్, తెలంగాణ-506004. 2) హామీదారు: శ్రీమతి అనిత ముసిపట్ల, భర్త లేదళ్ల సుగంధ రంగం, ఇ.నెం.1-1-1022, సిద్ధార్థనగర్, హన్మకొండ, వరంగల్, ఆర్ట్స్ కళాశాల, తెలంగాణ-506004.

డియర్ సర్/మేడమ్,

Reg: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం) కింద నోటీసు

దిగువ సంతకందారు, "ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్" యొక్క అధీకృత అధికారి అయినందున, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ (13)2 కింద మీకు ఈ నోటీసును జారీచేశారు.

మీ అభ్యర్థన మేరకు, "ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్" దాని యొక్క వరంగల్-కాజీపేట బ్రాంచ్ (ఇకపై 'ది బ్యాంక్' అని పిలుస్తారు) ద్వారా దిగువ పేర్కొన్న క్రెడిట్ సదుపాయం మీకు మంజూరు చేయబడింది, ఇవి తేదీ నాటికి బాకీపడినవి దిగువ చూపబడినవి.

క్ర.సం.	వసతి స్వభావం	రుణం తేదీ	మొత్తం (రూ.లలో)
01	కెవిబి మోర్ట్‌గేజ్ టర్మ్‌లోన్	26.02.2020	21,57,000/-

పైన పేర్కొన్న క్రెడిట్ సదుపాయం మీలో నెం.1కి చెందిన ఆస్తికి సంబంధించి టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖా ద్వారా సురక్షితం చేయబడుతుంది (ఇక్కడ షెడ్యూల్-ఏలో మరింత పూర్తిగా వివరించబడింది).

మీరు మంజూరు చేసిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున మరియు నిర్లక్ష్యం చేసినందున, రుణాలు సక్రమంగా లేనివిగా మారాయి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాతా 03.02.2024 నుండి నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది.

29.03.2024 నాటికి రూ.21,21,939.16 పై (రూపాయలు ఇరవై ఒక్కలక్ష ఇరవై ఒక్క వేల తొమ్మిది వందల ముప్పై తొమ్మిది & పదహారు పైసలు మాత్రమే) పైన పేర్కొన్న క్రెడిట్ సదుపాయం కింద మీరందరూ సంయుక్తంగా మరియు ప్రత్యేకంగా చెల్లించాలి మరియు దాని 06.03.2024 నుండి తదుపరి వడ్డీతో పాటు నెలవారీ వాయిదాలతో పాటు ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి.

క్ర. సం.	ఖాతా నెంబరు	వసతి స్వభావం	29.03.2024 నాటికి బాకీపడిన బకాయిలు (రూ.లలో)
01	4827776000000048	కెవిబి మోర్ట్‌గేజ్ టర్మ్‌లోన్	21,21,939.16

హామీదారుగా,పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యంలో శ్రీ సుగంధరాగం లేదళ్ల రుణ ఖాతాలో పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడానికి మీలో నెం.2 కూడా సమానంగా బాధ్యత వహిస్తారు.

పైన పేర్కొన్న పరిస్థితులలో, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తం రూ.21,21,939.16 పై (రూపాయలు ఇరవైఒక లక్షల ఇరవైఒకవేల తొమ్మిది వందల ముప్పైతొమ్మిది & పదహారు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీతో కలిపి, ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా కోరుతున్నాం, విఫలమైతే, సెక్యూరిటైజేషన్ & ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం సెక్యూరిటీ ఇఎన్‌ఫోర్సింగ్‌చే మేము మీపై తగిన చర్య తీసుకోవలసి ఉంటుంది.

మీరు సెక్యూర్డు డెట్‌ను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ చేశారని మీకు తెలియజేస్తూ, సెక్యూరిటైజేషన్ & ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 2లోని నిబంధనలకు అనుగుణంగా ఈ నోటీసు వ్రాతపూర్వకంగా నోటీసుగా పరిగణించబడుతుంది. సదరు సెక్యూర్డు డెట్‌కుసంబంధించి మీ ఖాతా 'నాన్-పర్ఫార్మింగ్ అసెట్ వర్గీకరించబడింది మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మీ బాధ్యతలను పూర్తిగా బ్యాంక్‌కి చెల్లించవలసి ఉంటుంది. మీరు ఈ నోటీసును పాటించడంలో విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 3లోని సబ్ సెక్షన్ 4(ఎ)(బి)(సి) (డి) కింద అన్ని లేదా ఏదైనా హక్కులను ఇంటర్-ఎలియా హక్కుతో సహా వినియోగించుకోవడానికి బ్యాంక్ అర్హత కలిగి ఉంటుంది. సెక్యూర్డు ఆస్తిని స్వాధీనం చేసుకోవడం మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా అటువంటి ఆస్తిని బదిలీ చేసే హక్కు మరియు సెక్యూర్డు అసెట్‌ను గ్రహించడం.

సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

అంతేకాకుండా, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా బదిలీ ద్వారా ఇక్కడ షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా సెక్యూర్డు అసెట్స్‌తో వ్యవహరించకుండా మీరు దీని ద్వారా నిరోధించబడ్డారు.

ఈ నోటీసు మీరు చెల్లించాల్సిన మరియు చెల్లించవలసిన మొత్తాల తదుపరి డిమాండ్లతో సహా సర్ఫేసిచట్టం మరియు/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం మాకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కులకు పక్షపాతం లేకుండా ఉంటుంది. ఈ నోటీసు డిఆర్టీ/కోర్టు లేదా మరేదైనా ఫోరమ్‌లో కొనసాగుతున్న లేదా భవిష్యత్తులో చట్టపరమైన చర్యలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

షెడ్యూల్-ఏ
(రుణగ్రహీత తనఖా పెట్టిన ఆస్తి వివరాలు)

వీధి నెం.9, సిద్ధార్థ నగర్, వాటర్ ట్యాంక్ ఎదురుగా, కాజీపేట, వరంగల్‌లోని మీటర్‌తో ఎలక్ట్రిక్ కనెక్షన్‌తోపాటుగా 1346.26 చ.అ.లప్లింత్ ఏరియాలోని 350చ.గ.లు లేదా 292.63 చ.మీ.ల విస్తీర్ణంతో మున్సిపల్ నెం.1/47-15-ఏ (పాత) మరియు దీని న్యూ జిడబ్ల్యుఎంసి ఇ.నెం.1-1-1022 (న్యూ) కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ మరియు సరిహద్దులు: తూర్పు: 30 అ.ల వెడల్పు రోడ్డు, పడమర: ఎ. శామ్యూల్ స్వర్గ ఇల్లు, ఇ.నెం.1-1-1023, ఉత్తరం: ఇ.అనిత ఇల్లు, ఇ.నెం.1-1-1021, దక్షిణం: 30 అ.ల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: కాజీపేట్ సం/- అధీకృత అధికారి,
తేది: 30-03-2024 ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

Karur Vysya Bank — ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్-కళ్యాణ్‌నగర్ బ్రాంచ్, డోర్ నెం.8-3-167/20/ఎం/5, శ్రీరాంనగర్, రాజీవ్‌నగర్ × రోడ్స్, కళ్యాణ్‌నగర్-3, హైదరాబాద్, తెలంగాణ 500045. Phone Nos: 040- 23830090,23830089.Cell No: 99599 88565

డిమాండ్ నోటీసు ప్రచురణ

టు,

1. ఎం/ఎస్ ఎల్‌వీఎస్ వైన్స్, దాని యొక్క ప్రొప్రైటర్ శ్రీ.పాండుగౌడ్ వి, ఇంటి నెం.8-3-228/865/ఎ, రహ్మత్‌నగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045., ప్రత్యామ్నాయ చిరునామా : ఇంటి నెం.8-2-402 103, అశోక్ బాదమ్ సిటీ, వ్యూ కాంప్లెక్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 ..... రుణగ్రహీత
2. శ్రీ. చంద్రశేఖర్ గౌడ్ వి, తండ్రి : వడ్డబోయిన లక్ష్మీనర్సయ్య గౌడ్, ఇంటి నెం.8-3-228/865/ఎ, రహ్మత్‌నగర్, యూసఫ్‌గూడ, హైదరాబాద్, తెలంగాణ-500045. ప్రత్యామ్నాయ చిరునామా : ఇంటి నెం.8-2-402 103, అశోక్ బాదమ్ సిటీ, వ్యూ కాంప్లెక్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 ..... హామీదారు
3. శ్రీమతి. యర్మల మీనా, తండ్రి : కీ.శే. వి.లక్ష్మీనర్సయ్య గౌడ్, ఇంటి నెం. 2-69, రాయరావుపేట, నల్గొండ-508126. ..... హామీదారు
4. శ్రీ. శ్రీధర్‌గౌడ్ వి, తండ్రి : వి.లక్ష్మీనర్సయ్య గౌడ్, 8-2-277/40, ఫ్లాట్ నెం-40 301, వాసవి హోమ్స్, రోడ్ నెం.3, యుబిఐ కాలనీ, లిటిల్‌స్టార్ హైస్కూల్ పక్కన, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500073., ప్రత్యామ్నాయ చిరునామా : ఇంటి నెం.8-2-402 103, అశోక్ బాదమ్ సిటీ, వ్యూ కాంప్లెక్స్, రోడ్ నెం.4, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 ..... హామీదారు

డియర్ సర్/మేడమ్,

Reg: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (సర్ఫేసి చట్టం) కింద నోటీసు

దిగువ సంతకందారు, "ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్" యొక్క అధీకృత అధికారి అయినందున, సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ (13)2 కింద మీకు ఈ నోటీసును జారీచేశారు.

మీ అభ్యర్థన మేరకు, "ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్" దాని యొక్క హైదరాబాద్-కళ్యాణ్‌నగర్ బ్రాంచ్ (ఇకపై 'ది బ్యాంక్' అని పిలుస్తారు) ద్వారా దిగువ పేర్కొన్న క్రెడిట్ సదుపాయం మీకు మంజూరు చేయబడింది, ఇవి తేదీ నాటికి బాకీపడినవి దిగువ చూపబడినవి.

క్ర.సం.	వసతి స్వభావం	రుణం తేదీ	మొత్తం (రూ.లలో)
01	ఎస్ఓడి రియల్ ఎస్టేట్	22.09.2012	Rs.30,00,000/-
02	ఎస్ఓడి రియల్ ఎస్టేట్ (రెనివల్)	30.07.2013	Rs.15,00,000/-
		మొత్తం	Rs.45,00,000/-

తదనంతరం, వర్కింగ్ క్యాపిటల్ సౌకర్యం 29.09.2023 వరకు వివిధ తేదీలలో పునరుద్ధరించబడింది.

లేట్ వి.లక్ష్మీనరసయ్య మీలో నెం.1 తీసుకున్న రుణాలకు సెక్యూరిటీగా ఇక్కడ షెడ్యూల్-ఏలో మరింత ప్రత్యేకంగా వివరించిన షెడ్యూల్ ఆస్తిని, టైటిల్ డీడ్‌లు/రిజిస్టర్డ్ తనఖా డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖా ద్వారా బ్యాంక్‌కి అందించారు మరియు రుణం తిరిగి చెల్లించేందుకు కూడా హామీ ఇవ్వబడినది. 15.09.2018న, లేట్ వి.లక్ష్మీ నరసయ్య మీలో నెం.1 నుండి 4 మరణించారు మరియు వారికి షెడ్యూల్ ఆస్తి వారసులకు ఇవ్వబడినది. అయితే, అయితే, మీలో నెం.1 నుండి 4 వరకు తమ తండ్రి అనగా లేట్ వి.లక్ష్మీనరసయ్య సృష్టించిన తనఖాకి బాధ్యత వహించి మరియు కట్టుబడి ఉండటం ద్వారా 28.01.2019న షెడ్యూల్ ప్రాపర్టీకి సంబంధించి బ్యాంకుకు అనుకూలంగా ఇఎం ఛార్జ్ నిర్ధారణ పత్రాన్ని అమలు చేసారు.

క్రెడిట్ సదుపాయాన్ని హామీకి మీలో నం.1 హైపొతికేటెడ్ ఆస్తులు షెడ్యూలు-ఏ క్రింద ప్రత్యేకంగా వివరించబడినవి.

మీరు మంజూరు చేసిన నిబంధనలు మరియు షరతుల ప్రకారం బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున మరియు నిర్లక్ష్యం చేసినందున, రుణాలు సక్రమంగా లేనివిగా మారాయి మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాతా 03.02.2024 నుండి నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది.

26.03.2024 నాటికి రూ.45,46,734/- (రూపాయలు నలభైఐదులక్షల నలభైఆరువేల ఏడువందల ముప్పైనాలుగు మాత్రమే) పైన పేర్కొన్న క్రెడిట్ సదుపాయం కింద మీరందరూ సంయుక్తంగా మరియు ప్రత్యేకంగా చెల్లించుటకు, తదుపరి వడ్డీల పాటు ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటిని చెల్లించుటకు బాధ్యులు.

క్ర.సం.	ఖాతా నెంబరు	వసతి స్వభావం	26.03.2024 నాటికి బాకీపడిన బకాయిలు (రూ.లలో)
01	1448280000000576	ఎస్ఓడి రియల్ ఎస్టేట్	45,46,734/-

హామీదారుగా,పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యంలో మెసర్స్ ఎల్‌విఎస్ వైన్స్ రుణ ఖాతాలో పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడానికి మీలో నెం.1 నుండి 4 వరకు కూడా సమానంగా బాధ్యత వహిస్తారు.

పైన పేర్కొన్న పరిస్థితులలో, సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తం రూ.45,46,734/- (రూపాయలు నలభైఐదులక్షల నలభైఆరువేల ఏడువందల ముప్పైనాలుగు మాత్రమే) తదుపరి వడ్డీతో కలిపి, ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా కోరుతున్నాం, విఫలమైతే, సెక్యూరిటైజేషన్ & ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం సెక్యూరిటీ ఇఎన్‌ఫోర్సింగ్‌చే మేము మీపై తగిన చర్య తీసుకోవలసి ఉంటుంది.

మీరు సెక్యూర్డు డెట్‌ను తిరిగిచెల్లించడంలో డిఫాల్ట్ చేశారని మీకు తెలియజేస్తూ, సెక్యూరిటైజేషన్ & ఫైనాన్షియల్ అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 2లోని నిబంధనలకు అనుగుణంగా ఈ నోటీసు వ్రాతపూర్వకంగా నోటీసుగా పరిగణించబడుతుంది. సదరు సెక్యూర్డు డెట్‌కుసంబంధించి మీ ఖాతా 'నాన్-పర్ఫార్మింగ్ అసెట్ వర్గీకరించబడింది మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మీ బాధ్యతలను పూర్తిగా బ్యాంక్‌కి చెల్లించవలసి ఉంటుంది. మీరు ఈ నోటీసును పాటించడంలో విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 3లోని సబ్ సెక్షన్ 4(ఎ)(బి)(సి) (డి) కింద అన్ని లేదా ఏదైనా హక్కులను ఇంటర్-ఎలియా హక్కుతో సహా వినియోగించుకోవడానికి బ్యాంక్ అర్హత కలిగి ఉంటుంది. సెక్యూర్డు ఆస్తిని స్వాధీనం చేసుకోవడం మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా అటువంటి ఆస్తిని బదిలీ చేసే హక్కు మరియు సెక్యూర్డు అసెట్‌ను గ్రహించడం.

సెక్యూర్డు అసెట్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

అంతేకాకుండా, సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఏ పద్ధతిలోనైనా అమ్మకం, లీజు లేదా బదిలీ ద్వారా ఇక్కడ షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా సెక్యూర్డు అసెట్స్‌తో వ్యవహరించకుండా మీరు దీని ద్వారా నిరోధించబడ్డారు.

ఈ నోటీసు మీరు చెల్లించాల్సిన మరియు చెల్లించవలసిన మొత్తాల తదుపరి డిమాండ్లతో సహా సర్ఫేసిచట్టం మరియు/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం ప్రకారం మాకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కులకు పక్షపాతం లేకుండా ఉంటుంది. ఈ నోటీసు డిఆర్టీ/కోర్టు లేదా మరేదైనా ఫోరమ్‌లో కొనసాగుతున్న లేదా భవిష్యత్తులో చట్టపరమైన చర్యలకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.

షెడ్యూల్-ఏ
(లేట్ శ్రీ వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య గౌడ్‌కు చెందిన చట్టబద్ధమైన వారసులు తనఖా పెట్టిన ఆస్తి వివరాలు)

లేట్ శ్రీ వడ్డెబోయిన లక్ష్మీ నరసయ్య గౌడ్ వారి పేరునగల నెమరగోముల గ్రామం మరియు గ్రామపంచాయతీ, బీబీనగర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లాలోని 3.28 గుంటల లేదా 3.70 ఎకరాల విస్తీర్ణపు సర్వే నెం.224లోని కమర్షియల్ భూమి మరియు బిల్డింగ్ మొత్తం భాగం. సరిహద్దులు: సైట్ ప్రకారం: ఉత్తరం: వ్యవసాయ భూమి, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. టైటిల్ డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం: బి.నర్సింహ భూమి, దక్షిణం: నెమరగోముల నుండి తండా రోడ్డు, తూర్పు: జమీలాపేట్ నుండి జెషాపూర్ రోడ్డు, పడమర: కృష్ణుడి భూమి.

షెడ్యూల్-బి
(హైపోథికేటెడ్ ఆస్తి వివరాలు)

సంస్థ యొక్క మొత్తం ప్రస్తుత ఆస్తులు (ప్రస్తుతం & భవిష్యత్తు రెండుసు).

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి,
తేది: 30-03-2024 ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

NOTICE

PD/IR/A24/844/2024 14.06.2024

Mr. Paalvai Shreenivas Reddy (M206/4138)
H No.2-4-64, Road No.15, Plot No. 44
Snehapuri Colony, Saroornagar Hyderabad - 500035.

DISMISSAL ORDER

This has reference to our Notice No. PD/IR/A24/805 dt.03.04.2024 issued against you for Voluntary abandonment of service, vide through News Paper publication dated 05.04.2024 in Nava Telangana News Paper directing you to submit your written explanation within 7 days of publication of the Notice as to why punishment of dismissing you from the services of the company, should not be inflicted on you.

Till date we have not received any explanation from you and we have come to an inference that you are no longer interested in the services of the Company.

I have also perused the show cause notice of dismissal vide no. PD/IR/A24/768 dt.01.02.24 which clearly reflects that right from January 2021 to till date, your attendance record reflects that you are a chronic absentee and you were very irregular from attending to your duties. Despite several warnings / reprimands / final warnings & Notice period issued to you, there has been no noticeable improvement in your attendance, throughout the specified period. Hence. I have no hesitation in concluding again that an Order of Dismissal will meet the ends of Justice and I hereby wish to inform you that.,

"You have been dismissed from the Services of the Company with effect from the closing of working hours today ie., Friday the 14th of June 2024, which may be treated as your last working day with the Company".

You are hereby advised to collect your dues with regards to the full and final settlement of yours from the HR department on or after the 18th of June, 2024 during the working hours of the Factory.

M/s VST INDUSTRIES LIMITED
S.Sriram
Vice President - Technical
Registered Office, Azamabad, Hyderabad-500020.
Ph: 91-40-27610460

homefirst — We'll take you home

Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 18003008425 Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A (రూల్ 8(6) నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం నెం.(3) ప్రకారం దిగువ నిర్దిష్ట ఆస్తులను కాలంనెం.(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు పెట్టబడినది/ఛార్జ్ చేయబడినది, ఇందు దిగువ వివరించిన దాని బకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు ఆస్తుల అమ్మకం ద్వారా బకాయిలను రాబట్టుటకు ప్రతిపాదిస్తున్నారు మరియు దిగువ వివరించినట్లు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అదిఅక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయి కాలం(1) ప్రకారం రుణగ్రహీత(లు) &సహ-రుణగ్రహీతల నుండి బకాయిల మొత్తాల రికవరీ కొరకు "ఆన్ లైన్" ద్వారా వేలం నిర్వహించబడును.

క్ర. సం.	రుణగ్రహీతలు &సహ-రుణగ్రహీతల పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ధరావత్తు మొత్తం	వేలం యొక్క తేది & సమయం	ధరావత్తు & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	మీసలోల విఘ్నేష్ కుమార్, డి.భవాని	ప్లాట్ నెం.6, సౌత్‌పార్ట్, సర్వే నెం.200 మరియు 202, జల్‌పల్లి గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500005	04-03-2024	9,98,942	08-05-2024	15,50,400	1,55,040	02-07-2024 (11am -2pm)	30-06-2024 (upto 5pm)	9590480471

నియమ& నిబంధనలు

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమనిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారు పేరు
కంపెనీ పేరు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్. (ఆక్షన్ టైగర్) హెల్ప్‌లైన్ నెం.: 079-35022160/ 149/ 182 సంప్రదించు వ్యక్తి: రామ్ శర్మ-8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్-యాక్సిస్ బ్యాంక్‌లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరీ ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం-రూ.10,000/-. వెబ్‌పోర్టల్: (https://homefirst.auctiontiger.net) వద్ద సమకూర్చిన ఇ-వేలంప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు & నిబంధనలు కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తులపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలంకు ఉంచబడు ఆస్తి యొక్క టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/హక్కులు/బకాయిలను సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని భరోసా ఏదేని బాధ్యతను తీసుకోదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/ బకాయిల బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసుచేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

SARFAESI, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన.

రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు తాజా వడ్డీ మరియు ఆన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుట కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.

తేది: 16-06-2024, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

సెయింట్ ఏంజెల్స్ హైస్కూల్‌లో

అత్యుత్తమ ప్రమాణాలతో విద్యాబోధన

• స్కూల్ కరెస్పాండెంట్ శంసుద్దీన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నాచారంలోని సెయింట్ ఏంజెల్స్ హైస్కూల్‌లో అత్యుత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన అందజేస్తున్నట్టు ఆ స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ శంసుద్దీన్ పేర్కొన్నారు. స్కూల్ స్థాపించి 34 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ స్కూల్‌లో ఇప్పటి వరకు చదువుకున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. మారుతున్న కాలానుగుణంగా విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సరికొత్త విధానంలో విద్యనందిస్తూ ముందుకెళ్తున్నట్టు తెలిపారు. చదువుతో పాటు సందర్భోచిత ఉదాహరణల ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివరిస్తూ చక్కని అవగాహన కల్పిస్తూ తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ ఉత్తమ విద్యనందించాలనే లక్ష్యంతో అతి తక్కువ ఫీజులతో తమ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నట్టు పేర్కొన్నారు. తమ స్కూల్‌లో చదివిన చాలామంది విద్యార్థులు మంచి స్థానాల్లో ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. నర్సరీ నుంచి డిజిటల్ క్లాసులు, 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అటాకస్, హ్యాండ్ రైటింగ్ స్కిల్స్, హ్యాండ్ రైటింగ్ స్కిల్స్, రోబోటిక్ కోడింగ్ వంటి అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన, క్రమశిక్షణతో విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆధునిక వసతులతో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ప్రయోగశాలలు, జనరల్ నాలెడ్జ్ గేమ్స్, డ్రాయింగ్ వంటి వివిధ శిక్షణలు విద్యార్థులకు ఇస్తున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయుల ఉత్తమ బోధన, తల్లిదండ్రుల సహకారం వల్ల విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ఎంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు.



యువతలో పెరుగుతున్న షుగర్ వ్యాధి

• డాక్టర్.కృష్ణారెడ్డి తాడూరి, కన్సల్టెంట్ ఎండోక్రైనాలజిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్

• జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

'మధుమేహం అనేది ఇన్సులిన్ లోపం వల్ల శరీరంలోని జీవక్రియ అస్తవ్యస్తమైన స్థితి. దీని ఫలితంగా హైపర్గ్లైసీమియా, సంబంధిత సమస్యలు ఏర్పడతాయి. టైప్ 1 వంటి వివిధ రకాల మధుమేహం ఉంటుంది. ఇది సాధారణంగా పూర్తి ఇన్సులిన్ లోపం కారణంగా యుక్త వయసులో ఉన్నవారిలో ఈ వ్యాధి పెరుగుతోంది. టైప్ 2 డయాబెటిస్ ఇన్సులిన్ వల్ల వస్తుంది. గర్భధారణ సమయంలో మధుమేహం ప్లాసెంటల్ హార్మోన్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత కారణంగా వస్తుంది. ఇతర రకాల మధుమేహం జన్యుపరమైన కారణాలు, ప్యాంక్రియాస్ సమస్యలు, హార్మోన్ల అదనపు స్థితి, ఇతర అరుదైన రకాలు.

మన దేశంలో మధుమేహం ప్రాబల్యం 11.4శాతంగా ఉంది. దాదాపు 10.1 కోట్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. యుక్త వయసు ఉన్న వారిలో ఎక్కువగా ప్రభావ చూపుతోంది. ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, కుటుంబ చరిత్ర, వయస్సు, నిశ్చల జీవనశైలి, గర్భధారణ మధుమేహం టైప్ 2 డయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు. మధుమేహం లక్షణాలు అస్పష్టంగా ఉంటాయి. గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ ఫెయిల్యూర్, రెటీనా డ్యామేజ్, న్యూరోపతి, అంగస్తంభన, కాలులో మానని గాయాలు, మరియు కాలు తొలిగించడం వంటి మధుమేహ సమస్యల నివారణకు అధిక-ప్రమాద జనాభాలో రక్తంలో చక్కెరలను క్రమం తప్పకుండా పరీక్షించడం చాలా ముఖ్యం. టైప్ 2 డయాబెటిస్‌కు నిరోధించడానికి ప్రీ-డయాబెటిక్ దశలో ముందస్తు రోగనిర్ధారణ కోసం ప్రజలలో అవగాహన, క్రమం తప్పకుండా రక్తంలో గ్లూకోజ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమైనది.



జీవనశైలిలో మార్పులు చేయాలి

1.జాగింగ్, ఆటల ఆడటం, కార్డియాక్ వర్కౌట్‌ల వంటి మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం.

2.కార్బోహైడ్రేట్‌లు, కొవ్వు పదార్ధాలను తగ్గించేటప్పుడు ప్రోటీన్, ఫైబర్ కంటెంట్‌ను పెంచడం వంటి ఆహార మార్పులు

3.బరువును 5-10శాతం తగ్గిస్తాయి

4.సరైన నిద్ర 7-9 గంటలు

5.ఒత్తిడి స్థాయిలను తగ్గించడం

6.ధూమపానానికి దూరంగా ఉండటం.

మధుమేహం ఏర్పడిన తర్వాత, వారికి చికిత్స చేసే వైద్యులను క్రమం తప్పకుండా కలవాలి. వారు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి. మధుమేహం సరైన నియంత్రణ కోసం ఇన్సులిన్‌లతో పాటు అనేక ఆధునిక మందులు అందుబాటులో ఉన్నాయి. మన జాతీయ సగటు 9.1 శాతానికి వ్యతిరేకంగా హెచ్‌బీఏఎల్‌సీ 7శాతం లోపు ఉండాలి. హాస్పిటల్‌లో చేరడం, మధుమేహం సంబంధిత మరణాలను నివారించడానికి జాతీయ హెచ్‌బీఏఎల్‌సీ సగటును తగ్గించాల్సిన అవసరం ఉంది.'

ప్రజలకు మరింత చేరువలో ఫెర్టీ9 ఫెర్టిలిటీ సేవలు



• అందుబాటులోకి అడ్వాన్స్ మేల్ ఇన్‌ఫెర్టిలిటీ సేవలు

• తిరుపతి, రాజమహేంద్రవరంలో రెండు సెంటర్లను ప్రారంభించిన ప్రముఖ సినీనటి సంగీత

నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ భారత దేశంలోని ప్రముఖ ఐవిఫ్ చైన్‌గా ఉన్న ఫెర్టీ9 ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి, రాజమహేంద్రవరంలో రెండు ఫెర్టీ9 ఫెర్టిలిటీ క్లినిక్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. శనివారం సికింద్రాబాద్‌లోని ఎన్‌సీఎల్ బిల్డింగ్‌లోని ఫర్టీ9 సెంటర్‌లో పురుషుల వంధత్వ సమస్యను పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన 'ఆండ్రోమ్యాక్స్'ను ప్రముఖ సినీనటి సంగీతతో కలిసి ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఇఓ వినేష్ గాధియా లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫెర్టీ9కు చెందిన పలు ఫెర్టిలిటీ సెంటర్ డాక్టర్లు జ్యోతి, సౌమ్య వరుడు, అశ్విని వయ్యూరి, సునీత సాధు దీప్తి దామోదర తదితరులు పాల్గొన్నారు. వారి సమక్షంలో 'ఆండ్రోమ్యాక్స్' లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంగీతా మాట్లాడుతూ మాతృత్వం దేవుడిచ్చిన వరమని, డాక్టర్లంటే ప్రత్యేక్ష దైవమని తెలిపారు. పిల్లలు లేకుంటే ఆ దంపతులకు ఎంతో బాధవుంటుందన్నారు. పిల్లలంటేనే మమకారం, ప్రేమ అంటూ వర్ణించారు. సంతానం లేమితో బాధపడుతున్న వారికి సరికొత్త పరిజ్ఞానంతో వైద్యం అందిస్తున్న ఫెర్టీ9ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ రెండు కొత్త యూనిట్ల ప్రారంభంతో దక్షిణాదిలో మరింతమందికి నైపుణ్యంతో కూడిన అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలు అందుబాటులోకి తీసుకుని రావడంతో ఎంతో సంతోషమన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో దశాబ్దానికి పైగా కార్యకలాపాలతో ఏడు సంతానోత్పత్తి కేంద్రాల ద్వారా సంతానం లేని జంటలకు విశ్వసనీయ భాగస్వామిగా ఫెర్టీ9 సేవలను అందిస్తోందని, మరింత అభివృద్ధి, సక్సెస్ రేట్‌ను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ వినేష్ గాధియా మాట్లాడుతూ కొత్త కేంద్రాలను ప్రారంభించడం ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలో ఫెర్టీ9 ఫెర్టిలిటీ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయన్నారు. సంతాన సాఫల్యత చికిత్సా రంగంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన చికిత్సా విధానాలను అందించడంలో ఫర్టీ9 అగ్రగామిగా నిలిచిందన్నారు. లేటెస్ట్ అడ్వాన్స్‌డ్ ఐవీఎఫ్ ప్రొజర్స్‌తో పిల్లలు లేనివారికి తగిన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక పరిజ్ఞానంతో పురుషుల వంధత్వ సమస్యను పరిష్కరించడానికి తిరుపతి, రాజమహేంద్రవరంలో రెండు సెంటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మాతృత్వం అంటేనే అమ్మా అని, నానా అంటే ధైర్యం అన్నారు. తండ్రి అంటేనే బాధ్యత, రెస్పాన్సిబుల్టీ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఫెర్టీ9 ఫెర్టిలిటీలో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. పెండ్లయి 20ఏండ్లయినా పిల్లలు లేని దంపతులకు సంతానాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి వరకు 17,000లకు పైగా దంపతులకు వారి కలలను సాకారం చేశామని, ఆయా కుటుంబాల్లో సంతోషాలను నింపామన్నారు. అయితే మగవారిలో సైతం ఎన్నోసమస్యలతో సంతానం కల్గకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 50శాతం వీర్యకణాలు స్మోకింగ్, మద్యం అలవాటు వున్నవారితో పాటు టెన్షన్‌కు గురయ్యేవారిలో తగ్గుతాయన్నారు. అలాంటి వారిలో సైతం వీర్యకణాలను ఉత్పత్తికి చికిత్సను అందిస్తామన్నారు. మరింత మంది జంటలు వారి తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. ఈ కొత్త కేంద్రాలు భద్రత, పారదర్శకత, కారుణ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సహాయక సంతానోత్పత్తి చికిత్సలలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని తెలిపారు. రాజమండ్రిలోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సౌమ్య, డాక్టర్ అశ్విని వుయ్యూరి మాట్లాడుతూ రాజమండ్రి నగరవాసులకు సంతానోత్పత్తి సంరక్షణను అందించడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజమండ్రిలో ప్రారంభించిన ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్‌లో అధునాతన సాంకేతికతో చిక్సిను అందిస్తామని తెలిపారు.

తిరుపతిలోని ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్లోని ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సునీత సాధు, కన్సల్టెంట్ డాక్టర్ దీప్తి దామోదర్ మాట్లాడుతూ మా పేషెంట్లు తల్లిదండ్రులు కావాలనే వారి కలను నెరవేర్చుకోవడానికి మంచి అవకాశం లభించిందన్నారు.

ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న

సెయింట్ ఆంథోనిస్ హై స్కూల్

• కరెస్పాండెంట్ శిల్పాకరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పదేండ్లుగా పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తూ కీసర మండలం రాంపల్లి గ్రామంలోని సెయింట్ హైస్కూల్ ముందు వరుసలో నిలుస్తూ వస్తుంది. అత్యుత్తమ స్థాయి విద్యార్థులను తయారు చేయడానికి తల్లిదండ్రుల ఎంపికగా తమ పాఠశాల నిలుస్తుందని పాఠశాల కరస్పాండెంట్ శిల్పాకరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది కూడా 100కి 100 శాతం ఫలితాలు సాధించినందుకుగాను హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ తదితర నైపుణ్యాలను నేర్పిస్తూ కాలానికనుగుణంగా విద్యలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నావని తెలిపారు. విశాలమైన క్రీడా మైదానం కలిగినందు వల్ల క్రీడల్లోనూ తమ పాఠశాల విద్యార్థులు రానిస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్యనందించాలనే లక్ష్యంతో అతి తక్కువ ఫీజులతో తమ స్కూల్‌లో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్నట్టు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

నవతెలంగాణ -అల్వాల్

అల్వాల్ పీఎస్ పరిధిలోని మచ్చ బొల్లారంలో రెండు ఆటోల్లో ముగ్గురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల పీడీఎస్ బియాన్ని అల్వాల్ పోలీసులు పట్టుకున్నారు. నిందితులు బొమ్మలరామారం గ్రామం, జీవురాల తండాకు చెందిన వారిగా గుర్తించారు. ముగ్గురు నిందితుల్లో భిక్షపతి తప్పించుకొని పారిపోగా ఇద్దరు నిందితులు ఇస్లావత్ పాండు, కేతావత్ బద్యాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న భిక్షపతి కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా లేకపోతే, రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడలేదు - డా॥ బి.ఆర్. అంబేద్కర్

మహిళల పట్ల బీజేపీ లేదా సంఘ్ పరివార్ ఆలోచనలు అన్నీ వాళ్లు వంటింటికి పరిమితం కావాలన్నదే.సనాతన ధర్మం ప్రకారం మహిళలు పురుషులు చెప్పినట్లు వినాలని, బలహీనులన్న భావనే ఉంది. అనేక సంవత్సరాలుగా మహిళలు చట్టసభల్లో తమకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళల ఓట్ల మద్దతు కూడగట్టటం కోసం 2023లో 33 శాతం రిజర్వేషన్‌కు చట్టం చేసినప్పటికీ, అది అమలుకు అనేక అడ్డంకులను సృష్టించారు. నియోజక వర్గాల పునర్విభజన తర్వాతనే మహిళల రిజర్వేషను అమలు జరుగుతుందని ఆ బిల్లులో పేర్కొన్నారు. అంటే, జనాభా లెక్కలు జరగాలి.దాని ప్రకారం నియోజకవర్గాల విభజన జరగాలి. అప్పటికి గానీ మోక్షం కుదరదు. ఎప్పుడు జరుగుతుందో చెప్పలేము, పదేండ్లూ పట్టవచ్చు.

ప్రాతినిధ్య ప్రతిబింబం!



'ఇల్లును చూసి ఇల్లాల్ని చూడాలి' అనేది పాత నానుడి. అది మహిళలను ఇంటికి, ఇంటి పనులకు పరిమితం చేసిన వారి వచనం. ఇపుడు పార్లమెంటు సభ్యులను చూసి, ప్రభుత్వ ఆలోచనలనూ ఆచరణనూ చెప్పవచ్చు. మనం ఎటువైపుగా పోతున్నామనే విషయం ఎన్నుకోబడుతున్న సభ్యులు ఎవరు ఎంతెంత అనే విషయాలు ఇట్టే చెప్పేస్తాయి. 'ఫేస్ ఈజ్ ఇండెక్స్ ఆఫ్ ద మైండ్' అని ఆంగ్లం లోనూ ఉన్నట్లే, ఇప్పుడు లోకసభ ముఖం చూసి సారాన్ని పట్టుకోవచ్చు. అయితే మన దేశంలోని మీడియా, మేధావులు, నాయకులు పెద్దగా వీటి గురించి చర్చించినట్టు, పట్టించుకున్నట్టు లేదు. వాళ్లకవి అవసరం లేదు. కానీ ప్రజలు పట్టించుకోవాల్సినవి. దేశ భవిష్యత్తు గురించి ఆలోచించే వారు తప్పక చర్చించాల్సినవి.

మొదటిది ఏమంటే జనాభాలో సగం మందిగా ఉన్న మహిళల భాగస్వామ్యం లోక్‌సభలో అత్యల్పంగా ఉంది. రెండవది, కొత్తగా కొలువైన భారత ప్రభుత్వ మంత్రి మండలిలో ముస్లిం సామాజిక వర్గపు ప్రాతినిధ్యమేలేదు. కానీ నేరచరితుల, ధనవంతుల ప్రాతినిధ్యము మాత్రము బ్రహ్మాండంగా పెరిగింది. వీళ్లు మన దేశ ప్రజలకు ఆదర్శపాలనను, నీతివంతమైన పాలనను అందిస్తారని భ్రమాత్మకంగానైనా అనుకోవాల్సిందే. మహిళల పట్ల బీజేపీ లేదా సంఘ్ పరివార్ ఆలోచనలు అన్నీ వాళ్లు వంటింటికి పరిమితం కావాలన్నదే.సనాతన ధర్మం ప్రకారం మహిళలు పురుషులు చెప్పినట్లు వినాలని, బలహీనులన్న భావనే ఉంది. అనేక సంవత్సరాలుగా మహిళలు చట్టసభల్లో తమకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళల ఓట్ల మద్దతు కూడగట్టటం కోసం 2023లో 33 శాతం రిజర్వేషన్‌కు చట్టం చేసినప్పటికీ, అది అమలుకు అనేక అడ్డంకులను సృష్టించారు. నియోజక వర్గాల పునర్విభజన తర్వాతనే మహిళల రిజర్వేషను అమలు జరగుతుందని ఆ బిల్లులో పేర్కొన్నారు. అంటే, జనాభా లెక్కలు జరగాలి.దాని ప్రకారం నియోజకవర్గాల విభజన జరగాలి. అప్పటికి గానీ మోక్షం కుదరదు. ఎప్పుడు జరుగుతుందో చెప్పలేము, పదేండ్లూ పట్టవచ్చు. అరచేతిలో పెట్టి మోచేతిని నాకమన్నట్టుంది.

ఈ 18వ లోకసభలో మొత్తం 543 మంది సభ్యుల్లో మహిళలు 74 మంది ఎన్నికయ్యారు. అంటే కేవలం 13.63 శాతం మాత్రమే. 2019లో ఇది 14.36 శాతంగా ఉండింది. పార్టీలు మహిళలను పోటీకి నిలబెట్టిందే తక్కువ, గెలిచిందీ తక్కువే. బీజేపీ నుంచి 31 మంది గెలవగా కాంగ్రెస్ నుండి 13 మంది, టీఎంసీ నుంచి 11 మంది, ఎస్పీ-5, డి.ఎం.కె.-3, ఇలా ఉన్నారు. మొత్తంగా చూస్తే తృణముల్ కాంగ్రెస్సే ఎక్కువ మంది మహిళలను నిలబెట్టిందీ, గెలిచిందీ కూడా. ఈ లెక్కలన్నీ 75 ఏండ్ల తర్వాత కూడా సగపాలుగా ఉన్న మహిళలను పాలనకు దూరంగానే ఉంచు తున్నాము అని తేల్చాయి. లింగ వివక్షత కొనసాగుతూనే ఉన్నది. ఇదిలా ఉండగా కొత్తగా ఎన్నికయిన ఎన్డీయే కూటమి మంత్రిమండలిని ఏర్పాటు చేసింది. అందులో దాదాపు ఇరవైకోట్ల జనాభా కలిగిన ముస్లిం సామాజిక వర్గం నుండి ఒక్కరంటే ఒక్కరు కూడా మంత్రిగా లేరు. అసలు బీజేపీ ఎన్నికలలో సీట్లను కూడా వారికి కేటాయించలేదు. మన స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొని, ప్రాణత్యాగాలు చేసి, దేశంలో జీవనం సాగిస్తున్న ఆ సామాజిక వర్గానికి పాలనలో భాగస్వామ్యం లేదు. ఒక ప్రాతినిధ్య ప్రజా స్వామిక వ్యవస్థలో, భిన్నత్వంలో ఏకత్వం అనే రాజ్యాంగ స్ఫూర్తిని, భిన్న జాతుల, మతాల, తెగల సామాజిక తరగతుల దేశంగా మనకున్న పేరుని ఈ విషయాలు వమ్ము చేస్తున్నాయి. పాలక వర్గాలు కావాలనే ఈ విభజనను తీసుకొస్తున్నారు. పైకెన్ని నీతులు వల్లించినా ఆచరణ మాత్రం అందుకు భిన్నంగా సాగుతోందనటానికి ఇది స్పష్టమైన ఉదాహరణ.

ఇక మన చట్ట సభలలో పెరుగుతున్న అంశాలు కూడా చూస్తే, అసలు చిత్రం బోధపడుతుంది. కొత్తగా కొలువైన మంత్రి వర్గంలోనే నేరమయ చరిత్ర గలవారు 28 మంది ఉన్నారని ఏడిఆర్ నివేదిక తెలుపుతున్నది. అందులోనూ 19 మంది మంత్రులు హత్యాయత్నం, మహిళలపై నేరాలు, విద్వేష ప్రసంగాలు మొదలైన అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అంటే మొత్తం మంత్రి వర్గంలో 39 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఇంకో విషయమేమిటంటే మొత్తం 71 మంది మంత్రుల్లో 70 మంది కోటీశ్వరులే ఉన్నారు. రూ. వందకోట్లకు ఎక్కువ ఉన్నవారే ఉన్నారంటే, వారందరూ ఏదో ఒక వ్యాపారంతో మార్కెట్‌తో ముడిపడి ఉన్నారు. మొత్తం లోకసభలోనూ 93 శాతం సభ్యులు కోట్లకు పడగలెత్తిన వారే. నేరచరితగలవారు మొత్తం సభ్యులలో 46 శాతం ఉన్నారు. వీళ్లందరూ మనకు ఆదర్శ వంతమైన పరిపాలనను అందిస్తారని భావించాలి! అసమానతలు, వివక్షతలు, వ్యాపార ప్రయోజనాలు, ధనవంతుల సమ్మేళనంగా, నేరమయ సమూహంగా మారిన చట్టసభలు ఏ నీతిని, విలువను, ఏ ఆదర్శాన్ని అందిస్తాయి! ఆలోచించాల్సిన విషయం కదా!

సంపాదకీయం

ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తాననే ఆయన అసంపూర్ణ లక్ష్యం జగన్ అర్థంతరంగా వదిలేసిన రీత్యా ఇప్పుడు కొనసాగింపు ఎలా వుంటుందనే దానిపైనే ప్రథమంగా అందరి దృష్టి వుంటుందని 'హిందూ' పత్రిక సంపాదకీయంలో రాసింది. ఒక పెద్ద రాష్ట్రమైన ఏపీ రాజధానిపై అనిశ్చితి, రాజకీయ ఆర్థిక రంగాలకూ, పాలనా వ్యవస్థకూ కూడా శ్రేయోదాయకం కాదు గనక దీనికి సంబంధించి స్పష్టమైన చట్టంతో రావలసిన అవసరమనీ,పర్యావరణ కోణాలను కూడా గమనంలోకి తీసుకోవలసి ఉంటుందని కూడా ఆ పత్రిక పేర్కొంటున్నది.కార్పొరేట్ మిత్రుడిగా ఐటి, ఆధునిక పట్టణీకరణకర్తగా పేరున్న చంద్రబాబు వ్యవసాయరంగం పట్ల కూడా కీలక నిర్ణయాలు తీసుకోవలసి వుంటుందని గుర్తు చేసింది.

కేంద్రం నుంచి హోదా రాబట్టలేకపోయినందుకు జగన్, చంద్రబాబు ఒకరినొకరు విమర్శించుకున్నారు. కాని ఆచరణలో చేసిందేమీ లేదు. బీజేపీ తమ మద్దతు లేకుండానే కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయగలిగింది గనక ఏం చేయలేకపోయామని ఉభయులూ సమర్థించుకున్నారు. ఇప్పుడు అలా చూస్తే టీడీపీ మోడీకి మెజార్టీకి అవసరమైన అతి పెద్ద మద్దతుదారుగా ఉంది. కేంద్ర రాష్ట్రాలలో ఉభయులూ పాలన చేస్తున్నారు. కనక హోదా రాబట్టుకోవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఉండదు. తమకు లోక్‌సభలో నాలుగు రాజ్యసభలో పదకొండు స్థానాలున్నాయి గనక తమ మద్దతు కూడా కీలకమని వైసీపీ అంటున్నది. అలాంటప్పుడు ఉభయులూ మోడీపై ఒత్తిడి తేవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఏముంటుంది?

తెలుగు తీర్పు-రాజకీయ భవిష్యత్తు



తెలకపల్లి రవి

మూడోసారి సర్కారు ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ జీ7 సమావేశాల కోసం ఇటలీ వెళ్లి తిరిగొచ్చేశారు. పార్లమెంటు సమావేశాలకూ, కొత్త స్పీకర్ ఎన్నికకూ రంగం సిద్ధమవుతున్నది. ఏపీలోనూ చంద్రబాబు నాయుడు ఎన్డీయే మంత్రివర్గ ఏర్పాటు శాఖల పంపిణీ పూర్తయింది.నిజమైన అర్థంలో ఒక మితవాద కూటమి మిశ్రమ ప్రభుత్వం ఏపీలో ఏర్పడింది, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి పదవి చేపట్టడంతో ఏపీ రాజకీయాలలో మూడో శక్తి ప్రముఖస్థానంలోకి వచ్చినట్టయింది. చంద్రబాబు తొలి అయిదు సంతకాలు, అధికారుల మార్పులూ ఇప్పుడు వేగంగా జరిగిపోతున్నాయి. అధికారం కోల్పోయిన వైసీపీ అధినేత జగన్ కండ్లు మూసి తెరిచేలోగా అయిదేండ్లు అయిపోతాయనీ, మళ్లీ మనమే వస్తామని తమ వాళ్లకు భరోసా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోనైతే బీజేపీ తరపున ఇద్దరు కేంద్రమంత్రులు రావడం,స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పులపై విచారణలు వీటన్నిటితో తెలంగాణలోనూ రాజకీయం వేడిగానే వుంది.హైదరాబాద్ లోటస్‌పాండ్‌లోని జగన్ నివాసం ముందు అక్రమ విస్తరణల తొలగింపు ఈ సమయంలోనే జరగడం యాదృచ్ఛికం కాదు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విజయ్ సక్సేనా అరుంధతీరాయ్ ఎప్పుడో చేసిన ప్రసంగానికిగాను రాజద్రోహం కింద విచారణ జరపాలని అనుమతినిచ్చారు. విద్యుచ్ఛక్తి కొనుగోలు ఒప్పందాలలో అవతకతవకలపై విచారణకు నియమితమైన కమిషన్ ముందు హాజరు కాకపోగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దాని నిష్పాక్షికతపై సందేహాలు వెలిబుచ్చుతూ లేఖ రాశారు. పరిణామాలు ఇలా వేగంగా జరిగిపోతున్నా దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ కూడా ఓటర్లు, పరిశీలకులు, మీడియా కూడా మొన్నటి తీర్పు సారాంశం ప్రభావం ఏమిటనేదానిపై ఇంకా చర్చలో మునిగే వున్నారు.

మీడియా ఏమంటున్నది?

చంద్రబాబు రికార్డు స్థాయిలో నాలుగోసారి ముఖ్యమంత్రిగా రావడంతో ఫోకస్ అక్కడ ఎక్కువగా ఉండటం సహజమే. వైసీపీ పాలనలో అప్రజాస్వామిక పోకడలు, దాడులు, నిర్బంధం, అవినీతి గురించి రెండో అభిప్రాయమేమీ లేదు. అదే సమయంలో చంద్రబాబు కూడా విభజిత రాష్ట్రంలో అయిదేండ్లు పాలించారు. అంతకుముందు కూడా దీర్ఘకాలంగా రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్నారు గనక ఈ అంచనాలలో ఆ ప్రభావం కూడా తొంగిచూస్తుంటుంది.ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తాననే ఆయన అసంపూర్ణ లక్ష్యం జగన్ అర్థంతరంగా వదిలేసిన రీత్యా ఇప్పుడు కొనసాగింపు ఎలా వుంటుందనే దానిపైనే ప్రథమంగా అందరి దృష్టి వుంటుందని 'హిందూ' పత్రిక సంపాదకీయంలో రాసింది. ఒక పెద్ద రాష్ట్రమైన ఏపీ రాజధానిపై అనిశ్చితి, రాజకీయ ఆర్థిక రంగాలకూ, పాలనా వ్యవస్థకూ కూడా శ్రేయోదాయకం కాదు గనక దీనికి సంబంధించి స్పష్టమైన చట్టంతో రావలసిన అవసరమనీ,పర్యావరణ కోణాలను కూడా గమనంలోకి తీసుకోవలసి ఉంటుందని కూడా ఆ పత్రిక పేర్కొంటున్నది.కార్పొరేట్ మిత్రుడిగా ఐటి, ఆధునిక పట్టణీకరణకర్తగా పేరున్న చంద్రబాబు వ్యవసాయరంగం పట్ల కూడా కీలక నిర్ణయాలు తీసుకోవలసి వుంటుందని గుర్తు చేసింది. సంక్షేమం విషయంలో తన వాగ్దానాలకు అవసరమైన నిధుల సమీకరణ, ఉద్యోగాల కల్పన కీలకమని పేర్కొంది.ఇదే సంపాద కీయానికి అభిముఖంగా ఈ పత్రిక చంద్రబాబు పునరాగమనం పూర్వాపరాలను పరామర్శిస్తూ ప్రచురించిన వ్యాసం కూడా ఆలోచించ దగిందిగా వుంది. అయిదేండ్ల కిందట దాదాపు ఇలాంటి పరిస్థితులలోనే ఓడిపోయిన చంద్రబాబుకు భవిష్యత్తు కష్టతరంగా కనిపించింది. ద్వితీయ శ్రేణి నాయకత్వ లేమి.లోకేశ్ మరింత నిలదొక్కుకోవలసిన పరిస్థితి ఇవన్నీ సవాళ్లుగా కనిపించాయి. అయితే జగన్ అనుసరించిన విధానాల ఫలితంగా పెరిగిన ప్రభుత్వ వ్యతిరేకతే తను తిరిగిరావడానికి కారణమైంది. కొన్ని సంక్షేమ పథకాలు ప్రశంసలు పొందినా రాష్ట్రం ఆర్థిక ఊబిలో కూరుకుపోవడం పెద్ద సవాలుగా తయారైంది. ఈ కారణంగానే ఉపాధి లేక యువత అసంతృప్తికి గురైంది.ఇలాంటి తరుణంలో అభివృద్ధి, సంక్షేమం అన్న రెండు కోణాల మధ్య సమతుల్యత తప్పనిసరిగా తయారైందని చెబుతూనే చంద్రబాబు గతపాలనా తీరు ఇందుకు భిన్నంగా నడిచిన సంగతి ఆ వ్యాసం గుర్తు చేసింది. వ్యవసాయం, సంబంధిత రంగాలను ఉపేక్షించి పట్టణాభివృద్ధి, ఐటి పైనే కేంద్రీకరించడం వల్ల చంద్రబాబు జనాదరణ కోల్పోయి వైఎస్ రాజశేఖరరెడ్డికి అవకాశం చిక్కింది. ఇరవయ్యేళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ ఆయన కుమారుడు జగన్ పాలనా వైఫల్యాలు, తప్పిదాల వల్ల చంద్రబాబుకు అవకాశం దొరికింది గనక ఇన్నేళ్ల అనుభవం ఆయన ఎలా ప్రదర్శించగలరు? అనేది చూడవలసి వుంటుందని ఆ వ్యాసం చెబుతున్నది.నిజానికి ఇదే అంశాన్ని మరింత అధ్యయనం చేసిన బొడ్డు సృజన సర్వేశ్వరరావు అనే అధ్యాపకులు 'వైర్'లో ఓ వ్యాసం రాశారు. పట్టణ ఉన్నత తరగతుల వారి నోటిమాట ప్రచారం కీలక మీడియా శక్తులు కలిసి అంగీకార సృష్టి చేయడం, కులమత ప్రభావాలు, ప్రభుత్వ వ్యతిరేకత అన్నీ కలిసి ఒక తీర్పును ఎలా ప్రభావితం చేయగలవో వారు విశదీకరించారు. తెలంగాణ ఎన్నికల్లోనూ ఈ నోటిమాట ప్రభావం విన్నాం.

కేంద్రంపై ఒత్తిడి తెస్తారా?

ఈ పాలనాకోణాలకు బీవీ రాఘవులు వంటి వామపక్ష నేతలు చెప్పిన రాజకీయాంశాలను కూడా జోడించవలసి వుంటుంది. వాస్తవానికి ఈ పాతికేళ్లలోనూ ఒక్క 2009లో మాత్రమే చంద్రబాబు వామపక్షాలతో కలిసి ఎన్నికల్లో పాల్గొన్నారు. కాగా బీజేపీతో కలిసి చంద్రబాబు అధికారంలోకి రావడం ఇది మూడోసారి(ఒక ఓటమి). విభజన తర్వాత దశలో ఏపీ ప్రత్యేక హోదా విషయంలో మోడీ శూన్యహస్తం చూపించారు. కేంద్రం నుంచి హోదా రాబట్టలేకపోయినందుకు జగన్, చంద్రబాబు ఒకరినొకరు విమర్శించుకున్నారు. కాని ఆచరణలో చేసిందేమీ లేదు. బీజేపీ తమ మద్దతు లేకుండానే కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేయగలిగింది గనక ఏం చేయలేకపోయామని ఉభయులూ సమర్థించుకున్నారు. ఇప్పుడు అలా చూస్తే టీడీపీ మోడీకి మెజార్టీకి అవసరమైన అతి పెద్ద మద్దతుదారుగా ఉంది. కేంద్ర రాష్ట్రాలలో ఉభయులూ పాలన చేస్తున్నారు. కనక హోదా రాబట్టుకోవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఉండదు. తమకు లోక్‌సభలో నాలుగు రాజ్యసభలో పదకొండు స్థానాలున్నాయి గనక తమ మద్దతు కూడా కీలకమని వైసీపీ అంటున్నది. అలాంటప్పుడు ఉభయులూ మోడీపై ఒత్తిడి తేవడానికి ఇంతకన్నా మంచి అవకాశం ఏముంటుంది? కానీ చూస్తుంటే ప్రమాణస్వీకారం సందర్భంలోనూ తర్వాత కూడా ప్రత్యేకహోదా ప్రసక్తి రానేలేదు. పోలవరం పూర్తి మరో పెనుసవాలు. అమరావతి నిర్మాణానికి నిధులు, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ యోచన రద్దు లాంటి కీలకాంశాలు కేంద్రంలో జరగవలసి వుంది. మన మద్దతుపై ఆధారపడిన ఈ సమయంలో వీటిని సాధించుకోకపోతే ఇక మరెప్పుడూ వాటికి అవకాశం ఉండదనే చెప్పాలి. అలా చేస్తారా లేక పోటీపడి మద్దతు ఇవ్వడానికే పాకులాడతారా అన్నది మన ముందున్న కీలక ప్రశ్న. బేషరతుగా మద్దతు నిస్తున్నామని టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ చెప్పగా సమస్యలను బట్టి బలపరుస్తామని జగన్ అంటున్నారు. విభజన హామీల అమలు ఉమ్మడి అంశాల పంపిణీ విషయంలోనూ సమన్యాయం సాధించుకోవలసి ఉంటుంది. దక్షిణాదిన తన పునాది విస్తరించుకున్న బీజేపీ చెప్పకుండానే ఏపీలో బలంగా కాలూనే వ్యూహం పన్నుతున్నందున వీటికి ఏ మేరకు ఒప్పుకుంటుందనేది వేచి చూడవలసిన విషయం.ప్రమాణ స్వీకారంలో మర్యాదలు, ఆలింగనాలు బాగానే వున్నా నిర్దిష్టమైన లేదా స్పష్టమైన హామీలేమీ రాకపోవడం అందరూ చూశారు. అసలు ఆ ప్రమాణ స్వీకార వేదిక బీజేపీ దక్షిణాది స్థావరంగా చూపించే ప్రయత్నం స్పష్టంగా కనిపించింది.



ఇక తెలంగాణలో బీజేపీ మరో విధంగా పావులు కదుపుతున్నది.రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలలో దాదాపు సగం అంటే ఎనిమిది తెచ్చుకోగలిగింది. సీట్లు రెట్టింపు చేసుకుంది.కాంగ్రెస్ కూడా గతంలో వచ్చిన మూడును ఎనిమిదికి పెంచుకున్నా మొన్నటి ఎన్నికల విజయం ఊపును సాగించలేకపోయింది. బీఆర్ఎస్ తన ఓట్లను పూర్తిగా బీజేపీకి పోగొట్టుకున్నది. కేంద్ర నాయకత్వం సీనియర్లను కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చివుండకపోతే మరిన్ని సీట్లు వచ్చేవని కూడా బీజేపీ నాయకులు వాపోతుంటారు.ఇది ఒక రహస్య ఒప్పందం అని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. అసలు ఆ పార్టీ బీజేపీలో కలిసి పోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటివారు ఆరోపిస్తున్నారు.ఈ కారణం వల్లనే తాము 12 తెచ్చుకోలేక ఎనిమిదికి పరిమితమయ్యామని కాంగ్రెస్ మంత్రులు చెబుతున్నారు.

తెలంగాణలో తీవ్రపోరాటం

ఇక తెలంగాణలో బీజేపీ మరో విధంగా పావులు కదుపుతున్నది.రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలలో దాదాపు సగం అంటే ఎనిమిది తెచ్చుకోగలిగింది. సీట్లు రెట్టింపు చేసుకుంది.కాంగ్రెస్ కూడా గతంలో వచ్చిన మూడును ఎనిమిదికి పెంచుకున్నా మొన్నటి ఎన్నికల విజయం ఊపును సాగించలేకపోయింది. బీఆర్ఎస్ తన ఓట్లను పూర్తిగా బీజేపీకి పోగొట్టుకున్నది. కేంద్ర నాయకత్వం సీనియర్లను కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చివుండకపోతే మరిన్ని సీట్లు వచ్చేవని కూడా బీజేపీ నాయకులు వాపోతుంటారు.ఇది ఒక రహస్య ఒప్పందం అని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. అసలు ఆ పార్టీ బీజేపీలో కలిసి పోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటివారు ఆరోపిస్తున్నా రు. ఈ కారణం వల్లనే తాము 12 తెచ్చుకోలేక ఎనిమిదికి పరిమితమయ్యామని కాంగ్రెస్ మంత్రులు చెబుతున్నారు. ఏమైనా 2019లో 19.65 శాతం ఉన్న బీజేపీ ఓటింగు ఈసారి ఏకంగా 35.08శాతానికి పెరిగింది. మొత్తం 119 అసెంబ్లీ విభాగాలలోనూ 48 చోట్ల బీజేపీకి మెజార్టీ వచ్చిందని అంచనా. మరోవంక బీఆర్ఎస్ ఓట్లవాటా 41.71శాతం నుంచి 16.68 శాతానికి దిగజారింది. మజ్లిస్ షరా మామూలుగా తన హైదరాబాదు సీటు నిలబెట్టుకుంది. ఒక విధంగా కర్నాటక తర్వాత తెలంగాణ దక్షిణాన బీజేపీకి ముఖ్య కేంద్రంగా మారుతున్న వైనం దీంతో విదితమవుతున్నది. కేంద్రంలో కిషన్‌రెడ్డి మరోసారి క్యాబినెట్ పదవి చేపట్టడమే గాక బండిసంజయ్ కూడా మంత్రి కావడంతో హడావుడి బాగా పెంచుతున్నారు. కిషన్‌రెడ్డి నిరంతరం తమకే భవిష్యత్తు అధికారమని మళ్లీ ఊదరగొట్టడం ప్రారంభించారు. ఇక బండి సంజయ్‌తో సమావేశమైన కేంద్ర పరిశీలకుడు తరుణ్‌చుగ్ మనమే కాబోయే ప్రత్యామ్నాయమని వ్యాఖ్యానించడం మీడియాలో విస్తారంగా ప్రచారమవుతున్నది. ఓట్లశాతం పెరుగుదల గణనీయంగా ఉందనే విషయం తమ శ్రేణులకు చేర్చాలని నిర్దేశించారు. కొత్త మంత్రులను అభినందించే పేరిట ఢిల్లీ వెళ్లిన బీజేపీ రాష్ట్ర నేతలు వాస్తవానికి అక్కడ స్థానిక ఎన్నికల సన్నాహాలు, అందుకు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నట్టు సమాచారం. మామూలు ఎన్నికలలో ఓట్లు వచ్చినా స్థానికంగా బీజేపీకి పట్టు ఉండదనే అభిప్రాయం పోగొట్టడానికి ఈసారి గ్రామీణ నాయకత్వంపై దృష్టి పెంచాలని ఆదేశాలు ఇచ్చారట. పట్టణ ప్రాంతాల్లో స్థానాలు తెచ్చుకోవడం రేపు ఎన్నికల పోరాటానికి కీలకమని వ్యూహం చేపట్టారు. బీఆర్ఎస్ కూడా సంస్థాగతంగా మార్పులు చేర్పులకు సిద్ధమవుతున్నట్టు సమాచారం వస్తున్నా కాంగ్రెస్ మాత్రం తమకే ఆధిక్యత ఉంటుందని విశ్వాసం ప్రకటిస్తున్నది. ఇటీవల శాసనమండలి ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న విజయం కూడా ఆ పార్టీకి ఒకింత ఉత్సాహం ఇచ్చింది. అదే సమయంలో 'ఇండియా' వేదికతోనూ అంతర్గత ఐక్యత పెంచుకుని పాలనా సంబంధమైన సవాళ్లను అధిగమించవలసి ఉంటుంది. ఒక విధంగా చూస్తే శాసనసభ ఎన్నికలతో ఏపీ రాజకీయాలు ప్రస్తుతానికి ఒక కొలిక్కి వచ్చాయనుకుంటే తెలంగాణలో మూడు శక్తుల మధ్య హోరాహోరీ రాజకీయ పోరాటం తథ్యం. ■

కొన్నదానికంటే.. కోసినందుకే ఎక్కువ...

వేడి వేడి అన్నంలో ముద్ద పప్పేసుకుని, అందులో కొత్తావకాయ కలుపుకుని, కాసింత నెయ్యి పోసుకుని తింటే.. నా సామిరంగా... ఆ టేస్టే వేరబ్బా. వింటేనే నోరూరిపోతోంది కదా.. అలాంటిది తింటే ఇంకెంత బాగుంటుందో. ఇలా నోరూరించే ఆవకాయ... ఇటీవల ధరలతో మాత్రం జనాన్ని బెంబేలెత్తించింది. ఏ మార్కెట్‌లో చూసినా జనాలు ఎగబడి కొనటంతో ఒక్కో మామిడికాయ ధర రూ.10 నుంచి రూ.25 దాకా (నాణ్యను బట్టి) పలికింది. హైదరాబాద్ నల్లకుంటలోని కూర గాయల మార్కెట్‌లో కొత్తావకాయకు మస్తు గిరాకీ వచ్చి పడింది. ఓ మధ్య వయస్కురాలు ఆ మార్కెట్ గుండా వెళుతూ ఓ దుకాణం వద్ద ఆగింది. ఆమె చేతిలో ఓ సంచీ. అందులో ఓ ఇరవై దాకా పచ్చడి మామిడికాయలున్నాయి. ఆ షాపు వద్దకు వెళ్లిన ఆమె...'బాబూ... నా దగ్గర కొన్ని మామిడి కాయలున్నాయి. వాటిని కోసి పెట్టాలి. ఎంతో కొంత డబ్బులిస్తాను. ఈ పని చేసి పెట్టు...' అని అక్కడి యువకుణ్ని అడిగింది. దానికి అతడు... 'తప్పకుండా ముక్కలు కోసి పెడతా... కానీ ఒక్కో కాయకు రూ.15 ఇవ్వు...' అంటూ డిమాండ్ చేశాడు. దానికామె సీరియస్‌గా... 'ఓర్నాయనో.. ఒక్కో కాయకు రూ.12 పెట్టి కొన్నా. కానీ ఆ కాయను కొయ్యటానికే నువ్వు రూ.15 అడుగుతున్నావే...అంటే కాయ కొన్నదానికంటే, కోసినందుకే రేటెక్కు వన్నమాట...' అంటూ ఒకింత అసహనం వ్యక్తం చేసింది. అక్కడున్న వాళ్లు కూడా అతగాడి మీద ఎగబడటంతో చివరకు ఒక్కో కాయకు రూ.5 తీసుకుని, ముక్కలు కోసిచ్చాడు. అదీ మేటర్...

-బి.వి.యన్.పద్మరాజు

కొన్ని గావాలంటే.. కొన్ని మానెయ్యాలే!

ఏమైందిరా రాజన్న మస్తుగ తయారైనవేందిరా.. కొత్త పైంటూ, కొత్త అంగీ దసరా బుల్లోని లెక్క మెరుత్తాన్నవూ..మళ్లేవన్న కొత్త దుకాణం బెట్టినవారా. సరెగని.. ఇంట్ల రోజు గా పోరగాల్లతోని ఎందుకురా లొల్లి. సదువూ సదువూ అని కొడుతే సదువుతరారా... సదువకోవాలే, పేరు దెచ్చుకోవాలే అని ఆళ్లకు మనసువడితట్టు జెయ్యాలే. గా చింతకింది ఎంకన్న కొడుకు సదివి నౌకరి దెచ్చుకున్నడు, గా కట్టకింది పోషాలు బిడ్డకు పట్నంల పెద్ద నౌకరైందని ఎంత మొత్తుకుంటె అళ్లకేందిరా. ఆళ్లు జేశేది అళ్లు జేత్తరు. ఈడుకచ్చిన పోరగాండ్లను శెవుల జోరీగ లెక్క మొత్తుకుంటే ఏం సదువు మనుసుల వడుతదిరా. నీ తిక్క నీకే దప్పు ఎవని మాట ఇనవైతివి. నేను వట్టిన కుందేలుకు మూడే కాళ్లంటవు. అన్ని నీ అయ్య బుద్దులే అచ్చినై నీకు. ముందుగాళ్ల మీ పెండ్లాం, మొగళ్లు టీవీ జూసుడు బంజెయ్యిరి. పొద్దుందాక వార్తలు, వంకాయలని టీవికి అతుక్కుంటవ్, పొద్దుగూకితే కోడలు పోరీ సీరియళ్లు, తొక్క తొండెం అని టీవీ ముందటికెళ్లి లేవది. పోరగాండ్లకు ఇంకెక్కడ సదువు మనుసుల వడ్తదిరా. కొన్ని గావాలంటే, కొన్ని మానేయాలే. అయినా నీకు నేను జెప్పటోన్నారా. నీకెట్ల దోత్తె అట్ల జెయ్యి.

-ఊరగొండ మల్లేశం

అదనపు దూ(భా)రం...

హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. సాధారణ సమయం కంటే వానలు పడినప్పుడు మాత్రం చుక్కలు కనిపిస్తాయి. 'మహాచక్ర బంధంలో మహానగరం', 'రెండు కిలో మీటర్లు.. రెండుగంటలు' అనే హెడ్డింగ్స్‌తో పత్రికల్లోనూ వస్తుంటాయి. ట్రాఫిక్ పోలీసులు కూడా ఎండనకా, వాననకా శ్రమించి ట్రాఫిక్‌ను నియంత్రిస్తుంటారు. వారికి అభినందనలు. అయితే రోజురోజుకూ వాహనాల సంఖ్య భారీగా పెరుగుతున్న నేపథ్యంలో ట్రా'ఫికర్'కు చెక్ పెట్టేందుకు పోలీసు ఉన్నతాధికారులు ఓ చిట్కా కనిపెట్టారు. అదే 'యూటర్న్' ఇది బాగానే అనిపించినా వాహన దారుల పై ఆర్థిక భారం పడుతున్నది. యూటర్న్ తో జంక్షన్ల వద్ద మలుపులు లేకుండా కిలోమీటర్ దూరంగా వెళ్లి వాహనాన్ని తిప్పుకుని రావాల్సి వస్తున్నది. ఒక్కోసారి రెండు కిలో మీటర్లు కూడా అవసరం లేకున్నా ప్రయాణించాల్సి వస్తున్నది. దీంతో పోలీసులకు పని తప్పుతుంది, కానీ మన పెట్రోల్ మాత్రం ఆవిరైపోతున్నది. యూటర్న్ ఉందనే కారణంగా పోలీసుల పర్యవేక్షణ కాస్త తగ్గిందనే చెప్పాలి. ఆ దారి గుండా అమాత్యులు పోయినప్పుడో, భారీగా వానలు పడి పైనుంచి సెంటింగ్స్ పడినప్పుడో తప్ప ట్రాఫిక్ గురించి ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. నిబంధనల పేరుతో చలాన్లు వేయడంలో పెట్టిన శ్రద్ధ ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదనే విమర్శలు కూడా కోకొల్లలు. ట్రాఫిక్ వ్యవస్థ ఇలా ఉంటే ఎన్ని బ్రిడ్జిలు నిర్మించినా, ఎన్ని రోడ్లు వెడల్పు చేసినా, ఎన్ని వన్‌వేలు పెట్టినా ట్రాఫిక్ పద్మ వ్యూహంలో చిక్కుకోక తప్పదు. వాహన దారుడు బాధలు అనుభవిం చకా తప్పదు!

- గుడిగ రఘు

నీ పార్టీలోకొస్తే ఏమిస్తవ్...?




జంధ్యాల రఘుబాబు
9849753298

ఇది గణాంకాల కాలం. ఇది ఇండ్లు మారే కాలం. కొత్త ఇండ్లు చూసుకునే కాలం. ఇండ్లు మార్చే, శుభ్రం చేసుకునే కాలం. ఇది కొత్త పాటలు పాడే కాలం. పక్షులన్నీ బయటకొచ్చి కూసే కాలం, అందులో కోయిలలుంటాయి మిగతావీ ఉంటాయి. కాకి కూత మనకిష్టం లేకపోయినా అది మనకు చేసే మంచిని చూడం. కొత్త విలువలంటూ పాత విలువల్ని, పాత మనుషుల్ని వదిలి కొత్త గూటిలోకి అడుగుపెట్టే కాలం. ఇది కలల్ని, కాలాన్ని, అవకాశాన్ని మార్చుకునే కాలం. పాత మనుషుల్నే కొత్తగా కలుసుకునే కాలం. ఇవన్నీ కాదు కాని ఇది ఇచ్చిపుచ్చుకునే కాలం. ఇవ్వడానికి, తీసుకోవడానికి, లాక్కోవడానికి, లాక్కున్నది పంచడానికి ఇది అనువైన కాలం. కాలం పరుగులు పెడుతున్న కాలంలో ఆ కాలనికి అనువుగా కదిలే కాలం.


అలా చెప్పుకుంటూ పోతే మొత్తం పేజీ నిండిపోతుంది. చట్టసభల్ని కొత్త కొత్త వాళ్లతో నిండడం చూస్తున్నాం. పేరంటంగా కాదు, అతిథిగానూ కాదు "మీ ఇంట" కొలువుండడానికే వస్తున్నాను అని మురిసిపోతూ చీమల మాదిరి మనుషులు అటూ ఇటూ పరుగులు పెడుతున్నారు. కొన్ని మినహా అవే రోడ్లు, అవే వాహనాలు, అదే మనుషులు కాని ట్రాఫిక్ రోజూ కొత్తగా కనిపిస్తుంది. ఎడమ వైపు పోయేవాళ్లు కుడివైపు పోయేవాళ్లు, మధ్యలో పోయేవాళ్లు పోతూనే ఉంటారు. యూ టర్న్ వచ్చేదాకా ఎవరి వేగం, ఎవరి గమ్యం ఏమిటో తెలియదు. గమ్మత్తుగా అనిపిస్తుంది కాని గమ్యస్థానం ముఖ్యమైనదని మరువరాదు. అందులో ఏ గమ్యం ఎవరికి ఎంత ప్రాముఖ్యత ఉందో, సంతరించుకుందో దాన్ని బట్టి ఏ యూ టర్న్ దగ్గర ఎవరు తిరుగుతారో మనం తెలుసుకోగలగాలి. ఒక్కోసారి అకస్మాత్తుగా కూడా తిరిగే జనాలుండొచ్చు, అది వారి "గమ్య" స్థానాన్నిబట్టి ఉంటుంది.

అప్పుడెప్పుడో వస్తు మార్పిడి అంటే బార్టర్ సిస్టం గురించి విన్నాం. ఇప్పుడు చూస్తున్నాం. అభివృద్ధి చెందుతున్న మానవుడు తన శ్రమని వస్తువుల్లో చూసుకొని తనక్కావలసినవి తీసుకొని తనకు వచ్చే వస్తువుల్ని చేసి మార్చుకున్నాడు. ఇప్పుడు ఆధునిక మానవుడు, అత్యాధునిక రాజకీయ మానవుడు వచ్చాడు. ప్రపంచమే చిన్నదైపోయిందని చెబుతారు, ఇదీ అంతే అన్నీ చిన్నవైపోయాయి విలువలతో సహా. మంచి మంచిగా కనపడదు, చెడు చెడుగా అనిపించదు. కనిపించగపోగా, అనిపించకపోగా రివర్సులో తారుమారుగా కనిపిస్తాయి ఒకదానికొకటి. ఆ.. ఇప్పుడు విలువలెక్కడున్నాయండీ, అన్నీ అడుగంటి పోయినాయని ఒక్క స్టేట్మెంట్ ఇస్తే మన పనైపోతుంది. ఇప్పుడున్న విలువలు అవి అని తెలుసుకోవాలి. అవి బాగా అనిపించనప్పుడు తెలియజేయాలి. సీదాగా తెలపడం చేతకానప్పుడు సోషల్ మీడియా ఉంది కదా, దాన్ని వాడుకోవాలి. అంతెందుకు సాఫ్టువేరు ఉద్యోగాలే తీసుకొండి, ఒకే కంపెనీలో చేసేవారికంటే అందులో చేసి రెండు మూడు కంపెనీలు మారి తిరిగొచ్చినవాళ్ళు అంతకుముందు వారికంటే ఉన్నత స్థాయిలో కూచుంటారు. మేము రిస్కు తీసుకున్నాము, ప్రమాదమని తెలిసీ అంతా తిరిగొచ్చామని తమ గొప్పతనం చెప్పొచ్చు. "ప్యాకేజీలు" ఊరకేరావు అని ఇంకెవరో చెప్పిన డవిలాగులను చెప్పొచ్చు కూడా.



నిజమే అనిపిస్తుంది పైపైన చూస్తే. ఒకే చెట్టు మీద నివసిస్తే ప్రయోజనమేముంది? అలా ఒక్కో చెట్టు మీద కొంత కాలం ఉండి రాకూడదూ అని చిలుక పలుకులు పలకొచ్చు. అలా చెట్టు మారడం, చెట్టేమిటి ఏకంగా అడవే మారడం నేటి రాజకీయ జీవులకు వచ్చి ఉండవలసిన విద్య. అందులోనే వాళ్లకి ఆనందం ఉంటే దానికి మనం అడ్డు చెప్పగలమా.

పార్టీలకు మించి కూటమి అన్నది పెద్ద భావన అంటే కాన్సెప్టు. కూటము అన్న పదంలోనుండి కూటమి వచ్చిందని వైద్యులు, రచయిత డా.పూర్ణచందు గారు ఈమధ్యే ఒక వ్యాసంలో రాశారు. అది చదివితే ఈ కూటమి అన్నది మంచిపనులకోసమా కాదా అన్న విషయం కూడా మనకు తెలిసిపోతుంది. ఇంకా శోధనలోకి పరిశోధనలోకి పోతే ఈ కూటమిలో కొన్నేళ్లు గడిచాక తమ ఉనికికే ప్రమాదం తెచ్చుకున్నామే అని బాధపడే పార్టీలూ ఉన్నాయి. మా పార్టీలోకి కాదు కాదు మా కూటమిలోకి వస్తే ఏం తెస్తావు, ఏమి ఇస్తావు అన్న మాట అటుంచి అసలు గల్లంతయ్యే వాళ్లూ ఉన్నారు. చివరికి నామరూపాల్లేకుండా వీధిలో పడే రోజులూ ముందుంటాయి. ఈ రాజకీయాల్లో అది మామూలే కదా అనుకుంటే సమస్యే లేదు. వారసులకోసం ఏం చేశావని తరువాత కొందరు ప్రశ్నలేస్తే చెప్పడానికి సమాధానమే సరిగా ఉండదు.



మా మిత్రుడు పిన్నధరి గారు ఇందాకే వాట్సప్పులో మంచి సందేశమొకటి పంపారు. అదేమంటే "అవసరాన్ని బట్టి మాట్లాడేవాళ్లు, ఆపదను బట్టి దగ్గరయ్యేవాళ్ళు ఎప్పటికీ ఉపయోగపడరు" అన్నది ఆ సందేశం. ఈ రాజకీయాలను, ఈ కూటకీయాలను గమనిస్తుంటే ఒక సందేహం కలిగింది, అదేమంటే వాళ్లు వేరేవాళ్లకు పనికిరారేమో కాని ఆ కూటమి వాళ్లకు, బయటనుండి మద్దతు ఇచ్చే వాళ్లకు మాత్రం మస్తు మస్తుగా ఉపయోగపడతారు, తమ ఉపయోగం చూసుకుంటారు. అలాగే కూటమి కదా అని తమ పక్కన ఫొటోలు పెట్టి మరీ గౌరవిస్తే త్వరలో పుత్రరత్నం ఫొటో కూడా గోడపై చేరుతుందని అనుకునేవాళ్లూ ఉంటారు. పెద్దాయన ఫొటో కూడా ఉండాలని అడిగేవాళ్లూ ఉండొచ్చు. ఏదేమైనా కాని, ఎలా జరిగినా కాని, ఇవన్నీ కూటమిలో పెద్దాయనకు నచ్చినన్ని రోజులు మాత్రమే అని గమనించాలి. ఇప్పటికే తమ ఫొటో గల్లంతైనవాళ్లు అనేక చోట్ల ఉన్నారన్న విషయం మరచిపోకూడదు. తరువాత కూటహా, కూటస్య, కూటోభ్యహా అని ఏదో సినిమాలో డైలాగు చెప్పుకున్నంత సులభంగా ఉండవు పరిస్థితులు. ■



వర్షాకాలం జాగ్రత్తలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తతోకలిసి కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించారు. ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఔటర్ రింగ్‌రోడ్‌ను యూనిట్‌గా తీసుకుని డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఇంటిగ్రేట్ చేయాలని చెప్పారు. ఔటర్ లోపల ఉన్న సీసీ కెమెరాలన్నింటినీ వీలైనంత త్వరగా కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరద తీవ్రత ఎక్కువగా ఉండే 141 ప్రాంతాలను గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ నీరు నిల్వకుండా తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఫిజికల్ పోలీసింగ్ విధానం ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలనీ, ఎఫ్‌ఎం రేడియో ద్వారా ట్రాఫిక్ అలర్ట్స్ హైదరాబాద్ ప్రజలకు అందించేలా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు సిబ్బంది కొరత లేకుండా హెూమ్ గార్డుల రిక్రూట్‌మెంట్ చేపట్టాలని ఆదేశించారు.

బోనాలు ఏర్పాట్లు చేయండి

- అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ట ఇనుమడించేలా ఆషాఢ బోనాలు నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గతంలో కంటే వైభవోపేతంగా ఆషాఢ జాతరలో ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. శనివారం హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఆషాఢ బోనాల జాతర సన్నాహక సమావేశం జరిగింది. సమావేశంలో హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. జూలై 7 నుంచి 29వ తేదీ వరకు ఈ జాతర నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోని మూడు వేలకు పైగా దేవాలయాలకు బోనాల జాతర నిర్వహణ నిమిత్తం రూ.25 కోట్లను గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్టు తెలిపారు. ఈ నిధులు విడుదలైన వెంటనే దేవాలయాల అలంకరణ, సౌకర్యాల కల్పన పనులు ప్రారంభించాలని చెప్పారు. 28 దేవాలయాల్లో ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. జూలై 21న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు, 22న రంగం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. జూలై 29న అక్కన్న మాదన్న దేవాలయంలో ఘటాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రమేష్‌కు కేటీఆర్ అభినందనలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారానికి ఎంపికైన తెలంగాణ బిడ్డ రమేష్ కార్తీక్ నాయక్‌కు మాజీ మంత్రి కే తారకరామారావు అభినందనలు తెలిపారు. రమేష్ రచించిన 'ఢావ్లో'- గోర్ బంజారా కథల సంకలనానికి కేంద్ర సాహిత్య అకాడమీ ఈ అవార్డుని ప్రకటించిందనీ, తెలంగాణ భావజాలం విస్తృత పర్చడంలో రమేష్ కృతకృత్యుడు అయ్యాడని పేర్కొన్నారు.

నష్టపరిహారం చెల్లించకుండానే పనులు

- అడ్డుకున్న నగరంపల్లి గ్రామ భూ బాధితులు



నవతెలంగాణ-గణపురం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన రైతులు శనివారం సింగరేణి అధికారులను అడ్డుకున్నారు. సింగరేణి ఓసి 3లో నగరంపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతుల భూములను అధికారులు సర్వే చేసి తీసుకున్నారు. కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. ఈ క్రమంలో శనివారం ఆ భూముల్లో సింగరేణి అధికారులు తవ్వకాలు చేపడుతుండగా బాధిత రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. అకౌంట్లో డబ్బులు వేయకుండానే సింగరేణి అధికారులు బలవంతంగా తమ భూముల్లో తవ్వకాలు చేపట్టారన్నారు. అడ్డుకుంటే దురుసుగా మాట్లాడుతున్నారని, తమను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసి త్రీ మేనేజర్ శ్రీనివాస్ రైతులపై దురుసుగా మాట్లాడారని తెలిపారు. సింగరేణి తీసుకున్న భూములకు నష్టపరిహారంగా తమ అకౌంట్లో డబ్బులు పడ్డాకే పనులు మొదలు పెట్టాలన్నారు. లేకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పాల బిల్లుల కోసం
పాడి రైతుల ఆందోళన

- హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై పాలు పారబోసి నిరసన
- వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్



నవతెలంగాణ-ఆమనగల్

పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు వెంటనే చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి కడ్తాల్ మండల కేంద్రంలో పాడి రైతులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. దాదాపు వంద లీటర్ల పాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ స్థానిక మిల్క్ సెంటర్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రెండు నెలలుగా బిల్లులు రాలేదన్నారు. పాడి పరిశ్రమనే నమ్ముకొని జీవిస్తున్న తమ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొలకరి వర్షాలతో వ్యవసాయ పనులతో పాటు పాఠశాలల ప్రారంభంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని చెప్పారు. కుటుంబాలు గడిచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు రావాల్సిన రెండు నెలల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు, పాడి రైతులు కడారి రామకృష్ణ, సుధాకర్, కృష్ణయ్య వెంకటేష్ జంగయ్య, మహేష్, చంద్రయ్య, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజు, రామచంద్రి ప్రశాంత్, అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విదేశాంగ విధానంపై ప్రభావం

సంకీర్ణ ప్రభుత్వంలో మోడీ సర్కారుకు సవాలు

- టీడీపీ, జేడీ(యూ) వంటి ప్రాంతీయ పార్టీలది కీలక పాత్ర
- నిపుణులు, విశ్లేషకుల అంచనా



న్యూఢిల్లీ : కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత రెండు దఫాలు కూడా ఎన్డీఏ కూటమే అధికారంలో ఉన్నప్పటికీ.. బీజేపీకి విస్పష్టమైన మెజారిటీ ఉండేది. అయితే, ఈ సారి మాత్రం బీజేపీకి అధికారానికి కావాల్సిన సంఖ్యలో సీట్లు రాలేదు. దీంతో కూటమిలోని టీడీపీ, జేడీ(యూ) వంటి కీలక మిత్రపక్షాల సాయంతో మోడీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే, సంకీర్ణ ప్రభుత్వంలో భారత విదేశాంగ విధానం ఎలా ఉండబోతుందన్న ప్రశ్నలు నిపుణుల నుంచి ఎదురవుతున్నాయి.

ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నాలుగు రోజులకే ఇటలీలోని పుగ్లియాలో జరుగుతున్న జీ7 సదస్సుకు ప్రధాని మోడీ వెళ్లారు. కొత్త సంకీర్ణ ఆధారిత ప్రభుత్వంలో టీడీపీ, జేడీ(యూ)లు కీలక పాత్రను వహించనున్నాయి. ఎన్డీఏ విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ఈ పార్టీలు కూడా ముఖ్య భూమికను పోషిస్తాయని నిపుణులు చెప్తున్నారు. టీడీపీ ఏపీపై దృష్టి సారించి.. ప్రాంతీయ ఆర్థిక సంబంధాలు, సాంకేతిక సహకారాన్ని పెంపొందించే విధానాల కోసం పట్టుబట్టొచ్చు. అదేవిధంగా, బీహార్ అభివృద్ధి కోసం జేడీయూ వాదిస్తుంది. అభివృద్ధి ప్రాజెక్టులు, ఆర్థిక సాయం వంటి వాటిపై నితీశ్ పార్టీ దృష్టి సారించే అవకాశమున్నది. మరోపక్క, కేంద్ర మంత్రి వర్గంలో అవకాశం విషయంలో మహారాష్ట్రలోని మిత్రపక్షాలైన ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం), రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన పార్టీలు ఇప్పటికే తమ అసంతృప్తిని ప్రదర్శించాయి. అయితే, ఈ క్లిష్టమైన సంకీర్ణ ప్రభుత్వంలో చట్టం మోడీ

సంకీర్ణ ప్రభుత్వం.. విదేశాంగ విధాన లక్ష్యాలను క్రమబద్ధీకరించడం సవాలుగా భావించవచ్చు అని అంటున్నారు. అయినప్పటికీ, చాలా ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యతల జాబితాలో విదేశాంగ విధానం అగ్రస్థానంలో లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు. బీజేపీ సంకీర్ణ భాగస్వాములు అంతర్జాతీయ విధాన రూపకల్పనపై దృష్టి పెట్టకుండా.. తమ ప్రాంత ప్రయోజనాల కోసమే ఎక్కువగా ఆలోచిస్తాయని అంటున్నారు. అయితే, విదేశంగ విధానంలో ప్రాంతీయ పార్టీల వ్యవహారం మోడీ 3.0పై అంతగా ప్రభావం చూపకపోవచ్చనీ, ప్రభుత్వాన్ని అస్థిరపర్చటానికి ఇది బలమైన కారణం కాకపోవచ్చని నిపుణులు చెప్తున్నారు. దౌత్యపరమైన చతురతను పరీక్షిస్తుందనీ, భారతదేశ అంతర్జాతీయ వ్యూహాలు, జాతీయ లక్ష్యాలు, సంకీర్ణ ఆధారిత సూక్ష్మ నైపుణ్యాలను ప్రతిబింబించేలా చూస్తుందని నిపుణులు అంటున్నారు.

కొత్త సంకీర్ణ ఆధారిత మోడీ ప్రభుత్వం.. కూటమిలోని టీడీపీ, జేడీ(యూ) వంటి పార్టీలతో సహా, దాని విదేశాంగ విధానం సంకీర్ణ డైనమిక్స్ ద్వారా ప్రభావితమవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. " టీడీపీ, జేడీ(యూ)లు వాటి ప్రాంతీయ ప్రయోజనాలు, రాజకీయ అజెండాలతో, భారతదేశ విస్తృత విదేశాంగ విధాన వ్యూహాన్ని ప్రభావితం చేస్తాయి. అలాగే, తమ ప్రాంతాలకు ప్రయోజనం చేకూర్చే విధానాలను ముందుకు తీసుకురావచ్చు. ఉదాహరణకు, ఈ పార్టీలు తమ ప్రాంతాల నుంచి గణనీయమైన సంఖ్యలో ప్రవాస భారతీయులు విదేశాలలో ఉంటే.. అలాంటి దేశాలతో బలమైన సంబంధాల కోసం లేదా వారి ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలను డిమాండ్ చేయగలవు. ఒక పొందికైన, వ్యూహాత్మక విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తూ సంకీర్ణ డిమాండ్లను సమతుల్యం చేసుకోవటం మోడీ ప్రభుత్వానికి క్లిష్టమైన సవాలుగా ఉంటుంది" అని నిపుణులు చెప్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ -శాలిగౌరారం

ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యనందించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం వల్లాల మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి నిధులు కేటాయించిందని చెప్పారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 6 వేల పాఠశాలలు మూసేశారని తెలిపారు. దశల వారీగా రూ.600 కోట్లతో అన్ని పాఠశాలలను మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అభయ హస్తంలో ఉన్న అన్ని పథకాలు అర్హులందరికీ అందిస్తామని, ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యనందించి పిల్లలకు బంగారు భవిష్యత్ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గాల వారీగా నిర్మించి ఇస్తామన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేశారు. ఎన్‌సీసీ స్పోర్ట్స్ గాను రూ.50వేలు అందజేశారు. వంట పరికరాల కొనుగోలుకు రూ.2 లక్షలా 50 వేలు అందజేశారు. ఆసిఫ్‌నగర్ కాలువను త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎర్ర రణిలా, వల్లాల ఎంపీటీసీ మాధగోని కవిత రామలింగయ్య, వల్లల మాజీ సర్పంచ్ ఇంతియాజ్, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, ఎంపీడీవో రేకల లక్ష్మయ్య, మండల విద్యాధికారి ఎం.నాగయ్య, వల్లాల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాగిణి, ఏపిఎం జానకి తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీ చూపిన
కవితా మార్గం చెరిగిపోనిది

- ఆయన స్ఫూర్తి నేటికీ కొనసాగుతోంది : కె ఆనందాచారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శ్రీ శ్రీ చూపిన కవితా మార్గం ఎన్నటికీ చెరిగిపోనిదని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి అన్నారు. శ్రీశ్రీ 41వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పై కవులు, రచయితలు శ్రీ శ్రీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనందాచారి మాట్లాడుతూ ఆయన అందించిన స్ఫూర్తి నేటికీ కొనసాగుతోందన్నారు. కష్టజీవికి ఇరువైపులా నిలిచేవారు కవి అని చెప్పారు. సామాన్యులను సైతం కవితా మార్గంలో నడిపించిన మార్గదర్శి శ్రీశ్రీఅని కొనియాడారు. నేటి సాహిత్యకారులు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయటం ద్వారా పురోగమన సాహిత్యం మరింత పదునెక్కుతుందని తెలిపారు. ఆ దిశగా సాహిత్యకారులు అడుగులు వేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు పూర్వ ప్రధానాచార్యులు మోతుకూరు నరహరి మాట్లాడుతూ కార్మిక, కర్షక పక్షం వహించిన తొలి కవి శ్రీశ్రీ అని తెలిపారు. పిల్లల కోసం శైశవగీతిని రాశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి, అనంతోజు మోహన్ కృష్ణ, సహాయ కార్యదర్శి సలీమ, నాయకులు మహేష్ దుర్గే, ముజాహిద్, రాజయ్య గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ బోర్డు ఏర్పాటు చేయాలి

- పంటకు భరోసా కల్పించాలి
- పామాయిల్‌కు హామీ ధర చట్టం చేయాలి
- రెండో పరిశ్రమ నిర్మాణం రైతు సంఘం పోరాటం ఫలితమే.. : పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర సదస్సులో వక్తలు



నవతెలంగాణ - అశ్వారావుపేట

"పామాయిల్ సాగుదారుల అభివృద్ధి కోసం ఆయిల్ పామ్ బోర్డు ఏర్పాటు చేయాలి.. పంటకు భరోసా కల్పించాలి.. పామాయిల్‌కు హామీ ధర చట్టం చేయాలి.." అని పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర సదస్సులో వక్తలు డిమాండ్ చేశారు. తెలంగాణ పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర సదస్సును రాష్ట్ర కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. దేశ సంపదకు మూలం రైతులు, శ్రామికులేనని, ఫెడరేషన్ పేరుతో పామాయిల్ సొమ్మును కొందరు గద్దల్లా తన్నుకు పోతున్నారని అన్నారు. వ్యవసాయం కోసం బడ్జెట్ కేటాయించడమే తప్ప కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి తగినంతగా ఖర్చు చేయడం లేదని అన్నారు. గతేడాది కేంద్ర ప్రభుత్వం రూ.730 కోట్లు కేటాయించి రూ.400 కోట్లు మాత్రమే నిధులు విడుదల చేసి అందులోనూ రూ.300 కోట్లే ఖర్చు చేసిందని తెలిపారు. కోటి ముప్పై లక్షల టన్నుల పామాయిల్‌ను భారతదేశం రూ.80 వేల కోట్లు వెచ్చించి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోందని, అదే మన దేశంలో పండిస్తే మనకు నూనెలు సమృద్ధిగా లభించడంతోపాటు విదేశీ మారక ద్రవ్యం వచ్చే అవకాశం ఉందన్నారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించే పంటకు భరోసా కల్పించినప్పుడే రైతు ధైర్యంగా సాగు చేస్తారని తెలిపారు. పామాయిల్ పంటకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ మాట్లాడుతూ.. పామాయిల్ టన్ను గెలలకు రూ.25 వేలు హామీ ధర ఇచ్చేలా కేంద్రం చట్టం చేయాలని డిమాండ్ చేశారు. పామాయిల్ సాగు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించినట్టుగానే తెలంగాణ పామాయిల్ రైతు సంఘం విస్తరించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తెలంగాణ రైతు సంఘం పోరాట ఫలితంగానే దమ్మపేట మండలం అప్పారావుపేటలో 2014లో రెండో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. రైతులు ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అంతకుముందు తెలంగాణా పామాయిల్ రైతు సంఘం ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను, దాని ద్వారా సాగుదారులకు ఎలా ఉపయోగం అనే అంశాలపై ఆయిల్ పామ్ గ్రోయర్స్ సొసైటీ అధ్యక్షులు తుంబూరు మహేశ్వర రెడ్డి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ చట్టంతో రూపొందిన సమాచార పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎలమంచిలి వంశీ క్రిష్ణ, అన్నవరపు సత్యనారాయణ, అశ్వారావుపేట గ్రోయర్స్ సొసైటీ బాధ్యులు ఆళ్ల నాగేశ్వరరావు, భువనేశ్వరిరెడ్డి పాల్గొన్నారు.



మా ఎమ్మెల్యేని వెతికి పెట్టండి

- కేసీఆర్ కనిపించడం లేదని గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదు.. వెతికి పెట్టాలంటూ బీజేపీ నాయకులు బండారు మహేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో శనివారం అంబేద్కర్ చౌరస్తాతో పాటు మున్సిపల్ కార్యాలయం, ఇందిరాపార్కు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేసీఆర్ కనిపించడం లేదంటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఇన్‌చార్జీ వీసీల పదవీకాలం పొడిగింపు

- తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగింపు
- జీవో విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పది విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ వీసీల పదవీకాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగాలని ఆదేశించింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం శనివారం జీవోలను విడుదల చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నియమించిన రెగ్యులర్ వీసీల పదవీకాలం గతనెల 21తో ముగిసిన విషయం తెలిసిందే. అదే రోజు సీనియర్ ఐఏఎస్ అధికారులకు ఇన్‌చార్జీ వీసీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రెగ్యులర్ వీసీలు నియామకం అయ్యే వరకు లేదంటే శనివారం వరకు వారి పదవీ కాలం ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది విశ్వవిద్యాలయాలకు సెర్చ్ కమిటీలను నియమించినా వాటి సమావేశాలను నిర్వహించలేదు. దీంతో వీసీల నియామకం ప్రక్రియ ఆలస్యమైంది. దీంతో తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఐఏఎస్ అధికారులే ఇన్‌చార్జీ వీసీలుగా కొనసాగుతారని పేర్కొంటూ ఉత్తర్వులను బుర్రా వెంకటేశం విడుదల చేశారు. దీంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ) ఇన్‌చార్జీ వీసీగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎం దానకిషోర్, జేఎన్టీయూ హైదరాబాద్ ఇన్‌చార్జీ వీసీగా విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) ఇన్‌చార్జీ వీసీగా వాకాటి కరుణ, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ వీసీగా విద్యుత్ శాఖ ముఖ్యకార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ, జేఎన్ఏఎఫ్ఏయూ ఇన్‌చార్జీ వీసీగా ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ) ఇన్‌చార్జీ వీసీగా రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ) ఇన్‌చార్జీ వీసీగా ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (పీఎస్‌టీయూ) ఇన్‌చార్జీ వీసీగా పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ) ఇన్‌చార్జీ వీసీగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ) ఇన్‌చార్జీ వీసీగా ఐఏఎస్ అధికారి కె సురేంద్ర మోహన్‌ను నియమించారు.

త్వరలో సెర్చ్ కమిటీల భేటీలు

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ ఉపకులపతులు (వీసీ)ల నియామకంపై ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. ఇప్పటికే సెర్చ్ కమిటీలను నియమించింది. అతి త్వరలోనే ఆయా కమిటీల సమావేశాలు జరిగే అవకాశమున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో పది వర్సిటీలకు 320 మంది ప్రొఫెసర్లు 1,382 దరఖాస్తులను సమర్పించిన విషయం తెలిసిందే. అత్యధికంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ)కు 208, ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)కు 193, పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ)కు 159, శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ)కు 158, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)కు 157, కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)కు 149, తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ)కు 135, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) హైదరాబాద్‌కు 106, పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ (పీఎస్‌టీయూ)కి 66 దరఖాస్తులొచ్చాయి. అత్యల్పంగా జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ)కు 51 దరఖాస్తులను సమర్పించారు.

లోటస్‌పాండ్‌లోని జగన్ ఇంటి వద్ద
అక్రమ నిర్మాణాల కూల్చివేత

నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ డివిజన్‌లో ఉన్న ఏపీ మాజీ సీఎం జగన్ నివాసం(లోటస్ పాండ్) వద్ద అక్రమ నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చేశారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో జీహెచ్‌ఎంసీ చర్యలు చేపట్టింది. గతంలో జగన్ భద్రత కోసం లోటస్‌పాండ్ వద్ద సెక్యూరిటీ రూమ్స్ ఏర్పాటు చేశారు. అయితే రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేశారంటూ పలువురి నుంచి జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదులు వచ్చాయి. ఈ మేరకు స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు శనివారం పోలీస్ బందోబస్తు మధ్య జగన్ ఇంటి ముందు ఉన్న నిర్మాణాలను జేసీబీల సాయంతో కూల్చివేశారు.



మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు

- రూ.10 లక్షల ప్రమాద బీమా
- ప్రధాన ప్రాంతాల్లో 'మహిళా శక్తి క్యాంటీన్లు' :మంత్రి సీతక్క

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

మహిళా సంఘాలు ప్రభుత్వమిచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ–గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో 'ఎస్‌హెచ్‌జీ–బ్యాంక్ లింకేజి వార్షిక రుణ ప్రణాళిక 2024–25'ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రూ.20వేల కోట్లను 3,66,273 సంఘాలకు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు చెప్పారు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామనీ, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల క్రింద రూ. 264.34 కోట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. ఇందుకోసం డిసెంబర్ 2023 నుంచి మార్చి 2024 వరకు అడ్వాన్స్‌గా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. సంఘాల మహిళలకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా, రూ.2లక్షల వరకు అప్పును కల్పించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్కూల్ యూనిఫామ్స్ కుట్టుపని మహిళా సంఘాలకు అప్పగించినట్టు తెలిపారు. అన్ని ప్రధాన ప్రాంతాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు.

మేడిగడ్డ కేసీఆర్ ప్రణాళికే

(మొదటిపేజీ తరువాయి)

పడేశారని తెలిపింది. రిపోర్టును అప్పటికే సాగునీటిశాఖ మంత్రి, సీఎం కేసీఆర్‌కు అందించినా సంతకం చేయలేదని ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు అప్పుడు ప్రతిపాదించిన నివేదికను రిటైర్డ్ ఇంజినీర్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందజేశారు. అనంతరం పీసీ ఘోష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం సబ్‌కాంట్రాక్టర్లను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. ఆయా సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి తీసుకుంటామని చెప్పారు. ఆయా కంపెనీల ఖాతాలు, బ్యాంకు స్టేట్‌మెంట్లు పరిశీలిస్తే ఎంత మొత్తం చేతులు మారిందనేది తెలుస్తుందని చెప్పారు. అసిస్టెంట్ ఇంజినీర్లను విచారణకు పిలవాలా ? వద్దా ? అనే అంశంపై కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు.

నోటీసులిస్తే రావాల్సిందే

విచారణకు రావాలని నోటీసులు ఇస్తే ఎవరైనా తప్పకుండా రావాల్సిందేనని జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. రాకుంటే ఏంచేయాలో తమకు తెలుసని చెప్పారు. ఈ విషయంలో తనకు అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని అఫిడవిట్లను పరిశీలించిన తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులను పిలుస్తామని చెప్పారు. ఏఈఈ, డీఈఈలను విచారించాలా ? వద్దా ? అన్నది తర్వాత ఆలోచిస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఇంజినీర్లతో విచారణ పూర్తయిందన్నారు. వాళ్ల నుంచి అఫిడవిట్లు వచ్చాక ముందుకు వెళ్తామన్నారు. మొత్తం పది నుంచి 15 మందికి సబ్ కాంట్రాక్టులు ఇచ్చారనీ, వాటి వివరాలను సేకరించే పనిలో కమిషన్ నిమగ్నమైనట్టు సమాచారం.

రుణమాఫీ ఎట్లా?

(మొదటిపేజీ తరువాయి)

తీరిస్తేనే కొత్త రుణాలను ఇస్తామంటూ బ్యాంకులు పేచీ పెట్టటంతో అన్నదాతకు మరిన్ని ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో కేసీఆర్ సర్కారు మాదిరిగా కాకుండా రుణమాఫీని ఏకకాలంలో చేసి తీరతామనీ, అది కూడా రూ.2 లక్షల వరకూ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అయితే ఇక్కడ నిధుల సమీకరణ అన్నది సర్కారుకు అతి పెద్ద సవాల్‌గా మారనున్నది. ఇందుకోసం బ్యాంకర్లను ఒప్పించేందుకు వీలుగా ఆర్థిక శాఖకు సీఎం స్పష్టమైన సంకేతాలనిచ్చారు. ముఖ్యంగా ఆర్బీఐ వద్ద ప్రభుత్వ బాండ్లను అమ్మకానికి పెట్టటం ద్వారా సర్కారు నెలకు రూ.8 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకూ నిధులను పోగేసుకుంటున్నది. ఇతరత్రా మార్గాల ద్వారా నెలకు రూ.15 వేల కోట్ల దాకా ప్రభుత్వానికి రాబడులు వస్తున్నాయి. వీటిలో సింహభాగం ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, భత్యాలు, అలవెన్సులు, కార్యాలయాల నిర్వహణకే పోతోంది. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ నిధుల సమీకరణకు రెండు మార్గాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వీటిలో ఒకటి బ్యాంకులను ఒప్పించి, మెప్పించి, ఏడాదికింత చొప్పున చెల్లిస్తామంటూ అంగీకరింపజేయటం. రెండోది హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చెల్–మల్కాజ్‌గిరి జిల్లాల చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను బ్యాంకుల వద్ద కుదువ పెట్టటం. ఇందుకోసం ఇప్పటికే తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) సేకరించిన (ల్యాండ్ బ్యాంక్) భూముల్లోంచి కొన్నింటిని వినియోగించుకునేందుకు ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా రంగారెడ్డి, మేడ్చెల్–మల్కాజ్‌గిరి జిల్లాల్లోని 760 ఎకరాల భూమిని కూడా గుర్తించినట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. తద్వారా రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకూ సమకూర్చుకోవచ్చనే అంచనాతో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది.

టీఎస్ఎన్‌పీడీసీఎల్‌కు సర్కార్ రూ.12,451 కోట్ల బకాయి

- ఎత్తిపోతలదే రూ.8,825 కోట్లు

నవతెలంగాణ–వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.12,451 కోట్లను బకాయిపడి వుంది. ఇందులో ఎత్తిపోతల పథకాలకు సంబంధించే రూ.8,825 కోట్లు బకాయిలుండడం గమనార్హం. దేవాదుల ఎత్తిపోతలకు సంబంధించి రూ.3,046 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.4,752 కోట్లను విద్యుత్ బిల్లులుగా రాష్ట్ర ప్రభుత్వం కంపెనీకి చెల్లించాల్సి వుంది. ఈ బకాయిలు కూడా ఏప్రిల్ మాసం వరకు పేరుకుపోయినవి కావడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు, ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన విద్యుత్ బకాయిలు వేల కోట్ల మేరకు పేరుకుపోయి వున్నాయి. వరంగల్ కేంద్రంగా వున్న టిఎస్ఎన్‌పిడిసిఎల్‌కు ఏప్రిల్ మాసాంతానికే మొత్తం రూ.12,451 కోట్లు బకాయిలుండడం చర్చనీయాంశంగా మారింది.

రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక

- ఏపీ మంత్రి నారాయణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

అమరావతిని అత్యుత్తమ రాజధానిగా తీర్చిదిద్దుతామని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. రాజధాని అభివృద్ధిపై శనివారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. 'రాజధాని అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధంగా ఉంది. రెండున్నరేండ్లల్లో నిర్మాణం పూర్తవుతుంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాము' అని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కేవలం 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలను రైతులు అందజేశారని అభినందించారు.

అప్పటి సీఎం చంద్రబాబుపై నమ్మకంతోనే స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చారని చెప్పారు.గతంలో రూ.48 వేల కోట్లతో రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించామని తెలిపారు. రూ. 9 వేల కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ తదితర మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. అనేక భవన నిర్మాణాలు ఆయా దశల్లోనే నిలిచి పోయాయని అన్నారు.

సీఎం చంద్రబాబునాయుడు మరోసారి రాజధానిని అభివృద్ధి చేసే బాధ్యతను నాపై ఉంచారని అన్నారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపిందని గుర్తు చేశారు. చెత్తపన్నుతో సామాన్యులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని చెప్పారు. నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో 11 లక్షల టిడ్కో ఇండ్లను నిర్మించామని, వాటిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని అన్నారు.

అవసరమేరకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా

- మంత్రి తుమ్మల ఆదేశం

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్



రైతుల అవసరం మేరకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేశామని రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆ విత్తనాల విలువ రూ. 61.15కోట్లు ఉంటుందని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తన కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన హామీమేరకు విత్తన ప్యాకెట్లు సరఫరా చేశాయా? లేదా? సరఫరా చేస్తే అవి రైతులకు చేరాయా? లేదా? అనే విషయాలను తనిఖీ చేయాలని సూచించారు.ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేయాలన్నారు. రెండు నెలల ముందుగానే ఎరువులు తెప్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. పంటల నమోదు ప్రక్రియ అనేది ఎలాంటి లోపాలకు తావులేకుండా పారదర్శకంగా జరగాలని కోరారు. అదేవిధంగా డ్రిప్, స్ప్రింక్లర్ల సౌకర్యం కేవలం ఆయిల్ పామ్ పంటకే కాకుండా ఇతర పంటలకు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, ఇతరశాఖల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను దేనికోసమైతే కేటాయించాలో, ఆ లక్ష్యాలను నెరవేర్చే విధంగా ఉపయోగంలోకి తీసుకొచ్చి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. విత్తనోత్పత్తి క్షేత్రాల్లో విత్తనాలను ఉత్పత్తి చేయడంతోపాటు పూలు, పండ్ల మొక్కలను తక్కువ ధరకు రైతులకు సరఫరా చేయాలని సూచించారు.పహడిషరీఫ్‌లో వక్ఫ్ భూముల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్లలో సబ్‌మార్కెట్‌ను ప్రారంభించేందుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. గతంలో సూచించిన విధంగా సౌరవిద్యుత్ యూనిట్లను నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలపై మార్కెటింగ్, గిడ్డంగుల అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎమ్‌డీ హరిత మాట్లాడుతూ 1,09,937 క్వింటాళ్ళ విత్తనాలను రైతులకు అందచేసామన్నారు. ఇంకా అవసరమైతే విత్తనాలు తెప్పించి ఇస్తున్నామని తెలిపారు. 15 జూన్ నాటికి 64,34,215 పత్తి ప్యాకెట్లు రైతులకు అందుబాటులో ఉంచామంటూ జూన్, జులై నెలల అవసరాలమేరకు అన్ని ఎరువులు తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. 7,97,194 మెట్రిక్ టన్నుల యూరియా, 75,278 మెట్రిక్ టన్నుల డీఏపీ 4,27,057 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 26,396 మెట్రిక్ టన్నుల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ కంపెనీల ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామనీ, నిర్దేశిత లక్ష్యాలమేర ఫలితాలు చూపని కంపెనీలకు నోటీసులు ఇచ్చామన్నారు. అలాంటి కంపెనీలపై వెంటనే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, హాకా ఇన్‌చార్జి ఎమ్‌డీ సత్యశారద, ఆగ్రో ఎమ్‌డీ కె. రాములు, వేర్ హౌస్ ఎమ్‌డీ జితేందర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఎమ్‌డీ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పీ. చంద్రశేఖర్ ఆజాద్‌కు సాహిత్య అకాడమీ బాల పురస్కార్



రమేశ్ కార్తీక్ నాయక్‌కు సాహిత్య అకాడమీ యువ పురస్కార్

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్రానికి చెందిన బంజార బిడ్డ, ప్రముఖ రచయిత రమేశ్ కార్తీక్ నాయక్‌కు ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమీ యువ పురస్కార్ వరించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరుకు చెందిన పమిడిముక్కల చంద్రశేఖర ఆజాద్‌కు సాహిత్య అకాడమీ బాల పురస్కార్ లభించింది. తెలుగులో పీ.చంద్రశేఖర ఆజాద్ రాసిన 'మాయాలోకం' నవల సాహిత్య అకాడమీ బాల పురస్కార్‌కు, రమేష్ రాసిన 'ఢావ్లో' గోర్ బంజారా కతలు'(చిన్న కథలు) యువ పురస్కార్‌కు ఎంపికయ్యాయి.

సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్ నేతృత్వంలో కార్యనిర్వాహక బోర్డు శనివారం సమావేశమై 24 మంది రచయితలను బాల పురస్కార్‌కు, 23 మంది రచయితలను యువ పురస్కార్ అవార్డులకు ఎంపిక చేసింది. ఇందులో తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, బెంగాళీ, ఆంగ్లం వంటి 23 భాషల్లో రచయితలు రాసిన పుస్తకాలకు అవార్డులను ప్రకటించింది. తెలుగులో తెలంగాణకు చెందిన రమేశ్ కార్తీక్ నాయక్ రాసిన 'ఢావ్లో' కు యువ పురస్కార్ లభించింది. తెలుగులో యువ పురస్కార ఎంపికకు ప్రొ. సూర్య ధనంజయ్, ఆర్ సీతారామరావు, సిఖామణి (కె సంజీవ రావు) లు జ్యూరీలుగా వ్యవహరించారు. తెలుగులో ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన పమిడిముక్కల చంద్రశేఖర ఆజాద్ రాసిన 'మాయాలోకం' పుస్తకానికి సాహిత్య అకాడమీ బాల పురస్కార్ వరించింది. అలాగే బాల సాహిత్య పురస్కారం ఎంపికకు డాక్టర్ సీహెచ్ లక్ష్మణ చక్రవర్తి, డీకే చదువుల బాబు, డాక్టర్ పీఎస్ గోపాలకృష్ణ జ్యూరీ సభ్యులుగా వ్యవహరించారు. సాహిత్య అకాడమీ ప్రత్యేకంగా నిర్వహించే కార్యక్రమంలో వీరికి అవార్డులు అందించనున్నారు. అవార్డు గ్రహీతలకు తామ్రపత్రం తో పాటు రూ. 50 వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్టు సాహిత్య అకాడమీ వెల్లడించింది.

సాహిత్యంలో వికసించిన..రమేష్‌కార్తీక్

తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా గోర్ బంజారా కుటుంబంలో(జాక్రాన్ పల్లి తండా) జన్మించిన రమేశ్ కార్తీక్ నాయక్ చదువుకునే నాటి నుంచే కవిత్వం, కథలు రాయడంపై మక్కువ పెంచుకున్నారు. ఆయన అసలు పేరు సునావత్ కార్తీక్ కాగా... మిత్రుడిపై అభిమానంతో రమేశ్ కార్తీక్ నాయక్‌గా పేరు మార్చుకున్నారు. గిరిజనుల జీవితాలు, మనస్తత్వాలు, సుఖ దుఃఖాలను లోతుగా పరిశీలించారు. ప్రపంచం ఎప్పటికప్పుడు మారిపోతూ కొత్త దారుల్ని వెతుకుతుంటే తన సమాజం ఇంకా అవే నమ్మకాల్ని గుడ్డిగా నమ్ముతూ గతంలోనే జీవిస్తోందని మదనపడ్డారు. తను చూసిన బతుకుల్ని, వెతల్ని, కథల్ని కవిత్వంలో చెప్పాలనుకున్నారు. ఆ క్రమంలో ఆయన రాసిన తొలి కవితా సంపుటి 'బల్దేర్ బండి' 2018లో ప్రచురణ పొంది, మంచి ప్రశంసలు అందుకుంది. కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన విద్యా సదస్సులో సన్మానం పొందారు. ఖమ్మంలో నవ స్వరాంజలి సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆ తర్వాత బల్దేర్ బండిలోని జారేర్ బాటి(జొన్నరొట్టెలు) అనే కవితను ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు సాహిత్యంలో ఒక పాఠంగా పొందుపరిచింది. ప్రస్తుతం సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైన ఢావ్లో కథా సంకలనంలోని 'పురుడు కథ' ఆంగ్లంలోకి అనువాదమైంది. ఎక్స్‌చేంజెస్ సాహిత్య అనువాద జర్నల్‌లో ఈ కథ ప్రచురితమైంది. అంతేకాక రమేశ్ కవితలు ఆంగ్లం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లోకి అనువాదమయ్యాయి.

పీ.చంద్రశేఖర ఆజాద్ జీవిత విశేషాలు

పీ. చంద్రశేఖర ఆజాద్ 1955 మే 22న గుంటురు జిల్లా భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలో పడివిముక్కల లక్ష్మణరావు, విజయలక్ష్మి దంపతులకు జన్మించారు. ఆయన తండ్రి ఉద్యోగాలను, మున్సబు పదవిని తిరస్కరించి కమ్యూనిస్టు ఉద్యమంలోకి వెళ్లారు. ప్రముఖ కమ్యూనిస్టు నేత మోటూరు హనుమంతరావు సహచరుడు, ఆత్మీయ మిత్రుడు లక్ష్మణరావు. తెలంగాణ పోరాట సమయంలో ఆరేండ్లు కడలూరు జైల్లో ఉన్నారు.

కేరళకు చెందిన ప్రముఖ కమ్యూనిస్టు నేత, మొదటి లోక్‌సభ ప్రతిపక్షనేత ఎ.కె గోపాలన్ లాంటి యోధులు జైలు జీవితంలో సహచరులుగా ఉన్నారు. ఆ తరువాత మూడో సంతానంగా పి చంద్రశేఖర ఆజాద్, నాలుగో సంతానంగా అక్క జెన్నీ, ఐదో సంతానంగా తమ్ముడు రాజశేఖర్ పుట్టారు. అంతకు ముందే మొదటి సంతానంగా వటూటిన్, రెండో సంతానంగా ప్రతిభ పుట్టారు. అయితే 1998లో వటూటిన్, ప్రతిభ చనిపోయారు. చంద్రశేఖర ఆజాద్ తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారు. అప్పటి నుంచి తల్లే పెంచి పెద్దవాణ్ని చేసింది. చంద్రశేఖర అమ్మ 2014లో చనిపోయారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి బీఏ పట్టా పుచ్చుకున్నారు. స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. సినిమా, టీవీ రంగంలోనూ రచయితగా, ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు. ఆయనకు భార్య పి.జానకి, కుమారుడు స్పందన్ ఉన్నారు. ఆయన విశ్రాంతి ప్రభుత్వోద్యోగి. ఆయన కథా, నవలా రచయితగా అనేక రచనలు చేశారు.

రచనలు

పీ.చంద్రశేఖర ఆజాద్ అనేక కథల పోటీలలో, నవలల పోటీలలో పాల్గొన్నారు. ఆయనకు అనేక బహుమతులు వరించాయి. ఈయన నవలలు అనేక పత్రికల్లో సీరియళ్లుగా ప్రచురింపబడ్డాయి. రోడ్డు మీద గులాబీ, పి.చంద్రశేఖర ఆజాద్ కథలు వంటి కథల సంపుటిలు, అహానికి రంగుండదు, ఫ్యామిలీ ఫొటో, అడవి, కిడ్నాప్ కిడ్నాప్, శ్వేతపత్రం, మహావక్షం, తెలిమబ్బుల ఛాయ, నాన్నకో ఉత్తరం, జీవనసంగీతం, పావురం, టుమై కంట్రీ విత్ లవ్, మనో ప్రస్థానం వంటి నవలలు, మూడ్స్ వంటి ఫీచర్, అందమైన పూలతోట, దేవతా! ఓ దేవతా!!, జమీందారు కోట వంటి పిల్లల నవలలు, మాహృదయం బాల సాహిత్యం వంటి రచనలు పుస్తక రూపంలో వచ్చాయి.

నవ్య వీక్లీ, సిపి బ్రౌన్ అకాడమీ నిర్వహించిన నవలల పోటీలలో ఫ్యామిలీ ఫొటో నవలకు తృతీయ బహుమతి, అమెరికా తెలుగు అకాడమీ (ఆటా), వార్త నిర్వహించిన నవలల పోటీలలో తెలిమబ్బుల ఛాయ నవలకు రూ. 30 వేల నగదు బహుమతి, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అట్లాంటా (తానా) నిర్వహించిన నవలల పోటీలో మనో ప్రస్థానం నవలకు ప్రోత్సాహక బహుమతి, ఆంధ్రభూమి నిర్వహించిన ఉగాది కథల పోటీలో రెండు విధ్వంసాలు కథకు ప్రోత్సాహక బహుమతులు వచ్చాయి.

తెలంగాణ సాహితీ అభినందనలు

కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన పీ. చంద్రశేఖర్ ఆజాద్, రమేష్ కార్తీక్ నాయక్‌కు తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ తరపున అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కే. ఆనందాచారి అభినందనలు తెలిపారు.

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

నేతమ్ (28)లకు గాయాలైనట్టు తెలిపారు. కాగా, మావోయిస్టుల నుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గడ్ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నది. గత రెండు నెలల వ్యవధిలోనే అబూజ్‌మడ్ అడవుల్లో వరుసగా భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. నక్సలైట్ల ఏరివేతే లక్ష్యంగా జరుగుతున్న ఆపరేషన్‌లో ఛత్తీస్‌గఢ్‌లోని నాలుగు జిల్లాలు నారాయణ్‌పూర్, కొండగావ్, కాంకెర్, దంతేవాడలకు చెందిన రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ ఏడాది మార్చి 27న బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు చనిపోయారు. ఏప్రిల్ 2న బీజాపూర్‌లోని గంగలూరు ఎన్‌కౌంటర్‌లో 13 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 16న కంకేర్‌లో 29 మంది, ఏప్రిల్ 30న అబూజ్‌మడ్‌లోని టెక్‌మెటాలో 10 మంది మావోయిస్టులు చనిపోయారు. మే 10న బీజాపూర్ జిల్లాలోని పీడియాలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇలా ఈ మూడు నెలల్లోనే వందమంది వరకు మావోయిస్టులు హతమై ఉంటారన్న అంచనాలున్నాయి.మావోయిస్టుల ఏరివేత పేరుతో అడవుల్లో బలగాల మోహరింపు తీవ్రమైంది. దీంతో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య వ్యూహ, ప్రతివ్యూహాలతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో టెన్షన్ పరిస్థితులు కొనసాగుతున్నాయి. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్ అడవులను బలగాలు చుట్టుముట్టాయి. గడిచిన ఆరు నెలల్లో 11 ఎన్‌కౌంటర్లలో 119 మంది మావోయిస్టులు చనిపోయారు. 2019 నుంచి వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టులు అధిక సంఖ్యలో నేలకొరుగుతున్నారు. అలాగే, ఎన్‌కౌంటర్లలో మావోయిస్ట్ అగ్రనేతలు ప్రాణాలు కోల్పోతుండటం వారికి మరింత ఆందోళన కలిగిస్తున్నది.2019లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 65మంది మావోయిస్టులు చనిపోయారు. 2020లో 36మంది, 2021లో 47మంది, 2022లో 30మంది, 2023లో 24మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. 2024లో ఇప్పటివరకు 131 మంది వరకు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం అయ్యారని లెక్కలు చెబుతున్నాయి. ఈ ఏడాది ఇదే సమయంలో 22 మంది పౌరులు, 10 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని సమాచారం.రెండేండ్ల క్రిందటి కేంద్ర హోంశాఖ లెక్కల ప్రకారం.. అబూజ్‌మడ్ అడవుల్లో 450మంది మావోయిస్టులు ఉన్నట్టు తెలుస్తున్నది. అయితే, ఈ రెండు మూడేండ్లలో దాదాపు 350మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కేంద్ర హోంశాఖ అంచనాల ప్రకారం ఇంకో 150 మంది మావోయిస్టులే ఉన్నట్టు అర్థమవుతున్నది. ఆ 150 మందిలో ఉన్నదంతా మావోయిస్ట్ పార్టీ టాప్ లీడర్లేనన్న ప్రచారం జరుగుతున్నది. వాళ్ళు కూడా అనారోగ్య సమస్యలు, వయస్సురీత్యా ఇబ్బంది పడుతున్నట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.

రాజకీయ హస్తమా?...పోలీసుల నిర్లక్ష్యమా?

- ఉట్కూరు ఘటనపై తీవ్ర విమర్శలు

నవతెలంగాణ – మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం చిన్న పొర్ల గ్రామంలో జరిగిన ఘటన పట్ల తీవ్ర విమర్శలు వెల్లుత్తుతున్నాయి. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ రోజుల్లోనూ ఇలాంటి ఘటనలు జరుగుతాయా? అని అనేకమంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పోలీసులు, ప్రజాప్రతినిధుల వైఖరిని తప్పుపట్టారు. పోలీసులు సకాలంలో పట్టించుకోకపోవడంతో ఈ ఘటన వెనక రాజకీయ హస్తమా? పోలీసుల నిర్లక్ష్యమా? ఉందా అన్న రీతిలో చర్చ నడుస్తోంది. ఉట్కూరు మండలం చిన్న పోర్లా గ్రామంలో దాయాదుల చేతిలో సంజీవ్ (28) అనే యువకుడు దారుణంగా హత్యకు గురయ్యాడు. ఎర్రగుండ్ల లక్ష్మప్పకు ఇద్దరు భార్యలు. మొదటి భార్యకు ఒకరు, రెండో భార్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. లక్ష్మప్ప తనకున్న 9 ఎకరాలను ముగ్గురు కుమారులకు సమానంగా పంచాడు. దీనిని మొదటి భార్య కుమారుడు వ్యతిరేకించాడు. సగం భాగం కావాలని పట్టుబట్టాడు. పోలీసుస్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. మొదటి భార్య కుమారుడు సంజయ్ గురువారం పొలంలో దున్నుతున్న సమయంలో రెండో భార్య కుమారులు అడ్డుకున్నారు.

దీంతో గొడవ పెరిగి పెరిగి సంజీవ్‌పై కర్రలు, గొడ్డళ్లతో దాడి చేసే స్థితికి వచ్చింది. అపస్మారక స్థితిలో ఉన్న సంజీవ్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంజీవ్ హత్య వెనకాల పోలీసుల నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చినా కనీసం స్పందించలేదనే విమర్శలు ఉన్నాయి.

హక్కులకోసం పోరాడే గొంతుకలను అణచే యత్నం

- అరుంధతి రాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిపై సీపీఐ(ఎం) ఖండన



న్యూఢిల్లీ : యూఏపీఏ(ఉపా) వంటి తీవ్రమైన సెక్షన్ల కింద రచయిత అరుంధతి రాయ్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతించడాన్ని సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. 14ఏండ్ల నాటి కేసులో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఇలా అనుమతి మంజూరు చేయడం దురుద్దేశంతో తీసుకున్న చర్య అని విమర్శించింది. ఐపీసీలోని 124ఎ, 153ఎ, 153బి, 504, 505, 13 ఉపా వంటి తీవ్రమైన సెక్షన్ల కింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతినివ్వడం చూస్తుంటే ప్రజల ప్రజాస్వామిక హక్కుల కోసం నినదించే గొంతుకలను అణచివేయాలని బీజేపీ ప్రభుత్వం భావిస్తోందని స్పష్టమవుతోందని పేర్కొంది. అరుంధతిరాయ్ ప్రాసిక్యూషన్‌కు అనుమతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) ఢిల్లీ శాఖ డిమాండ్ చేసింది.

సహమత్ ఖండన

రచయిత అరుంధతి రాయ్‌ను, విద్యావేత్త షేక్ షౌకత్ హుస్సేన్‌ను 14ఏండ్ల నాటి కేసులో ఉపా కింద ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతినివ్వడాన్ని సఫ్దర్ హష్మి మెమోరియల్ ట్రస్ట్ సహమత్ తీవ్రంగా ఖండించింది. ఎన్నికల ఫలితాల అనంతరమే ఇలా చేయడం చూస్తుంటే ఇది భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా తీసుకున్న ప్రతీకార చర్యే అని విమర్శించింది. వారిద్దరికీ మద్దతుగా నిలుస్తామని ప్రకటించింది. ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులందరూ తమ గళాన్ని వినిపించాలని కోరింది.

దోస్త్ రెండో విడతలో 42,016 వెబ్‌ఆప్షన్లు

- 18న సీట్ల కేటాయింపు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024–25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి రెండో విడతలో 28,695 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండో విడతలో 27,213 మంది దరఖాస్తు చేశారని తెలిపారు. రెండో విడతలో 42,016 మంది అభ్యర్థులు వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు. ఈనెల 18న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. దోస్త్ మొదటి విడతలో 1,04,784 మంది నమోదు చేసుకుంటే, 81,769 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేశారు. వారిలో 76,290 మందికి సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

మేడిగడ్డలో మొన్న భారీ బుంగ

- నిన్న 21వ గేటు ఎత్తివేత

నవతెలంగాణ–మల్హర్‌రావు

అన్నారం బ్యారేజీని మైమరపించే విధంగా కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి పరిస్థితి తయారైంది. అన్నారానికి బుంగలు పడినట్టుగా మేడిగడ్డ బ్యారేజీలోని 20, 21 పిల్లర్ల వద్ద ఇటీవల భారీ శబ్దంతో బుంగ పడిన విషయం తెలిసిందే. దాంతో మేడిగడ్డ 7వ బ్లాక్‌లో మొరాయించిన రెండు రేడియల్ గేట్లలో 21వ గేటును శుక్రవారం అధికారులు ఎత్తివేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 7వ బ్లాక్‌లో 12వ నెంబర్ నుంచి 22 వరకు మొత్తం 11 గేట్లు ఉన్నాయి. గోదావరి నదికి ప్రవాహం వస్తే మేడిగడ్డ బ్యారేజీకి ప్రమాదం లేకుండా అన్ని గేట్లు తెరిచినట్టు తెలుస్తోంది. 7వ బ్లాక్‌లో 20, 21 పిల్లర్ కుంగిపోవడంతో భారీ శబ్దం వచ్చింది. 20వ గేట్ దగ్గర ఏర్పడిన గొయ్యి 20 నుంచి 30 మీటర్ల లోతు ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. గొయ్యిని ఇటీవల తాత్కాలికంగా పూడ్చినా భారీగా వరదలు వస్తే ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. బ్యారేజీ గేట్లు అన్నీ పూర్తిగా ఎత్తేసినా మరింత నష్టం వాటిల్లే అవకాశం లేకపోదని అధికారులు పేర్కొన్నట్టుగా తెలుస్తోంది. మొరాయిస్తున్న 20వ గేటును ముక్కలుగా కట్ చేసి తొలగిస్తే ప్రాజెక్టులోని మొత్తం గేట్లన్నీ ఓపెన్ చేసినట్టు అవుతుంది. ఎగువ ప్రాంతంలో 120 ఫీట్లతో ఏర్పడిన బుంగ 130 మీటర్ల దిగువ ప్రాంతానికి చేరుకునే 300 ఫీట్ల వరకు విస్తరించినట్టు తెలుస్తోంది.

గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థులకు పోస్టింగ్‌లివ్వాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాబాద్

గురుకుల విద్యాసంస్థల్లో వివిధ కేటగిరీల్లో కొత్తగా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయ, అధ్యాపక అభ్యర్థులకు పోస్టింగ్‌లను వెంటనే ఇవ్వాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకుల విద్యాసంస్థల సొసైటీల పరిధిలో ఉద్యోగాల భర్తీకి అర్హత పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను తెలంగాణ గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డు (టీఆర్ఈఐఆర్బీ) ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,600 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసిందని పేర్కొన్నారు. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ), పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ), ఫిజికల్ డైరెక్టర్ (పీడీ), లైబ్రేరియన్, జూనియర్ లెక్చరర్ (జేఎల్), డిగ్రీ లెక్చరర్ (డీఎల్) వంటి పోస్టులకు సంబంధించిన ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నియామక పత్రాలను హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రెండు దఫాలుగా అందజేశారని గుర్తు చేశారు. నియామకపత్రాలు అందించిన వారికి పోస్టింగ్ ఇవ్వాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఈనెల ఆరు నుంచి ఎన్నికల కోడ్ తొలగిపోవడంతో పాఠశాలలు పున్ణ ప్రారంభమయ్యే నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని అభ్యర్థులు భావించారని పేర్కొన్నారు. కానీ కోడ్ ముగిసి పదిరోజులు కావస్తున్నా గురుకుల బోర్డు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా ఇప్పటివరకు పోస్టింగ్‌లు ఇవ్వకపోవడం సరైంది కాదని పేర్కొన్నారు. నాలుగు నెలలుగా పోస్టింగ్‌ల కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నిజాం కాలేజ్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

- పరిస్థితి విషమం

నవతెలంగాణ–ఓయూ

హాస్టల్ భవనంపై నుంచి దూకి ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని తార్నాకలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం కుదుర్మల్ల గ్రామానికి చెందిన ముల్కగల్ల రవి నిజాం కళాశాలలో ఎంఏ తెలుగు మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతడికి వర్సిటీ అధికారులు తార్నాకలోని ఇంటర్నేషనల్ హాస్టల్‌లోని ఎఫ్ 128 గదిని కేటాయించారు. శనివారం సాయంత్రం హాస్టల్ బిల్డింగ్ 2వ ఫ్లోర్ నుంచి రవి కిందకు దూకాడు. తోటి విద్యార్థులు అతనిని వెంటనే ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రీకర ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి నిమ్స్ ఆస్పత్రికి పంపించారు. ఆత్మహత్యాయత్నానికి ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. రవి తలకు బలమైన గాయమైందని, పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ఇదిలా ఉండగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమాలు ఆస్పత్రికి వెళ్లి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఒక అమ్మాయి తనను సతాయిస్తున్నదని రవి ఓ లేఖలో పేర్కొన్నాడు. మరోవైపు శుక్రవారమే అతడు ఆత్మహత్యాప్రయత్నం చేసినట్టు తెలిసింది. రవి సెల్ స్విచ్చాఫ్ చేసి వెళ్లిపోవడంతో మిత్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం పోలీసులు రవిని గుర్తించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వసతి గృహానికి వెళ్లి, అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేశాక.. ఆత్మహత్యకు యత్నించాడు.

కాంగ్రెస్‌కు ఇది పునరుజ్జీవనమేనా?

హస్తం పార్టీ మరింత పుంజుకోవాలి

రాజకీయ విశ్లేషకులు, నిపుణుల సూచన

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. గతంలో లోక్‌సభలో అత్యధికంగా 414 సీట్లు.. అత్యల్పంగా 47 స్థానాలు రెండింటినీ ఈ పార్టీ చూసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ మెజారిటీని తగ్గించటంలో విజయం సాధించి, తన సీట్లను పెంచుకోవటంలో సక్సెస్ పొందిన హస్తం పార్టీకి ఈ ఫలితాలు కొంత వరకు ఊపును తీసుకొచ్చాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



(ఫైల్)

న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ 99 స్థానాలను గెలుచుకున్నది. 2019లో గెలుచుకున్న స్థానాల సంఖ్య 52 కంటే ఇది దాదాపు రెట్టింపు. ముఖ్యంగా, బలమైన ప్రాంతీయ పార్టీలతో పొత్తుతో ఎన్నికలలో పోటీ చేసిన రాష్ట్రాల నుంచి హస్తం పార్టీకి డజన్ల కొద్దీ సీట్లు వచ్చాయి. "బీజేపీ కాంగ్రెస్-ముక్త్ భారత్ గురించి మాట్లాడింది. పార్టీ ఐసీయూలో ఉన్నదని చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఆ పార్టీ సజీవంగా ఉన్నట్టు చూపిస్తున్నాయి" అని రచయిత, రాజకీయ విశ్లేషకులు రషీద్ కిద్వాయ్ అన్నారు.

కాంగ్రెస్ బలహీనమైన స్థితి నుంచి పోరాడుతున్నందున పార్టీలో ఈ ఉత్సాహం నెలకొన్నదని విశ్లేషకులు చెప్తున్నారు. కాంగ్రెస్ తన చరిత్రలో తొలిసారిగా సాధారణ ఎన్నికల్లో 330 కంటే తక్కువ మంది అభ్యర్థులను నిలబెట్టిందంటున్నారు. " లోక్‌సభ ఫలితాల గణాంకాలు కాంగ్రెస్ పునరుద్ధరణను చూపుతున్నాయి. కానీ పునరుజ్జీవనం అనేది నిరంతర ప్రక్రియ. సమాధానం మధ్యలో ఎక్కడో ఉంటుంది" అని రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ అన్నారు.

సార్వత్రిక ఎన్నికల తర్వాత తన మొదటి ఇంటర్వ్యూలో ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఇది పునరుజ్జీవన క్షణమని ప్రజలు అనుకుంటున్నారు. కానీ అది నిజం కాదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లను ప్రశాంత్ కిషోర్ ఉదాహరించారు. "కర్నాటకలో, కాంగ్రెస్ ఒక విధంగా ఓడిపోయింది. కొన్ని నెలల క్రితం వారు తెలంగాణాను కైవసం చేసుకున్నారు. కానీ అక్కడ సాధారణ ఎన్నికల్లో కేవలం 50 శాతం సీట్లు సాధించారు. హిమాచల్ ప్రదేశ్‌లో అన్ని స్థానాల్లో ఓడిపోయింది." అని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. రాజస్థాన్, మహారాష్ట్రలలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాల ప్రదర్శన చక్కగా ఉన్నదని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో గత రెండు సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ క్లీన్‌స్వీప్ నమోదు చేయగా.. కాషాయ పార్టీ నుంచి కాంగ్రెస్ ఎనిమిది స్థానాలను కైవసం చేసుకున్నది. హర్యానాలో కూడా కాంగ్రెస్ ఐదు సీట్లు గెలుచుకున్నది. హర్యానా, రాజస్థాన్ ఫలితాలను బట్టి ఓబీసీలు, ముస్లింలు, దళితులు మళ్లీ పార్టీకి ఓటు వేయటం ప్రారంభించారని రషీద్ కిద్వాయ్ చెప్పారు. కాంగ్రెస్ పునరాగమనానికి మహారాష్ట్ర మంచి ఉదాహరణని ఆయన అన్నారు. అయితే, ఈ చెదురుమదురు ప్రదర్శనలు పాన్-ఇండియా పునరుజ్జీవనాన్ని చూపించవని ప్రశాంత్ కిషోర్ వాదించారు. "ఇది కాంగ్రెస్ పాన్-ఇండియా పునరుజ్జీవనం అయి ఉంటే, పార్టీ తన బలమైన స్థానాల్లో మెరుగ్గా పని చేసి ఉండేది" అని ఆయన వాదించారు.

కాంగ్రెస్-బీజేపీ ప్రత్యక్ష ఎన్నికల పోరాటాలు ఏమి సూచిస్తాయి?

రాజకీయ విశ్లేషకుడు అమితాబ్ తివారీ మాట్లాడుతూ.. ఇతర విషయాలతోపాటు, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవన అంశం బీజేపీతో ప్రత్యక్ష పోరాటంలో తెలుస్తుందని అన్నారు. "2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు 190 స్థానాల్లో ప్రత్యక్ష పోరు సాగించగా.. బీజేపీ 175 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ కేవలం 15 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇది బీజేపీకి 92 శాతం స్ట్రైక్ రేట్. కాంగ్రెస్‌కు 8 శాతమే. 2024 లోక్‌సభ ఎన్నికలలో, 215 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య ప్రత్యక్ష పోటీ కనిపించింది. బీజేపీ 153 స్థానాలను గెలుచుకున్నది. కాంగ్రెస్ 62 స్థానాలకు పెరిగింది" అని తివారీ చెప్పారు.

2024లో ప్రత్యక్ష పోరాటాలలో బీజేపీ స్ట్రైక్ రేట్ 70 శాతం కాగా, కాంగ్రెస్ స్ట్రైక్ రేట్ 8 శాతం నుంచి 30 శాతానికి భారీగా పెరిగింది. "కాంగ్రెస్ నికర సీట్ల లాభాలు బీజేపీతో ప్రత్యక్ష పోరాటాల నుంచి వచ్చాయి. ఇది కాంగ్రెస్‌కు పెద్ద నైతిక బలం" అని తివారీ చెప్పారు. నాలుగు రాష్ట్రాలు మహారాష్ట్ర, యూపీ, బీహార్, తమిళనాడులలో కాంగ్రెస్ దాని ఇండియా మిత్రపక్షాల మద్దతుతో పోరాడింది. 2024 లోక్‌సభ ఎన్నికలలో గెలిచిన 99 సీట్లలో 31 స్థానాల్లో మిత్రపక్షాలు దోహదం చేశాయి.



'వరుణ్ బేవరేజెస్'లో సీఐటీయూ ఘన విజయం

హెచ్ఎంఎస్‌పై చుక్క రాములు గెలుపు

- పట్టణంలో భారీ ర్యాలీ... కార్మికుల సంబరాలు
- ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమం కోసం కృషి : సీఆర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో ఉన్న వరుణ్ బేవరేజెస్ పరిశ్రమ (పెప్సీ) యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం సాధించింది. శనివారం జరిగిన ఎన్నికల్లో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందగౌడ్‌పై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు 59 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఎన్నికల్లో కార్మికులు సీఐటీయూ పక్షాన నిలబడి గెలిపించుకున్నారు. సీఐటీయూకు 129 ఓట్లు రాగా, హెచ్ఎంఎస్‌కు 70 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు మాట్లాడుతూ.. వరుణ్ బేవరేజెస్ పరిశ్రమలో 22 ఏండ్ల పాటు సీఐటీయూ విజయఢంకా మోగిస్తూ వచ్చిందని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో మాత్రం హెచ్ఎంఎస్‌కు అవకాశమిస్తే రెండేండ్ల కాలంలో కార్మికుల ప్రయోజనాల్ని దెబ్బతీసేలా ఒప్పందాలు చేసిందని విమర్శించారు. కంపెనీ యాజమాన్యం లాభాల కోసం కార్మికుల హక్కులు, సదుపాయాల్ని పణంగా పెట్టి కార్మిక ద్రోహిగా నిలిచిందన్నారు. రెండు దశాబ్దాల పాటు కంపెనీలో కార్మికుల మద్దతుతో గెలుస్తూ వచ్చిన సీఐటీయూ మెరుగైన వేతన ఒప్పందాలు చేసిందన్నారు. కార్మికులకు దక్కాల్సిన చట్టపరమైన హక్కులు, సదుపాయాల్ని సాధించి పెట్టిన చరిత్ర సీఐటీయూకు ఉందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో లేబర్ డిపార్ట్‌మెంట్ పరిశ్రమలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిపేందుకు ప్రయత్నిస్తే.. యాజమాన్యం కుట్రలు చేసి ఎన్నికలు జరగకుండా చేసిందన్నారు. పోలీసు బలగాల్ని మోహరించి కార్మికుల్ని భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. కంపెనీ యాజమాన్యం కార్మికుల పట్ల కక్షసాధింపు చర్యలకు పోకుండా సామరస్య పూర్వకంగా సమస్యల్ని పరిష్కరించేం దుకు ప్రయత్నించాలని కోరారు. కార్మికుల శ్రమ ఫలితంగానే కంపెనీల్లో ఉత్పత్తి సాధ్యపడు తుందని, తద్వారానే యాజమాన్యాలు లాభాలు గడిస్తున్నాయని చెప్పారు.

కార్మికుల శ్రమకు తగిన వేతనాలు, ఇతర సదుపాయాల్ని కల్పించాలని సీఐటీయూ కొట్లాడుతోందన్నారు. అందుకే అనేక కంపెనీల్లో కార్మికులు యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ జెండా వెనకాల ఉంటూ గెలిపిస్తున్నారని చెప్పారు. ఉద్యోగ భద్రత, కార్మికుల సంక్షేమమే సీఐటీయూ లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఓట్లేసి గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మల్లేశం, జి.సాయిలు, యూనియన్ ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బాగారెడ్డి, ప్రవీణ్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి, నాయకులు రవీందర్‌రెడ్డి, భీంరెడ్డి, ప్రేంకుమార్, షఫీ, పవన్‌కుమార్, మద్దూరు శివకుమార్, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

అలకనంద నదిలో పడిన టెంపో.. 14 మంది మృతి

మృతులు, క్షతగాత్రులు.. ఢిల్లీ శివారులోని నోయిడావాసులుగా గుర్తింపు

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ రుద్రప్రయాగ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రప్రయాగ్ నగరానికి ఐదు కిలోమీటర్ల ముందు బద్రీనాథ్ హైవేపై రైటోలి సమీపంలో ఓ టెంపో ట్రావెలర్ శనివారం మధ్యాహ్నం అలకనంద నదిలో పడిపోయింది. ఈ ఘటనలో 14 మంది మతి చెందారు. మరో 13 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురిని హెలికాప్టర్ల ద్వారా రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో టెంపో ట్రావెలర్‌లో దాదాపు 26 మంది ప్రయాణికులున్నట్టు సమాచారం. ప్రమాదం విషయం తెలుసుకున్న పోలీసు యంత్రాంగం, జిల్లా విపత్తు నిర్వహణ, డీడీఆర్ఎఫ్, ఇతర బందాలు ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపడుతున్నాయి. కాగా మతులు, క్షతగాత్రులు ఢిల్లీ శివారులోని నోయిడాకు చెందిన వారుగా అధికారులు గుర్తించారు. రైల్వేలైన్‌లో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు బాధితులను రక్షించేందుకు నదిలోకి దూకగా.. ఒకరు మతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. స్థానిక అడ్మినిస్ట్రేషన్, ఎస్‌డీఆర్ఎఫ్ బందాలు సంఘటనా స్థలంలో సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని పేర్కొన్నారు.

కోర్టు విచారణ వీడియోను తొలగించండి

సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ఎక్సైజ్ కేసులో కేజ్రీవాల్‌కు సంబంధించిన కోర్టు విచారణ వీడియోను సోషల్ మీడియా నుంచి తొలగించాలని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్‌కు, మరో ఐదుగురికి ఢిల్లీ హైకోర్టు శనివారం నోటీసులు జారీ చేసింది. మార్చి 28న కేజ్రీవాల్‌ను ట్రయల్ కోర్టులో ప్రవేశ పెట్టినప్పుడు తీసిన కోర్టు ప్రొసిడింగ్స్ వీడియోను సోషల్ మీడియాలో సునీతా కేజ్రీవాల్., మరికొందరు షేర్ చేశారు. ఢిల్లీ హైకోర్టు రూల్స్ 2021 ప్రకారం సోషల్ మీడియా ప్లాట్ ఫారాలలో కోర్టు ప్రొసీడింగ్స్‌కు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్ రికార్డింగ్ లను పోస్టు చేయకూడదు. ఈ నిబంధనలను ఉల్లంఘించి, వీడియో షేర్ చేశా రంటూ న్యాయవాది వైభవ్ సింగ్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ, అమిత్ శర్మలతో కూడిన ధర్మా సనం వీడియో షేర్ చేయడం కోర్టు ప్రొసిడింగ్స్‌ను ఉల్లంఘించనట్లవుతుందని పేర్కొంది. మార్చి 28న కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న దృశ్యాలను తన సోషల్ మీడియా ఖాతాల నుంచి వెంటనే తొలగించాలని సునీతా కేజ్రీవాల్‌తో పాటు మరో ఐదు గురిని ఆదేశించింది. ఆ వీడియో ఎక్కడున్నా తీసివేయాలంటూ ఫేస్‌బుక్, ఎక్స్, మేటా, యూట్యూబ్ తదితర సోషల్ మీడియా సంస్థలను ఆదేశిస్తూ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 9కి జాబితా చేసింది.

దక్షిణాఫ్రికా కొత్త అధ్యక్షుడిగా సిరిల్ రమాఫొసా

19న ప్రమాణ స్వీకారం



కేప్‌టౌన్ : దక్షిణాఫ్రికా కొత్త అధ్యక్షుడిగా సిరిల్ రమాఫొసా తిరిగి ఎన్నికయ్యారు. పాలక ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) నేత అయిన సిరిల్‌ను శుక్రవారం నేషనల్ అసెంబ్లీ ఎన్నుకుంది. రమాఫొసాకు 283ఓట్లు వచ్చాయని నేషనల్ అసెంబ్లీ మొదటి సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రేమండ్ జోండో ప్రకటించారు. మరో అభ్యర్థి జూలియస్ మలెమాకు కేవలం 44ఓట్లు వచ్చాయి. అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరం పార్లమెంట్‌ను ఉద్దేశించి రమాఫొసా ప్రసంగించారు. ఈ ఎన్నిక తనపై పెద్ద బాధ్యతను మోపిందని వ్యాఖ్యానించారు. తనకు మద్దతివ్వని వారితో కూడా కలిసి పనిచేస్తానని చెప్పారు. దారిద్ర్యం, నిరుద్యోగం, అసమానతలు ఈ మూడు సవాళ్లను ఎదుర్కొనేందుకు, అందరికీ సంక్షేమాన్ని సాధించేం దుకు శాంతి, న్యాయం, సుస్థిరత ప్రాతిపదికగా వివక్షారహిత ప్రజాస్వామ్య సమాజ లక్ష్యాలను సాధించేందుకు రాజ కీయ పార్టీలు మన రాజ్యాంగం పరిధిలో కలిసి కృషి చేయాలని తమ ఓట్ల ద్వారా ప్రజలు ఆకాంక్షి స్తున్నారని రమాఫోసా పేర్కొ న్నారు. జాతీయ ఐక్యతా ప్రభుత్వ మంటే కేవలం రెండు మూడు పార్టీల సంకీర్ణం కాదని, అనేక పార్టీలు ఒక తాటిపైకి వచ్చి పాలన సాగిస్తా యని తెలిపారు. మన దేశ చరిత్ర లో ఇదొక చారిత్రక తరుణమని అన్నారు. మన రాజ్యాంగబద్ధమైన ప్రజా స్వామ్యాన్ని, చట్టబద్ధ పాలనను పెంపొందించడానికి మనందం కలిసి కట్టుగా పనిచేయాల్సి వుందన్నారు. దేశ పాలనా రాజ ధాని అయిన ప్రిటోరియాలో 19న రమాఫొసా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ఓఎంఆర్ షీట్‌లను రీ వాల్యుయేషన్ చేయాలి

- కోర్టు పర్యవేక్షణలో నీట్‌పై దర్యాప్తు జరగాలి
- న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు
- నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించండి : అభ్యర్థుల డిమాండ్


న్యూఢిల్లీ : నీట్ స్కామ్‌పై మరో పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలైంది. స్కోర్లు ఇవ్వడంలో తేడాలున్నాయని, అందువల్ల అందరి ఒ.ఎంఆర్ ఆన్సర్ షీట్‌లను మళ్లీ పూర్తిగా రీ వాల్యుయేషన్ చేయాలని, అభ్యర్థులకు తిరిగి ర్యాంకులివ్వాలని, కోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని ఆ పిటిషన్ పేర్కొంది. మే 5న జరిగిన నీట్ పరీక్షకు హాజరైన 8మంది విద్యార్థులు 32వ ఆర్టికల్ కింద ఈ రిట్ పిటిషన్ వేశారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు

ఓఎంఆర్ షీట్‌లతో పోలిస్తే విద్యార్థులు వారి స్కోరు కార్డులపై భిన్నమైన మార్కులు నమోదయ్యాయి. గ్రేస్‌మార్కుల వల్ల ఈ తేడాలు రాలేదు. పైగా వీరు, గ్రేస్ మార్కులు కలిపిన కేంద్రాలకు చెందిన విద్యార్థులు కూడా కాదు. సాధారణంగా 720కి 720 మార్కులు సాధించేవారు ముగ్గురు లేదా నలుగురు వుంటారు కానీ ఈసారి ఏకంగా 67మంది అభ్యర్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయి. కనివినీ ఎరుగని రీతిలో కటాఫ్ మార్కులు, సగటు మార్కులు పెంచడం వల్లనే ఈ పరిస్థితి ఎదురైందని ఆ పిటిషన్ పేర్కొంది.

జూన్ 4న ఫలితాల ప్రకటన, 6న ఫలితాలపై అడిగిన ప్రశ్నలకు వివరణ ఇస్తూ ఎన్‌టిఎ జారీ చేసిన పత్రికా ప్రకటనలు కూడా అక్రమమైనవని, చెల్లవని ప్రకటించాల్సిందిగా వారు కోరారు.

అందరికీ మళ్లీ పరీక్ష పెట్టండి

నీట్ పరీక్షను దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాల్సిందిగా అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రేస్ మార్కులు కలిపిన 1563 మంది విద్యార్థులకు మళ్లీ



పరీక్ష నిర్వహిస్తామని ఎన్‌టిఎ ప్రకటించిన మరుసటి రోజు ఆందోళనకారులు తమ మిగిలిన డిమాండ్ల సాధనకై కేంద్ర విద్యాశాఖ కార్యాలయానికి ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే ఈ అవకతవకలపై దర్యాప్తు చేపట్టి, చర్యలు తీసుకోవాలని కోరారు. లోపాలు, లొసుగులు వున్నాయని తేలితే ఎన్‌టిఓలో జవాబుదారులెవరో నిర్ధారిస్తామని కేంద్ర మంత్రి దేవేంద్ర ప్రధాన్ చెప్పారు. తమ డిమాండ్లన్నీ నెరవేరేవరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులొక్కటే సమస్య కాదని, అనేక అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడానికి ఎన్‌టిఎ సిద్ధంగా వుందని మంత్రి ప్రధాన్ చెప్పారు. కౌన్సెలింగ్ ప్రక్రియ కూడా అనుకున్న విధంగా సాగుతుందన్నారు. తమ అభ్యంతరాలన్నీ పరిష్కారమయ్యేవరకు కౌన్సెలింగ్ జరగరాదని ఆందోళనచేస్తున్న అభ్యర్థులు కోరారు.

నీట్ స్కామ్‌పై సిబిఐ దర్యాప్తు చేపట్టి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కేంద్రానికి ఒక లేఖ రాశారు. సమస్యలు పరిష్కారం కాకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే దొడ్డిదారిన వెళ్లేల వారందరూ లబ్ది పొందుతారని, రోజుకు 16గంటలు కష్టపడి చదివిన వారు ఇబ్బందులు పడతారని డాక్టర్, సామాజిక కార్యకర్త భూపేంద్ర చౌరాసియా వ్యాఖ్యానించారు. నీట్ అభ్యర్థులతోపాటు ఐఎఫ్ఎంఎస్ (ఇండియన్ ఫారిన్ మెడికల్ స్టూడెంట్స్) ప్రతినిధి బృందంలో ఆయన కూడా వున్నారు.

జపాన్ నుంచి రక్తాన్ని తెప్పించి.. గర్భస్థ శిశువును కాపాడిన ఎయిమ్స్ వైద్యులు

గర్భిణిది అరుదైన బ్లడ్ గ్రూప్ కావడం వల్లే సమస్య

న్యూఢిల్లీ : అత్యంత అరుదైన రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళకు న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు మత శిశువు జన్మించకుండా కాపాడారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం... హర్యానాలోని గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఏడుసార్లు గర్భం ధరించి, అన్నిసార్లూ గర్భంలోనే శిశువును కోల్పోయింది. ఎనిమిదోసారి గర్భం ధరించడంతో ఆ దంపతులు న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిని సంప్రదించారు. ఆమెకు ఆయా పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె శరీరంలోని యాంటీబాడీస్ గర్భంలోని శిశువుకు ముప్పుగా పరిణమిస్తున్నాయని గుర్తించారు. గర్భిణి రక్తం ఆర్‌హెచ్ నెగెటివ్ గ్రూప్ అని, అది ఆమె గర్భంలోని శిశువు బ్లడ్ గ్రూపునకు భిన్నమైనదని గుర్తించారు. ఆ గర్భస్థ శిశువును ప్రాణాలతో కాపాడాలంటే, ఇంట్రాయుటెరిన్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ చేయడం ఒకటే ఏకైక మార్గమని నిర్ణయించారు. ఆర్‌హెచ్ నెగెటివ్ బ్లడ్ గ్రూప్ గలవారు లక్ష మందిలో ఒకరే ఉంటారు. భారత దేశంలో ఈ రక్తం గలవారు ఒకరు కనిపించినప్పటికీ, రక్తదానం చేయడానికి ఆ వ్యక్తి నిరాకరించారు. వెంటనే ఇంటర్నేషనల్ బ్లడ్ రిజిస్ట్రీకి సమాచారం అందించారు. జపాన్‌లోని రెడ్ క్రాస్ సొసైటీ స్పందించి ఈ రక్తాన్ని భారత్‌కు పంపించింది. 48 గంటల్లో ఈ రక్తం న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌కు చేరుకుంది. వెంటనే ఆ గర్భిణి గర్భంలోని శిశువుకు ఈ రక్తాన్ని ట్రాన్స్‌ఫ్యూజ్ చేశారు. దీంతో ఆమె ఆరోగ్యవంతమైన ఆడ శిశువుకు జన్మనిచ్చింది.

మోడీ ప్రమాణం రోజున చిరుత..!

బీజేపీకి సీట్లు తగ్గినా..టాపిక్ డైవర్ట్ చేయటమే టార్గెట్

- విపరీత ప్రచారం కల్పిస్తున్న టీం
- ఇందులో పలువురు జర్నలిస్టులు, న్యాయవాదులు
- కాషాయ ఎజెండాను మోస్తూ ప్రజల మెదళ్లను ప్రభావితం చేస్తున్న వైనం



న్యూఢిల్లీ : మోడీ ప్రమాణ స్వీకారం రోజున చిరుత కనిపించిందంటూ గోడి మీడియా తెగ ప్రచారం చేసింది. బీజేపీ సీట్లు తగ్గి..ఎన్డీఏ సంకీర్ణం ఉంటుందా..అన్న విషయాలపై చర్చ నడిచింది. ఈ టాపిక్‌ను డైవర్ట్ చేయటానికి దేశంలోని పలు మీడియా ఛానెళ్లు, వార్తపత్రికలు, అందులోని జరల్నిస్టులు, మరికొందరు స్వయం ప్రకటిత మేధావులు, న్యాయవాదులు.. మోడీకి మెహర్బానీ చాటుకుంటున్నారు. 2014లో మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చింది మొదలు.. కొన్ని మీడియా ఛానెళ్లు పని కట్టుకొని మరీ కాంగ్రెస్ వంటి ప్రధాన ప్రతిపక్షంతో పాటు ఇతర విపక్షాలను విమర్శించటం, బీజేపీ ఎజెండాను మోయటం చేశాయి. ప్రజలను తీవ్రంగా ప్రభావితం చేయటంలో ఈ మోడీ 'టీం' విజయం సాధించింది. అయితే, 2024 ఎన్నికల్లో మాత్రం ప్రజలు మోడీనే కాదు.. వీరి మాటలనూ నమ్మలేదు.. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఆశించినన్ని సీట్లను దక్కించుకోలేకపోయినప్పటికీ.. ఎట్టకేలకు సంకీర్ణంతో గట్టెక్కి అధికారాన్ని చేజిక్కించుకోగలిగింది. ప్రధానిగా మోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమాన్ని వీక్షించటానికి మోడీ పల్లకి మోస్తున్న ఈ 'టీం'కు కూడా ఆహ్వానం అందటం గమనార్హం. అయితే, వీరికి ఆహ్వానం అందటం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని రాజకీయ విమర్శకులు అంటున్నారు.

ఆప్ఇండియా అనే ఒక రైట్‌వింగ్ న్యూస్‌వెబ్‌సైట్‌ను నడుపుతున్న నుపుర్ శర్మకు కూడా ఆహ్వానం అందింది. 'హిందూత్వ బ్లాగ్'గా పేరు తెచ్చుకున్న ఈ వెబ్‌సైట్‌లో మొత్తం బీజేపీ, మోడీ అనుకూల వార్తలు, హిందూత్వ ఎజెండాను మోస్తూ చేసే ప్రచారమే ఎక్కువ. అయితే, ఈ వెబ్‌సైట్ ఎప్పుడూ విద్వేషాన్ని చిమ్ముతుంటుందనీ, అలాంటి బ్లాగ్‌ను నడిపే వ్యక్తికి ఆహ్వానం ఏమిటనీ పలువురు ప్రశ్నిస్తున్నారు.

సుదర్శన్ న్యూస్ చీఫ్ సురేష్ చవాన్కేకు సైతం ఆహ్వానం అందింది. మీడియా పేరుతో ద్వేషపూరితమైన ప్రసంగాలతో చర్చలు నడిపే ఈయన.. ఒక మతాన్ని చెడుగా చూపించటంలో అనేక ప్రయత్నాలు చేశాడు. ఒక మతాన్ని ఆర్థికంగా బహిష్కరించాలని కూడా ఆయన ఒకానొక సమయంలో పిలుపునిచ్చాడు. హిందూ రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే చంపేస్తానని ప్రమాణాలు కూడా చేశాడు.

భౌగోళిక రాజకీయ, సాధారణ నిపుణుడిగా పేరున్న రోషన్ సిన్హా ట్విట్టర్‌కు.. రైట్‌వింగ్‌కి ఇష్టమైన ట్విట్టర్ ఖాతా అని పేరున్నది. పాలస్తీనాపై నకిలీ వార్తలు ప్రచారం చేయటంతో తమిళనాడు పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. అలాగే, వందలాది ఇస్లామాఫోబిక్ ట్వీట్లు చేస్తూ విద్వేషాన్ని ప్రచారం చేస్తున్నాడు. మోడీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో ఉన్న ఇండియా టుడే జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్ చుట్టూ పారిశుధ్య సిబ్బంది నిలబడి ఉన్న ఫోటోను చూపెడుతూ.. "పారిశుద్ధ్య సిబ్బంది సరైన స్థలంలో ఉన్నారు" అనే శీర్షికతో రోషన్ సిన్హా పంచుకోవటం గమనార్హం.

న్యాయవాదిగా ఉన్న సాయి దీపక్ కూడా ఈ టీంలోని వ్యక్తే. పలు డిబేట్లలో హిందూత్వకు, పరోక్షంగా మోడీ సర్కారుకు అనుకూలంగా వ్యవహరిస్తాడనే పేరు ఆయనకు ఉన్నది. అలాగే, 'స్టింగ్ రివీల్స్' అంటూ వివాదాస్పద కంటెంట్‌ను ప్రచారం చేసే వినోద్ కూడా ఈ జాబితాలోనే ఉన్నాడు. ఓన్లీ ఫ్యాక్ట్ అనే ఫ్యాక్ట్ చెక్ వెబ్‌సైట్‌ను నడుపుతున్న విజయ్ పటేల్.. ఎక్కువగా లెఫ్ట్ భావజాలంతో నడిచే మీడియా సంస్థలను లక్ష్యంగా చేసుకుంటారు. సదరు సంస్థలను తూలనాడిన సందర్భాలూ అనేకం ఉన్నాయి.

ప్రొఫెసర్ ఆనంద్ రంగనాథన్.. కాశ్మీర్‌లో "ఇజ్రాయిల్ లాంటి పరిష్కారం" కోసం పిలుపునిచ్చారు. హిందూత్వను సమర్థించే ఈయన.. మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా డిబేట్లలో పాల్గొంటాడు. ఈయనతో పాటు న్యూస్ 18 ఇండియాకు చెందిన అమన్ చోప్రా, రూబికా లియాఖత్, అమిష్ దేవగన్‌లు, టైమ్స్ నౌకు చెందిన నవికా కుమార్, ఆజ్ తక్‌కు చెందిన సుధీర్ చౌదరి, చిత్రా త్రిపాఠిలు ఆహ్వానిత జాబితాలో ఉన్నారు. వీరంతా జర్నలిజంలో ఉంటూ మోడీ అనుకూల విధానాన్ని అనుసరిస్తారనీ, వారు చెప్పే వార్తలూ, చేసే డిబేట్లు కూడా దానిని ప్రతిబింబిస్తాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు.

ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్. తొలిసారి 20 జట్లు పోటీపడుతున్న మెగా ఈవెంట్. అగ్రజట్లు సూపర్8 దశకు చేరుకునేందుకు అనువుగా గ్రూప్ దశ డ్రా ప్రణాళిక చేశారనే విమర్శలు ఆరంభంలో వినిపించాయి. కానీ ప్రతి గ్రూప్‌లో పసికూనలు పంజా విసిరాయి. ప్రీ టోర్నమెంట్ సీడింగ్ సాధించిన జట్లను సూపర్8 దశకు చేరకుండా నిలువరించాయి. ప్రతి గ్రూప్‌లోనూ ఓ సంచలనం నమోదు కాగా.. దాదాపుగా అన్ని గ్రూప్‌ల్లోనూ సూపర్8 అర్హత ప్రక్రియ అత్యంత ఉత్కంఠ రేపింది!.

ప్రతి గ్రూప్‌లో సంచలనమే!

- కివీస్, పాక్, శ్రీలంక నిష్క్రమణ
- ఉత్కంఠరేపిన సూపర్8 అర్హత

ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్

నవతెలంగాణ క్రీడావిభాగం



అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న టీ20 ప్రపంచకప్ ఆరంభానికి ముందే సూపర్8 చేరబోయే జట్లను అంచనా వేసి సీడింగ్ కేటాయించారు. భారత్ (ఏ1), పాకిస్థాన్ (ఏ2), ఇంగ్లాండ్ (బి1), ఆస్ట్రేలియా (బి2), న్యూజిలాండ్ (సీ1), వెస్టిండీస్ (సీ2), దక్షిణాఫ్రికా (డీ1), శ్రీలంక (డీ2)లు సూపర్8 దశ షెడ్యూల్ కోసం ముందుగానే సీడింగ్ దక్కించుకున్నాయి. ప్రతి గ్రూప్‌లో రెండు జట్లకు సీడింగ్ ఇవ్వగా.. దాదాపుగా ప్రతి గ్రూప్‌లో సంచలనాల మోత మోగింది. గ్రూప్-ఏలో పాకిస్థాన్, గ్రూప్-సిలో న్యూజిలాండ్, గ్రూప్-డిలో శ్రీలంకలు గ్రూప్ దశను దాటలేకపోతున్నాయి. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్ సైతం సూపర్8కు చేరుకుంటుందా? అనే అనుమానాలు ఉండేవి. ఓమన్‌పై భారీ విజయంతో ఇంగ్లాండ్ ఇప్పుడు ఫేవరేట్‌గా నిలిచినా.. అంతకుముందు జోశ్ బట్లర్ సేన తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంది.

పాకిస్థాన్‌కు పంచ్

గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్‌లతో పాటు పసికూనలు ఐర్లాండ్, కెనడా, అమెరికా (యుఎస్ఏ) చోటుచేసుకున్నాయి. బలమైన భారత్, పాకిస్థాన్‌లు ఇతర మూడు జట్లపై అలవోక విజయాలు సాధించటం సహజమే అనిపించింది. కానీ ఆతిథ్య అమెరికా అద్భుతం చేసింది. కెనడాను చిత్తు చేసిన ఉత్సాహంలో అమెరికాను సూపర్ ఓవర్లో ఓడించింది. పాక్‌పై అమెరికా విజయంతో యుఎస్ఏలో ఒక్కసారిగా క్రికెట్, టీ20 ప్రపంచకప్ గురించి ప్రజలు గూగుల్‌లో అన్వేషించటం మొదలెట్టారు. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో పాకిస్థాన్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌కు ముందే సూపర్8 బెర్త్‌ను యుఎస్ఏ సొంతం చేసుకుంది. 2022 టీ20 ప్రపంచకప్‌లోనూ గ్రూప్ దశలోనే నిష్క్రమించాల్సిన పాకిస్థాన్.. నెదర్లాండ్స్ అద్భుతంతో ఫైనల్ వరకు చేరుకుంది!.

నిలిచిన ఇంగ్లాండ్!

డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లాండ్‌కు గ్రూప్-బిలో వాతావరణ పరిస్థితులు షాక్ ఇచ్చాయి. స్కాట్లాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం కావటంతో సూపర్8 అవకాశాలే సన్నగిల్లాయి. ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో ఓటమి ఆ జట్టును మరింత కుంగదీసింది. కానీ ఓమన్‌పై స్వల్ప లక్ష్యాన్ని 101 బంతులు ఉండగానే ఛేదించిన ఇంగ్లాండ్.. నెట్‌రన్‌రేట్‌ను అమాంతం మెరుగుపర్చుకుంది. గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో నమీబియాపై విజయం సాధిస్తే ఇంగ్లాండ్ సూపర్8కు చేరుకోగలదు. ఆస్ట్రేలియా, స్కాట్లాండ్ మ్యాచ్ ఫలితం వ్యత్యాసంతో ఇంగ్లాండ్ అవకాశాలు ఏమాత్రం ఆధారపడి లేవు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌లకు ఓమన్, నమీబియా, స్కాట్లాండ్ ఏమాత్రం పోటీ ఇవ్వలేవు. కానీ ప్రతికూల వాతావరణ పరిస్థితులు గ్రూప్-బి సూపర్8 రేసు కాస్త ఆసక్తికరం చేశాయి.

కివీస్ ఖేల్ ఖతం

ప్రపంచ క్రికెట్‌లో అత్యంత నిలకడగా రాణిస్తున్న జట్లలో న్యూజిలాండ్ ముందుంటుంది. ఐసీసీ ఈవెంట్లలో న్యూజిలాండ్ ట్రాక్ రికార్డు అమోఘం. కనీసం సెమీఫైనల్స్‌కు చేరుకోవటం న్యూజిలాండ్‌కు ప్రతి మెగా టోర్నీలోనూ వెన్నతో పెట్టిన విద్య. గ్రూప్-సిలో వెస్టిండీస్, అఫ్గనిస్థాన్, ఉగాండా, పాపువ న్యూగినీలతో న్యూజిలాండ్ పోటీపడింది. కానీ అఫ్గాన్ చేతిలో ఓటమి న్యూజిలాండ్ అవకాశాలను దెబ్బతీసింది. వెస్టిండీస్ సైతం న్యూజిలాండ్‌ను ఓడించటంతో కివీస్ ఖేల్ ఖతం అయ్యింది. మూడేసి మ్యాచుల్లో మూడు విజయాలతో అఫ్గాన్, వెస్టిండీస్ గ్రూప్ నుంచి తొలి రెండు స్థానాలు సొంతం చేసుకున్నాయి. న్యూజిలాండ్ చివరి మ్యాచ్‌లో నెగ్గినా.. సూపర్ 8 రేసులో ఎటువంటి మార్పు ఉండబోదు. మేటీ క్రికెటర్లతో కూడిన న్యూజిలాండ్ గ్రూప్ దశ నుంచే నిష్క్రమించటం అతి పెద్ద షాక్.



శ్రీలంక అవుట్

గ్రూప్-డిలో దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్‌లతో పాటు శ్రీలంక చోటుచేసుకుంది. గతంలో దక్షిణాఫ్రికాకు నెదర్లాండ్స్ షాక్ ఇచ్చిన నేపథ్యంలో ఈ గ్రూప్‌లో ఏం జరుగుతుందనే ఆసక్తి నెలకొంది. కానీ దక్షిణాఫ్రికా నాలుగు మ్యాచుల్లో గెలుపొంది అగ్రస్థానంలో నిలిచింది. బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా చేతిలో ఓడిన శ్రీలంకపై వరుణుడు సైతం పంజా విసిరాడు. నేపాల్‌తో లంకేయుల మ్యాచ్ వర్షార్పణం అయ్యింది. చివరిలో మ్యాచ్‌లో నెగ్గినా.. శ్రీలంక అవకాశాల్లో మార్పు ఉండదు. బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ రెండో స్థానం కోసం పోటీపడుతున్నా.. బంగ్లాదేశ్ సూపర్8కు చేరుకోవటం లాంఛనమే అనిపిస్తోంది.

వరుణుడి ఆట!

- భారత్, కెనడా మ్యాచ్ వర్షార్పణం
- అవుట్‌ఫీల్డ్ తడిగా ఉండటమే కారణం



నవతెలంగాణ-లాడర్‌హిల్

మొన్న శ్రీలంక, నేపాల్ మ్యాచ్.. నిన్న అమెరికా,ఐర్లాండ్ మ్యాచ్.. నేడు భారత్, కెనడా పోరు. లాడర్‌హిల్ స్టేడియంలో వర్షంతో రద్దుగా ముగిసిన మ్యాచులు ఇవి. ఫ్లోరిడాలో ఈ వారం వరదలతో కూడిన భారీ వర్షాలు ఉన్నాయి వాతావరణ శాఖ హెచ్చరించింది. శ్రీలంక, నేపాల్ మ్యాచ్‌తో పాటు అమెరికా, ఐర్లాండ్ మ్యాచ్ సమయంలోనూ వర్షం కురిసింది. కానీ భారత్, కెనడా మ్యాచ్‌కు పెద్దగా వర్షం అడ్డంకి లేకపోయినా.. ఆట సాధ్యపడలేదు. తడి అవుట్‌ఫీల్డ్ కారణంగా కనీసం టాస్ పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. దీంతో గ్రూప్ దశను భారత్ మూడు విజయాలు, ఓ ఫలితం తేలని మ్యాచ్‌తో ముగించింది. గ్రూప్ దశ మ్యాచులను పూర్తిగా అమెరికాలో ఆడిన టీమ్ ఇండియా.. సూపర్ 8, నాకౌట్ మ్యాచుల కోసం వెస్టిండీస్ బయల్దేరనుంది.

కనీసం కవర్లు లేవు : భారత్, కెనడా మ్యాచ్ ఉదయం ఇక్కడ చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. కానీ మ్యాచ్ ముంగిట, మ్యాచ్ షెడ్యూల్ సమయంలో పెద్దగా వర్షం లేదు. అయినా, శనివారం మ్యాచ్ సాగలేదు. అందుకు కారణంగా లాడర్‌హిల్ స్టేడియంలో సౌకర్యాల కొరత అనే చెప్పాలి. క్రికెట్‌ను ప్రపంచ కార్పోరేట్ రాజధాని అమెరికాకు ఘనంగా పరిచయం చేయాలని అనుకున్న ఐసీసీ.. అక్కడి స్టేడియాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచనకు దూరమైంది. లాడర్‌హిల్ స్టేడియంలో కనీస ప్రామాణిక డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెంటర్ పిచ్ మినహా మైదానం కప్పి ఉంచేందుకు ఎటువంటి కవర్లు అందుబాటులో ఉంచలేదు. దీంతో వర్షం ఆగినా.. పిచ్ బాగానే ఉన్నప్పటికీ అవుట్‌ఫీల్డ్ ప్రమాదకరంగా ఉండటంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యపడలేదు. పిచ్‌ను తనిఖీ చేసేందుకు రెండు సార్లు మైదానంలో అడుగుపెట్టిన ఫీల్డ్ అంపైర్లు.. అవుట్‌ఫీల్డ్‌పై పూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. కెనడా సూపర్8 ఆశలు ఇప్పటికే ఆవిరి కావటం, భారత్ సూపర్8 బెర్త్‌ను కైవసం చేసుకోవటంతో ఇరు జట్లు సైతం ప్రమాదకర అవుట్‌ఫీల్డ్‌పై ఆడేందుకు నిరాకరించాయి. దీంతో భారత కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు అధికారికంగా ప్రకటించారు.

భారత్, ఆసీస్ సూపర్8 సవాల్

ఒకే గ్రూప్‌లో నిలిచిన అగ్ర జట్లు

న్యూయార్క్: ఐసీసీ టీ20 ప్రపంచకప్ రసవత్తరంగా మారుతుంది. గ్రూప్ దశ మ్యాచుల్లోనే ఊహకందని ట్విస్ట్‌లు అభిమానులను షాక్‌కు గురి చేయగా.. సూపర్8లోనూ అంతకుమించిన పోటీ ఉండనుంది. నాలుగు గ్రూప్‌ల నుంచి ఇప్పటివరకు ఆరు జట్లు సూపర్8కు చేరుకున్నాయి. గ్రూప్-బి, గ్రూప్-డి నుంచి రెండో బెర్త్ ఖరారు కావాల్సి ఉంది. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ ఆ బెర్త్‌లను అందుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. జూన్ 17 వరకు గ్రూప్ దశ మ్యాచులు కొనసాగనుండగా.. జూన్ 19 నుంచి సిసలైన మజా అందించే సూపర్ 8 మ్యాచులు షురూ కానున్నాయి. ప్రీ టోర్నమెంట్ సీడింగ్‌తో ఏ జట్టు ఏ గ్రూప్‌లో ఉండనుందో ఇప్పటికే తేలిపోయింది.



గ్రూప్-1లో ఏ1, బీ2, సీ1, డీ2 ఉండనుండగా.. గ్రూప్-2లో ఏ2, బీ1, సీ2, డీ1 ఆడనున్నాయి. గ్రూప్-ఏలో భారత్‌కు ఏ1 సీడింగ్ లభించగా.. ఆస్ట్రేలియాకు గ్రూప్-బిలో బీ2 సీడింగ్ దక్కింది. దీంతో గ్రూప్-1లో భారత్, ఆస్ట్రేలియాతో పాటు అఫ్గనిస్థాన్ (సీ1) ఉండనుంది. గ్రూప్-డి నుంచి డీ2గా బంగ్లాదేశ్ అర్హత సాధించే అవకాశం ఉంది. భారత్ సూపర్8 వేటను అఫ్గనిస్థాన్‌తో మ్యాచ్‌తో మొదలెట్టనుంది. జూన్ 20న బ్రిడ్జ్‌టౌన్‌లో ఈ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. జూన్ 22న బంగ్లాదేశ్ (అధికారికం కాదు)తో నార్త్‌సౌండ్‌లో ఆడనుంది. కీలక ఆస్ట్రేలియాతో సమరం జూన్ 24న గ్రాస్‌ఐలెట్‌లో జరుగనుంది. సూపర్8లో మూడు మ్యాచులను భారత్ ఆరు రోజుల వ్యవధిలో ఆడనుంది. గ్రూప్-1లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. జూన్ 27న సెమీఫైనల్స్.. జూన్ 29న ఫైనల్ జరుగనుంది.

జొహన షిజుకు సిల్వర్



హైదరాబాద్ : ఐటీఎఫ్ జాతీయ సబ్ జూనియర్ ట్రయాథ్లాన్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ అమ్మాయి జొహన షిజు సిల్వర్ మెడల్ సాధించింది. శనివారం గచ్చిబౌలీ స్టేడియంలో జరిగిన పోటీల్లో సబ్ జూనియర్ గర్ల్స్ విభాగంలో జొహన రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించింది. మణిపూర్ అమ్మాయి పసిడి నెగ్గగా, మహారాష్ట్ర అమ్మాయి కాంస్య పతకం సొంతం చేసుకుంది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీఏటీ అధ్యక్షుడు మదన్ మోహన్ విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్‌లో సాయ్ జట్టు శుభారంభం చేసింది. మహబూబ్‌నగర్‌పై 36-24తో ఘన విజయం సాధించింది. వరంగల్‌పై రంగారెడ్డి 33-16తో, కృష్ణ క్లబ్‌పై సూర్యాపేట 37-19తో విజయాలు సాధించాయి. సాయ్ ఆటగాళ్లు లక్ష్మణ్, రాజు ఉత్తమ ప్లేయర్స్ అవార్డులు అందుకున్నారు.

నవచిత్రం

రా..రాజా టీజర్ సూపర్



బి.శివ ప్రసాద్, అల్లరి నరేష్

సుగి విజయ్, మౌనిక మగులూరి హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'రా రాజా'. శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్‌పై బి.శివప్రసాద్ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో దీన్ని తెరకెక్కించారు. తాజాగా హీరో అల్లరి నరేష్ ఈ చిత్ర టీజర్‌ని లాంచ్ చేశారు. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. క్యారెక్టర్‌ని చూపించ కుండా, ఒక్క డైలాగ్ కూడా లేకుండా కట్ చేసిన ఈ టీజర్ హర్రర్ సస్పెన్స్ ఎలిమెంట్స్‌తో టెర్రిఫిక్‌గా ఉంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతంగా ఉన్నాయి. దర్శకుడి కాన్సెప్ట్, టేకింగ్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటూ సినిమాపై టీజర్ చాలా క్యూరియాసిటీని పెంచింది అని చిత్ర బృందం తెలిపింది.

టీజర్ లాంచ్ సందర్భంగా హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, డైరెక్టర్ కథ చెబుతున్నంత సేపు చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. ఇందులో నేను చాలా ఎగ్జైట్‌మెంట్‌గా ఫీల్ అయ్యే విషయం ఏంటంటే, దీనిలో నటించిన ఇరవై నాలుగు క్యారెక్టర్స్ ఎవరి ఫేసులు కనిపించకపోవడం. అదే విషయం డైరెక్టర్‌ని అడిగితే చూస్తున్నంత సేపు ఏ ఆడియన్ కూడా ఎంగేజ్ మిస్ అవ్వడు, వింటున్నంత సేపు మీరు ఎలా ఫీల్ అయ్యారో అలాగే ప్రతి ఒక్కరూ ఫీల్ అవుతారు అని చెప్పారు. ఏఐ జనరేషన్‌లో కూడా అసలు ముఖాలు కనిపించకుండా సినిమా ఎలా తీశారు?, ఆ ఒక్క రీజన్ కోసం అయినా సినిమా విడుదల కోసం ఎదురు చూస్తున్నాను. ఈ సినిమా కచ్చితంగా ట్రెండ్ సెట్ చేస్తుందని నాకు అనిపిస్తోంది' అని తెలిపారు. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

ఈ చిత్రానికి సంగీతం : శేఖర్ చంద్ర, ఎడిటర్: ఉప్పు మారుతి, డీవోపీ : రాహుల్ శ్రీవాత్సవ్, ఆర్ట్ డైరెక్టర్: రామాంజనేయులు, యాక్షన్: నందు మాస్టర్.

భిన్న కథతో ప్రణయ గోదారి



వెండితెరపై సరికొత్తగా కథలను ఆవిష్కరిస్తున్న ఇలాంటి తరుణంలో అలాంటి ఓ సినిమాగా 'ప్రణయగోదారి' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో హాస్యన టుడు అలీ ఫ్యామిలీ నుంచి సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తోంది.

పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఓ వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేస్తూ, మరోవైపు జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిలీజ్ చేశారు. పిఎల్‌వి క్రియేషన్స్ బ్యానర్ లోగోని కూడా ఆయన లాంచ్ చేసి, చిత్ర యూనిట్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పిటిసి సభ్యులు సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. తాజాగా విడుదల చేసిన ఈ పోస్టర్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకులకు డిఫరెంట్ అనుభూతి కలిగించే కథతో వస్తోందని అర్థమవుతోంది. టైటిల్‌కి తగ్గట్టుగా నేచురల్ లొకేషన్స్‌లో సీన్స్ చిత్రీకరించారు. పోస్టర్‌లో గోదారి అందాలు, అక్కడి ప్రజల జీవన విధానాలు ప్రస్ఫుటం అవుతున్నాయి. నది ఒడ్డున హీరో, హీరోయిన్ సైకిల్ పై ప్రయాణం చేస్తూ కనిపిస్తుండటం యువతను ఆకర్షించే పాయింట్. మొత్తంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే ప్రేక్షకుల దృష్టిని మేకర్స్ ఆకర్షించారు అని చిత్ర యూనిట్ తెలిపింది.




సుబ్రమణ్యం, సుమంత్ జి.నాయుడు

హరోం హరకి రెస్పాన్స్ అద్భుతం

సుధీర్ బాబు నటించిన తాజా చిత్రం 'హరోం హర'. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించారు. ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి, బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో నిర్మాతలు సుబ్రమణ్యం, సుమంత్ జి నాయుడు మీడియాతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, 'సినిమాకి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. చాలా మంచి రేటింగ్స్ వచ్చాయి. మంచి సినిమా చేశామని అందరూ అభినందిస్తున్నారు. ఇండస్ట్రీ నుంచి దర్శకులు మారుతి, సంపత్ నంది ఫోన్ చేసి మంచి సినిమా తీశారని చెప్పారు. ఖచ్చితంగా ఓ మంచి సినిమా తీస్తామని ముందు నుంచి చెబుతున్నాం. ఇప్పుడు అదే జరిగింది. కలెక్షన్స్ చాలా బాగున్నాయి. అన్ని చోట్ల హౌస్ ఫుల్‌గా రన్ అవుతోంది. సుధీర్ బాబుతో కలిసి పనిచేయడం చాలా బావుంది. చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. ఈ సినిమాలో ఆయన పాత్రకు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతున్నారు. ఆయన కెరీర్‌లో ఇదొక బెస్ట్ సినిమా అవ్వడం ఆనందంగా ఉంది. ఈసినిమాలో ఆయన సరికొత్తగా కనిపించారని ప్రశంసిస్తున్నారు. మాళవిక చాలా మంచి యాక్టర్. తన పెర్ఫార్మెన్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. చైతన్ భరద్వాజ్ మ్యూజిక్‌కి కూడా అద్భుతంగా స్పందన లభిస్తోంది. ఇందులో తండ్రీకొడుకుల సెంటిమెంట్ చాలా నచ్చింది. నేను మా అబ్బాయి కూడా అలానే ఉంటాం. ఏదైనా షేర్ చేసుకుంటాం. అలాగే ఫైట్స్ కూడా టాప్‌గా ఉన్నాయి. ఫైట్స్ కోసం సినిమాని దాదాపు పదమూడుసార్లు చూశాం. మా బ్యానర్‌లో రెండు మూడు ప్రాజెక్ట్స్ ఉన్నాయి. మాకు సినిమాలు అంటే చాలా ప్యాషన్. మీ అందరి సపోర్ట్‌తో ఇక్కడే కొనసాగాలని కోరుకుంటున్నాం' అని చెప్పారు.

డబుల్ ఇస్మార్ట్ రిలీజ్ డేట్ ఫిక్స్



రామ్ పోతినేని, డైరెక్టర్ పూరి జగన్నాథ్ తమ బ్లాక్‌బస్టర్ 'ఇస్మార్ట్ శంకర్' చిత్రానికి సీక్వెల్‌తో మరోమారు ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్' విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను మేకర్స్ శనివారం ఇచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగష్టు 15న థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది.

పవర్‌ఫుల్ రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ పవర్-ప్యాక్డ్ అవతార్‌లో విభూతి ధరించి కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో శివలింగం, కాగడ సినిమాలోని సీరియస్‌నెస్‌ని సూచిస్తున్నాయి. యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ పరంగా ప్రీక్వెల్‌కి డబుల్ ఇస్మార్ట్ సినిమా డబుల్ మ్యాడ్ నెస్‌తో ఉండబోతుంది.

ఇందులో సంజయ్ దత్ విలన్‌గా కీలక పాత్ర పోషిస్తుండగా, రామ్ సరసన కావ్య థాపర్ నాయికగా నటిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఈ సినిమా విడుదల కానుంది.



ఉపేంద్ర

ఈతరం ప్రేక్షకులు షాక్ అవుతారు

ఉప్పి క్రియేషన్స్, చందు ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్లపై హీరో ఉపేంద్ర నటించిన 'ఏ' చిత్రం తెలుగులో 4కేలో గ్రాండ్ రీ-రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈనెల 21న రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ-రిలీజ్ చేస్తున్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు నిర్మాతలు.

ఈ వేడుకలో హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, 'ఈ చిత్రాన్ని అప్పుడు ఆదరించిన ప్రేక్షకులకు, ఇప్పుడు రీరిలీజ్‌ని సైతం ఆదరించడానికి సిద్ధంగా ఉన్న నవతరం ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా నా జీవితంలో మరిపోలేనిది. ఈ చిత్రాన్ని థియేటర్లో చూసి ఇప్పటి ప్రేక్షకులు షాక్ అవుతారు' అని తెలిపారు.

చందు ఎంటర్‌టైన్మెంట్ స్థాపకులు లింగం యాదవ్ మాట్లాడుతూ, 'ఇప్పటికే ఛత్రపతి, యోగి లాంటి బ్లాక్ బస్టర్ మూవీలను రీరిలీజ్ చేశాం. ఉపేంద్ర నటించిన 'ఏ' సినిమాను రీ-రిలీజ్ చేయటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

'లింగం యాదవ్ ఈ సినిమా గురించి చెప్పినప్పుడు వెంటనే హీరో ఉపేంద్రను బెంగళూరులో కలిసి అన్ని రైట్స్ తీసుకున్నాం. అడిగిన వెంటనే ఆయన స్పందించిన తీరు చూసి ఆశ్చర్యం వేసింది. ఈ సినిమా కోసం హైదరాబాద్‌కే వచ్చి స్వయంగా మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది' అని నిర్మాత సైదులు చెప్పారు.

రాజధాని రౌడీకి సూపర్‌హిట్ టాక్



'కేజీఎఫ్' సిరీస్ సినిమాల తర్వాత పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నారు కన్నడ హీరో యష్. ఆయన తాజాగా "రాజధాని రౌడీ" సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చి మరో సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రాన్ని సంతోష్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నిర్మాత సంతోష్ కుమార్ నిర్మించారు. షీనా హీరోయిన్‌గా, కేవీ రాజు దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఇటీవలే రిలీజై అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్‌తో ప్రదర్శింపబడుతోంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన చిత్ర సక్సెస్ మీట్‌లో నిర్మాతలు టి.ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నైజాం డిస్ట్రిబ్యూటర్ సంజీవి, పీఆర్‌ఓ చందు రమేష్ పాల్గొన్నారు.

నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ, 'మా సినిమాకు అన్ని థియేటర్స్ నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. నైజాంలో 94 థియేటర్స్‌లో రిలీజ్ చేశాం. హైదరాబాద్‌తో పాటు బీ, సీ సెంటర్స్‌లో కలెక్షన్స్ బాగున్నాయి. నేను ఈ సినిమా తీసుకున్నప్పుడే యష్‌కి చెప్పాను బాగా రిలీజ్ చేస్తానని. ఒక సినిమా వంద కోట్ల రూపాయల బడ్జెట్‌తో తీసి 50 కోట్లు ఆదాయం వస్తే, ఆ సినిమా లాస్ కిందే లెక్క. కానీ మా సినిమా మేం పెట్టిన పెట్టుబడికి వచ్చే కలెక్షన్స్‌తో చూస్తే హ్యాపీగా ఉన్నాం. సినిమా రిలీజ్ టైమ్‌లో క్యూబ్, యూఎఫ్‌ఓల నుంచి కొన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు నిర్మాతలు టి.ప్రసన్నకుమార్, రామసత్యనారాయణ హెల్ప్ చేశారు. వారికి థ్యాంక్స్. ఈ జర్నీలో పీఆర్‌ఓ చందు రమేష్ బాగా సపోర్ట్ చేశారు' అని తెలిపారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన తీన్మార్ మల్లన్నను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తర్వాత ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మల్లన్నను కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోముల రవీందర్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, మెట్టు వెంకటరెడ్డి, నవీన్ కుర్మా, జర్నలిస్ట్ పూల నాగరాజు ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- సంతోష్‌నగర్

'రోడ్డు పనుల్లో పారదర్శకత వహిస్తాం'



నవతెలంగాణ - హస్తినాపురం

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో పూర్తి పారదర్శకత వహిస్తాం అని కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీ ఫేస్- 2 లో చేపట్టిన నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యమైన మెటీరీయల్‌ను వాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బిక్కు నాయక్, మమతా మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మేడి మల్లికార్జున్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ- నాగోల్

సింగరేణి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాంకు కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.బాబు రావ్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్‌ల ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ పెన్షన్‌తో బతుకుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఓఎన్‌జీసి (ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్)లో రిటైర్డ్ ఉద్యోగులకు 70 సంవత్సరాలకు చేరుకున్న వారికి, అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ 50 వేల రూపాయలు ఇస్తున్నారని, తమకు లక్ష పెంచాలని వారు కోరారు. బొగ్గు గనుల్లో గాలి, వెలుతురు లేని ప్రదేశాల్లో పని చేసి, కార్మికులు వారి రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగు నిచ్చిన రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెరగక.. అధిక ధరలు, దీర్ఘ కాలిక వ్యాధులతో సతమతవుతున్న బొగ్గు పెన్షనర్లకు ఎటువంటి ఆర్థిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఓఎన్‌జీసి రిటైర్డ్ కార్మికుల ఆర్థిక ప్యాకేజీని సింగరేణి విశ్రాంతీ యులకు ఇవ్వాలని కోరారు. విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను గుర్తించి, సర్వీస్ లో ఉన్న కార్మికులకు లాభాల వాటా చెల్లించినట్లుగా సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కొద్దో గొప్పో లాభాల వాటా చెల్లించడం వలన వారికి ఎంతో ఊరట కలుగుతుందని అన్నారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందించాలని, మారు పేర్లతో పని చేసి దిగి పోయిన కార్మికులకు బ్యాంక్ లో ఆధార్ అనుసంధానం చేయుట వలన కోల్ మైన్స్ పెన్షన్ లభించుట లేదన్నారు. మానవత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రిటైర్డ్ కార్మికులకు మారు పేర్ల సమస్య పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.బీరయ్య, ఎస్.వెంకట రమణ, సాయి రాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ- బడంగ్‌పేట్

గుర్రంగూడ, అల్మాస్‌గూడ మధ్య అసంపూర్తిగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గుర్రంగూడ నుండి అల్మాస్ గూడ మధ్యలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన రహదారి, గుర్రంగూడలోని ఆదిత్య నగర్ కాలనీలో శనివారం మేయర్ పర్యటించి రోడ్డు నిర్మాణ పనులను



పరిశీలించారు. తర్వాత ఎక్కొనికుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రధాన రహదారి నిర్మాణ పనులతో పాటు ఆదిత్య నగర్ కాలనీలో హెచ్ ఎండీఏ నిధులతో నిర్మాణంలో ఉన్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలన్నారు. ఎక్కొని కుంట చెరువు వద్ద కట్ట మరమ్మతులు పనులను త్వరలో ప్రారంభించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, డీఈఈ యాదయ్య, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగ శంకర్, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డం లింగారెడ్డి, ఐలమని, పందుల వెంకట్ గౌడ్, విగ్నేష్ రెడ్డి, రమేష్ గౌడ్, కాలనీ వాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అభివృద్ధిలో
డ్రైవర్, కండక్టర్ల పాత్ర గొప్పది



- డిపో మేనేజర్ విజయ్

నవతెలంగాణ - హయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధిలో డ్రైవర్, కండక్టర్, మెకానిక్‌ల పాత్ర ఎంతో గొప్పదని హయత్ నగర్ 1 డిపో మేనేజర్ విజయ్ కొనియాడారు. ప్రగతి చక్ర అవార్డ్స్ పేరు మీద అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్‌లకు, ఇందన పొదుపు చేసిన డ్రైవర్‌లకు, బస్సు నిర్వహణలో కష్టపడి పనిచేసిన ఉత్తమ సిబ్బంది కరుణ, ఉదయశ్రీ స్వరూప, పద్మావతి, యాదమ్మ, బాలరాజు, భాస్కర్ లను నగదు పురస్కారాలతో శనివారం అభినందించారు. అదే విధంగా ఉద్యోగుల పిల్లలకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. అనంతరం డిపో మేనేజర్ విజయ్ మాట్లాడుతూ సంస్థ డైరెక్టర్ సజ్జనార్ ఇచ్చిన లక్షే లక్ష్యం ఛాలెంజ్‌లో భాగంగా రోజుకు అధికంగా లక్ష రూపాయలు సాధనలో హయత్ నగర్ 1 డిపో ఛాలెంజ్ ను అధిగమించి లాభాల బాటలో నడుస్తుందన్నారు. ఇందుకోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ నెలలో ప్రతి మంగళవారం, గురువారం, శుక్రవారం ఉద్యోగుల పిల్లలలో ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్లు విజయ కుమారి, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో
బక్రీద్ జరుపుకోవాలి : ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

త్యాగాలకు ప్రతీకలే పండుగలని, ప్రశాంతమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సరూర్నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సరూర్నగర్ కట్టమీద ఉన్న ఔట్ పోస్ట్‌లో పీస్ అండ్ మైత్రి కమిటీ సభ్యులతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ ముస్లింలకు ప్రధానమైన పండుగలలో బక్రీద్ పండగ ఒకటని అన్నారు. అందరూ సోదర భావంతో పండగను ఘనంగా జరుపుకోవాలని కోరారు. బక్రీద్‌ను సందర్భంగా తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు, పీస్, మైత్రి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు
అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- మాలవత్ పూర్ణ



నవతెలంగాణ - మీర్ పేట్

విద్యార్థులు చిన్నప్పటినుండి అన్ని రంగాల్లోనూ ప్రావీ ణ్యం కలిగి ఉండాలని అతి చిన్న వయసులో మౌంట్ ఎవ రెస్టు అధిరోహించిన మాలవత్ పూర్ణ అన్నారు. జిల్లెల గూడలోని లార్డ్స్ హై స్కూల్లో లార్డ్స్ విద్యాసంస్థల అధినేత సిద్దాల బీరప్పతో కలిసి పూర్ణ శనివారం నూతన విద్యా సంవత్సరాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను 13 సంవత్సరాల వయస్సు నుండే కొండలను ఎక్కడం (ట్రెక్కింగ్) నేర్చుకుని ప్రాక్టీస్ చేసి మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించానని వివరించారు. చిన్నప్పటి నుంచే అలా ప్రాక్టీసు చేయకపోతే ఎవరెస్టు ఎక్కడానికి వీలు పడేదికాదని చెప్పారు. ప్రస్తుతం ఆడపిల్లలు మగవారికి అన్ని రంగాల్లో దీటుగా రాణించాలని సూచించారు.

పిల్లలకు ట్రెక్కింగ్ నేర్పించడానికి తాను భువనగిరిలో ఇతర సెంటర్లో తర్ఫీదు ఇస్తున్నానని తెలియజేశారు. అనంతరం చైర్మెన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం మొత్తం నెలలో మొదటి ప్రతి శనివారం కోకరికులర్ ఆక్టివిటీస్‌ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రతి శనివారం పిల్లలకి ఆడుకోవడానికి వీలుగా అన్ని రంగాల్లో రాణించేందుకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపల్ మరియన్ మాధ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్‌డీపీ నాలా పనుల పరిశీలన

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో వంగ శంకరమ్మ గార్డెన్స్ నుండి వెంకటేశ్వర హాస్పిటల్, సింగిరెడ్డి శివారెడ్డి గార్డెన్స్ నుండి ఎంఆర్ఆర్ కాలనీ వరకు చేపట్టిన ఎస్ఎన్‌డీపీ నాలా పనులు అధికారులతో



కలిసి కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శనివారం పరిశీలించారు. తర్వాత కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని, స్థానికులకు ఇబ్బందులు కలుగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అంతేకాదు చంపాపేట్ డివిజన్ పరిధిలో ఉన్న నాలాలను శుభ్రం చేసి, డెసిల్టింగ్ చేయించి సాఫీగా నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌డీపీ ఈఈ కృష్ణయ్య, డీఈ వెంకట్ కిరణ్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, జలమండలి మేనేజర్ రమ్య భారతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, శ్రీహరి, బీజేపీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, ముత్యాల వీర రెడ్డి, శ్రీకాంత్, శ్రీధర్ గౌడ్, పలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

పనుల్లో
నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్‌లోని బాలాజీ నగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకురాలు రేణుక ముదిరాజ్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్‌నగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ వాసులు తాగునీటి లోప్రెషర్ సమస్యతో అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత జలమండలి మేనేజర్ వాహినితో కలసి నీటి సమస్యను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య ఉందని మేనేజర్‌కు వివరించారు. కాలనీ వాసులకు మరలా ఇలాంటి లోప్రెషర్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ అశోక్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చిన్న, కొత్త రవీందర్, హరినాథ్ బాబు, వెంకట్ రెడ్డి, సూర్య నారాయణ, వెంకటేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, మాల రెడ్డి, సుబ్రహ్మణ్యం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


వేంకటేశ్వర స్వామి
బ్రహ్మోత్సవాలలో ఎంపీ ఈటల

నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు శనివారం ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యునిగా తనను ఎన్నుకున్నందుకు నాగోల్ డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డివిజన్‌లో ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్కాజిగిరి పార్లమెంటులో ఉన్న ప్రజా సంక్షేమం నిరంతరం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్, పలువురు కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ - చైతన్యపురి

దేవాలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ పరిధిలోని సౌభాగ్యపురం కాలనీలో ఉన్న అలివేలు మంగ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, మధుర రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ సుధాకర్ గుప్తా, వైస్ చైర్మెన్ వెంకట్ రెడ్డి, కోశాధికారి మూర్తి, కాలనీ సెక్రటరీ బి. నరసింహా రెడ్డి, కృష్ణ మూర్తి, కిరణ్, రఘు, వంగాల శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, విష్ణవ్ తదితరులు పాల్గొన్నారు.

కజారియా కంపెనీవి నాణ్యమైన టైల్స్

- కంపెనీ చైర్మెన్ అశోక్ కజారియా

నవతెలంగాణ - హయత్ నగర్

ఎంతో నాణ్యత కలిగిన టైల్స్‌ను తక్కువ ధరకే అందుబాటులోకి కజారియా కంపెనీ తీసుకొచ్చిందని కంపెనీ చైర్మెన్ అశోక్ కజారియా తెలిపారు. టైల్స్ బజార్‌ను హయత్‌నగర్ వార్డెన్ రెడ్డి స్కూల్ సమీపంలో శనివారం ఓపెన్ చేశారు. కంపెనీ చైర్మన్ అశోక్ కజారియా, రిషీ కజారియా, చేతన్ కజారియాలు డైరెక్టర్ మేక భాస్కర్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి టైల్స్ బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ప్రజలు ఆకట్టుకునే విధంగా టైల్స్‌ను సిద్ధం చేసి, మార్కెట్లోకి తెచ్చామన్నారు. దక్షిణ భారత్‌లోనే అతిపెద్ద బజార్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రిషీ కజారియా మాట్లాడుతూ కజారియా బ్రాంచ్‌లను త్వరలోనే ఇండియా మొత్తం విస్తరించనున్నట్టు తెలిపారు. అనంతరం డైరెక్టర్ మేక భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కజారియా కంపెనీ వారితో భాగస్వామ్యం పొందడం తన అదృష్టమన్నారు. తక్కువ ధరలకే టైల్స్ అందుబాటులో ఉన్నాయని, ప్రజలు తమ కంపెనీ టైల్స్‌ను ఆదరిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య కుటుంబ సభ్యులు, చైతన్య రెడ్డి, ప్రదీప్ రెడ్డి, సాగర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



10

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

రామంతాపూర్‌లో సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పొరేటర్ బండారి శ్రీవాణి శనివారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలం కారణంగా డివిజన్‌లోని పలు కాలనీలు, భరత్ నగర్ రోడ్డు నెంబర్2, రోడ్డు నెంబర్ 3, శ్రీనివాసపురంలో సీసీ రోడ్లు, స్ట్రాం వాటర్ డ్రైన్, ఇంద్రానగర్ మెట్లగల్లీ రోడ్డు, శాంతినగర్ డ్రైన్, తదితర కాలనీల్లో నెలకొన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. జోనల్ కమిషనర్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్టు ఆమె తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సేవలను వినియోగించుకోవాలి



- మేయర్ శాంతి కోటేష్ గౌడ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ ఆస్పత్రుల్లోని సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను గురించి వైద్యాధికారిణిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ తరఫున తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ వైద్యాధికారి సుష్మ, వైద్య సిబ్బంది, కార్పొరేటర్ బింగి లావణ్య సతీష్ గౌడ్, పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని అరుణ్ నగర్, వినాయక్ నగర్ ఫేజ్-3లో రూ.40 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పనుల్లో కాస్త జాప్యం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి, డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, కాలనీల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భరత్‌నగర్‌లో డ్రయినేజీకి బకెట్ క్లీనింగ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో డ్రయినేజీ ఓవర్ ఫ్లో కావడంతో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మరమ్మతు పనులకు చర్యలు చేపట్టారు. వర్షాకాలం వస్తుండడంతో భరత్ నగర్‌లోని మెయిన్ డ్రయినేజీ పైప్ లైన్లకు 'బకెట్ క్లీనింగ్' ద్వారా శుభ్రం చేయించారు. డ్రయినేజీలో పేరుకు పోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగింపజేశారు. ప్రజలు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు డ్రయినేజీలో వేయకుండా ఉంటే మరో ఏడాది పాటు పొంగే అవకాశం లేదన్నారు. వ్యర్థాలను జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని, పరిసర ప్రాంతాల్లో, డ్రయినేజీ పైప్‌లైన్‌లలో వేయొద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే మంచి భవిష్యత్తు : కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

విద్యతోనే మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ అన్నారు. శనివారం కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితానికి విద్య ద్వారానే చీకటి తొలగి వెలుగు వస్తుందని పేర్కొన్నారు. చదువు ద్వారా మాత్రమే తగిన గుర్తింపు లభిస్తుందని, భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరాలంటే ఇప్పుడు బాగా కష్టపడి చదవాలని సూచించారు. అన్ని సబ్జెక్టులను అర్థం చేసుకొని చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం గవర్నమెంట్ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ అన్ని రకాల సదుపాయాలను సమకూరుస్తుందని, కుషాయిగూడ పాఠశాలలో ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పాపిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

నాలా పనులను వేగవంతం చేయాలి



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి డివిజన్‌లోని బాల సరస్వతి నగర్, సర్దార్ పటేల్ నగర్‌లోని నాలా పనులను వేగవంతం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురికాకుండా నాలా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్దార్ పటేల్ నగర్‌లో దాదాపు 72 మంది భూ నిర్వాసితులు న్యాయం చేయాలని, సర్దార్ పటేల్ నగర్ డెడ్‌ఎండ్ పాయింట్ల వద్ద ఆకతాయిలు గంజాయి తాగుతూ స్థానికలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యేకు స్థానికులు తెలపడంతో పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసులకు ఆదేశించారు. డెడ్ ఎండ్‌లో ఫెన్సింగ్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సర్దార్ పటేల్ నగర్ నుంచి బాల సరస్వతి నగర్ నాలాకు నూతన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ దీపక్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న మేకల రాము యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఉపేందర్ , సతీష్, రఫీకుద్దీన్, తులసీ సురేష్, సూర్య ప్రకాశ్,బాల కృష్ణ, రాములు, వేణు, వాసు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ భరత్ నగర్ కాలనీకి చెందిన కడియాల సురేష్ మాతృమూర్తికడియాల లక్ష్మమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. -నవతెలంగాణ,కాప్రా



చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు. -నవతెలంగాణ,కాప్రా

ఎంఈవోలు కావలెను..!

- జిల్లా భారమంతా డీఈఓపైనే..!
- మండల విద్యాధికారి పోస్టులన్నీ ఖాళీ
- 15 మండలాలకు ఇద్దరే ఇన్‌చార్జి ఎంఈవోలు
- సీనియర్ హెచ్‌ఎంలకే అన్నింటి బాధ్యతలు
- పర్యవేక్షణ కొరవడి పడిపోతున్న విద్యా ప్రమాణాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక్కరూ రెగ్యులర్ ఎంఈవో లేరు. ఏండ్ల తరబడి ఇన్‌చార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి కొనసాగిస్తున్నారు. వారు తాము పని చేస్తున్న పాఠశాలల కార్యకలాపాలతో పాటు ఇతర మండలాల్లోని పాఠశాలలను పర్యవేక్షించాల్సి వస్తోంది. ఒకరికి ఏడు, మరొకరికి ఎనిమిది మండలాల బాధ్యతలను అప్పగించారు. దీంతో పాఠశాలలపై పర్యవేక్షణ కొరవడి విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇటీవల వెల్లడైన పదో తరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. పదో తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో 26వ స్థానంతో సరి పెట్టుకుంది.

ఒకరికి ఏడు, మరొకరికి 8 మండలాలు

జిల్లాలోని 15 మండలాలకు ఇద్దరు ఇన్‌చార్జి ఎంఈవోలు ఉన్నారు. వీరిలో ఒకరికి ఊడు, మరొకరికి ఎనిమిది మండలాల చొప్పున బాధ్యతలు అప్పగించారు. దీంతో వారు అటు పాఠశాలలకు వెళ్లలేక, ఇటు మండల విద్యాశాఖ బాధ్యతలు చూడలేక సతమతమవుతున్నారు.

స్కూలు ఈ చివర.. ఇన్‌చార్జి మండలం ఆ చివర..

శామిర్‌పేటకు చెందిన ఓ ఇన్‌చార్జి ఎంఈవోకు మేడ్చల్, శామిర్‌పేట, మూడుచింతలపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, బాలానగర్, దుండిగల్, బాచుపల్లి.. ఎనిమిది మండలాల బాధ్యతలను అప్పగించారు. ఎనిమిది మండలాల విద్యాశాఖ బాధ్యతలు చూడలేక నానా అవస్థ పడుతున్నారు. కీసరకు చెందిన ఓ ఇన్‌చార్జి ఎంఈవోకు కీసర, మేడిపల్లి, ఘట్‌కేసర్, అల్వాల్, ఉప్పల్, కాప్రా, మల్కాజిగిరి మండలాల బాధ్యతలను అప్పగించారు. తాము హెచ్‌ఎంగా పనిచేసే పాఠశాల పర్యవేక్షణతోపాటు పదుల కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలాల్లోని పాఠశాలల పర్యవేక్షణ ఎంతో కష్టంగా ఉంటుంది.

బోధనకు సమయమేదీ..?

పాఠశాలల నిర్వహణ తీరు, ఉపాధ్యాయుల సమయపాలన, విద్యాబోధన, వసతుల కల్పన, మధ్యాహ్న భోజన అమలు తదితర విషయాలను మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. ముఖ్యంగా విద్యా ప్రమాణాలు పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వీరి పర్యవేక్షణ తప్పనిసరి. అయితే ఇన్‌చార్జి ఎంఈవోలకు ఈ అదనపు బాధ్యతలు గుదిబండలా మారాయి. తాము పనిచేస్తున్న పాఠశాలల్లో హెచ్‌ఎంలుగా పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేకపోతున్నారు. ఇన్‌చార్జి ఎంఈవోలుగా రోజువారీ రిపోర్టులపై సంతకాలు, మధ్యాహ్న భోజన పథకం బిల్లులు, ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ల వంటి వాటితోనే సమయం గడిచిపోతోంది. విద్యాబోధన తీరుపై దృష్టి పెట్టేందుకు సమయం ఉండటం లేదు. దీంతో విద్యాశాఖ పనితీరు గాడి తప్పి ఫలితాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇన్‌చార్జి ఎంఈవోలకు పనిభారం పెరుగుతుండగా, కొన్ని పనులను కాంప్లెక్స్ హెచ్‌ఎంలు నిర్వర్తిస్తున్నారు. ఎంఈవోల భర్తీ ప్రక్రియకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసులున్నందున ఇన్‌చార్జి ఎంఈవోలతోనే కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి నెలకొంది.

భారమంతా డీఈవోపైనే..

రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో పాఠశాల నిర్వహణ భారమంతా డీఈవోపైనే పడుతోంది. ఇన్‌చార్జి ఎంఈవోలు ఉన్నా.. పని ఒత్తిడి, అదనపు బాధ్యతల కారణంగా పర్యవేక్షణ పెద్దగా ఉండటం లేదు. దీనికితోడు ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనితీరు, మధ్యాహ్న భోజనం టెండర్లు వంటి పనులు కూడా తోడవ్వడంతో డీఈవో అధిక పని భారంతో సతమతం అవుతున్నారు.

ఎంఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



ప్రభుత్వం చొరవ తీసుకుని జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఇన్‌చార్జి ఎంఈవోలు సైతం సరిపడా లేకపోవడంతో ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టలేకపోతున్నారు. పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఎంఈవోల పోస్టులను భర్తీ చేసి మండలాల వారీగా ప్రభుత్వ ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

-రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి

కష్టపడి చదివితేనే భవిష్యత్‌లో రాణిస్తారు





- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ ఎ.రాంకిషన్
- కేజీఆర్ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం
- కళాశాల చైర్మెన్ కె.గోవింద్ రెడ్డి
- ఘనంగా అధ్వయ మేనేజ్‌మెంట్ ఫెస్టివల్

నవతెలంగాణ-కీసర

విద్యార్థులు కష్టపడి చదువుకుంటే గొప్ప వ్యక్తులుగా రాణిస్తారని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎ.రాంకిషన్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉన్న కేజీఆర్ కళాశాల 15 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా క్రిస్టల్ వార్షిక సంబరాలను, 'అధ్వయ' మేనేజ్‌మెంట్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎ. రాంకిషన్ మాట్లాడుతూ.. శ్రమ, క్రమ శిక్షణతో చదివిన విద్యార్థులను విజయం వరిస్తుందన్నారు. దానికి తానే ఉదాహరణ అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నేడు ఈ స్థాయికి వచ్చానన్నారు. గురువులను తల్లితండ్రులను గౌరవించాలని సూచించారు. అభివృద్ధిలో దూసుకెళ్తున్న మన దేశంలో యువతదే భవిష్యత్ అని పేర్కొన్నారు. కళాశాల చైర్మెన్ కె. గోవింద్ రెడ్డి మాట్లాడుతూ.. తమ కళాశాలను లాభాపేక్షతో కాకుండా నాణ్యమైన విద్యను అందించడానికి స్థాపించామని పేర్కొన్నారు. ఈ 15 ఏండ్లుగా సిబ్బంది సహకారంతో ఎన్నో ఉత్తమ ఫలితాలను సాధించామని చెప్పారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కళాశాలను భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేర్చుతామని కళాశాల డైరక్టర్ ప్రొఫెసర్ పీ.వీ రమణరావు తెలిపారు. అంతముందు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. విజయలక్ష్మి స్వాగతో పన్యాసం చేశారు. వివిధ విభాగాల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు విజయకుమార్, ప్రొఫెసర్ సునీత, ప్రొఫెసర్ రంగేశ్వర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, వేణు, శ్రీనివాస్, భాషా పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు చిరునామా వివేకానంద విద్యాపీఠ్

- పేద, మధ్య తరగతి వారికి నాణ్యమైన విద్య
- కంప్యూటర్, సైన్స్ ల్యాబ్‌తో నైపుణ్యం
- అనుభవం కలిగిన టీచర్లతో బోధన
- ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న పాఠశాల



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్‌లో మధ్య తరగతికి చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో 16 ఏండ్ల క్రితం స్థాపించిన వివేకనంద విద్యాపీఠ్ పాఠశాల ఎంతో మంది విద్యార్థులను గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్ది. ఈ పాఠశాలలో విద్యార్థులు చదివిన వారు ఎంబీబీఎస్ డాక్టర్స్‌గా సేవలు అందిస్తున్నారు.

నాణ్యమైన విద్యకు చిరునామా వివేకానంద విద్యాపీఠ్

ఉప్పల్‌లోని వివేకానంద విద్యాపీఠ్ పాఠశాల నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తోంది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు, క్రీడలను అందిస్తూ అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు. ఇలా విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత బాటలు వేస్తూ ముందుకు సాగుతున్న ఏకైన విద్యా సంస్థ వివేకానంద విద్యాపీఠ్.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు

వివేకానంద విద్యా పీఠ్ విద్యా సంస్థ పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. పది ఫలితాల్లో 10/10 జీపీఏ, 9.8/10 జీపీఏ సాధిస్తూ ఉత్తమ పాఠశాలగా పేరు ప్రఖ్యాతలు సాధించింది.

ప్రజలందరూ సంతోషంగా ఉండాలి : మేకల కావ్య



- ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

అమ్మవారి దయతో జవహర్ నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు మాజీ మేయర్ మేకల కావ్య తెలిపారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ శాంతినగర్‌లో శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ వార్షికోత్స వేడుకలకు హాజరయ్యారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు, దీవెనలు ఉండాలని కోరుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ అధ్యక్షుడు నాగభూషణం, కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు గుజ్జుక నర్మద పరశురామ్ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కుషాయిగూడ ఆర్టీసీ డిపో ఎస్సీ, ఎస్టీ యూనియన్ ప్రధాన కార్యదర్శి, దళితరత్న గౌడ్ రవికిరణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గడ్డం శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటులో చట్టసభల్లో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడు భట్టి విక్రమార్క అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రతినిధి అని కొనియాడారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు మొగిలిపాక వెంకటేష్, మేడ్చల్ జిల్లా మాల సంఘం నాయకులు గుజ్జుక పరశురామ్, దళిత నాయకులు నరసింహ, విష్ణు, అంబేద్కర్ అభ్యుదయ వాది పాడుగుల చంద్రమౌళి, మున్సిపల్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్, 2వ వార్డు మహిళా అధ్యక్షురాలు సులోచన, కాంగ్రెస్ నేతలు అహమద్,సమీర్, మహిళలు రేష్మ, రమణమ్మ, లక్ష్మి, కాలనీ వాసులు నాని, ఉదయ్, బన్ని అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కౌన్సిలర్ కౌడే మహేష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలను వేరువేరుగా వారి నివాసాల్లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు కౌన్సిలర్ కౌడే మహేష్ కు శాలువా కప్పి సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు జాకట దేవ, పెంజర్ల స్వామి యాదవ్, సముద్రం సాయికుమార్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్, రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు లవంగు రాకేష్ వంజరి, గుండ శ్రీధర్ కురుమ, యువ నాయకులు నర్సింగ్ కురుమ, మహ్మద్ ఇద్రీస్, పెంజర్ల సాయికుమార్ యాదవ్, సయ్యద్ అఖిల్, శేఖర్ రెడ్డి, చింటు తదితరులు పాల్గొన్నారు.



తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం



- మ్యూజిక్ డైరెక్టర్ చక్రికి ఘనంగా నివాళ్లు

నవతెలంగాణ-శామీర్ పేట

రక్తదానం చేసి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడాలని మాజీ ఉప సర్పంచ్ యూసుఫ్ బాబా యువతకు పిలుపునిచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ చక్రి జయంతి సందర్భంగా చక్రి సోదరుడు మహిత్ నారాయణ్ సహకారంతో శామీర్‌పేట మండలం తుర్కపల్లిలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం తలసేమియాతో బాధపడుతున్న చిన్నపిల్లల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు చక్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మూవీ డైరెక్టర్ బాబు, సింగర్ విజయలక్ష్మి, జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేష్, గ్రామ పెద్దలు, మాజీ ఉపసర్పంచ్ యూసుఫ్ బాబా, ప్రగతి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీధర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు షేక్ ఇబ్రహీం, దాసరి రవి, నీరుడి అశోక్, బండి రాజేష్ , మేడబోయిన నర్సింగ్ రావు , తదితరులు పాల్గొన్నారు.

లవంగ శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి లవంగ శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ నాయకులు బొంది సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, బీజేపీ నాయకులు బాల్‌రెడ్డి, మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు సాయినాథ్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ,రాఘవ రెడ్డి, మహేష్, ఈశ్వర్, నర్సింహ, విష్ణు తదితరులు ఉన్నారు.

చిల్కానగర్‌లోని డాక్స్ గ్లోబల్ హై స్కూల్ సీజ్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్‌లో అనుమతి లేని భవనంలో నిర్వహిస్తున్న డాగ్స్ గ్లోబల్ హై స్కూల్‌ను శనివారం మండల విద్యాధికారి శశిధర్, సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రజా సంక్షేమమే ధ్యేయమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యేను నియోజకవర్గానికి చెందిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఆయన నివాసం వద్ద కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఫోన్‌లో ఆదేశించారు.

బాక్స్ నాలా పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బాక్స్ నాలా పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఔట్, వోక్షిత్ ఎన్క్లేవ్ కాలనీలో బాక్స్ నాలాను పనులను అధికారులు, కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగంగా పూర్తిచేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా పూర్తి చేస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు మురళీకృష్ణ, శ్రీకాంత్,మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



- కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం పలు బస్తీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు కూన శ్రీశైలంగౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న పలు సమస్యలను తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ

అల్లాపూర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆయనను ఆశీర్వదించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని బండి రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విట్టల్‌రెడ్డి, పుష్పారెడ్డి, నరసింహ యాదవ్, సుంకన్న, భరతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు గాంధీనగర్ వాసుల వినతి

నవతెలంగాణ -జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో నెలకొన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని స్థానిక బస్తీవాసులు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను ఆయన నివాసం వద్ద స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్ల లక్ష్మీనాథ్, బస్తీ వాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో నూతన రైలింగ్ నిర్మాణం, గాంధీనగర్ బస్ స్టాప్‌లో నూతన బస్‌షెల్టర్ ఏర్పాటు తో పాటు నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు జరగడంలో ఆలస్యమైందని, త్వరలోనే పెండింగ్ పనులు ప్రారంభిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తుమ్మ శ్రీనివాస్, నవీన్ ఉన్నారు.

కార్మికులకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి



నవతెలంగాణ-దుండిగల్

మున్సిపల్ కార్మికులకు నూతన పీఆర్సీ ప్రకారం కనీస వేతనం రూ.26వేల వేతనం ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ దుండిగల్ మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి పేర్కొన్నారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని శనివారం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె. సత్యనారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందజేయాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. కార్మికులు చనిపోతే దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని కోరారు. వయసు మీరిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26వ తేదీన చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల వేతనాల్ను పెంచాలని, ఇండ్లు లేని కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నరసింహ, సురేందర్, ఎల్లయ్య, నర్సింగరావు, వీరమని విజయ రాణి పాల్గొన్నారు.

ఎంపీ ఈటలకు అభినందనల వెల్లువ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ జిల్లా నాయకులు గిరివర్ధన్ రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ఉపాధ్యక్షులు షెర్విరాల కృష్ణమూర్తి గుప్తాలు శనివారం ఈటల నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేయాలని ఎంపీ ఈటల సూచించారు.

'పది' ఫలితాల్లో నవజ్యోతి విద్యార్థుల ప్రభంజనం







నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

(2023 -24) విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నవజ్యోతి పాఠశాల విద్యార్థులు ప్రభంజన ఫలితాలు సృష్టించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికే తలమానికంగా నిలిచారని పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ మలిరెడ్డి ఇందిరా రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం నవతెలంగాణతో మాట్లాడారు. విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలతో తమ పాఠశాల దినదిన ప్రవర్ధమానంగా ఎదుగుతుందన్నారు. క్రమశిక్షణకు, నాణ్యమైన చదువుకు మారుపేరుగా తమ పాఠశాల ఈ ప్రాంతంలోనే ప్రత్యేకత సాధించిందన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ వైఎంఎస్ కాలనీలోని పట్వారినగర్, ఆదర్శనగర్ బ్రాంచీల విద్యార్థులు గత నాలుగు దశాబ్దాలుగా అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యార్థుల మనోభావాల కు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పుతూ వారి ఉజ్వల భవిత పునాదులు వేస్తున్నామన్నారు. ఎంతో మంది తమ పాఠశాలలో విద్యార్థులు విదేశాలతో పాటు, ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్య విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పాఠశాలనే దేవాలయంగా భావిస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నా మన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో ఈ ప్రాంతంలోనే అసాధారణ ఫలితాలు సృష్టిస్తున్నామన్నారు. అనంతరం ఈ సంవత్సరం పదో తరగతిలో జీపీఏ. 10.10 సాధించిన (14) మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున నగదు పారితోషికం అందజేశారు. జపీఏ 9.8సాధించిన (11)మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున నగదు బహుమతులు యాజమాన్యం తో కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతులమీదుగా అందజేశామని తెలిపారు. మొత్తం 252 మంది విద్యార్థు లు పరీక్షకు హాజరు కాగా జీపీఏ.10/10. 14 మంది, జీపీఏ 9.8.(11)మంది, జీపీఏ. 9.0 (108) మంది విద్యార్థులు అరుదైన ఫలితాలు సాధించి 99.2శాతంతో ఈ ప్రాంతానికే నవజ్యోతి విద్యార్థులు విజయ దుందుభి మోగించి తలమానికంగా నిలిచారు. ప్రస్తుతం రెండు బ్రాంచీలలో 2,5 వందలపై చిలుకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆదిత్య కృష్ణారెడ్డి,బి. రూపాంజలి, టీచర్లు పాల్గొన్నారు.

విశాలమైన గదులు,చక్కటి ఆటస్థలం

విద్యార్థులకు విద్యతోపాటు పలు క్రీడల్లో శిక్షణ ఇచ్చే విధంగా పాఠశాల ప్రాంగణంలో సువిశాలమైన ఆటస్థలం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేజీ నుండి పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థులు సెక్షన్లలో పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పాఠశాల ప్రాంగణంలో చెట్లు పెంచామన్నారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎస్.ఏ రైటింగ్‌లతో పాటు సైన్స్ ఫెయిర్ వంటి ప్రదర్శనలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాలతో పాటు పర్యాటక స్థలాలు, జూ, ఓషన్ పార్క్, మౌంట్ ఒపేరా వంటి ఇదే కాకుండా విహారయాత్రలు తీసుకెళుతున్నామన్నారు.

పది ఫలితాల్లో గీతాంజలి మోడల్ హై స్కూల్ ప్రభంజనం







- 100శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ -కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ కాలనీలోని 7వ ఫేజ్‌లో ఉన్న గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులు 2023-24 పదో తరగతి ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. 100కు వంద శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవిబాబు శనివారం మాట్లాడుతూ.. పదో తరగతిలో అద్భుత ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఎస్.నిషా, ఎం.అక్షయ్ పాల్, బి.నందిని 10/10 జీపీఏ సాధించగా, బి.అమృత 9.8, హెప్సిబా రాణి, జేస్సీ విక్టోరియా, 9.7, పి.సంజన దీప్తి, బి.దీపిక బాయ్, కె. తన్వికా, అనురాజ్, కిషోర్ నాయక్ 9.5, సాధించగా 9.3 ఒకరు, నలుగురు 9.2 జీపీఏ సాధించారన్నారు. ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే కృషి, పట్టుదల ఎంతో అవసరమన్నారు. తమ పాఠశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో విద్యను అందిస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నా మన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై నిధులు వెంటనే మంజూరు చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మికి కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. హిందూ శ్మశాన వాటికలో మిగిలిన అభివృద్ధి పనులు, ఇందిరా గాంధీపురంకి వెళ్లేదారిలో సగంలో నిలిచిపోయిన రోడ్డు, శోభన కాలనీ రోడ్డు నెంబర్ 4, ఆర్అర్ బేకరీ వద్ద రోడ్డు, భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీలో రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని వినతిపత్రం అదించారు. దశల వారీగా నిధులను కేటాయిస్తామని మేయర్ తెలిపారు.

ఆలయ వార్షికోత్సవానికి కె.ఎం. ప్రతాప్‌కు ఆహ్వానం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో శ్రీవేంకటేశ్వర స్వామి, శ్రీగోపయ్య సమేత, శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవార్ల దేవస్థాన తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ రావాలని ఆయా దేవస్థాన కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పొగర్త శరభయ్య, దండు అచ్చిబాబు, కమిటీ సభ్యులు లక్ష్మణ్, మల్లేష్, శివ గౌడ్, అరుణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు అభినందనల వెల్లువ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం టీడీపీ ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్ కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు శనివారం విజయవాడ నగరం హోటల్ రెడ్ ఫాక్స్‌లో హైదరాబాద్ వై.ఎఫ్.సి.ఏ.జంట నగరాల అధ్యక్షులు దంపనబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. మీ అందరి ఆశీర్వాదంతోనే తనకు మంత్రి పదవి వచ్చిందని కులస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో శెట్టిబలిజ కులస్తులను బీసీ(బి) నుండి ఓసీ జాబితాలోకి చేర్చడం వల్ల తమ కులస్తులకు అన్ని విధాలుగా తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ(బి)లోకి చేర్చే విధంగా తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో శెట్టిబలిజ కులస్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నట్టు వై.ఎఫ్.సి.ఏ.జంట నగరాల అధ్యక్షుడు దంపనబోయిన శ్రీనివాస్, సంఘం పెద్దలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జంటనగరాల శెట్టిబలిజ సంఘం (వై.ఎఫ్.సి.ఏ) ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన ప్రసాద్ కోశాధికారి చింతపల్లి దుర్గాప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శి యండ్ర లోకేష్, కార్యవర్గ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు, లీగల్ సెల్ అధ్యక్షులు అడ్వకేట్ కే.ఎల్.బి.కుమార్, బొక్క రాంనరేష్, పూర్వపు అధ్యక్షులు దొమ్మేటి సత్యనారాయణ, శెట్టిబలిజ వెల్ఫేర్ అసోసియేషన్ (టీ.ఎస్.డబ్ల్యూ.ఏ) ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన రమేష్, కోశాధికారి చింతపల్లి శ్రీనివాస్ రావు,వనస్థలిపురం అధ్యక్షులు పి.వి.వి.సత్యనారాయణ, మోతినగర్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, కూకట్‌పల్లి అధ్యక్షులు చెల్లుబోయిన కొండలరావు, కుడిపూడి మోహన్ రావు, బొక్క ప్రసాద్, రాయుడు గణపతి, కరువు శ్రీనివాసరావు, చిట్టూరి త్రిమూర్తులు, లీగల్ టీమ్ సభ్యులు, గవర్నింగ్ బాడీ సభ్యులు, సంఘ పెద్దలు పాల్గొని శుభాభినందనలు తెలిపారు.

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ బదిలీ

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణలో భారీగా కలెక్టర్లు బదిలీ అయ్యారు. జీవో నెంబర్ 840ని జారీచేస్తూ, 20 మంది ఐఏఎస్‌లకు వివిధ జిల్లాలను కేటాయిస్తు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ (ఐఏఎస్) శనివారం బదిలీ అయ్యారు. ఆమెను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అభిలాష అభినవ్ ఐఏఎస్ (2018) బ్యాచ్ క్యాడర్. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం అప్పటి కూకట్‌పల్లి జేసీ మమతను బదిలీ చేసి అభిలాష అభినవ్‌ను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నియమించారు. ఆమె బాధ్యతలు చేపట్టి 6 నెలలు జోనల్ కమిషనర్‌గా కొనసాగారు. అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమించడంతో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ స్థానం ఖాళీగా ఉంది.

నోవాటెల్‌లో జేడీ డిజైన్ అవార్డ్స్-2024



నవతెలంగాణ-సిటీబ్యూరో

యువ ఫ్యాషన్ డిజైనర్ల సజనాత్మకతను నోవాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ది జేడీ డిజైన్ అవార్డ్స్-2024తో పాటు ఫ్యాషన్ షోలో మోడల్స్ అదరహో అనిపించారు. ఇందులో భాగంగా పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు, ఇన్ఫ్లుయెన్సర్స్, మీడియా ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెస్ట్ డిజైన్, బెస్ట్ కమర్షియల్ కలెక్షన్, అత్యంత సజనాత్మక కలెక్షన్, బెస్ట్ అప్సైకిల్డ్ ఫ్యాషన్ పేరుతో ఇక్కడ యువ ఫ్యాషన్ డిజైనర్లు తమ సజనాత్మకతకు ఆలోచనలను మేళవించి అద్భుత ఆవిష్కరణలను ప్రదర్శించారు. జేడీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ మేనేజింగ్ ట్రస్టీ, జేడీ స్కూల్ ఆఫ్ డిజైన్ వ్యవస్థాపకులు నీలేష్ దలాల్ మాట్లాడుతూ ఈ అవార్డుల కార్యక్రమం ద్వారా ఔత్సాహిక డిజైనర్ల ప్రతిభకు, నైపుణ్యాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కత్రిమ మేధ ఆధారంగా ఇక్కడ కొందరు విద్యార్థులు తమ డిజైన్లను ఆవిష్కరిస్తున్నారన్నారు. కత్రిమ మేధ ఇప్పుడు ఫ్యాషన్ రంగంలో శక్తివంతమైన సాధనంగా మారిందని, నమూనా ఉత్పత్తి, మెటీరియల్ ఎంపిక, వ్యూహాత్మక అంశాలపై దష్టి పెట్టేందుకు వీలుగా ఉంటుందన్నారు. ఫ్యాషన్, ఇంటీరియర్ పరిశ్రమలో సూక్ష్మ నైపుణ్యాలను, ప్రాజెక్టు వెనుక ఉన్న ప్రక్రియను అర్థం చేసుకోవడానికి తేలికగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఇక్కడ ప్రదర్శించారు.

ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



- మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఖాజ

నవతెలంగాణ-బాలానగర్

ప్రతి ఒక్కరూ వైద్య శిబిలాలను వినియోగించుకోవాలని మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ మహమ్మద్ ఖాజ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని మాధవీ నగర్‌లో బస్తీ ప్రజల సౌకర్యార్థం కోసం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఎండీ ఖాజ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖాజ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ప్రతీ ఆరు నెలలకోసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వారికి పలు సూచనలు ఇవ్వడంతో పాటు ఆరోగ్య జాగ్రత్తలు చెప్పి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ, సహకరించిన నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

పాఠశాల భవన నిర్మాణ పనులను పర్యవేక్షించిన రవీందర్‌రెడ్డి



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను శనివారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ కిషోర్, నాయకులు నర్రా దేవేందర్ రెడ్డి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, మానేపల్లి రాము ఉన్నారు.

అమ్జద్ హబీబ్ ప్రీమియం సెలూన్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రసిద్ధ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్, అమ్జద్ హబీబ్ సలోన్స్ వ్యవస్థాపకుడైన అమ్జద్ హబీబ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అమ్జద్ హబీబ్ ప్రీమియం సెలూన్స్ ఫ్రాంచైజింగ్‌ను మియపూర్ లో సినీనటులు నందితా శ్వేతా, డింపుల్ హాయతి, అమ్జద్ హబీబ్, మహేన్యూస్ ఎంచి వంశీకృష్ణ, మహేష్, షహబుద్దిన్‌తో కలిసి ప్రారంభించారు. వందేండ్ల సుదీర్ఘ చరిత్రతో, మా సెలూన్స్ విజయవాడ, మియాపూర్‌లో ఇప్పుడు ప్రారంభం అయ్యాయి. హైదరాబాద్ చుట్టుపక్కల వ్యాపార విస్తరణ కోసం ప్రణాళికలు ఉన్నాయి. అమ్జద్ హబీబ్ సెలూన్స్ వ్యవస్థాపకుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోమా ఈ బ్రాండ్ తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. చంచల్‌గూడ జైలులో ఖైదీలకు ట్రెనింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. షహబుద్దీన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు మాస్టర్ ఫ్రాంచైజర్ మహేష్ బిజినెస్ హెడ్ ఆపరేషన్స్ నిర్వహకులు మాట్లాడుతూ అమ్జద్ హబీబ్ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ అండ్ వ్యవస్థాపకుడు, 16 ఏండ్లపాటు ఏపీజే అబ్దుల్ కలాం వ్యక్తిగత హెయిర్ స్టైలిస్ట్, అనేక బాలీవుడ్ సెలబ్రిటీల స్టైలిస్ట్ అని, బ్రాండ్ మన తెలుగు రాష్ట్రాల్లో తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

నవతెలంగాణ

హైదరాబాద్

ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

ముజీబ్‌కు ఘన సన్మానం..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ముజీబ్ నుకోతి డీఎంహెచ్ ఎస్ టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి హరి, కోశాధికారి క్రాంతి కిరణ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, విష్ణువర్ధన్, గణేష్ కుమార్, భరణి తదితరులు గజమాలతో ఘనంగా సన్మానించారు.

డయాలసిస్ సెంటర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో గల డయాలసిస్ సెంటర్‌ను శనివారం నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. సునీత, డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జి కేశవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉన్మాదిని కఠినంగా శిక్షించాలి

- బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆరేండ్ల చిన్నారిపై ఓ కామాంధుడు పాశవికంగా లైంగికదాడి జరిపి, హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, కాట్నపల్లిలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుందని, చిన్నారిపై దారుణానికి ఒడిగట్టిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని, సహస్ర కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్రలు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం హిమాయత్ నగర్‌లో "జస్టిస్ ఫర్ సహస్ర" పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిపై లైంగికదాడికి పాల్పడి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కఠిన చట్టాలు ఉన్నా ఇలాంటి ఘటనలు జరగడం సిగ్గు చేటన్నారు. చట్టాలను మరింత కఠినతరం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత చిన్నారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ, నేతలు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, అనిల్ కుమార్, వంశీ, బాలు, నాగరాజు, జనసేవా దళ్ సీనియర్ బోధకులు మురళీ, సౌమ్య కీర్తి, మృణాళిని, దీప్తి, సంధ్య రమ్య తదితరులు పాల్గొన్నారు.

'ఆశా వర్కర్లకు రూ.18వేలు వేతనం ఇవ్వాలి'

- ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలి
- కోఠి డీఎంహెచ్ఎస్ వద్ద ఆశా వర్కర్ల ధర్నా



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆశా వర్కర్లకు ప్రభుత్వం రూ.18 వేల వేతనం ఇవ్వాలని బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కోఠి లోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా)సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ 18 వేలు ఇస్తామని చెప్పిందని.. దానిని వెంటనే అమలు చేయాలని కోరారు. ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలన్నారు. ప్రమాదం, సహజ మరణం పొందిన ఆశ వర్కర్లకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఆశాలకు హెల్త్ కార్డు ఇవ్వాలని, జాబ్ చార్ట్ ఇవ్వాలని, నేషనల్ ప్రోగ్రాం పెండింగ్ పారితోషకాలు వెంటనే విడుదల చేయాలని, ఆశాలకు ఇస్తున్న ఏ ఎన్‌సీ టార్గెట్ ను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సెంటర్ డ్యూటీలు వేయకూడదని, ఎగ్జామ్స్, ఎలక్షన్ డ్యూటీలకు ప్రత్యేక పారితోషకాలు ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయాలని ఒత్తిడి చేయడం, చేయలేని ఆశలను తొలగిస్తామని బెదిరించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశా కార్యకర్తల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కుటుంబ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయంలో మెటర్నల్ హెల్త్ న్యూట్రిషన్ జాయింట్ డైరెక్టర్ పద్మజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల మాజీ చైర్మెన్ నారాయణ, బీఆర్‌టీయూ కార్యదర్శి మారయ్య, నాయకులు రూప్ సింగ్, తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల (ఆశా)సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ సంతోష, ప్రధాన కార్యదర్శి కరుణ, లక్ష్మీ, రేణుక, విజయ, అనిత, రాణి ,అపర్ణ, సమతా, పుణ్యవతి, రేణుక ,మంజుల, స్వరూపా, రబియా, యాదమ్మ ,మాధవరెడ్డి, వివిధ జిల్లాల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

- డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ జావీద్



నవతెలంగాణ - అంబర్‌పేట

కాచిగూడ, గోల్నాక, బాగ్ అంబర్‌పేట, అంబర్‌పేట డివిజన్లలో ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎండీ.జావీద్ కోరారు. శనివారం కాచిగూడ అసిస్టెంట్ డివిజనల్ సబ్ ఇంజనీర్ మెగా రాణికి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు హస్మిబాబు, జావిద్ మాట్లాడుతూ డీవైఎఫ్ఐ చేపట్టిన బస్తి బాట కార్యక్రమంలో అన్ని బస్తీలలో వచ్చిన సమస్యలపై అధికారులు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

వర్షాలు కురుస్తున్నాయని, ఇటువంటి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లకు, స్తంభాలకు రక్షణ గోడలు, ఫెన్సింగ్‌లు లేకపోతే ప్రజలు కరెంట్ షాక్‌కు గురై చనిపోయే ప్రమాదం ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో ఉన్న ట్రాన్స్‌ఫార్మంకు ఫెన్సింగ్ లేని చోట పెన్సింగ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వేణు, అజయ్ క్రాంతి, రవి తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ రిటైర్డ్ డీసీపీ లక్ష్మీనారాయణ మృతి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గుండెపోటుతో అడిషనల్ రిటైర్డ్ డీసీపీ లక్ష్మీనారాయణ శనివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల నవ సమాజ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ డిఆర్ఓ సూర్యనారాయణ సంతాపం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆదివారం ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. ఆయనకు కుమారుడు డాక్టర్ భవాని శంకర్, కూతురు లత‌శ్రీ ఉన్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ప్రభాకర్, ఏముల సుధాకర్, ఎం గోపాలకృష్ణ తెలిపారు.

దైవ ప్రాంగణంలో రాజకీయాలకు ప్రవేశం లేదు



కృపవరం

నవతెలంగాణ - ముషీరాబాద్

దైవ ప్రాంగణం హెబ్రన్ చర్చిలో ఎటువంటి గొడవలకు ప్రమయం లేదని దైవ సేవకుడు కృప వరం అన్నారు. రాంనగర్ చౌరస్తాలో హెబ్రన్ చర్చ గొడవ గురించి స్పందించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్.పి.ఎస్ పీటర్ రుబిన్ అనే వ్యక్తికి హెబ్రోన్ చర్చ తో అసలు సంబంధం లేదని, వాళ్ళ వంశీకులు ఎవరూ దైవ సేవలో లేరన్నారు. ఎక్కడ నుంచో వలస వచ్చి ప్రభుత్వ ఉద్యోగం చేసుకొనే వ్యక్తి హెబ్రాన్ చర్చ్ వ్యవహారాల్లో దూరి ఏవో లేని పోని విషయాలు చెప్పి అందరినీ మభ్య పెడుతుండన్నారు. సొసైటీ వేరే ట్రస్ట్ వేరే ..ట్రస్ట్ సభ్యులకు సొసైటీ తో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా హెబ్రన్ చర్చ్ దైవ ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వర్తిస్తున్నారని...ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పాల్ లాంటి వారికి ఎటువంటి ప్రమేయం లేదని అన్నారు. ఇకనైనా చర్చి ప్రాంగణంలో ఎటువంటి గొడవలకు తావు లేకుండా చూడాలన్నారు. ట్రస్ట్ సభ్యులు సొసైటీ వ్యవహారాల్లో తల దూర్చవద్దని చెప్పారు.

డ్రయినేజీ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ - ముషీరాబాద్

డ్రయినేజీ పైప్ లైన్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులను ఆదేశించారు. కవాడిగూడ డివిజన్ దోమలగూడ ఫుల్ బాగ్ కూచిపూడి గ్రౌండ్ వద్ద రూ. 17 లక్షల వ్యయంతో నూతన డ్రయినేజీ పనులను సానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ముగిసిన సందర్భంగా అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. డ్రయినేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికరించి డ్రయినేజీ నీరు రోడ్లపై ప్రవహించకుండా చూస్తామన్నారు. ప్రజలు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మచ్చ కనిర్తి ప్రభాకర్, రాజశేఖర్ గౌడ్, కల్వ గోపి, మధు, రాములు, రమేష్, బీజేపీ నాయకులు వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు మహేందర్, సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి

- ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ నాయకుల డిమాండ్



నవతెలంగాణ - ముషీరాబాద్

కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలని ప్రగతిశీల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రోగ్రెసివ్ కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ (ఐఎఫ్టీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ సమావేశం శనివారం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎల్ పద్మ అధ్యక్షతన విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో కేజీబీవీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అరుణ కుమార్, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న 476 కేజీబీవీ పాఠశాలల్లో, 300 కళాశాలల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు వచ్చే వేతనం ఏ కోసాన సరిపోడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ నాన్ టీచింగ్ అండ్ వర్కర్స్ కుబేసిక్ పే ను నిర్ణయించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పని భారం వల్ల అనేక పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యోగాలు వదిలేసుకుని వెళ్తున్నారని, దానివల్ల ఉన్న వాళ్ళ పై భారం పెరిగిందన్నారు. తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని, కళాశాలలుగా అప్‌గ్రేడ్ అయిన చోట కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత లేదని ఈ సమస్యలను సంబంధిత శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సిబ్బందికి మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.

మహిళా విద్యాభివృద్ధి కోసమై ఏర్పరచిన ఈ పాఠశాలలు మరింత మంచి ఫలితాలు సాధించాలంటే, అందులో పనిచేస్తున్న సిబ్బందికి మంచి వేతనాలు ఉండాలని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, ఏ. అశోక్ సహాయ కార్యదర్శిలు షాహిడా, సైదమ్మ, లక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాధా నాగమ్మ , కోశాధికారి లక్ష్మీనరసమ్మ, వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి, నరసమ్మ, హసీనా, వీరమణి మౌనిక, బాలమణి, పార్వతమ్మ, శాంతి, యాదమ్మ, సాంబశివుడు, అంజనమ్మ, జంగమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

గృహ కార్మికులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

అంతర్జాతీయ గృహ కార్మిక దినోత్సవంలో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

గృహ కార్మికులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గృహ కార్మిక సంఘం అధ్వర్యంలో అంతర్జాతీయ గృహ కార్మకుల దినోత్సవం 2024 జరిగింది. సంఘం అధ్యక్షురాలు ఆన్ జోసెఫ్, సలహాదారు సిస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్ పర్సన్ దీపక్ జాన్, పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ సంధ్య ప్రజా సంఘాల నేతలు ఝాన్సీ, రైతు స్వరాజ వేదిక కిరణ్, భూమిక చైర్ పర్సన్ సత్యవతి, తెలంగాణ డొమెస్టిక్ వర్కర్స్ ప్రెసిడెంట్ అన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గృహ కార్మికులకుపై జరుగుతున్న వేధింపులను, దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పోక్సో చటాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. పదిగంటల పిల్లల సంరక్షణ హక్కు, పట్టణ ప్రాంతాల్లో గృహహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. గృహ కార్మికులు లేకుండా సామాజిక స్థిరత్వం లేదని పేర్కొన్నారు. గృహ కార్మికుల పని అనివార్యం అయిందని పేర్కొన్నారు. వారి హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గృహ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేని అనాథ శాఖగా.. విద్యాశాఖ

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ



నవతెలంగాణ - ముషీరాబాద్

పర్యవేక్షణ లేని అనాథ శాఖగా రాష్ట్రంలో విద్యాశాఖ తయారైందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అన్నారు. శనివారం విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అనిల్‌ను నియమించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం వేముల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడగానే మద్యానికి మంత్రి ఉన్నారు గాని విద్యా శాఖకు మంత్రి లేరన్నారు. పర్యవేక్షణ లేని అనాథశాఖగా విద్యాశాఖ మారిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే పేదలకు చదువు ఎంతో అవసరమన్న సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయ మన్నారు. పేద పిల్లలకు చదువు చెప్పే శాఖ లేకపోవడంతో పేద విద్యార్థులకు చదువును దూరం చేయడం అవుతుందన్నారు. ప్రభుత్వ టెక్ట్స్ బుక్స్ ప్రింటింగ్ సమయంలో పర్యవేక్షణ లేక రాష్ట్ర ఖజానాపై అదనకు భారం పడుతుందని తెలిపారు. రాష్ట్రంలో 2,667 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 33 జిల్లాలకు 26 జిల్లాలలో డీఈవోలు లేరని.. ఇది చూస్తే మన విద్యా వ్యవస్థ ఎంత భ్రష్టు పట్టిందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ ప్రతిష్ఠంగా ఉండాలంటే గ్రూప్ వన్ ఆఫీసర్‌ను డీఈఓగా నియమించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్ షిప్స్ బకాయిలు వెంటనే చెల్లించాలని, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు ప్రీతం, అనిల్, ప్రవీణ్, సాయి వర్ధన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జీవో 510తో నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

2018లో వచ్చిన జీవో నెంబర్ 510తో నష్టపోయిన 4 వేల మంది ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఆగస్టు15 లోపు న్యాయం చేయాలని లేని యెడల 16 తేదీన ఆమరణ దీక్ష చేస్తామని ఎన్.హెచ్.ఎం. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ యూనియన్ ఏఐటీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం తెలిపారు.

శనివారం కోఠిలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైద్య శాఖలో మొత్తం 17514 మంది ఎన్‌హెచ్ఎం ఉదోగులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరందరినీ రెగ్యులర్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
ఆదివారం | జూన్ 16, 2024 | www.navatelangana.com

గ్రూప్ 1 పరీక్ష పై అనుమానాలున్నాయి

- దళిత మైనారిటీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్
- ఓయూలో విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షపై అనేక అనుమానాలు ఉన్నాయని దళిత మైనారిటీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ అన్నారు. శనివారం దళిత మైనారిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష జరిగి వారం రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ఎంత మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారో అధికారులు చెప్పకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కనీసం గ్రూప్ 1 పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య విషయంలో కూడా అధికారులకు పూర్తి సమాచారం లేదన్నారు. పరీక్ష అనంతరం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ అధికారికంగా విడుదల చేసిన వివరాల్లోనూ క్లారిటీ లేదని తెలిపారు. దాంతో పరీక్షపై అనేక అనుమానాలున్నాయన్నారు. గతంలో రెండు సార్లు గ్రూప్ 1 పరీక్ష రద్దయిన సందర్భంలో ఓఎంఆర్ షీట్లు మారాయని, హాజరైన అభ్యర్థుల సంఖ్య, ఓఎంఆర్ షీట్ల సంఖ్య వేరు వేరుగా ఉండడమే కారణమని గుర్తుచేశారు. వెంటనే అప్లై చేసుకున్న అభ్యర్థుల సంఖ్య, పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్యను వెల్లడించాలని డిమాండ్ చేశారు. 897 సెంటర్లలో బయోమెట్రిక్ విధానం, ఫిజికల్‌గా హాజరు తీసుకున్న తర్వాత కూడా సెంటర్ల వారీగా హాజరైన అభ్యర్థుల సంఖ్య ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు. ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు అన్నీ పోగా మిగిలిన 30 శాతం ఉద్యోగాలు మాత్రమే రిక్రూట్ చేస్తున్నారని, అది కూడా పారదర్శకంగా నిర్వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారాన్ని ఉపయోగించి ఓఎంఆర్ షీట్ల సంఖ్యను పెంచి,దానికి అనుగుణంగా అప్లికేషన్ల సంఖ్య పెంచే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై అభ్యర్థులందరూ ఆందోళన చెందుతున్నారని తెలిపారు. సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కూడా లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే నిరుద్యోగులకు గ్రూప్ 1 పై నమ్మకం లేకుండా పోయిందని.. ప్రభుత్వం మారినా పరీక్షలో అవకతవకలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష ఫలితాల సమయంలో కులాల వారీగా కటాఫ్ మార్కులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేవలం సెలక్షన్ లిస్ట్ మాత్రమే కాకుండా అభ్యర్థుల మార్కులు, ర్యాంకులు కూడా తెలపాలన్నారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలు, నిరుద్యోగ యువత అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ఉద్య మం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎమ్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు నరేష్, డీబీఎస్ఏ నాయకులు సమీర్, శేఖర్,రాణా, పాల్గొన్నారు.

పాతబస్తీలో జోరుగా గొర్రెల అమ్మకాలు



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

బక్రీద్ సందర్భంగా పాతబస్తీలో గొర్రెల అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. దేశీ గొర్రెలు.. కాశ్మీర్, మహారాష్ట్ర, కర్ణాటక, నుంచి అనేక రకాలైన గొర్రెలు హైదరాబాద్‌లో గొర్రెల వ్యాపారం బాగా జరుగుతుందని తీసుకొని వచ్చారు .తెలంగాణ గొర్రె ఐదారు వేలకు ఒకటి ఉంది. మంచి హైబ్రిడ్ రకం గొర్రెలు కాశ్మీర్ నుంచి దిగుమతయ్యాయి. ఈ గొర్రెలుకు గడ్డి ఆకుల అలములు కాకుండా డ్రైఫ్రూట్స్, బర్రె పాలు, బాంద్రోటీ, ఖీమా లాంటి పౌష్టికమైన ఆహారం ఇచ్చి వీటిని పెంచుతారు. ఒక్కొక్క గొర్రె 85 నుంచి 100 కిలోలు, 120 కిలోల బరువు కూడా ఉంది.వీటి ఖరీదు రూ 22500 నుంచి రూ. లక్షలు అలాగే 50 వేల నుంచి మొదలుకొని రెండున్నర లక్షల వరకు కూడా గొర్రెల ధర పలుకుతున్నది. ఇలాంటి గొర్రెలను ధనికులు ఎక్కువ శాతం కొంటారని వీటి వ్యాపారం బాగానే జరుగుతుందని వ్యాపారస్తులంటున్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులే

- భారత రాజ్యాంగ పీఠిక పుస్తకావిష్కరణ లో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులే అని సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అన్నారు. కేంద్ర సమాచార హక్కుచట్టం మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ రచించిన భారత రాజ్యాంగ పీఠిక పుస్తకాన్ని శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుకున్నది సామాన్యులేనని అన్నారు. సహజ వనరులు, సంపదను ఎవరి చేతుల్లోకి వెళ్లకుండా ఉండే దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని ఆయన రాజ్యాంగ నిర్మాతలో ముందు వరుసలో ఉంటారని తెలిపారు. భారత సమాజం బ్రీతింగ్ ఆగిపోయే స్థితిలో ఉందని ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుం టున్నామని అనిపిస్తుందన్నారు. నేటికి సమాజం ఏమి మారలేదనే భయం వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి, ప్రొఫె సర్ హరగోపాల్, ప్రొఫెసర్ కొదండరామ్, ఎంఎస్కో పబ్లిషర్స్ విజయ్కుమార్, శ్రీశ్రీ ప్రింటర్స్ ప్రతినిధి విశ్వేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

17న ప్రజావాణి వాయిదా

- జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సారి వాయిదా వేశారు. సోమవారం 17న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు నేపథ్యంలో ప్రజావాణి ఉండదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని ఆమె కోరారు.



గృహిణి ఆత్మహత్య

నవతెలంగాణ-హయత్ నగర్

గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ లో నివాసం ఉంటున్న రూపావత్ స్వప్న(20), పున్నా దంపతులు. గత కొంతకాలంగా భార్యభర్తల మధ్య గొడవలు జరిగేవి. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్వప్న ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బెంజ్ కారులో మంటలు

నవతెలంగాణ-బంజారా హిల్స్

జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 6 ప్రధాన రహదారిపై శనివారం ఓ బెంజ్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. వాటిని ఆర్పేందుకు ఫైర్ ఇంజన్ వచ్చేలోపే పూర్తిగా కారు దగ్ధమైంది. మంటలకు భయపడి కారును వదిలేసి వాహనదారులు వెళ్లిపోయినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నెంబర్ ప్లేట్లతో సహా పూర్తిగా దగ్ధం అవడంతో సమస్య నెలకొంది. ఫైర్ ఇంజన్ ట్రాఫిక్ లో చిక్కుకోవడం వలన సమయానికి మండలార్పడానికి రాలేకపోయిందని తెలిసింది.



IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S.NO. 1674 OF 2022

Between:
Shivani Singh ...Plaintiff
AND
1. The Central Board of Secondary Education, New Delhi.
2. The Board of Intermediate Education, A.P., Hyderabad.
3. St. Francis College for Women, Uma Nagar, Begumpet, Hyderabad.
4. Osmania University, Hyderabad.
5. To whom so ever it may concern ...Defendants

To
Defendant No.1. The Central Board of Secondary Education, New Delhi.
Defendant No.2. The Board of Intermediate Education, A.P., Hyderabad.
Defendant No.3. St. Francis College for Women, Uma Nagar, Begumpet, Hyderabad.
Defendant No.4. Osmania University, Hyderabad.
Defendant No.5. To whom so ever it may concern

Please take notice that the plaintiff has filed the above suit for declaration against you. The above case is posted 24-06-2024 for your appearance. Therefore you are hereby directed to appear before the Hon'ble court on 24-06-2024 at 10:30 am failing which the matter will be decided in your absence.

// BY THE ORDER OF THE COURT//
CH.SWAMYNATHAN
ADVOCATE
H.N0.12-1-70., S.V.N.ROAD, WARANGAL

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE-cum-14 AMM AT: HAYATH NAGAR
O.S.NO.407 of 2024

Between:
Sri.P.Soma sunder and others ...PLAINTIFFS
AND
The Tahsildar and another ...DEFENDANTS

TO,
All concerned
TAKE notice that (1) Palla Soma sunder, (2) Palla Srinivas Murthy, (3) Palla Ashok Vardhan and (4) Palla shailaja have filed the above suit seeking to declare them as the legal heirs of late Smt.P.Bhagya Laxmi.
NOW the above case stands posted to 02.07.2024 for objections, if any. AS such if any person has got any objection in respect of the above property and or matter, is required to be present before the Hon'ble Court **on 02.07.2024 at 10.30 A.M.** Otherwise the matter will be proceeded further.

(BY ORDER OF THE COURT)
S.NARSIMHA REDDY,
ADVOCATE
Plot No. 60/C, S.N.Reddy Nagar
Champapet, Hyderabad
Mobile: 94934 07003

BEFORE THE CHAIRMAN, MOTORACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-1ST ADDL. DISTRICT JUDGE, AT SURYAPET
O.P.NO. 130 OF 2021

BETWEEN:
P.PADMA AND OTHERS .....Claimants
AND
V.BHARATH KUMAR .....Respondent

Respondent-2
Vadlamudi Bharath Kumar S/o. Nageshwara Rao Age;25 Years. Occ; Driver R/o. H.No. 6-133/4, Venkateswaranagar colony, Nagaram village of Keesara mandal, Medchal Malkazigiri Dist, Hydarabad, Telangana.

NOTICE
Please take notice in the above OP the case posted on 19-06-2024 for your appearance so your appear in person or through counsel on 19-06-2024 at about 10.30 am before the Honble court in case of your absence through matter will be decided as exparty.

// Published as per order of Honble court //
ANANTHULA YALLAIAH
ADVOCATE AND NOTARY
SURYAPET.
Date: 15-06-2024
Place; Suryapet.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT : MAHESWARAM
O.S.No.110 of 2024

Between
Smt: Normala Kousalya & others ...Plaintiffs
And
The Tahsildar, Maheswaram Mandal & others ....Defendants

To
All concerned
Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Nomula Jangaiah S/o Late Nomula Venkataiahwho died on 04-02-2022. The above suit is posted on 28-06-2024. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 am. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

M/s. G.SHANKARAIAH, M.A. LL.M
B.RAGHAVENDRA
S.VIVEKANANDA
SIREESHA
Advocates,
Flat No.209, Larven Complex, Chaitanyapuri, Dilsukhnagar, Hyd.
Counsel for Plaintiffs

మహారాజ శ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ నాగర్‌కర్నూల్ గారు
O.S.No.296 of 2019

BETWEEN :-
జాఫర్ బీ ... వాదులు
మరియు
బూరాన్ మరియు ఇతరులు ...ప్రతివాదులు

TO
1.బూరాన్ s/o ఖాజా మొయినుద్దీన్,వయస్సు:45 సం॥లు వృత్తి కార్మిక
2.ఫెమ్ము s/o ఖాజీ మొయినుద్దీన్,వయస్సు:37 సం॥లు వృత్తి: కార్మిక ఇద్దరి **R/o H.No.4-292/A2/A3** కిషన్ బాగ్, బహదూర్‌పురా,హైదరాబాద్-500064 గార్కి ఇందు వెంట తెలుపడమేమనగా పై అడ్రసుకు మీకు పంపిన కోర్టు సమనులు తామీలు కానందున,ఇట్టి పేపర్ నోటీస్ ద్వారా మీకు తెలుపడమేమనగా పై వాది మీపై సదరు పై కోర్టులో కేసు వేసినారు.ఇట్టి కేసు తేది 26-06- 2024 నాడు ఉదయం10-30 గం॥లకు మీ హాజరు నిమిత్తం కలదు కావున పై తేది నాడు మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై వివరణ తెలుపుకోగలరు.లేని యెడల రికార్డుల ప్రకారం కేసు తీర్మానించబడును.

కోర్టు ఉత్తర్వుల ప్రకారం
ఇట్లు
K.Ravikanth Rao B.Sc.,L.L.B.
D.Raju Naik B.Com.,L.L.B
ADVOCATES
NAGARKURNOOL-509209.(T.S)
Cell:9440329261,9010426762

CAUTION NOTICE

The General public is hereby informed that my client 1.Addula Pavan Kumar Reddy S/o Addula Srinivas Reddy, Aadhar No.6939 2787 9068 his intending to purchase the below mentioned schedule of property from its owners viz, Sri Sama Prabhakar Reddy, S/o Late S.Gal Reddy. If anybody is having any objections, claims, interests, disputes for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/details of disputes within (7) days from the date of this publication failing which, my client will proceed to complete the sale transaction with the above owners as if there are no third party claims/objections/disputes in respect of the Schedule property and thereafter no claims/objections /disputes will be entertained.

SCHEDULE OF PROPERTY
All that the Plot No.329, Admeasuring 265 Sq Yards, in Survey No.66/3, in the name and style **"CSK ROYAL VILLAS"** situated at Ootpally Village and Grampanchayath, Shamshabad Mandal and Municipality, Ranga Reddy District and bounded as follows
North : By Neighbors Land
South : By Plot No.328
East : 30' feet wide road
West : By Plot No. 335

G.SRINIVAS YADAV
Advocate
#23-184/52/A/1, Srinivasa Enclave, Sri Sai Colony, Madhuranagar, Shamshabad, Ranga Reddy District, TS-501218
Cell No: 8019900899/6302658113

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT: RANGA REDDY DISTRICT, TELANGANA STATE. PRESENT: SRI. G.STHITHA PRAJNA, MBA,L.LM
ARBITRATION CLAIM PETITION NO.199 OF 2023

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE Dilskhnagar branch, Hyderabad ...Disputant
Vs.
I.VENKATA SWAMY & Others ...Opponents

To,
1.Mr.I.Venkata Swamy, S/o. I.Rama Swamy, Aged about 53yrs R/o.H.No.12/NP,Prathusha Colony Korremula, Ghatkesar Mdl, Medchal-Malkajgiri Dist.
2.Mr.E.Harikanth, S/o.E.Kondaiah, Aged about 48yrs R/o.H.No.1-49/15/8, Street.No.12, Surya Nagar Colony, Uppal, Hyderabad.
3.Mr.E.Srinivas, S/o.E.Sailu, Aged about 39yrs, R/o.H.No. Flat.No. 201, Plot.No.167, Street. No.7, Park Royal Apartments, HMT, Swarnapuri colony, Miyapur, Hyderabad-49.
4.Mrs.C.Saritha, W/o.C.Raghava Reddy, Aged about 45Yrs, R/o.H. No.6-3-C20, Sachivalaya Nagar, Vanasthalipuram, Hyd-500070.
5.Mrs.E.Dhanalakshmi, W/o. I.Venkata Swamy, Aged about 48 yrs, R/o.H.NO.12/NP, Prathusha Colony, Korremula, Ghatkesar Mdl, Medchal-Malkajgiri Dist.

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.1,57,812-00 Plus interest and other charges is posted **to 25-06-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, Prashanth Nagar,i.e., Kukatpally, Hyderabad-500072. **At 11:30 A.M.** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte

(BY ORDER OF THE DY.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT: RANGA REDDY DISTRICT, TELANGANA STATE. PRESENT: SRI. G.STHITHA PRAJNA, MBA,L.LM
ARBITRATION CLAIM PETITION NO.198.OF 2023

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE Dilskhnagar branch, Hyderabad ...Disputant
Vs.
L.VENKATA SWAMY & Others ...Opponents

To
1.Mr.I.Venkata Swamy, S/o. I.Rama Swamy, Aged about 53yrs R/o.H.No.12/NP,PrathushaColony, Korremula, Ghatkesar Mdl, Medchal-Malkajgiri Dist.
2.Mr.E.Harikanth, S/o.E.Kondaiah, Aged about 48 yrs R/o.H.No.1-49/15/8, Street. No. 12, Surya Nagar Colony, Uppal, Hyderabad.
3.Mr.D.Venkata Krishna Reddy, S/o.D.Sriram Reddy, Aged about 54 yrs, R/o.H.No. Plot.No.487, Phase-II and III, Suprabath Township, Kachwari Singaram, Ghatkesar Mdl, Medchal Malkajgiri Dist.
4.Mr.L.Satyanarayana, S/o.L.Ram Mallaiah, Aged about 54Yrs, R/o.H.No.3-6-10, Indira Nagar, Ramanthapur, Hyd-500013.
5.Mrs.E.Dhanalakshmi, W/o. I.Venkata Swamy, Aged about 48 yrs, R/o.H.NO.12/NP, Prathusha Colony, Korremula, Ghatkesar Mdl, Medchal-Malkajgiri Dist.

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.2,28,263-00 Plus interest and other charges is posted **to 25-06-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, Prashanth Nagar,i.e., Kukatpally, Hyderabad-500072. **At 11:30 A.M.** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte

(BY ORDER OF THE DY. REGIS-REGISTRAR OF CHITS/ ARBITRATOR)
MR.ARUN RACHA.
COUNSEL FOR DISPUTANT LIMITED,

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT AND SESSION JUDGE RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
O.S.NO. 329 OF 2022

BETWEEN:
Mohammed Lateef ...PLAINTIFF
AND
Mirza Rafiullah Baig and another ...DEFENDANTS

To,
1.Mirza Rafiullha Baig S/o.Mirza Munawar Baig, aged Yrs, Occ: Unknown, R/o.H.No.6-2-3/1, Donbosco Nagar, Rajendar Nagar, Ranga Reddy District.
2.Mirza Shafiullha Baig S/o.Mirza Munawar Baig, aged Years, Occ: Unknown, R/o H.No.6-2-3/1, Donbosco Nagar, Rajendar Nagar, Ranga Reddy District.

Please take the notice that you the above named Mirza Rafiullha Baig and Mirza Shafiullha Baig, are hereby informed that Mohammed Lateef has filed the above Suit for Specific Performance against you.
The above suit stands posted on 04-07-2024 for your Appearance. You are hereby directed to appear in this court in person or by a pleader duly instructed o**n the 4th day of July, 2024 at 10.30 O'clock** before the above court i.e., Hon'ble VI Addl. District and Sesdsions Judge. Ranga Reddy District at Kukatpally and submit your grievances.

// by order of the court //
M/s.G.SHANTI
ADVOCATE
Adjacent lane of Ganesh Weigh bridge. Near Kukatpally Court Complex, Prashanth Nagar, Kukatpally, Hyd, T.S. 500 072.
DIAL: +91 98496 19000

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT: RANGA REDDY DISTRICT, TELANGANA STATE. PRESENT: SRI. G.STHITHA PRAJNA, MBA,L.LM
ARBITRATION CLAIM PETITION NO.357 OF 2023

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE Dilskhnagar branch, Hyderabad ...Disputant
Vs.
Mr.K.Adinarayana Murthy & Others ...Opponents

To,
1.Mr.K.Adinarayana Murthy, S/o. K.Koteshwar Rao, Aged about 58yrs, R/o.H.No.5-4-655, Plot No. 80/A, Kamala Nagar, Vanasthalipuram, Hyderabad-500070
2.Mr.V.Suribabu, S/o.V.Venkateshwarlu, Aged about 59yrs R/o.Plot. No.1, Backside Sushma Theater, Street. No.1, Vanasthalipuram, Hyderabad, R.R.Dist-500070
3.Mr.P.Rama Rao, S/o.Suryanarayana Rao, Aged about 41yrs, R/o.H.No.3-9-188, Central Bank Colony, Opp. Ravindra Medical Hall, Mansoorabad, Hyderabad, R.R.Dist- 5000068.
4.Mr.P.Kiran, S/o.P.Krishna Murthy. Aged about 42 Yrs, R/o. H.No. Plot No.13/A, Sushma Sai Colony, Vanasthalipuram, Hayathnagar, Hyderabad-500070.
5.Mrs.K.Prasanna,W/o.K.Adinarayana Murthy, Aged about 53yrs, R/o.H.No.5-4-655, Plot No.80/A, Beside Central Bank, Kamala Nagar, Vanasthalipuram, Hyderabad- 500070.

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.2,24,712-00 Plus interest and other charges is posted **to 25-06-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, Prashanth Nagar,i.e., Kukatpally, Hyderabad-500072. **At 11:30 A.M.** If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte

(BY ORDER OF THE DY. REGIS-REGISTRAR OF CHITS/ ARBITRATOR)
MR.ARUN RACHA.
COUNSEL FOR DISPUTANT LIMITED.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR AT: RANGA REDDY DISTRICT, TELANGANA STATE. PRESENT: SRI. G.STHITHA PRAJNA, MBA,L.LM
ARBITRATION CLAIM PETITION NO.356 OF 2023

M/S.DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (TELANGANA) PRIVATE Dilskhnagar branch, Hyderabad ...Disputant
Vs.
SRI SAILAM SAYAM & Others ...Opponents

To,
1.Mr.Sri Sailam Sayam, S/o. Pentaiah, Aged about 67 yrs, R/o.H.No.11-1-889/9, Seetharam Bagh, Mallepally, Hyderabad.
2.Mr.Ramesh Rathod, S/o.Kheer Naik Rathod, Aged about 44 yrs R/o.Qtr.No.958/B, Bhel Town Ship, Ram Chandra Puram, Hyderabad-502032.
3.Mr.Jyothi Lakshmi Rama Swamy, D/o.G.S.Rama Swamy, Aged about 53yrs, R/o.27-64/20/2/1, Rama Brahma Nagar, Old Nered Met, Hyderabad-500056.
4.Mr.Govind Rao Rachakonda, S/o.Yadagiri, Aged about 53 Yrs, R/o.Plot.No.176, Dhoodh Bavi, chilkalguda, Secunderabad, Hyderabad-500061.
5.Mrs.Naga Laxmi Sayam, W/o. Sri Sailam, Aged about 56Yrs, R/o.11-1-889/9, Seetharam Bagh, Mallepally, Hyderabad-500004.

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs.64,663-60 Plus interest and other charges is posted **to 25-06-2024** for your appearance before the office of the Deputy Registrar of Chits/Arbitrator, Ranga Reddy District, at II Floor, Sony Complex, Prashanth Nagar,i.e., Kukatpally, Hyderabad-500072. **At 11:30 A.M**. If you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ ARBITRATOR)
MR.ARUN RACHA.

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
O.S.No.511 OF 2023

BETWEEN:-
Akkasani Krishnavenamma ...Plaintiff
AND
Akkasani Kalyan Reddy & 5 others ...Defendants

To,
1.Akkasani Kalyan Reddy, S/o. Jaipal Reddy, (D-1) R/o.Near eSeva, HUDA Complex, Kothapet Saroornagar Mandal, R.R.Dist
2.Sangamula Bhaskar Reddy, S/o not known to the plaintiff,(D-2)R/o. Saidupalli (V), Parigi (M) R.R.Dist.
3.Harshavardhan Reddy, S/o.not known to the plaintiff, (D-3) R/o. Madilapur (V), Farooq Nagar (M), R.R.District
4.G.Anjaneyulu, S/o.G.Narsimhulu (D-4) R/o.Duskal (V),Farooqnagar (M), R.R.District
5.Vidyavathi, W/o.Shaker Reddy (D-6) R/o.Backside of Saraswathi Shishumandhir School, Vaidehi Aashramam, Saraswathi Nagar, Saidabad, Hyderabad-39

That the Plaintiff herein has instituted the above suit against you and one Kandati Arundathi, W/o. Janga Reddy (the defendant No.5 in the above suit) seeking for the relief of Perpetual Injunction in respect of the agricultural land admeasuring Ac.6.25 gts., (after deducting Ac.0.15gts., for road widening out of Ac.7.00gts.,) in Sy.No.281 (as per Dharani Ac.0. 05gts., in Sy.No.281 AA4/1, & Ac. 2.00gts., in Sy.No.281 AA4/2), situated at Inmulnarva village, Kothur Mandal, Ranga Reddy District (Erstwhile Mahabubnagar District), and the Summons were sent to you to appear before the above Hon'ble Court, but the same could not be served on you. Hence all of you are hereby informed to take notice of the same and appear before the above said Hon'ble Court **at 10.30 a.m. on 16.07.2024** either in person or through your Advocate duly instructed by you and file reply on your behalf. Otherwise, the matter will be decided in your absence.

//By order of the Court//
GAJJALA VENKATA REDDY
ADVOCATE
Plot No.80/B, H.No. 11-13-177/1
Road.No.3, Green Hills Colony,
Kothapet, Hyd.-500102
Mobile No: 9989286688

దావా నోటీసు
దావా సమను ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO.23/2016

పేర్ల మోహనరావు వగైరా ....వాదులు
వర్సెస్
బిజపురి శాంత వగైరా .... ప్రతివాదులు

To,
D31)తుపాకుల బాల కోటేశ్వరరావు, S/O. విశ్వనాథం H.NO.29-1578/3, రోడ్ నెంబర్ 2, కాకతీయ నగర్ వెస్ట్ ,నేరేడుమెట్ట, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం.

వాదులు మీ వగైరాలపై దావా షెడ్యూలు ఆస్తిని గురించి పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారముల కొరకు దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 25-06-2024 కి వాయిదా వేసి యున్నారు వాయిదా రోజున ఉదయం 10:30 కి పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది వాయిదా తేది 25.06.2024

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
ఒంగోలు
తేది 13.06.2024 ఇట్లు
M.అజయ్ బాబు
G.రామమూర్తి
వై.మౌనిక వాదుల తరపు అడ్వకేట్స్ రాజా పానగల్ రోడ్డు ఒంగోలు

IN THE COURT OF THE V ADDL DIST JUDGE RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR
I.A.No.519 OF 2022
IN
OSNo. 293 OF 2012

BETWEEN
Ailagoni Chinna Narsimha and others ...Petitioners/Plaintiffs
AND
A. Yadagiri, died per LRs, and others .....Respondents/Defendants

To
R70. Smt. Devuni Balamma W/o D. Anjaneyulu, aged about 55 years, Oce: Coulie. R/o Thimmayguda village, Abdullapurmet Mandal, Ranga Reddy District

That the above named petitioners/plaintiffs filed the above application to bring you the respondent no.70) as Lt of deceased plaintiff no.3 in main suit as defendant no 70 and the said application is now pisted to 27-06-2024 for your appearanos. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM wilber in person or through an advocate, failing which, the matter will be decided in your abience as per lax

//BY THE ORDER OF THE COURT //
S. MADHUSUIHHAN REDDY P. GIRIVARDHAN REDDY
Advocates,
H.No.2-4-514,Plot No..2, Road No.4, New Nagole Colony,Hyd-35
Ph:9440724909

IN THE COURT HONBLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT: CHEVELLA
O.S.No.469 of 2022

Between:
Uniton Farms Private Limited, represented by its Managing Director Mr.Mahesh Bigala,having its registered address at 301 & 302, Third Floor, SBR Surya Pearl Building, D.No.1-140/2 & 3/301, 302/A & 302/B/NR, Hi-Tech City, Hyd-500081.Represented by M.Jagadish Babu S/o.late M.B.B.V.Narasimha Rao, Occ:Senior Manager/ Authorized Person of M/s. Uniton Farms Private Limited, Having its Regd. Office at 301 & 302, Third Floor, SBR Surya Pearl Building, Opp:Raheja Mind Space, Door No.1-140/2 & 3/301, HiTechCity, R.R. Dist-81 ...Plaintiff
AND
Smt.Sunaina Verma, and others ...Defendents,

To,
1.Smt.Sunaina Verma,W/o.Bharti Verma, A/a.55 yrs, Occ:Business
2.Smt.Suman Latha, W/o.Uttam Kumar, A/a.50yrs, Occ:Business, 3.Sumeet Singh, S/o.not known to plaintiff, A/a.35yrs, Occ:Business, All are R/o.H.No.13-6-24/1, Karwan, Hyd-500006.

Whereas the plaintiff has filed the above said suit i.e., OS No. 469 of 2022, against the above-mentioned persons before the above-mentioned Court. For Injunction against Schedule Property and the notices sent to Defendants have been returned and the plaintiff has filed petition seeking substitute service of notice on Defendants as you are wantedly returning the summons and notices sent to you by post and the Hon'ble Court was pleased to order substitute services on all of you by way of paper publication, Hence the present Paper Publication is being caused intimating you that the above said case, and it is posted for your counter and written statement if any, on 22/07/2024, before the above mentioned Court, so you the above named Defendant No. 1 to 3 are hereby intimated that you are required to show cause on 22/07/2024 at 10:30 AM, in person or by a pleader/ advocate, duly instructed, as to why the reliefs prayed for, in the said suit and petition filed by the plaintiff should not be granted. Take notice that, in case of default by you the said suit and petition will be disposed off on merits.

SCHEDULE OF PROPERTY
All that that agricultural lands situated in Sy.No.666/3/1 admeasuring Ac.0-32 1/2 gts, Sy.No.666/1/ 2/1 admeasuring Ac.0-20 gts, Sy. No.666/2/2/1 admeasuring Ac.0-20gts, Sy.No.666/1/3/1 admeasuring Ac.0-20 gts, Sy.No.666/2/3/1 admeasuring Ac.0-20 gts, Sy.No.6 66/1/4/1 admeasuring Ac.0-20 gts, Sy.No.666/2/4/1 admeasuring Ac.0-20 gts, total admeasuring Ac.3-32 1/2 gts, situated at Janwada Village &Grampanchayat, Shankar pally Mandal, Ranga Reddy.Dist and bounded by: NORTH :Agricul ture land of M/s Associate Agro Research Farms, SOUTH:Nala and Janwada Village Road and Agriculture lands in Sy.No.631 EAST:Agriculture land in Sy.No.66 7 and Others, WEST:30 Feet Wide Common Passage and M/s. Idle Ants Media Pvt Ltd and Others

//By order of the Court//
M/s Karavadi & Associates
Represented by its partners
Anup Koushik Karavadi,
K.M Ramya Sravani, Advocates
Reg office at #102, Saanvi Nilayam, Plot No. 52, Behind the Platina, Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032.

Before the Hon'ble Dist Consumer Disputes Redressal Commission, At: Hyderabad
E.A.No.27 OF 2023
in
C.C.No.466 OF 2021

Between:
Prashanth Yalamanchili ...Complainant
And
Mr. Piyush Lohia, MD, ...Opp Party

To,
Mr.Piyush Lohia, managing Director, M/s Tipco Energy Devices Pvt Ltd, #105/307,RP Road, Secunderabad
The above Complainant filed E.A. 27.OF 2023 against you for not compelling the order in C.C.No. 466 OF 2021 Take notice in the above case and appear before Hon'ble Commission **on 09/07/24** personal/ through a counsel, failing necessary steps will be followed.

//BY THE ORDER OF HON'BLE COMMISSION//
Chennuri Ganesh,
Advocate.
Cell:8897300975

IN THE COURT OF THE V ADDL DIST JUDGE RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR
I.A.No.518 OF 2022
IN
O.S.No. 293 OF 2012

BETWEEN
Ailagoni Chinna Narsimha and others ...Petitioners/Plaintiffs
AND
A. Yadagiri, died per LRs, and others .....Respondents/Defendants

To
R70. Smt. Devuni Balamma W/o D. Anjaneyulu, aged about 55 years, Oce: Coulie. R/o Thimmayguda village, Abdullapurmet Mandal, Ranga Reddy District

That the above named petitioners/plaintiffs filed the above application to set aside the abetment orders to bring you (the respondent no.70) as LR of deceased plaintiff no.3 in main suit as defendant no.70 and the said application is now posted to 27-06-2024 for your appearance. Therefore appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

//BY THE ORDER OF THE COURT //
S. MADHUSUIHHAN REDDY P. GIRIVARDHAN REDDY
Advocates,
H.No.2-4-514,Plot No..2, Road No.4, New Nagole Colony,Hyd-35
Ph:9440724909

IN THE COURT OF THE VI TH ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT:: AT KUKATPALLY
I.A. NO. OF 2024
IN
O.S.NO. 27 OF 2023

BETWEEN:
SRI MOCHERLA RADHA MADHAVA RAO ...Petitioner /Plaintiff
AND
SRI M. RAMA RAO & 20 OTHERS ....Respondents /Defendants

To
1. SRI M. RAMA RAO, S/o. Late Sri M. Dattatrayulu, Aged about 83 years, Occ: Retd, R/o. Flat No. 11010, Block I, Janapriya Utopia, Attapur, Hyderguda, Hyderabad - 500 048.
2. SRI M. LAKSHMINATH, S/o. Late Sri M. Dattatrayulu, Aged about 80 years, Occ: Retd, R/o. H. No.10-1-12/1/4A, Opp: AGRA Sweets,West Marredpally, Radhaswami Satsang Colony, Secunderabad - 500 026.
3. MRS. A. MALATHI, W/o. Late A. Seshagiri Rao, Aged about 74 years, Occ: Housewife, R/o. H. No. 10-1-12/1/3B, Opp: AGRA Sweets, West Marredpally, Radhaswami Satsang Colony, Secunderabad - 500 026.
4. MRS. M. UMA RANI, W/o. M.Kanakalingeswara Rao, Aged about 73 years, Occ: Housewife, R/o. G-1, RAGINI ENCLAVE, Pragathi Nagar Phase -2, Warangal - 506 004.
6. SRI P. RAVICHANDRA, S/o. Late Sri P. Venkata Ratnam, Aged about 62 years, Occ: Business, R/o. H.No. 15-12-11/5, 202, Brindavan Apts, Maharanipeta, Visakhapatnam - 530 002.
9. SRI P. VIDYA SAGAR, S/o. Late Sri P. Venkata Ratnam, Aged about 57 years, Occ: Company Secretary, R/o. 701, Pearl Heights, 6th Road, Khar West, MUMBAI - 400 052.
10. MS.M.SHOBHA, D/o Late Sri M Parthasarathy, Aged about 52 years, Occ: Housewife, R/o. Flat No. 11010, Block-1, Janapriya Utopia, Attapur, Hyderguda, Hyderabad - 500 048.
11. SMT. M. KANAKA DURGA, W/o. Late Sri M. Venkat Rao, Aged about 71 years, Occ:Housewife, R/o.Flat No.105, Srinivasa Towers, P.S. Nagar, Vijaya Nagar Colony, Hyderabad 500 057.
12. SRI. SRIDHAR DAYAL, S/o. Late Sri M. Venkat Rao, Aged about 47 years, Occ: Business, R/o.Flat No.105, Srinivasa Towers, P.S. Nagar, Vijaya Nagar Colony, Hyderabad-500 057.
13. SRI M. RAMACHANDRA PRABHAKAR, S/o. Late Sri M. Mruthyunjaya Rao, Aged about 65 years, Occ: Retired, R/o. 125, BHEL VISTA, Jeedimetla Village, Suchitra PO, Hyderabad-500055.
14. SRI M. RAVI KUMAR, S/o. Late Sri M. Mruthyunjaya Rao, Aged about 64 years, Occ: Business, R/o. 6A, 1900, Lodha Bellezza, KPHB Phase V Road, Hyderabad-500 081
15. SRI M RADHA KRISHNA, S/o. Late Sri M. Mruthyunjaya Rao, Aged about 60 years, Occ: Business, R/o. Flat No.104, GK Sri Residency, S.V. Officers Colony, Ramakrishnapuram, Secunderabad - 500 056.
16. SRI C. ANVESH, S/o. Late Sri C. Ramana Rao, Aged about 33 years, Occ: Employee, R/o. H No.6-1-283/7, Street -5, Padma Rao Nagar, Walkers Town, Secunderabad - 500 025.
17. SRI DINESH DUTT, S/o. Late Sri C. Ramana Rao, Aged about 31 years, Occ: Employee, R/o. H No.6-1-283/7, Street-5, Padma Rao Nagar, Walkers Town, Secunderabad - 500 025.
20. SRI G. RAMARAJU, S/o. G.S. RAJU, Aged: Major, Occ: Director, C/o. 518, Swapnalok Complex, S.D. Road, Secunderabad - 500 003.
21. SMT. K. SOMAVATHI, W/o. MADHUSUDHAN RAJU, Aged: Major, Occ: Housewife, C/o. 518, Swapnalok Complex, S.D. Road, Secunderabad - 500 003.

Whereas the above named Plaintiff has filed suit against you. Notices were sent to all respondents, but not served on the respondents 1 to 4, 6, 9 to 17, 20 & 21 and returned as un-served and the case is posted to 06-08-2024 for your appearance either in person or by a Counsel at 10.30 a.m. and file your objections if any, failing which, the matter will be heard and determined in your absence.

// BY ORDER OF THE TRIBUNAL //
K. MALLIKARJUNA RAO, Advocate
Srinagar Colony, Hyderabad-73

బడి గంటలు మోగిన వేళ..

- విద్య విజయానికి కీలకం
- విద్య లేకుంటే ఎదుగుదల లేదు
- జ్ఞానం అనేది దొంగిలించలేని సంపద
- విద్య ఉజ్వల భవిష్యత్తుకు నిచ్చెన
- ప్రపంచాన్ని మార్చే శక్తిమంతమైన
- ఆయుధం విద్య

నవతెలంగాణ-సంతోష్ నగర్

రాష్ట్రవ్యాప్తంగా ఇటీవలే అన్ని రకాల పాఠశాలలు పునః ప్రారంభం అయిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా అందరికీ ఉపయోగపడే కొన్ని విషయాలను గుర్తుచేసుకుందాం. ఒక దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది అని స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఉటంకించారు

విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలు

1)క్రమశిక్షణ :(డిసిప్లెయిన్)

ఒక క్రమమైన పద్ధతిలో శిక్షణ తీసుకుంటేనే భవిష్యత్తులో ఏ రంగంలోనైనా రాణించగలం అని విద్యార్థులు తెలుసుకోవాలి

2)సమయపాలన: (పంక్చ్యువాలిటి)

సమయం విలువ తెలుసుకుంటూ ఎప్పుడు ఏ పని చేయాలో ఆ పని చేయటం అత్యంత అవసరం అని గ్రహించి,సమయాన్ని సద్వినియోగ పరచుకోవాలి. ఉదయం నిద్ర లేచే సమయం నుండి రాత్రి నిద్రపోయే సమయం వరకు ప్రతీ పని సమయానికి తగినట్టుగా చేయటం నేర్చుకోవాలి. ఒకసారి కరిగిపోయిన కాలం తిరిగి రాదని తెలుసుకోవాలి

3)ఆసక్తి : (ఇంటరెస్ట్)

మన పాఠశాల పట్ల, మన చదువు పట్ల, మన భవిష్యత్తు పట్ల ఆసక్తిని కలిగి ఉండాలి

4)నిరంతర అభ్యాసం:(రెగ్యులర్ ప్రాక్టీస్)

పాఠశాలలో బోధించే ప్రతి సబ్జెక్టులోని ప్రతి అంశాన్ని ఏ రోజుకు ఆ రోజు ఉపాధ్యాయులు సూచించిన విధంగా నిరంతర అభ్యాసం చేయాలిలి

5) ఏకాగ్రత: (కాన్సన్ ట్రేషన్)

పాఠశాలలో విషయ బోధన జరుగుతున్నప్పుడు విద్యార్థులు పూర్తిగా ఏకాగ్రచిత్తులై విని అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి. ఉపాధ్యాయులకు చక్కగా బోధించే అవకాశం కల్పించాలి

6) ఉత్సాహం: (జీల్)

విద్యార్థులు నిత్య నూతన ఉత్సాహవంతులై అవసరమైన ప్రతి విషయాన్ని చక్కటి పరిశీలనాసక్తితో నేర్చుకునే విధంగా ఉండాలి

7) సందేహ నివృత్తి: (డౌట్ క్లారిఫికేషన్)

విద్యార్థులు ఎప్పటి సందేహాలను అప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలి. ఇలా చేసుకోవడం వల్ల విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి వీలవుతుంది

8)పట్టుదల: (పర్సిస్టెన్స్)

విద్యార్థులు తాము అనుకున్న దాన్ని నేర్చుకునేంతవరకు, అవసరమైన దాన్ని సాధించుకునేంతవరకు అలుపెరుగని కృషి చేసి పట్టుదలతో విజయాన్ని దక్కించుకోవాలి

9)సహనం: (పేషన్స్)

విద్యార్థి దశలో ఓర్పు, నేర్పు, సహనం లక్ష్యాన్ని చేరుకోవడానికి అత్యంత ఆవశ్యకమని గ్రహించాలి

10) గౌరవం: (రెస్పెక్ట్)

విద్యార్థులకు తమ తల్లిదండ్రుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల, పెద్దలపట్ల నమ్మకంతో కూడిన గౌరవం ఉండి తీరాలి. తమ అభివృద్ధికి ఈ పెద్దలే కారణమని తెలుసుకోవాలి

ఉపాధ్యాయులు అమలు చేయాల్సిన సూచనలు

1)అంకిత భావం:(డెడికేషన్)

ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అంకిత భావం, విద్యార్థుల పట్ల ప్రేమ, వారి తల్లిదండ్రుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలి

2) ప్రేరణ:(ఇన్స్పిరేషన్)

విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి, సమాజం పట్ల బాధ్యత పెంపొందించే ప్రేరణ ఉపాధ్యాయులు కలిగించాలి

3) అనురక్తి:(ఇంటరెస్ట్)

విద్యార్థులు తమ చదువు పట్ల , భవిష్యత్తు పట్ల అనురక్తి కలిగి ఉండేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలి.

4) వ్యక్తిగత శ్రద్ధ:(ఇండివిద్యువల్ ఫోకస్)

ప్రతి ఒక్క విద్యార్థిపై ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ వహించి వారి బలాలను,బలహీనతలను గుర్తించగలిగి ఎప్పటికప్పుడు విద్యార్థులను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ ఉండాలి.

తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1) చదువులో నాణ్యత (క్వాలిటీ ఆఫ్ అకడమిక్స్)

తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించే పాఠశాలను అన్ని రకాల విచారణలు జరిపి నిర్ధారించుకున్న తర్వాతే ఎన్నుకోవాలి.

2) ఉపాధ్యాయుల శిక్షణ(ట్రైనింగ్ ఆఫ్ టీచర్స్)

తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాబోధన చేసే ఉపాధ్యాయుల విద్యార్హతలను, అనుభవాన్ని మరియు వర్క్ షాప్ శిక్షణల గురించి తెలుసుకున్న పిమ్మటనే పాఠశాలను ఎన్నుకోవాలి

3) సందేహ నివృత్తి: (డౌట్ క్లారిఫికేషన్)

తల్లిదండ్రులు ఒకసారి తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాక పూర్తి బాధ్యతను ఉపాధ్యాయుల పైన, పాఠశాల యాజమాన్యం పైన వదిలి వేయరాదు. తమకు కలిగిన అన్ని రకాల సందేహాలను సమాధానపరుచుకునే బాధ్యత తమదే అని తల్లిదండ్రులు గుర్తెరగాలి

4) పాఠశాల సందర్శన (స్కూల్ విజిట్స్)

తల్లిదండ్రులు పేరెంట్ టీచర్ మీటింగ్స్ జరిగినప్పుడు మాత్రమే కాకుండా నెలలో కనీసం రెండుసార్లు పాఠశాలను సందర్శించి తమ పిల్లల మంచి- చెడులను గురించి, సబ్జెక్టులపై పట్టు సాధించే విషయంలో వారి పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఉపాధ్యాయులతో చర్చించి పరిష్కారాలను పొందాలి. ఇలా చేయడం వలన విద్యార్థులలో తమ తల్లిదండ్రుల పట్ల మరియు ఉపాధ్యాయుల పట్ల గౌరవభావం పెరుగుతుంది

5) సర్వతోముఖాభివృద్ధి: (ఓవరాల్ డెవలప్ మెంట్)

విద్యార్థులను కేవలం చదువులోనే కాకుండా తమలో దాగివున్న అన్ని రకాల నైపుణ్యాలను వెలికి తీసి వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు సహకారం అందించాలి

6) కమ్యూనికేషన్:(భావవ్యక్తీకరణ)

ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో తరచుగా మాటాడుతూ విద్యార్థుల బలాలు- బలహీనతల గురించి, వారిలో చోటు చేసుకుంటున్న శారీరిక, మానసిక మార్పులను గురించి, వారి అభివృద్ధిని గురించీ నిరంతరం చర్చిస్తూ ఉండాలి

పాఠశాలలు పాటించాల్సిన ప్రమాణాలు

1)మంచి ఉపాధ్యాయులు(గుడ్ టీచర్స్)

విద్యార్థులను సామాజిక శక్తులుగా తీర్చిదిద్దడానికి శిక్షణ పొందిన, అర్హతలు కలిగిన మంచి ఉపాధ్యాయులను అన్ని పాఠశాలలు నియమించుకోవాలి

2)నాణ్యమైన విద్యా ప్రమాణాలు

(క్వాలిటేటివ్ ఎడ్యుకేషనల్ స్టాండర్డ్స్)

ప్రతి పాఠశాల యాజమాన్యం భావితరాలకు నాణ్యమైన విద్యా బోధన చేయిస్తూ అన్ని రకాల విద్యా ప్రమాణాలు పాటిస్తూ సామాజిక భవిష్యత్తుకు గట్టి పునాదిని వేయాలి

3) ప్రత్యేక శ్రద్ధ (స్పెషల్ ఫోకస్)

ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధను కనపరిచే విధంగా అకడమిక్ కరిక్యులంను తయారు చేసుకోవాలి. ప్రతి విద్యార్థి అభివృద్ధిలో భాగస్వామ్యం ఉండేలా ఉపాధ్యాయులను తయారు చేసుకోవాలి.

4) టీచర్-స్టూడెంట్ నిష్పత్తి (రేషియో)

అన్ని రకాల విద్యార్థులకు అన్ని విషయాలలో న్యాయం జరిగే విధంగా టీచర్ స్టూడెంట్ నిష్పత్తిని అన్ని పాఠశాలలు సరిచూసుకోవాలి. విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులను సకల సదుపాయాలను పాఠశాలలు కల్పించాలి

5) కౌన్సిలింగ్ విధానం(ఎడ్యుకేషనల్ కౌన్సిలింగ్)

విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించేందుకు వారికి కౌన్సిలింగ్ విధానాన్ని అలవాటు చేసి వారిని మానసికంగా బలోపేతం చేసే చర్యలు చేపట్టాలి.

6) భద్రతా ప్రమాణాలు (సెక్యూరిటీ స్టాండర్డ్స్) పాఠశాలలు విద్యార్థులకు అన్ని రకాల భద్రతా ప్రమాణాలను కల్పించి తమ వ్యవస్థ ద్వారా అందరు విద్యార్థులను సురక్షితంగా కాపాడుకుంటూ ప్రతిరోజూ క్షేమంగా ఇంటికి వెళ్లే విధంగా ఏర్పాటు ఉండాలి

7) పరిశుభ్రమైన వాతావరణం (క్లీన్ ఎట్మాస్ఫియర్)

పాఠశాలలో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని, టాయిలెట్స్ ను ఏర్పాటు చేయాలి

9) క్రీడలు (స్పోర్ట్స్)

విద్యార్థులను అన్ని రకాల క్రీడల పట్ల ప్రోత్సహిస్తూ ఆటలు-పాటలతో విద్యార్థుల శరీర దారుఢ్యాన్ని మరియు మానసిక స్థైర్యాన్ని పెంపొందించే విధంగా ఆరోగ్యకరమైన వాతావరణంలో పాఠశాలలు చర్యలు చేపట్టాలి



- సయ్యద్ ఖాసీం అలీ,
ఏజీఎం,
శ్రీ చైతన్య విద్యా సంస్థలు,
హైదరాబాద్

భరోసా సెంటర్‌లో

వైద్య శిబిరానికి విశేష స్పందన



- **ఆప్యాయంగా పలకరించిన సీపీ**


నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సిటీ పోలీస్, ఆకార్ ఆశా అస్పత్రి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా హాకాభన్‌లోని భరోసా సెంటర్‌లో శనివారం ప్రారంభించిన వైద్యం శిబిరానికి విశేష స్పందన లభించింది. వృద్ధులు, మహిళలు, చిన్నారులు వికలాంగులు వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. కాలిన గాయాలతో కొందరు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారితోపాటు వివిధ దీర్ఘకాలిక రోగాలతో సతమతమవుతున్న వారు దాదాపు 150 మందికిపైగా రోగులు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. వారిని ఆకార్ ఆశా ఆస్పత్రి వైద్యులు పరీక్షించి చికిత్సను అందించారు. పలువురి పేషట్ల నుంచి రక్తనమూనాలను సేకరించారు. ఇదిలావుండగా వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్లను, వారి కుటుంబసభ్యులను సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరుకూడా ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించోవద్దన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ఎస్. శ్వేత, డీ. కవితతోపాటు డాక్టర్ భరేందు స్త్రైన్, డాక్టర్ షాలినీ సంప్రీతి, డాక్టర్ తేజస్వి దాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ మానవి
ఆదివారం 16 జూన్ 2024
www.navatelangana.com
హైదరాబాద్

రేపటి మనకు నిలువుటద్దం నాన్న. నాన్న ఓర్పుకి మారు పేరు. మార్పుకి మార్గదర్శి. నీతికి నిదర్శనం. మన ప్రగతికి సోపానం. తప్పటడుగులు వేస్తూ నడక నేర్చుకునే దశలో బిడ్డకు సంరక్షకుడు. అక్షరాలు నేర్చే దశలో గురువు. తప్పు చేస్తే దండించి మంచిని ప్రభోదించే ప్రవచన కర్త. యుక్తవయసులో జీవనోపాధికి అవసరమయ్యే విజ్ఞానాన్ని విపులీకరించే మిత్రుడు. నడివయసులో వచ్చే ఇబ్బందులను చాకచక్యంగా ఎదుర్కోవడంలో సలహాలివ్వగలిగే అనుభశాలి. ఇలా ప్రతి మనిషి జీవన క్రమంలో తండ్రి పాత్ర అత్యంత కీలకం. అందుకే పిల్లలతో తండ్రి గడిపే సమయం వారి భవితకు ఎంతో ముఖ్యం. ఈ రోజు అంతర్జాతీయ పితృదినోత్సవం సందర్భంగా ప్రముఖ రచయిత్రి, ప్రముఖ వ్యాఖ్యాత తమ తండ్రులతో వారి అనుబంధాన్ని మనతో ఇలా పంచుకుంటున్నారు.


గాయత్రి భార్గవి, వ్యాఖ్యాత నటి

నాన్నంటే ఓ భరోసా



అంతర్జాతీయ పితృ దినోత్సవం ప్రతి ఏడాది జూన్ నెలలో మూడో ఆదివారం జరుపుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా యాభై రెండు దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పితృ దినోత్సవాన్ని సోలార్ అనే అమ్మాయి స్మార్ట్ డాడ్ అనే పేరుతో ప్రారంభించింది. తన తల్లి మరణించిన తర్వాత తన ఆరుగురు తోబుట్టువులను కంటికి రెప్పలాగా కాపాడి పెంచి పెద్ద చేసిన తన తండ్రి గౌరవార్థం మొట్టమొదటిసారిగా 19 జూన్ వాషింగ్టన్ ఇంచార్జ్ ఆ సందర్భాన్ని అధికారికంగా అనుమతించడంతో అప్పటి నుండి ఈ పితృ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నారు. ఈ పితృ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తల్లిదండ్రులకు అందరికి శుభాకాంక్షలు తెలుపు కోవడం ఒక సాంప్రదాయంగా మారింది.

మన భారతదేశంలో కుటుంబ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబ పెద్దగా నాన్న తన బాధ్యతలను నిర్వహిస్తూనే పిల్లల సంరక్షణ విషయంలో అత్యంత శ్రద్ధని కనబరుస్తాడు. పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతూ, మంచి చెడులను వివరిస్తూ, ప్రపంచం అంటే ఏమిటో, ఎలా బతకాలో తెలియజేస్తాడు. పిల్లలకు నాన్న ఉన్నారు అనే మనోధైర్యం ఆ తండ్రి ప్రవర్తన వల్లనే వస్తుంది. నాన్న కోప్పడితే పిల్లలపై ప్రేమలేనట్టు కాదు. మౌనంగా ఉంటే మాట్లాడటం ఇష్టం లేదని కాదు. కొడితే ఆప్యాయత లేదని కాదు. ఆజ్ఞలు వేస్తుంటే ఇదేంటని బాధపడొద్దు. తర్వాత మనకే తెలుస్తుంది ఈ అన్నింటి వెనకున్న నాన్న ప్రేమ ఎంత గొప్పదో అని! మన భవిష్యత్తు కోసమే నాన్న తపన. తన బిడ్డల ఎదుగుదలకై తాను కరుగుతూ, తన పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే తండ్రులకు పితృ దినోత్సవ శభాకాంక్షలు...

సేకరణ : పాలపర్తి సంధ్యారాణి

నాన్నే నా బెస్ట్ ఫ్రెండ్

నాన్న ఎర్రమిల్లి శ్రీకృష్ణ మూర్తి, అమ్మ రుక్మిణి. నాన్న జిల్లా జడ్జిగా చేసేవారు. వారికి మేము ఆరుగురం సంతానం. అమ్మ ఎక్కువ చదువుకోకపోయినా పుస్తకాలు బాగా చదివేవారు. నాన్నకు కూడా సాహిత్యం పట్ల


తమిరిస జానకి, ప్రముఖ రచయిత్రి

అభిరుచి ఉండేది. దాంతో మా ఇంట్లో అందరికీ పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుండి బాగా అలవాటు. నాన్న ఉద్యోగరీత్యా ప్రతి ఏడాది బదిలీ అవుతుండేవి. అందుకే నాకు స్నేహితులు ఎవరూ లేరు. పుస్తకాలే నా ప్రపంచం. నాన్న దగ్గర నాకు చనువు ఉండేది. అయినా భయం కూడా ఉండేది. సాయంత్రం కోర్టు నుండి రాగానే మమ్మల్ని అందరిని కూర్చో బెట్టి మా స్కూల్లో చెప్పిన పాఠాలు చదివించే వారు. ఇంట్లో ఎప్పుడైనా పనిచేస్తూ కనపడితే అమ్మ మీద కేకలేసేవారు. 'పని ఎందుకు చేయిస్తావ్, వాళ్ళని చదువుకోనివ్వు' అనేవారు. ఆడపిల్లలకు చదువు చాలా ముఖ్యం అనేవారు. నేను హైస్కూల్లో చదువుతున్నప్పుడే చిన్న చిన్న కవితలు రాయడం మొదలుపెట్టా. ఆ కవితలు నాన్నకు చూపిస్తూ ఉండేదాన్ని. చదివి 'చాలా బాగా రాశావు, ఏదైనా పత్రికకు పంపించు' అని ప్రోత్సహించేవారు. మేము ఏ ఊర్లో ఉన్నా స్థానికంగా వుండే అక్కడి పత్రికలన్నీ మా ఇంటికి వస్తుండేవి. ఆ పత్రికల్లో నా కవితలు వస్తుండేవి.

కాలేజీలో చదువుతూ ఉండగా మంజువాణి అనే పత్రిక వాళ్ళు విద్యార్థులకు రాష్ట్ర స్థాయి కథల పోటీ పెట్టారు. నేను 'మనిషిని అనిపించే కుంటే చాలు' అనే కథను ఆ పత్రిక నిర్వహించిన పోటీకి పంపిస్తే మొదటి బహుమతి వచ్చింది. అది విని నాన్న ఎంతో సంబరపడిపోయారు. నాలోనూ కాన్ఫిడెన్స్ పెరిగింది. ఆ తర్వాత యువ మాసపత్రికకు 'వాడుకైనవాడు' అనే కథను రాసి పోస్ట్ చేసాను. ఆ కవర్ పోస్ట్ చేసి ఇంటికి వచ్చిన తర్వాత గుర్తుకొచ్చింది, దానిమీద నా చిరునామా కానీ, పత్రిక చిరునామా కానీ రాయలేదని. అప్పుడు నాన్న దగ్గరికి వెళ్లి జరిగిన విషయం వెంటనే నాన్న తన దగ్గర పని చేస్తున్న బంట్రోతిని పిలిచి 'మూడు గంటలకి పోస్టు డబ్బా తెలుస్తారు, అది తెరిచేంతవరకు నువ్వు అక్కడే ఉండు, అడ్రస్ లేని కవర్ ఏదైతే ఉంటుందో అది పట్టుకుని రా' అని చెప్పారు. పాపం అతను పోస్ట్ డబ్బా తెరిచే వరకు అక్కడే ఉండి, ఆ కవరు తెచ్చి నాన్నకు తెచ్చి ఇచ్చాడు. ఆ కవర్ తీసుకొని నా చిరునామా, పత్రిక చిరునామా రాసి పోస్ట్ చేశాను.

మేము విజయవాడలో ఉన్నప్పుడు చిత్ర శత దినోత్సవ వేడుకలకు నాన్నను ముఖ్య అతిథిగా పిలిచేవారు. నన్ను కూడా తనతో పాటు తీసుకెళ్లి ముందు వరుసలో కూర్చోబెట్టేవారు. అక్కడ వాళ్ళు ఇచ్చే గోల్డ్ స్పాట్ తాగుతూ సినిమా రంగంలోని ప్రముఖులను దగ్గరగా చూడటం నాకెంతో సంబరంగా ఉండేది. అలా చాలా మంది ప్రముఖులను దగ్గరగా చూసాను. మా అందరికీ సినిమాలంటే ఇష్టం ఉండేది కనుక ప్రతి పది రోజులకి మమ్మల్ని నాన్న రెండు రిక్షాల్లో ఎక్కించుకొని తీసుకెళ్లేవారు. చూడటానికి అదొక ఊరేగింపుగా ఉండేది. మా కాలేజీ రోజుల్లో మా చదువుల గురించి, స్నేహితుల గురించి కనుక్కుంటుండేవారు. పైకి మాత్రం ఏమీ పట్టనట్టు కనిపించేవారు. నాన్నే నా బెస్ట్ ఫ్రెండ్. నా మంచి, చెడు, ఆనందం, విజయం అన్నింటి వెనుక నాన్నే ఉన్నారు. నా కోసం ఎంతో త్యాగం చేశారు. నా కోసం నా లోకమై నాతోనే ఉండి నన్ను నడిపించిన నాన్నకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలను. ■



నాన్నే ఓ ధైర్యం

నాన్న కేశప్రగడ సూర్యనారాయణ శర్మ. అమ్మ రేవతి. నాన్న ఎమ్మె సోషల్ వర్క్, ఢిల్లీ స్కూల్ ఆఫ్ మనేజ్మెంట్ నుండి చేశారు. అక్కడ వారికి స్కాలాషిప్ వచ్చేది. తర్వాత వ్యాపార రంగంలోకి అడుగు పెట్టి నష్టాలు చవి చూసారు. ఆ తర్వాత చదువు మీద దృష్టి పెట్టారు. నేను డిగ్రీ చదువుతుండగా నాతో పాటు ఎల్ఎల్‌బి చదివి, నేను పీజీ చదువుతుంటే, నాన్న ఎల్ఎల్ఎం చేసి ఆయన కేసులు ఆయనే వాదించుకుని గెలిచారు. నాన్న లా లో పీహెచ్‌డీ కూడా చేశారు. చిన్నప్పటి నుండి నాన్న అన్ని విషయాల్లో ఎంతో ప్రోత్సహించే వారు. ఎక్కడైనా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతుంటే మేము అందులో పాల్గొనేలా చేసేవారు. నాన్న మల్టీ టాస్కర్. పుస్తకాలు ఎక్కువగా చదివే వారు. నాతో కూడా రోజూ పేపర్లు, పుస్తకాలు చదివించేవారు. అప్డేట్‌గా ఉండాలని అనేవారు. ఒక యాంకర్‌కి తప్పని సరిగా అన్ని విషయాల పట్ల అవగాహన ఉండాలని చెప్పేవారు.

నేను కార్పొరేట్ కంపెనీల్లో పనిచేశాను. అలాగే కార్పొరేట్ కంపెనీల్లో శిక్షణ కూడా ఇచ్చేదాన్ని. నాన్న హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో చేయడం వల్ల వారి సలహాలు తీసుకుంటూ ఉండేదాన్ని. వారి అనుభవాలు నాకెంతో ఉపయోగపడేవి. చిన్నప్పటి నుండి నాకెంతో స్వేచ్ఛ ఇచ్చారు. ఇంటికి ఆలస్యంగా వచ్చినా ఏమి అనేవారు కాదు. నా వృత్తిని అర్థం చేసుకునేవారు. జీవితంలో ఏ అవకాశం వచ్చినా వదిలి పెట్టొదనేవారు. మా వారు మా ఇంటికి వచ్చి నన్ను పెండ్లి చేసుకుంటాను అనగానే ఉద్యోగం, కుటుంబ నేపథ్యం తెలుసుకుని మా పెండ్లి చేశారు. మా వారి ఉద్యోగ రీత్యా పలు ప్రాంతాలకు బదిలీలు అవుతుండేవి. పిల్లలతో చూసుకోలేక ఇబ్బంది పడుతుంటే నాన్న వెంటనే పిల్లలకు అవసరమైనప్పుడు అండగా నిలబడకపోతే ఎలా అంటూ అమ్మను తీసుకుని నా దగ్గరకు వచ్చేసారు. మా పెద్దబ్బాయి అక్షజ్ అంటే నాన్నకు విపరీతమైన ప్రేమ. వాడు ఫుట్ బాల్ ప్లేయర్. నాన్న కూడా స్పోర్ట్స్ బాగా ఆడేవారు. నా వారసుడు అంటూ వాడిని చూసుకుని మురిసిపోయేవారు. నాన్నా 26 డిసెంబర్ 2023న మా నుండి దూరమయ్యారు. కానీ ఆయన జ్ఞాపకాలు అనుక్షణం నన్ను వెంటాడుతూనే ఉన్నాయి. నాన్నా ఓ భరోసా, నాన్న ఓ ధైర్యం, నాన్నంటే మర్చి పోలేని జ్ఞాపకం. ■

18న పీఎం కిసాన్ నిధులు విడుదల

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఈనెల 18న పీఎం కిసాన్ నగదును విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ ఈనెల 18న వారణాసిలో పర్యటిస్తారని, అక్కడ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) స్కీమ్ 17వ విడత కింద రూ.20 వేల కోట్ల నిధులను విడుదల చేయనున్నారని తెలిపారు. అనంతరం 30 వేల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తారని అన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ సమన్వయం తో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా, 17వ విడత నిధుల విడుదల కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 2.5 కోట్ల మంది రైతులు పాల్గొంటారని ఆయన తెలిపారు. వారణాసిలో ప్రధాని సింగిల్ క్లిక్‌తో బటన్ నొక్కిన వెంటనే 9.26 కోట్ల మంది రైతు లబ్దిదారులకు ఆ మొత్తం చేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులను చైతన్యవంతులను చేసేందుకు దేశవ్యాప్తంగా 732 కృషి విజ్ఞాన్ కేంద్రాలు, లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలు, 5 లక్షల కామన్ సర్వీస్ సెంటర్లు పాల్గొంటాయని మంత్రి తెలిపారు.

విజయవాడ-ముంబయి విమాన సర్వీసు ప్రారంభం

గన్నవరం : విజయవాడ-ముంబయి విమాన సర్వీస్‌ను కృష్ణా జిల్లా మచిలీపట్నం ఎంపి బాలశౌరి, విజయవాడ ఎంపి కేశినేని చిన్ని కలసి శనివారం గన్నవరం విమానాశ్రయంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి బాలశౌరి మాట్లాడుతూ ఈ విమాన సర్వీసు వల్ల విజయవాడ, గుంటూరు, ఒంగోలు, ఏలూరు పట్టణ పరిసర ప్రాంత వ్యాపారులు, ఇతరులు తమ అవసరాల నిమిత్తం విజయవాడ నుంచి ముంబయికి, ముంబయి నుంచి విజయవాడ వచ్చేందుకు వీలుకలుగుతుందన్నారు. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5.45 గంటలకు ముంబయి నుంచి విజయవాడకు విమానం వస్తుందని, తిరిగి రాత్రి 7.10 గంటలకు విజయవాడ నుంచి ముంబయికు బయలుదేరుతుందని తెలిపారు. సుమారు 180 మంది ప్రయాణికులు ఈ విమానంలో ప్రయాణించవచ్చన్నారు.

భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ ప్రమోట్ చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

వుంటుంది. చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) నిర్మిస్తున్న నేపథ్యంలో వ్యూహాత్మక ప్రభావాన్ని పెంపొందించేందుకు భావసారూప్యత గల దేశాలు కలిసి ఈ ఐఎంఈసీ చేపట్టాయి. ఆగ్నేయాసియా, సెంట్రల్ ఆసియా, రష్యా, యూరప్‌లను చైనాతో కలుపుతూ బీఆర్ఐ ప్రాజెక్టు చేపట్టారు. గతేడాది ఢిల్లీలో భారత్ ఆతిధ్యమిచ్చిన జీ 20 సదస్సులో మొదటిసారిగా ఈ ఐఎంఈసీ ప్రతిపాదనను తీసుకువచ్చారు. భాగస్వామ్య బాధ్యత స్ఫూర్తితో, అల్జీరియా, అర్జెంటైనా, బ్రెజిల్, భారత్, జోర్డాన్, కెన్యా మారిషస్, ట్యునీషియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లకు సాదరంగా స్వాగతం పలుకుతున్నామని డిక్లరేషన్ పేర్కొంది. "మేము మరింత కచ్చితత్వం, పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి మా ఎఐ గవర్నెన్స్ విధానాల మధ్య పరస్పర చర్యను మెరుగుపరచడానికి మా ప్రయత్నాలను పెంపొందిస్తాం" అని ఆ డిక్లరేషన్ పేర్కొంది. అయితే విధానాలు, వైఖరులనేవి జీ 7 దేశాల మధ్య మారవచ్చనే అంశాన్ని గుర్తించింది. మరింత వినూత్నమైన, పటిష్టమైన, అందరినీ కలుపుకుని పోయే సుస్థిర అభివృద్ధి కావాలని కోరుకుంటున్నందున ఈ ప్రయత్నాల్లో రిస్కును కూడా మనం తీసుకోవాల్సి వుంటుందని డిక్లరేషన్ పేర్కొంది. ఉక్రెయిన్‌కు నిర్ద్వంద్వంగా మద్దతును ప్రకటించింది. రష్యాతో సుదీర్ఘమైన యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఉక్రెయిన్ ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు మద్దతునిచ్చే వైఖరితో అసాధారణ రీతిలో ఆదాయ పెంపు రుణాలను జీ 7 దేశాలు ప్రారంభించనున్నట్టు తెలిపింది.

ఒంటరి మహిళలే టార్గెట్

విమానాల్లో ప్రయాణం చేస్తూ చోరీలు
110 రోజుల్లో 200 విమాన ప్రయాణాలు
10 కేసుల్లో నిందితుడి అరెస్ట్
కిలో బంగారం స్వాధీనం



నవతెలంగాణ - శంషాబాద్

విమానాల్లో ప్రయాణాలు చేస్తూ.. ధనవంతులైన ఒంటరి మహిళలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. శంషాబాద్ జోన్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ కె.నారాయణరెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. న్యూ ఢిల్లీలోని పహాడ్‌గంజ్‌కు చెందిన రాజేష్‌కపూర్ గతంలో రైళ్లలో ప్రయాణిస్తూ దొంగతనాలు చేసి అనేక కేసుల్లో ఇరుక్కున్నాడు. ఆ తర్వాత అతను విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి విమానాల్లో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. మరో నిందితుడు దినేష్ గుప్తా విమానాల్లో ప్రయాణించడానికి అతనికి టికెట్లను బుక్ చేస్తూ ఉండేవాడు. ప్రస్తుతం దినేష్ గుప్తా పరారీలో ఉన్నాడు. ప్రధాన నిందితుడు ఢిల్లీ నుంచి హైదరాబాద్ వయా బెంగళూరు విమానాల్లో ప్రయాణించేవాడు. విమానం ఎక్కి ఒంటరిగా ఉన్న ధనవంతులైన మహిళలను టార్గెట్ చేసేవాడు. ఇందులో భాగంగా అతను వాళ్ళ సీటు పక్కన సీటు ఎంచుకొని వాళ్లు పెట్టే లగేజీ దగ్గర ఇతని లగేజ్‌ని పెట్టి ప్రయాణం చేసేవాడు. మహిళలు విలువైన పర్సులను లేదా బ్యాగులను తమ సీటు వద్ద పెట్టి టాయిలెట్స్‌కు వెళ్లిన సమయంలో రాజేష్‌కపూర్ వాటిల్లోని బంగారం లేదా వజ్రాలను, ఇతర విలువైన వస్తువులను చోరీ చేసేవాడు. పైన క్యాబిన్‌లో ఉన్న ఆ మహిళల లగేజ్‌ని తెరిచి అందులో ఉన్న బంగారం చోరీ చేసి యథాస్థితిలో కూర్చునేవాడు. ఇలా 110 రోజుల్లో 200 విమాన ప్రయాణాలు చేశాడు. ఈ విషయంపై వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి కిలో బంగారం స్వాధీనం చేసుకున్నారు. అతనిపై ఇప్పటికే పది కేసులు నమోదయ్యాయి.

విమానాల్లో ప్రయాణించే ఒంటరి మహిళలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని డీసీపీ తెలిపారు. తమ వెంట తెచ్చుకున్న విలువైన బంగారం, ఇతర ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎవరినీ గుడ్డిగా నమ్మొద్దని, తమ వస్తువులు జాగ్రత్తగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలని చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, ఏసీపీ కె.శ్రీనివాసరావు, సీఐ కె.బాలరాజు, డీఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పేదలపై పోలీసుల జులుం

(మొదటిపేజీ తరువాయి)

కదలబోమంటున్నారు గుడిసెవాసులు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్నరాంచర్ల గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 174 ప్రభుత్వ అసైన్డ్ భూమిలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న గుడిసెలను శనివారం అధికారులు తొలగించేందుకు యత్నించారు. జనగామ ఏసీపీ ఆధ్వర్యంలో స్పెషల్ ఫోర్స్‌తోపాటు సివిల్ పోలీసులు పేదలను చుట్టుముట్టి భయభ్రాంతులకు గురి చేశారు. ఈ క్రమంలో పేదలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఎప్పుడేం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒక దశలో స్పెషల్ పార్టీ పోలీసులు గుడిసె వాసులు అక్కడి నుండి వెళ్లిపోవాలని కర్రలు పట్టుకొని వారిపై దాడి చేయడానికి ప్రయత్నించారు. విషయాన్ని గమనించిన పోలీసు ఉన్నతాధికారులు పోలీసుఫోర్స్‌ను వెనక్కు రప్పించారు. ఈ క్రమంలో గుడిసె వాసుల సంఘం నాయకులతో పోలీసు అధికారులు చర్చలు జరిపారు. గుడిసెలను తొలగించాలని కోరారు. తమకు పట్టాలు ఇచ్చేంతవరకు ఇక్కడే గుడిసెలు వేసుకొని ఉంటామనిగుడిసెవాసులు తెలిపారు. అరెస్టులకు భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. తమను అరెస్టు చేసినా గుడిసెలు తొలగించినా తిరిగి మళ్లీ ఇక్కడే గుడిసెలు వేసుకొని ఉంటామని పోలీసులతో వారు తెగేసి చెప్పారు. తమకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు.

ఈ సందర్భంగా గుడిసెవాసుల సంఘం నాయకులు సుంచు విజేందర్, వెంకటేష్ మాట్లాడుతూ.. అణచివేతలతో భూ పోరాటాలను ఆపలేరన్నారు. 174 సర్వే నెంబర్‌లోని భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఇండ్లు లేని పేదలకు పంచాలని దశలవారీగా పోరాటం చేసినట్టు చెప్పారు. చివరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలందరూ ఎర్రజెండాలు చేతపట్టి గుడిసెలు వేసుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు పేదల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల కిందట కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. అప్పుడు మహిళలని కూడా చూడకుండా పిడిగుద్దులు గుద్ది గాయపరిచారని గుర్తు చేశారు. అణచివేతలతో భూ పోరాటాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉవ్వెత్తున ఉద్యమాలు ఎగిసిపడతాయని హెచ్చరించారు. గుడిసెలు తొలగించినా భూ పోరాటం ముందుకు పోతది తప్ప వెనక్కు తగ్గదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రామగల్లా అశోక్, వెంకటవ్వ, భూ పోరాట కమిటీ కన్వీనర్ పర్వతం నర్సింలు, అన్న బోయిన రాజు, రాములు, రాజవ్వ, ఎల్లయ్య, ఈదమ్మ, శోభ, కరుణాకర్, బాలరాజు, యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్‌గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, అక్కడ పని చేస్తున్న జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నియమించారు. వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, అక్కడ పని చేస్తున్న కోయ శ్రీహర్షకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. విజయేంద్రను మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రతీక్‌జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నల్లగొండ కలెక్టర్‌గా నారాయణరెడిన్ని, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, జగిత్యాల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరను ములుగు జిల్లా కలెక్టర్‌గా, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

పోటీ పరీక్షల్లో విశ్వసనీయత ఏది ?

(మొదటిపేజీ తరువాయి)

చేస్తే రైతులు రుణగ్రస్తులుగానే ఉంటారని తెలిపారు. ముందుగా చేస్తే రైతులు విత్తనాలు, ఇతర వ్యవసాయ సంబంధిత పనులు వేగవంతంగా చేసుకుంటారని అన్నారు. ముందస్తుగా ఇవ్వలేకపోతే బ్యాంకులతో చర్చించి కొత్త రుణాలు ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

లేకపోతే రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోయే అవకాశం ఉందన్నారు. రైతుబీమా ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించే విధంగా నిర్ణయం తీసుకొని అమలు చేయాలన్నారు. రైతు భరోసాను వెంటనే ఇస్తే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ కూలీలకు రూ.12,000, కౌలు రైతులకు రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. మహిళలకు రూ.2500 పథకాన్ని అమలు చేయాలని కోరారు. ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తద్వారా రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు ఉన్నారు.

మీ కమిషనే తప్పు...విచారణ నుంచి తప్పుకోండి

(మొదటిపేజీ తరువాయి)

రాతపూర్వకంగా కమిషన్‌కు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. శనివారంనాడాయన కమిషన్‌కు 12 పేజీల లేఖను రాసారు. అంతకుముందు జులై 30 వరకు తనకు వివరణ ఇచ్చేందుకు గడువు కావాలని కేసీఆర్ కోరగా, జూన్ 15లోపు సమాధానం ఇవ్వాలని జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కమిషన్‌పై తీవ్ర ఆక్షేపణలు చేశారు. ఏం నివేదిక ఇవ్వాలో ముందే నిర్ణయించుకొని, నామ్‌కే వాస్తేగా వివరణలు కోరుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ రాసిన లేఖలోని ప్రధానాంశాల్లో....."రాజకీయ కక్షతో నన్ను, అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. కరెంటు కోసం అంగలార్చిన తెలంగాణలో అప్పటి మా ప్రభుత్వం గణనీయమార్పు చూపించి, అన్ని రంగాలకూ 24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చిన సంగతి అందరికీ తెలుసు. దీన్ని తక్కువచేసి చూపించడానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడమే అత్యంత దురదష్టకరం అనుకుంటే, కమిషన్ చైర్మెన్‌గా నియమితులైన మీరు పత్రికా విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం నాకెంతో బాధ కలిగించింది. నిజానికి మీ పిలుపు మేరకు, లోక్‌సభ ఎన్నికల తర్వాత, 2024 జూన్ 15లోగా నా అభిప్రాయాలను మీకు సమర్పించాలని అనుకున్నాను. కానీ ఒక ఎంక్వయిరీ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, విచారణ పూర్తికాక ముందే మీరు విలేకరుల సమావేశం నిర్వహించడం, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి, పదేండ్లు పరిపాలించిన నా పేరును ప్రస్తావించడం, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నేను వ్యవధి అడిగితే దాన్ని కూడా ఏదో దయతలిచి ఇచ్చినట్టు మాట్లాడడం నాకెంతో బాధ కలిగించింది. విచారణ అనేది ఒక పవిత్రమైన బాధ్యత. ఇరు పక్షాల మధ్య ఒక వివాదం తలెత్తినప్పుడు, మధ్యవర్తిగా నిలిచి, అసలు నిజాన్ని నిగ్గుతేల్చాల్సిన విధి. అన్ని విషయాలను, అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి, పూర్తి నిర్ధారణకు వచ్చిన తర్వాత, డాక్యుమెంటరీ ఎవిడెన్సులతో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాల్సిన గురుతరమైన పని. కానీ మీ వ్యవహారశైలి అలా లేదని చెప్పడానికి చింతిస్తున్నాను. ఎంక్వయిరీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీరు చేసిన ఏ వ్యాఖ్యను గమనించినా, మీరు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మాట్లాడుతున్నట్టు స్పష్టమవుతున్నది. ఇప్పటికే తప్పు జరిగిపోయినట్టు, ఇక ఆ తప్పు వల్ల జరిగిన ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్టు మీ మాటలు స్పష్టంచేస్తున్నాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి రిటైరైనప్పటికీ మీ తీరు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. విచారణ పూర్తి కాక ముందే తీర్పు ప్రకటించినట్టుగా మీ మాటలున్నాయి. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించడం లేదు. అందువల్ల ఇప్పుడు నేను మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతున్నది.

పైన పేర్కొన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని మీరు ఈ ఎంక్వయిరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాల్సిందిగా నేను వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను". అని పేర్కొన్నారు. మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని కూడా తేల్చిచెప్తూనే రాష్ట్ర ఆవిర్భావం, కరెంటు కష్టాలు, అప్పటి సర్కారు నిర్ణయాలను ప్రస్తావించారు. అన్ని రకాల చట్టాలు, నిబంధనలను పాటిస్తూనే, కేంద్ర, రాష్ట్ర అనుమతులు సాధిస్తూ ముందుకెళ్లామన్నారు. విద్యుత్ నియంత్రణా మండళ్ల (ఈఆర్సీ) వెలువరించిన తీర్పులపై కమిషన్లు వేయకూడదనీ, ఈ విషయం కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తెలియదా? అని ప్రశ్నించారు. "విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ఇచ్చిన కరెంట్ ఏ మాత్రం సరిపోదు. విద్యుత్ పంపిణీ వ్యవస్థ పటిష్టానికి నిర్మాణాత్మక చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. విలేకరుల సమావేశంలో కమిషన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడిందనీ, గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిపోర్టు ఇవ్వాలని మాట్లాడుతున్నట్టు ఉందే తప్ప, విచారణలో ఎలాంటి నిష్పాక్షికత కనిపించట్లేదన్నారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు విద్యుత్ వాటా 53.89 శాతం ఉన్నా 2,700 మెగావాట్ల కొరత ఉండేది. విభజన చట్టాన్ని ఏపీ ఉల్లంఘించడం వల్ల 1,500 మెగావాట్ల లోటు ఏర్పడింది.

గ్యాస్ ఆధారిత విద్యుత్ ఇవ్వకపోవడం వల్ల 900 మెగావాట్ల లోటు...మొత్తంగా 5 వేల మెగావాట్ల విద్యుత్ లోటుతో తెలంగాణ ఉన్నదని వివరణ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్ ఒప్పందం పూర్తి పారదర్శకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిందనీ, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వ సంస్థ బీహెచ్ఈఎల్‌తో ఒప్పందం ప్రకారం జరిగిందని వివరించారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగలేదనీ, లేనిదాన్ని ఉన్నట్టు చూపించే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. 2014లో విద్యుత్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా పదేండ్లలో ఆ సామర్థ్యాన్ని 20 వేల మెగావాట్లకు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ విజయాలు ఆషామాషీగా రాలేదనీ, చట్టపరంగా, నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ కొనుగోళ్లు జరిగాయని చెప్పారు. దురుద్దేశాలను ఆపాదిస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం శ్వేతపత్రాలు విడుదల చేసిందని ఆరోపించారు.

విద్య విధి ఏమిటంటే, ఒక వ్యక్తికి తీవ్రంగా ఆలోచించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడం నేర్పడం. ఇంటెలిజెన్స్ ప్లస్ క్యారెక్టర్ - అదే నిజమైన విద్య లక్ష్యం.
- మార్టిన్ లూథర్ కింగ్, జూనియర్.

అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో అద్భుత ఫలితాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ నామాలగుండులోని అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో విద్యార్థులకు అద్భుతమైన విద్యనందిస్తున్నారు. ప్రతి ఏడాదీ పదో తరగతిలో అద్భుత ఫలితాలతో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. 43 ఏండ్లుగా అసాధారణ ఫలితాలతో ముందుకు సాగుతున్నారు. పాఠశాల

పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత

యాజమాన్యం నాణ్యమైన విద్యనందిస్తూ ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తోంది. స్కూల్స్ యాజమాన్యం కృషి, పట్టుదలే ఈ ఫలితాలకు కారణం. విద్యా సంస్థలు పున : ప్రారంభమైన నేపథ్యంలో అమరావతి గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్ కె.ప్రశాంత్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, కె.వెంకటేశ్వర్‌రెడ్డి 'నవతెలంగాణ'తో వారి స్కూల్ విషయాలను పంచుకున్నారు.

ఉన్నత ప్రమాణాలే పెట్టుబడిగా..

లాభాలను ఆశించకుండా ఉన్నత ప్రమాణాలే పెట్టుబడిగా విద్యార్థులకు విద్యనందిస్తున్నారు. అనుభవం గల ఉపాధ్యాయులతో అధునాతన బోధనకు కృషి చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యనందిస్తుస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠాలు బోధిస్తూ, ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల పర్యవేక్షణతో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

సామాజిక స్పృహతో..

పేద, మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని, అందరికీ అందుబాటులో ఉండేలా ఫీజును నిర్ణయించారు. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నామినల్ ఫీజుతో నాణ్యమైన విద్యనందిస్తున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు-క్రీడలు

మానసిక ఉల్లాసం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీస్తున్నారు. జాతీయతా, సోదర భావాన్ని పెంపొందించేలా ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఇలా ఎందరో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. కబడ్డీ, క్రికెట్, కరాటే లాంటి క్రీడల్లో తర్ఫీదు



నిస్తుండటంతో విద్యార్థులు తమ ప్రతిభను కనబరుస్తున్నారు.

ఉన్నత శిఖరాలకు పలువురు..

43 ఏండ్లుగా అమరావతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో చదివిన విద్యార్థులు డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, సాఫ్ట్‌వేర్, వివిధ రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల్లో స్థిరబడి ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచాన్ని మార్చడానికి మీరు ఉపయోగించే అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య
- నెల్సన్ మండేలా








పది ఫలితాల్లో సత్తా చాటిన నాగార్జున విద్యార్థులు



• క్రమశిక్షణకు, నాణ్యమైన చదువుకు మారుపేరుగా నాగార్జున పాఠశాల ప్రత్యేకత : పాఠశాల చైర్మెన్ కరస్పాండెంట్ బోయినపల్లి కిషన్‌రావు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

2023 - 24 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నాగార్జున పాఠశాల విద్యార్థులు అత్యద్భుత సత్తా చాటారు. ఈ ప్రాంతంలోనే మంచి ఫలితాలు సాధించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికే తలమానికంగా నిలిచామని పాఠశాల చైర్మెన్,కరస్పాండెంట్ బోయిన పల్లి కిషన్ రావు అన్నారు. ఈ మేరకు శనివారం నవతెలంగాణతో వారు మాట్లాడారు.విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలతో దినదిన ప్రవర్తమానంగా ఎదుగుతున్నామన్నారు. క్రమశిక్షణకు, నాణ్యమైన చదువుకు మారుపేరుగా తమ పాఠశాల గత కొన్నేండ్ల నుండి ఈ ప్రాంతంలోనే ప్రత్యేకత సాధించిందన్నారు.జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో గల నాగార్జున హై స్కూల్ విద్యార్థులు దశాబ్దాల కాలంగా అనుభవజ్ఞులైన



పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ బోయిన పల్లి కిషన్ రావు

అధ్యాపకులచే విద్యార్థుల మనోభావాలకు అనుగుణంగా విద్యాబుద్ధులు నేర్పుతూ వారి ఉజ్వల భవిత పునాదులు వేస్తున్నా మన్నారు.ఎంతోమంది తమ పాఠశాలలో విద్యార్థులు విదేశాలతో పాటు, ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారన్నారు.చదువు విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పాఠశాలనే దేవాలయంగా భావిస్తూ విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతు న్నామన్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతిలో సాధారణ విద్యార్థులచే అసాధారణ (కార్పొరేట్ పాఠశాలల స్థాయి ఫలితాలు) సృష్టిస్తున్నామన్నారు.ఈ సంవత్సరం పదో తరగతిలో జీపీఏ.10. (3) విద్యార్థులు, జీపీఏ.9.8(5) గురు విద్యార్థులు, జీపీఏ.9.7 (7) మంది విద్యార్థులు, జీపీఏ 9.5 (3)గ్గురు విద్యార్థులు, జీపీఏ 9.3 (7) విద్యార్థులు,9.2(5) విద్యార్థులు 9.0 (7) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతోపాటు జీపీఏ. 8.0 పైచిలుకు(28) మంది విద్యార్థులు,7.0 పై చిలుకు (5) విద్యార్థులు, 6.7 (1) విద్యార్థి 6.3(1) విద్యార్థులు ఫలితాలతో విజయపరంపర కొనసాగించారన్నారు. మొత్తం 73 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 72 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని 99 శాతంతో ఫలితాలు సాధించారన్నారు.చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించే విధంగా సామాజిక విలువలతో సంస్కారవంతమైన విద్యను అందిస్తూ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థుల్లో మేధాసంపతి పెరిగేందుకు సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వారిలోని నైపుణ్యతను వెలికితీస్తున్నామన్నారు.

సువిశాలమైన గదులు - చక్కని క్రీడా మైదానం

విద్యార్థులకు విద్యతోపాటు పలు క్రీడల్లో శిక్షణ ఇచ్చే విధంగా పాఠశాల ప్రాంగణంలో సువిశాలమైన క్రీడ మైదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కేజీ నుండి పదో తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థిని సెక్షన్లలో పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పాఠశాల ప్రాంగణంలో చెట్లు పెంచామన్నారు.





GPA	Number of Students
10.0	3
9.8	5
9.7	7
9.5	3
9.3	7
9.2	5
9.0	7
8 Above	28
7 Above	4
6.7	1
6.3	1



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఆర్థిక మోసాలకు సగం మంది బలి

- మూడేండ్లలో 47 శాతం మంది
- యూపీఐ, క్రెడిట్ కార్డు మోసాలే ఎక్కువ



ముంబయి : గడిచిన మూడేండ్లలో దేశంలో 47 శాతం మంది ఆర్థిక మోసాల బారిన పడ్డారని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. తాము లేదా తమ కుటుంబ సభ్యులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆర్థిక మోసాలకు గురైయ్యారని లోకల్‌సర్కిల్స్ సర్వేలో తేలింది. యూపీఐ, క్రెడిట్ కార్డ్ మోసాలే అధికంగా జరిగాయని పేర్కొంది. దేశవ్యాప్తంగా 302 జిల్లాల నుంచి 23,000 మందిని ఈ సర్వేలో భాగస్వామ్యం చేసింది. ఇందులో 62 శాతం మంది పురుషులు కాగా, 38 శాతం మంది మహిళలు ఉన్నారు. సగం మందికిపైగా తమ క్రెడిట్ కార్డులపై దేశ, విదేశీ వ్యాపారులు, వెబ్‌సైట్ సంస్థలు అనధికారిక చార్జీలను వేశారని తెలిపారు. ఇక సర్వేలో పాల్గొన్న వారిలో 43 శాతం మంది తాము లేదా తమ కుటుంబ సభ్యులు క్రెడిట్ కార్డ్ లావాదేవీల్లో మోసపోయామని, 36 శాతం మంది యూపీఐ లావాదేవీల్లో నష్టపోయామన్నారు. పట్టణాల్లో మోసపోయిన ప్రతీ 10 మందిలో నలుగురు చెల్లింపును అంగీకరించడానికి పంపిన లింక్ లేదా క్యూఆర్ కోడ్ వల్ల వారి ఖాతా నుంచి తెలియకుండానే డబ్బు బదిలీ అయ్యిందని తెలిపారు. గత మూడేళ్లలో పట్టణ ప్రాంతాల్లో ప్రతీ ఇద్దరిలో ఒక్కరు అనధికార చార్జీలకు గురైయ్యారు. ఇలాంటి మోసాలను ఎదుర్కొన్నట్లు 53 శాతం మంది పేర్కొన్నారు. లోకల్ సర్కిల్స్ రిపోర్ట్ ప్రకారం.. ఆర్‌బీఐ, యూపీఐ, క్రెడిట్ కార్డులు జారీ చేసే బ్యాంకులు ఇలాంటి ఆర్థిక మోసాలను నిరోధించేందుకు మరిన్ని రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అధ్యయనంలో తేలింది. దేశంలోని వేలాది మంది డేటా విక్రేతల ద్వారా వినియోగదారుల క్రెడిట్ కార్డ్ డేటా సులభంగా అమ్మకానికి అందుబాటులోకి వచ్చిందని లోకల్ సర్కిల్స్ తెలిపింది. పాన్ కార్డ్, ఆధార్, మొబైల్ నంబర్, ఈ మెయిల్, చిరునామా వంటి వ్యక్తిగత సమాచారం అమ్మకానికి డేటాబేస్‌లలో సులభంగా అందుబాటులోకి వచ్చిం ది. దీంతో ఆర్థిక మోసగాళ్లు సులభంగా ప్రజలను బురిడి కొట్టిస్తున్నారని వెల్లడించింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 300 శాతం పెరిగి 36,075కు చేరాయని ఇటీవల ఆర్‌బీఐ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గత రెండేండ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగాయని వెల్లడించింది. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది.

రుణాలపై వడ్డీ రేట్ల పెంపు ఎస్‌బీఐ నిర్ణయం

ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రుణాలపై వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో రుణ గ్రహీతల వాయిదాల చెల్లింపు (ఈఎంఐ)లపై భారం పెరగనుంది. ఎస్‌బీఐ తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్‌ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు లేదా 0.1 శాతం పెంచింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లు జూన్ 15 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బీఐ తన వెబ్‌సైట్‌లో వెల్లడించింది. ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 8.55 శాతం నుంచి 8.65 శాతానికి పెరిగింది. ఏడాది కాలపరిమితిపై ఎంసీఎల్‌ఆర్ 8.65 శాతం నుంచి 8.75 శాతానికి చేర్చింది. రెండేండ్ల ఎంసీఎల్‌ఆర్ 8.75 శాతం నుంచి 8.85 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్‌ఆర్ 8.85 శాతం నుంచి 8.95 శాతానికి మార్చింది. ఎస్‌బీఐ తాజా పెంపునతో గృహ, వాహన, రిటైల్ రుణ గ్రహీతలపై భారం పడనుంది.

ఇక పూర్తి స్థాయి అభివృద్ధిపై దృష్టి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- టైమ్స్ హోం హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో ప్రారంభం



హైదరాబాద్ : ఎన్నికల కోడ్ వల్ల ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని.. ఇకపై పూర్తి స్థాయిలో అభివృద్ధిపై దృష్టి పెడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన టైమ్స్ హోం హంట్ ప్రాపర్టీ ఎక్స్‌పో కార్యక్రమాన్ని మంత్రి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి అనువైన ప్రాంత మన్నారు. అమరావతితో పోల్చినప్పటికీ హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఆర్‌ఆంఆర్, రిజినల్ రింగ్ రోడ్, మెట్రో డెవలప్మెంట్, మూసీ డెవలప్ మెంట్‌పై సీఎం దృష్టి సారించారన్నారు. పక్క రాష్ట్రంలో వేరే ప్రభు త్వం వచ్చిందని, మన దగ్గర ఏదో జరుగుతుందని అపోహలు వద్ద న్నారు. ఈ ఎక్స్‌పోలో 40 మంది ప్రముఖ బిల్డర్స్ 100కి పైగా ప్రాజె క్టులను ప్రదర్శిం చారని ఆ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసి యేషన్ ప్రతినిధులు సునీల్ చంద్ర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

టాటా నెక్సాన్ 7 లక్షల యూనిట్ల విక్రయం

న్యూఢిల్లీ : టాటా మోటార్స్ కంపాక్ట్ ఎస్‌యువి నెక్సాన్ అమ్మకాల్లో మరో మైలురాయిని చేరుకున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకూ ఏడు లక్షల యూనిట్లు విక్రయించినట్లు వెల్లడించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా టాటా మోటార్స్ డీలర్లు, షోరూమ్‌ల వద్ద ప్రత్యేక వేడుకలు నిర్వహించినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా నెక్సాన్ కార్లను బుక్ చేసుకుని డెలివరీ కోసం వేచి చూస్తున్న వారికి రూ.లక్ష వరకూ బెనిఫిట్లు కల్పిస్తున్నట్లు తెలిపింది. 2017 సెప్టెంబర్ 21న తొలిసారి టాటా నెక్సాన్ కారును అందుబాటులోకి తెచ్చింది.

ఏడాదిలో నిఫ్టీ 25,816కి చేరొచ్చు

- ప్రభుదాస్ లీలాధర్ అంచనా

ముంబయి : వచ్చే 12 నెలల్లో ఎన్ఎస్ఇ నిఫ్టీ 25,816కు చేరొచ్చని ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైన ప్రభు దాస్ లీలాధర్ అంచనా వేసింది. తన తాజా ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్ హర్డిల్స్ ఓవర్ రెడీ ఫర్ ఎ డ్రీమ్ రన్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో నిఫ్టీ 4.4 శాతం రాబడిని అందించిందని పేర్కొంది. ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేకించి రోడ్లు, ఓడరేవులు, విమానయానం, రక్షణ, రైల్వేలు, గ్రీన్ ఎనర్జీతో సహా ఉత్ప త్తి ఆధారిత ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి రంగాలలో మూలధన వ్యయం ఆధారిత వృద్ధిపై దృష్టి సారించొచ్చని పేర్కొంది.

ముడి చమురుపై భారీగా విండ్‌ఫాల్ టాక్స్ తగ్గింపు

న్యూఢిల్లీ : క్రూడ్ పెట్రోలియంపై (ముడి చమురు) విండ్‌ఫాల్ టాక్స్ తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. మెట్రిక్ టన్ను క్రూడ్ పెట్రోలియంపై విండ్‌ఫాల్ టాక్స్‌ను ఏకంగా రూ.3,250కి (38.90 డాలర్లు) తగ్గించింది. ఇంతక్రితం ఇది రూ.5200గా ఉంది. తగ్గించిన పన్నులు జూన్ 15 నుంచి అమల్లోకి వచ్చాయని కేంద్రం నోటిఫికేషన్‌లో తెలిపింది. 2022 జులై నుంచి దేశంలో ఉత్పత్తి అయ్యే ముడి చమురు, డీజిల్, గ్యాసోలైన్, ఏటీఎఫ్ ఎగుమతులపై విండ్‌ఫట్ ట్యాక్స్ వేస్తోంది.ప్రతీ పక్షం రోజులకు ఓ సారి వీటి పన్నులను సమీక్షిస్తుంది. అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్ ధరలకనుగుణంగా ఇక్కడ రేట్లను పెంచడం, తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేస్తుంటుంది. కాగా.. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌పై పన్నుల యథాతథంగా ఉంచింది. దేశీయంగా చమురు ఉత్పత్తి దారులు ఇక్కడ పెట్రోలియం ఉత్పత్తి చేసి.. వాటిని స్థానికంగా దేశంలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేసి భారీ లాభాలు ఆర్జిస్తుంటాయి. ఈ క్రమంలోనే వాటి లాభాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం విండ్‌ఫాల్ టాక్స్ విధానం తీసుకొచ్చింది. కాగా.. ఇటీవల మే 1న రూ.9600గా ఉన్న విండ్‌ఫాల్ టాక్స్‌ను క్రమంగా వరుసగా నాలుగు సార్లు తగ్గించి.. 3,250కి చేర్చడం ద్వారా తిరిగి కార్పొరేట్లకు లాభాలను చేకూర్చేలా విధాన నిర్ణయం తీసుకుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇస్తే సరే..లేకపోతే..

ఎన్డీఏ సర్కార్‌కు ప్రతిపక్షాల అల్టిమేటం

- ఉపసభాపతి పదవి దక్కకపోతే..లోక్ సభ స్పీకర్ ఎన్నికల బరిలో విపక్షాల అభ్యర్థి



న్యూఢిల్లీ : 18వ లోక్‌సభ తొలి సమావేశాలు ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. 26న లోక్‌సభ కొత్త స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలు కూడా తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వకపోతే, స్పీకర్ పదవికి తమ అభ్యర్థిని నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవారం రోజుల్లో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అంతకు ముందే దీనిపై తుది నిర్ణయం తీసుకోవాలని విపక్షాలు నిర్ణయించినట్టు సంకేతాలు వస్తున్నాయి.

గత ఐదేండ్లుగా ఖాళీగా డిప్యూటీ స్పీకర్ పదవి

17వ లోక్‌సభలో ఐదేండ్లపాటు డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగా ఉంది. సాధారణంగా డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు ఇస్తారు. బీజేపీకి మెజార్టీ ఉండటంతో, అంతా తానే అన్నట్టుగా వ్యవహరించిన మోడీ చివరి వరకూ ఆ సీటును ఖాళీగానే ఉంచారు.

బీజేపీ అభ్యర్థికి జేడీయూ, టీడీపీ మద్దతు

టీడీపీ, జేడీయూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో భాగమని, లోక్‌సభ స్పీకర్ పదవికి బీజేపీ ప్రతిపాదించిన అభ్యర్థికే మద్దతిస్తామని జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు కేసీ త్యాగి ముందుగానే చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేడీయూ (జనతాదళ్-యునైటెడ్), టీడీపీ (తెలుగుదేశం పార్టీ) ఎన్డీయేలో ఉన్నాయి. బీజేపీ నామినేట్ చేసిన వ్యక్తికే (స్పీకర్) మద్దతు ఇస్తాం ' అని వెల్లడించారు. కొత్త లోక్‌సభ సీటును ఖాళీగానే ఉంచారు.

బీజేపీ అభ్యర్థికి జేడీయూ, టీడీపీ మద్దతు

టీడీపీ, జేడీయూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో భాగమని, లోక్‌సభ స్పీకర్ పదవికి బీజేపీ ప్రతిపాదించిన అభ్యర్థికే మద్దతిస్తామని జనతాదళ్ (యునైటెడ్) నాయకుడు కేసీ త్యాగి ముందుగానే చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'జేడీయూ (జనతాదళ్-యునైటెడ్), టీడీపీ (తెలుగుదేశం పార్టీ) ఎన్డీయేలో ఉన్నాయి. బీజేపీ నామినేట్ చేసిన వ్యక్తికే (స్పీకర్) మద్దతు ఇస్తాం ' అని వెల్లడించారు.

కొత్త లోక్‌సభ స్పీకర్ టీడీపీ లేదా జేడీయూ నుంచి కావచ్చనే చర్చ కూడా నడుస్తోంది. మరోవైపు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జేడీయూలనుంచి లోక్‌సభ స్పీకర్‌ను నియమించాలని ఆప్ సూచించింది. ఇది తమ ప్రయోజనాలతో పాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్యానికి కూడా మేలు చేస్తుందని పేర్కొంది.

24న సెషన్ ప్రారంభం

18వ లోక్‌సభ తొలి సెషన్ 24న ప్రారంభమై జులై 3న ముగుస్తుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తెలిపారు. తొమ్మిది రోజుల ప్రత్యేక సెషన్‌లో మొదటి మూడు రోజుల్లో కొత్తగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు (ఎంపీలు) ప్రమాణ స్వీకారం చేస్తారు. అనంతరం లోక్‌సభ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. అయితే మోడీ ప్రభుత్వం ఐదేండ్ల రూట్‌మ్యాప్‌ను ఖరారు చేసింది. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ప్రధాని మోడీ దీన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.



మరోపక్క రాజ్యసభ 264వ సమావేశాలు జూన్ 27 నుంచి జూలై 3, 2024 వరకు జరగనున్నాయి. 2014 తర్వాత బీజేపీ తక్కువ బలంతో అధికారంలోకి రావడం ఇదే తొలిసారి. జూన్ 27న ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. 234 మందికి పైగా సభ్యులతో చాలా కాలంగా తర్వాత ప్రతిపక్షం బలమైన స్థానాన్ని సంపాదించుకున్నది. లోక్‌సభలో 99 మంది ఎంపీలను కలిగి ఉన్న కాంగ్రెస్, స్టాక్ మార్కెట్ స్కామ్ , నీట్ పరీక్షలో అవకతవకల ఆరోపణలపై ఇప్పటికే ప్రభుత్వంపై దాడి చేస్తున్నది. దీని వల్ల వచ్చే పార్లమెంట్ సమావేశాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశం ఉన్నదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఉపాధ్యాయుడి హత్యలో భార్యే సూత్రధారి

- వివాహేతర సంబంధమే కారణం
- నలుగురి రిమాండ్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ నాగేందర్

నవతెలంగాణ- ఉట్నూర్

ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజేందర్ హత్యకేసులో భార్యనే సూత్రధారి అని తేలింది. ఈ కేసును పోలీసులు నాలుగు రోజుల్లోనే ఛేదించారు. నలుగురు నిందితులను పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. శనివారం ఉట్నూర్ డీఎస్పీ తన కార్యాలయంలో హత్య కేసు వివరాలు వెల్లడించారు. జాదవ్ గజేందర్ జైనథ్ మండలంలోని మేడిగూడ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదిలాబాద్‌లోని రాంనగర్‌లో భార్య విజయలక్ష్మి కొడుకుతో కలిసి నివాసం ఉండేవాడు. వేసవి సెలవుల్లో స్వగ్రామం నార్నూర్ మండలంలోని నాగల్‌కొండకు వచ్చారు. పాఠశాలల పున:ప్రారంభం రోజున స్వగ్రామం నుంచే విధులకు బయలుదేరగా.. హత్యకు గురయ్యాడు. దీనికి అతని భార్యనే సూత్రధారిగా పోలీసులు విచారణలో తేల్చారు. జాదవ్ భార్య



విజయలక్ష్మి 2015లో నిజామాబాద్‌లో డిగ్రీ చదువుకుంది. అక్కడే డిగ్రీ చదివిన రాథోడ్ మహేష్, ఆమె ప్రేమించుకున్నారు. వీరిద్దరూ ఒకే మండలానికి చెందిన వారు. కానీ, 2017లో విజయలక్ష్మికి తల్లిదండ్రులు జాదవ్ గజేందర్‌తో వివాహం చేశారు. వారికి ఒక కొడుకు ఉన్నాడు. జాదవ్‌కు చిన్న వికలాంగత్వం ఉంది. దీంతో అతన్ని అయిష్టంగానే పెండ్లి చేసుకున్న విజయలక్ష్మి ఆ తర్వాత రాథోడ్ మహేష్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. భర్తను ఎలాగైనా చంపాలని ప్రియుడు మహేష్‌తో మాట్లాడి హత్యకు పథకం పన్నింది. ఈ నెల 12న పాఠశాలల పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 11న మహేష్‌కు ఫోన్ చేసి జాదవ్ లోకారి వైపు నుంచి ద్విచక్ర వాహనంపై పాఠశాలకు వెళ్తాడని తెలిపింది. దీంతో మహేష్ తన స్నేహితులైన బేల మండలానికి చెందిన బోదే సుశీల్, ఉరివెత కృష్ణతో కలిసి హత్యకు ప్లాన్ వేశారు. జాదవ్ ఈనెల 12న పాఠశాలకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అర్జుని గ్రామ శివారులో ద్విచక్ర వాహనంతో ఢీకొట్టడంతో అతను కింద పడిపోయాడు. లాక్కుంటూ కొద్ది దూరం తీసుకెళ్లి తలపై బండతో కొట్టి చంపారు. విచారణలో వివాహేతర సంబంధంతోనే ఈ హత్య జరిగిందని పోలీసులు నిర్ధారించారు. దాంతో నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఉట్నూర్ సీఐ మొగిలి, నార్నూరు సీఐ రహీం పాషా ఉన్నారు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యానించారు. రేవంత్ సర్కార్ తమ పార్టీపైన విద్వేషపూరితంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ సీ.రాకేశ్ కుమార్‌తో కలిసి సుమన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. కేసీఆర్ ఫొటోలు పాఠ్య పుస్తకాలపై ఉన్నాయనే కారణంతో ప్రభుత్వం వాటిని వెనక్కు తెప్పించిందని గుర్తు చేశారు. తమిళనాడులో స్కూల్ బ్యాగులపై మాజీ సీఎం జయలలిత ఫొటోలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి స్టాలిన్ ఆ విషయంపై రాద్ధాంతం చేయకుండా వాటిని పిల్లలకు పంపిణీ చేయించారని తెలిపారు. ఇక్కడి ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవటం శోచనీయమని అన్నారు. రైతు బంధును ఇంకా ప్రారంభించలేదని వాపోయారు.

ఆర్నెల్లలో ఆరు స్కాములు..

- మన్నె క్రిశాంక్

రేవంత్ సర్కార్ ఆర్నెల్ల కాలంలో బియ్యం, లిక్కర్, ఫ్లైయాష్ తదితర ఆరు కుంభకోణాలకు పాల్పడిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఇలా స్కాములకు పాల్పడటం దారుణమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై ప్రశ్నిస్తే ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాలు, కాళేశ్వరం అంటూ అసలు విషయాలను పక్కదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖలో జరిగిన అవినీతిపై ముఖ్యమంత్రి రేవంత్ స్పందించాలంటూ డిమాండ్ చేశారు.

కుల గణన చేయాలి

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి : బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా



నవతెలంగాణ - ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారాం యాదవ్ అధ్యక్షతన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై అనుమానం ఉంద న్నారు. పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని కుట్ర జరుగుతోందని తెలిపారు. ఓటర్ల ప్రకారం కాకుండా జనాభా ప్రతిపాదికన బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని బీసీలు నమ్మితే.. బిచ్చగాళ్లను చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాల్లోనూ తమను అణగదొక్కుతూ బీసీ వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, లేని పక్షంలో తీవ్రస్థాయిలో వ్యతిరేకత తప్పదని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం రాష్ట్రంలో అన్ని పార్టీలు కలిసి రావాలని కోరారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. దేశంలో బీసీల పరిస్థితి ఇంత దారుణంగా ఉండటానికి కారణం కాంగ్రెస్ అని విమర్శించారు. కాంగ్రెస్‌కు బీసీ జనాభా గణన చేయాలనే ఆలోచన లేదని, ప్రశ్నలు అడిగిన ప్రతి ఒక్కరినీ సీఎం రేవంత్‌రెడ్డి అరెస్టు చేయిస్తున్నారని ఆరోపించారు. సమాజంలో 99 శాతంగా ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సీలు ప్రతిరోజూ ధర్నాలు చేస్తూ బతకాల్సింది వస్తోందన్నారు. జైల్లో ఉండేది కూడా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలేనన్నారు. సుప్రీంకోర్టులోనూ 79 శాతం అగ్ర వర్ణాల వారే జడ్జీలుగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు బీసీలకు అనుకూలంగా ఎలా తీర్పు వస్తుందని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల గారడీ లాగానే కామారెడ్డి డిక్లరేషన్ కూడా ఉంటుందని, కావునా బీసీల రిజర్వేషన్లకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహా ధర్నాలో జూలూరి గౌరీశంకర్, మాజీ ఎంపీ ఆనంద్ భాస్కర్, ఎంబీసీ వ్యవస్థాపకుడు, బీసీ టైమ్స్ సంపాదకులు సంగెం సూర్యారావు, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మెన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమణకుమార్, టి.జర్నలిస్టుల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల క్రిష్ణ, గిరిజన రిజర్వేషన్ సాధన సమితి చైర్మెన్ సంజీవ్ నాయక్, మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఐపీఓకు హ్యుందాయ్ దరఖాస్తు

ముంబయి : దక్షిణ కొరియాకు చెందిన కార్ల తయారీ కంపెనీ హ్యుందాయ్ ఇండియా ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు రానుంది. ఇందుకోసం సెబీకి ఇష్యూ ప్రతిపాదిత దరఖాస్తును పెట్టుకుంది. ఐపీఓ ద్వారా దాదాపు రూ.25వేల కోట్లు సమీకరించాలని నిర్దేశించుకుంది. ఐపీఓలో భాగంగా ఆఫర్ ఫర్ సేల్‌లో 14.21 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. హ్యుందాయ్ 1996లో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించింది. తన పోర్టుపోలియోలో 13 మోడళ్ల కార్లను కలిగి ఉంది.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : బీఆర్‌టీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాంబాబు, ఎల్ రూప్‌సింగ్ , పి నారాయణ,వి మారయ్య డిమాండ్ చేశారు. శనివారం వివిధ రంగాల కార్మికులతో చర్చించారు. వైద్యారోగ్య శాఖలోని ఆశాలకు, 104 ఉద్యోగులకు, కాంట్రాక్ ఎంప్లాయీస్‌కు, శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీలకు,వీఓఏలకు నెలవారీగా జీతాలు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశవారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరనున్నట్టు వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

హజ్ కోలాహలం



వార్షిక హజ్ యాత్ర ముగుస్తుందనగా శనివారం లక్షలాది మంది ముస్లింలు అరాఫత్ పర్వతంపై చేరుకుని ప్రార్థనలు చేశారు. అరాఫత్ పర్వతం మక్కాకు 20 కి.మీ దూరంలో ఉంది. మహ్మద్ ప్రవక్త తన చివరి ఉపన్యాసం ఇక్కడే ఇచ్చారని ముస్లింలు విశ్వసిస్తారు.

గొర్రెల స్కాంపై విచారణను ప్రారంభించిన ఈడీ

- పశుసంవర్ధకశాఖ నుంచి ఫైళ్లను సేకరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో వెలుగు చూసిన గొర్రెల పంపిణీ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారణను ప్రారంభించారు. దాదాపు రూ.700 కోట్లకు పైగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఈ స్కాంపై విచారణను జరపటానికి రాష్ట్రంలోని ఈడీ అధికారులతో పాటు బెంగళూరు, ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు టీంలుగా ఏర్పడి విచారణను ముందుకు సాగిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటి వరకు తమ వద్ద ఉన్న సమాచారంతో పాటు 2017 నుంచి 2023 వరకు సాగిన ఈ కుంభకోణానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి దోషులను తేల్చటానికి ఈడీ అధికారులు ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. ఇందుకోసం, ఇప్పటి వరకు ఈ స్కాంపై రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు నిర్వహించిన దర్యాప్తు అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని ముందుకు సాగాలని అధికారులు నిర్ణయించినట్టు తెలిసింది. ఈ కేసును ఏయే కోణాల నుంచి దర్యాప్తు జరపాలనే విషయమై ఈడీ అధికారులు శనివారం చర్చించినట్టు సమాచారం. అలాగే, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ నుంచి ప్రభుత్వ ప్రారంభించిన ఈ స్కీంకు సంబంధించిన ప్రతి ఒక్క ఫైల్, డాక్యుమెంట్, లబ్దిదారుల వివరాలను సేకరించే పనిలో ఈడీకి చెందిన ఒక ప్రత్యేక టీం తలమునకలైనట్టు తెలిసింది.

18న అకౌంట్స్ ఆఫీసర్ అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలో అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అకౌంటెంట్ పోస్టులకు సంబంధించి ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 18న హైదరాబాద్‌లోని నాంపల్లి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యాలయంలో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధ్రువపత్రాల పరిశీలనకు ఎంపికైన అభ్యర్థుల జాబితా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని తెలిపారు. వెబ్‌సైట్‌లో పొందుపరిచిన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలనూ వెంట తెచ్చుకోవాలని సూచించారు. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖలో 64 సీనియర్ అకౌం టెంట్, 13 జూనియర్ అకౌంటెంట్, ఒక అకౌంట్స్ ఆఫీసర్ కలిపి 78 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2022, డిసెంబర్ 31న నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇతర వివరాలకు www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

త్వరలోనే నామినేటేడ్ పోస్టుల భర్తీ

- కార్యకర్తల రుణం తీర్చుకుంటా : ఏపీ సీఎం చంద్రబాబు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికల్లో కష్టపడిపనిచేసిన నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే నామినేటేడ్ పోస్టులు ఇస్తామని తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఆయన మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌కు వచ్చారు. ఈసందర్భంగా పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లోమాట్లాడారు. ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇందులో పాల్గొన్నారు. కింది స్థాయి నుంచి ఎవరు ఎక్కడ పార్టీ కోసం పనిచేశారో వారికే పదవులు దక్కేలా అధ్యయనం ప్రారంభించామని అన్నారు. నేతలు, కార్యకర్తలు, సాధికారత సాధిస్తే పార్టీ పునాదులు బలంగా ఉంటాయని చెప్పారు. అన్న క్యాంటీన్లు ఎక్కెడెక్కడ మూతపడ్డాయో వాటిని వందరోజుల్లోనే తెరిపించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. గత 20 ఏండ్లల్లో ఎన్నడూ గెలవని సీట్లలో కూడా ప్రజలు టీడీపీకి అధికారాన్ని కట్టబెట్టారంటే అది వారు పెట్టుకున్న నమ్మకమన్నారు. కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ , 57 శాతానికిపైగా ఓట్లు వచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. కూటమిలోని మూడు పార్టీల పాత్ర ఎంతో కీలకంగా పనిచేసిందన్నారు. ఈ ఘన విజయానికి కారణమైన కార్యకర్తల రుణం తప్పకుండా తీర్చుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఐదేండ్లపాటు కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అధికారం ఉందని కక్షసాధింపులు, ప్రజావ్యతిరేక పనులు చేయకూడదని సూచించారు. ఎమ్మెల్యేలు, నేతలు కిందిస్థాయి కార్యకర్తలను విస్మరించకూడదన్నారు. బాధ్యతగా చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు మళ్లీ అదరిస్తారని దిశానిర్దేశం చేశారు.

భూగర్భ జలవనరుల శాఖ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 18న ధ్రువపత్రాల పరిశీలన

- టీజీపీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ భూగర్భ జలవనరుల శాఖలో ప్రకటించిన వివిధ గెజిటెడ్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 18న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. అందులో పొందుపరిచిన ఒరిజినల్ ధ్రువపత్రాలను అభ్యర్థులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఘఘఘ.ఎజూంఎ.స్త్రఔజ.ఱఅ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. భూగర్భ జలవనరుల శాఖలో 32 గెజిటెడ్, 25 నాన్‌గెజిటెడ్ కలిపి 57 పోస్టుల భర్తీకి 2022, నవంబర్ 29న టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది.

పంపిణీకి నోచుకోని డబుల్ బెడ్‌రూం ఇండ్లు

- స్వాధీనం చేసుకున్న స్థానికులు
- ఖాళీ చేయించిన అధికారులు



నవతెలంగాణ-కడెం

నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో రెండేండ్ల కింద బీఆర్ఎస్ ప్రభుత్వం 200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. అయితే నేటికీ పంపిణీ చేయకపోవడంతో మూడ్రోజుల కింద కడెం, కన్నాపూర్, పెద్దూర్ తండాలకు చెందిన పలువురు ఆ ఇండ్ల తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకున్నారు. దాంతో రంగంలోకి దిగిన అధికారులు ఇండ్లను ఖాళీ చేయాలని వారికి సూచించారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం కడెం తహసీల్దార్ సుజాత రెడ్డి, నిర్మల్ సీఐ శ్రీనివాస్, కడెం ఎస్ఐ కృష్ణ సాగర్‌రెడ్డి, పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లి స్థానికులతో మాట్లాడారు. అర్హులైన వారిని గుర్తించి త్వరలో ఇండ్లను పంపిణీ చేస్తామని చెప్పడంతో వారు ఖాళీ చేశారు.

కరెంట్ అఫైర్స్

జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్



భారత జాతీయ భద్రతా సలహాదారుగా మాజీ ఐపిఎస్ అధికారి అజిత్ దోవల్ మరొకసారి తిరిగి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన నియామకానికి కేబినేట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. గతంలో ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేసిన దోవల్ తొలిసారి 2014 మే 30న మొదటి సారి జాతీయ భద్రత సలహాదారుడిగా నియమితులయ్యారు. వరుసగా 3వ సారి ఆయన ఈ పదవిలో నియమితులు కావటం విశేషం. ఇదిలావుండగా దేశ ప్రధాని మోడీ ప్రిన్సిపాల్ సెక్రటరీగా మాజీ ఐఎఎస్ అధికారి పీకె మిశ్రా నియమితులు కాగా, అమిత్ ఖరే, తరుణ్ కపూర్‌లు ప్రధానికి సలహాదారులుగా నియమితులయ్యారు.

ఒడిశా సిఎంగా మోహన్ చరణ్ మాఝి



ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆదివాసీ రాజకీయ నాయకుడు మోహన్ చరణ్ మాఝి ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో ఒడిశాలో బిజెపి మొదటిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లయ్యింది. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 147 అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోటీలో 78 సీట్లు సాధించి బిజెపి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆదివాసీల నుండి ముఖ్యమంత్రిగా పనిచేసిన వారిలో మూడవ వ్యక్తిగా మాఝి గుర్తింపు పొందారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరుపున హేమానంద బిస్వాల్, గిరిధర్ గమాంగ్‌లు ఆదివాసీల నుండి ముఖ్యమంత్రులుగా పని చేశారు. ఇదిలావుండగా, ఈ ఎన్నికలలో బిజూ జనతాదళ్ ఓడి పోవటంతో దాదాపు 24 ఏళ్ల పాటు అధికారం చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్ అధికారం కోల్పోయారు.

అరుణాచల్ ప్రదేశ్ సిఎంగా పెమా ఖండూ



అరుణాచల్ నూతన ముఖ్యమంత్రిగా పెమా ఖండూ వరుసగా మూడవ సారి భాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో మొత్తం 60 స్థానాలకు గాను, 46 సీట్లు గెలుచుకున్న బిజెపి పార్టీ ముఖ్యమంత్రిగా పెమా పదవీ భాధ్యతలు చేపట్టారు. లింగ సమానత్వంలో మరింత దిగజారిన భారత్ వరల్డ్ ఎకనామిక్స్ ఫోరమ్ ఫర్ గ్లోబల్ జెండర్ గ్యాప్ ఇండెక్స్ వివిధ దేశాలలో లింగ సమానత్వంపై విడుదల చేసిన తాజా నివేదికలో భారత్ 127 స్థానం నుండి 129వ స్థానానికి పడి పోయింది. ప్రపంచవ్యాప్తంగా 146 దేశాల సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ జాబితాలో ఐస్‌ల్యాండ్ మొదటి స్థానంలో నిలిచింది. గత 14 ఏళ్లుగా లింగ సమానత్వంలో ఐస్‌లాండ్ అగ్రస్థానంలో కొనసాగటం విశేషం. లింగ సమానత్వం సాధించిన దక్షిణాసియా దేశాల జాబితాలో బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, భూటాన్ దేశాల తర్వాత భారత్ 5వ స్థానంలో నిలవగా, పొరుగు దేశమైన పాకిస్థాన్ చివరి స్థానంలో నిలిచింది.



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

మంగోలియాను వణికిస్తున్న 'జడ్ విపత్తు'



ప్రపంచంలో అరుదైన ప్రకృతి విపత్తులలో జడ్ విపత్తుతో మంగోలియా తీవ్రమైన విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుంది. తీవ్రమైన అనావృష్టి తర్వాత సంభవించే అతి శీతల చలికాలాన్ని మంగోలియాలో 'జడ్' విపత్తు అంటారు. దేశమంతా విస్తరించిన అతి శీతల వాతావరణ పరిస్థితులు ఆయా ప్రాంతాల్లోని పర్యావరణ వ్యవస్థల్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. మంగోలియాలో ఏర్పడిన ఈ జడ్ విపత్తు వల్ల ఆ దేశవ్యాప్తంగా గడ్డి మైదానాలన్నీ మంచుతో కప్పివేయటం వల్ల, గడ్డి మొలవటం ఆగి పోయింది. దీంతో పశుగ్రాసం దొరకక ఇప్పటి వరకూ ఆ దేశంలో 71లక్షలకు పైగా పశువులు మృత్యువాత పడ్డాయి. గతంలో 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ జెడ్ విపత్తు గడిచిన 10 సంవత్సరాలలో ఆరు సార్లు సంభవించిందని, తాజాగా సంభవించిన ఈ విపత్తు వల్ల మంగోలియా రానున్న రోజుల్లో తీవ్రమైన కరువు, కాటకాల బారిన పడే ప్రమాదముందని ఆ దేశ ఉపప్రధాని ఎస్.అమార్ సైఖాన్ తెలిపారు.

జీ7 సదస్సుకి హాజరైన మోడీ



అత్యాధునిక ఆర్థిక వ్యవస్థల శిఖరాగ్ర సదస్సు జీ7కి భారత ప్రధాని మోడీ హాజరయ్యారు. ఇటలీలోని అపూలియా ప్రాంతంలోని అత్యంత విలాసవంతమైన బోర్గో ఎగ్నాజియా రిసార్ట్‌లో ఈనెల 13వ తేది నుండి 15వ తేది వరకు జరుగుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని అతలాకుతలం చేస్తున్న యుద్ధాలను ఆపటంతో పాటు కృత్రిమ మేధ, ఇంధన వనరులు, ఆఫ్రికాతో పాటు మధ్యధరా ప్రాంతాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ శిఖరాగ్ర సదస్సు విస్తృతంగా చర్చించనున్నారు. ఈ సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మేక్రాన్, జపాన్ ప్రధాని పుమియో కిషిరా, కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో, ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలానీలతో పాటు, భారత్ ప్రధాని మోడీ కూడా ఈ సదస్సుకి హాజరయ్యారు. జీ7లో భారతదేశానికి సభ్యత్వం లేదు, కాగా ఈ సమావేశానికి ప్రధాని మోడీ ప్రత్యేక ఆహ్వానితుడిగా హజరవుతున్నారు. ఫ్రాన్స్, కెనడా, జపాన్, జర్మనీ, ఇటలీ, యూకే, యునైటెడ్ స్టేట్స్ దేశాలు మాత్రమే జీ7లో సభ్య దేశాలుగా ఉన్నాయి.

ఉక్రెయిన్‌కి 4.17 లక్షల కోట్ల రుణం



రష్యా యుద్ధంలో భీకరంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కి ఈ కష్టకాలంలో అండగా నిలవాలని, దానికి తోడు కొంతమేరకు ఆర్థిక సాయం అందించాలని జీ7 దేశాలు ముందుకొచ్చాయి. ఇటలీలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సుకి హాజరయిన దేశాధినేతలు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కష్టకాలంలో ఉక్రెయిన్‌కి సుమారు 4.17 లక్షల కోట్ల (5వేల కోట్ల డాలర్లు) రుణ సాయాన్ని అందించాలని నిర్ణయించాయి. దీంతో పాటు ఉక్రెయిన్‌కి సైనికేతర సాయం కింద తాము సొంతంగా 31 కోట్ల డాలర్లు అందచేయనున్నట్లు బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునాక్ తాజాగా ప్రకటించారు.

యూడైస్ ప్లస్ పోర్టల్ ప్రారంభించనున్న కేంద్రం




దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'యూడైస్ ప్లస' అనేక పోర్టల్‌ను ప్రారంభించింది. ఇకపై ప్రతి విద్యార్థికి సంబంధించిన అన్ని వివరాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'యూనిఫైడ్ డిస్ట్రిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్' ప్లస్ (యూడైస్)లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 2024-25 విద్యా సంవత్సరం నుండి ఈ యూనిక్ విధానాన్ని కేంద్ర పాఠశాల విద్యా మంత్రిత్వ శాఖ దేశవాప్తంగా తప్పని సరి చేసింది. పాఠశాల విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఏకరూప దుస్తులు (యూనిఫారం) పుస్తకాలు, ఉపకార వేతనాలు, రవాణా భత్యం తదితర పథకాలకు సంబంధించిన నిధులను యూడైస్‌లో పొందుపరిచిన వివరాల ఆధారంగా కేటాయించనుంది. దీంతో పాటు 2020 నూతన విద్యా విధానం అమలులో భాగంగా దేశంలోని ప్రతి విద్యార్థికి 'పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్'ను కేటాయించనుంది. 2024-25 విద్యాసంవత్సరంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులతో పాటు, ప్రస్తుతం స్కూల్ స్థాయి నుండి ఇంటర్ వరకు చదువుతున్న 86 లక్షల మందికి ఈ 'పెన్' నెంబర్‌ని కేటాయించనున్నారు. ■

ఇతిహాస-పురాణాలు



నానాపురం నర్సింహులు
9030057994



(గతవారం తరువాయి)

పురాపినవమ్ ఇతి పురాణం. 'పాతదైనా కొత్తగా ఉండేది పురాణం' అని అర్థం. వేదాలలోని కథలను పెంపొందించి ఉపాఖ్యానాలతో నీతిబోధకంగా లోకవృత్తం ప్రతిబింబించేటట్లు రచించడం సాధారణంగా పురాణ పద్ధతి. ప్రాశ్చాత్యులు ఈ పురాణ వాజ్మయాన్ని 'మైథాలజీ' అని పిలిచారు. 'అమరకోశం' గ్రంథకర్త అమర సింహుడు. పురాణం 'సర్గం, ప్రతిసర్గం, వంశం, మన్వంతరం, వంశాను చరిత్రం' అనే ఐదు లక్షణాలతో కూడుకొని ఉంటుందని లక్షణం చెప్పారు. సంస్కృతంలో 18 పురాణాలను వ్యాసుడు రచించాడని ప్రతీతి. అవి: 1. మార్కండేయ 2. మత్స్య 3. భవిష్య 4. భాగవత 5. బ్రహ్మ 6. బ్రహ్మాండ 7. బ్రహ్మవైవర్త 8. విష్ణు 9. వాయు(శివ) 10. వరాహ 11. వామన 12. అగ్ని 13. నారద 14. పద్మ 15. లింగ 16. గరుడ 17. కూర్మ 18. స్కంద పురాణాలు.

పురాణం నిర్వచనాలు

- అధర్వణ వేదం: ప్రాచీన కథ లేదా పూర్వకథ
- శతపథ బ్రాహ్మణం: ప్రాచీన గాథలను వర్ణించే గ్రంథం
- శబ్ద కల్పద్రుమం: పురాభవమితీ పురాణమ్
- బ్రహ్మాండపురాణం: పురాతన వస్తు కల్పకము
- భవిష్య పురాణము: పురానపినవమ్ పురాణమ్మ
- పింగళి లక్ష్మీకాంతం: అలౌకికములు, అద్భుతములైన భవలీలా కథనములతో నిండినది పురాణం.
- జి.వి.సుబ్రహ్మణ్యం: "పంచ లక్షణ విశిష్టములైన పురాణాలు... వేద శాస్త్రేతిహాసాదులతో తమ ప్రత్యేకతను నిలుపుకొనినవి'.
- వేల్చేరు నారాయణరావు: పురాణ మార్గం కథన మార్గం
- అమరసింహుడు : 'పురాణం పంచలక్షణమ్'

వేదాలను అపౌరుషేమాలనీ, పురాణాలను ఆర్షప్రోక్తాలని చెప్పారు. సంస్కృతంలో ఇవిగాక 18 ఉపపురాణాలు కూడా ఉన్నాయి. నారదీయ, సనత్కుయారీయ...మొదలైనవి.

పురాణాలు	ప్రత్యేకతలు
గరుడ, ఆగ్నేయ, నారదీయ	- విజ్ఞాన సర్వస్వాలలాంటివి
పద్మ, స్కాంద, భవిష్య, బ్రహ్మ	- తీర్థ, వ్రత, మహాత్మ్యాలను వర్ణించేవి.
బ్రహ్మాండ, వాము	- చారిత్రకాంశాలు ఎక్కువ
లింగ, వామన, మార్కండేయ	- మత ప్రాధాన్యత గలవి

తెలుగులో సతంత్ర దేశి పురాణం పాల్కురికి సోమన రచించిన 'బసవపురాణం'. దీనిని సోమన గాన యోగ్యమైన ద్విపద ఛందస్సులో రచించాడు. తిక్కన సాక్షాత్ శిష్యుడు మారన(13శ) చంపూ పద్ధతి(పద్య గద్య సంకలనం)లో రాసిన 'మార్కండేయ పురాణం'యే తెలుగులో 'ప్రథమాంధ్ర మహాపురాణం' అని జీవి సుబ్రహ్మణ్యం అభిప్రాయపడ్డారు. మారన ఈ పురాణాన్ని నాగయగన్న మంత్రికి అంకితం ఇచ్చెను. మారన మార్గాన్ని అనుసరించి తెలుగులో పురాణాలు రాసిన వారు మడిగి సింగన (పద్మ పురాణోత్తర ఖండం), పిల్లలమర్రి పినవీరభద్రుడు (నారదీయం), నందిమల్లయ, ఘంటసింగనలు (వరాహపురాణం), వెన్నెలకంటి సూరన(విష్ణుపురాణం).

భక్తి, పురాణ కవితలకు పోతన భాగవతమే గొప్ప నిదర్శనం. పోతనామాత్యుడు రచించిన శ్రీమదాంధ్ర మహాభాగవత పురాణమే తెలుగులో ఏకైక సమగ్ర మహాపురాణం.

తెలుగులో పురాణ గ్రంథాలు		గ్రంథకర్తలు
1. నృసిహపురాణం	-	ఎర్రన (అహోబిల నరసింహ స్వామికి అంకితం)
2. భీమేశ్వరపురాణం	-	శ్రీనాధుడు (బెండపూడి అన్నమకు అంకితం)
3. గరుడ పురాణం	-	పింగళి సూరన
4. మత్స్యపురాణం	-	లింగమగుంట రామకవి
5. వామనపురాణం	-	ఎలకూచి బాలసరస్వతి
6. బ్రహ్మాండ, బ్రహ్మపురాణాలు	-	జనమంచి శేషాద్రిశర్మ
7. శివపురాణం	-	ముదిగొండ నాగవీరేశ్వరశాస్త్రి
8. భాగవతీపురాణం	-	శ్రీపాద కృష్ణమూర్తి
9. సూతపురాణం	-	త్రిపురనేని రామస్వామి చౌదరి (హేమవాద దృష్టితో)
10. ఆంధ్రపురాణం	-	మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి
11. పద్మపురాణం	-	కామినేని మల్లారెడ్డి
12. బాలభాగవతం	-	దోనూరి కోనేరు నాథుడు
13. దేవాంగపురాణం	-	భద్రకవి లింగన
14. మార్కండేయపురాణం	-	ఎల్లకర నృసింహాకవి(వచనంలో)
15. వైశ్యపురాణం	-	భాస్కరాచార్యుడు
16. దేవి భాగవతం	-	అనువాదం చేసిన వారు. తిరుపతి వేంకట కవులు, దాసు శ్రీరాములు, చేతవోలు రామబ్రహ్మం (మంత్ర, శాస్త్ర రహస్యాలకు, దేవి ఉపాసనకు ప్రసిద్ధి)
17. ఆంధ్ర భవిష్యపురాణం	-	శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రి
18. గర్గ భాగవతం	-	చివుకుల అప్పయ్య శాస్త్రి
19. 1. పురాణవాఙ్మయం	-	విమర్శక/పరిశోధక గ్రంథాలకర్త
2. ప్రథమాంధ్ర మహాపురాణం		జి.వి.సుబ్రహ్మణ్యం.

భాష ఏమి చేయగలుగుతుందో, భాషతో ఎటువంటి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చో ప్రతీ విద్యార్థికి తెలియాలి. ఇది ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఇంటి నుండి మొదలుకొని విశ్వవిద్యాలయం దాకా ఓ ప్రచార అంశంగా ఎంచుకోవాలి.మాతృభాష పట్ల ఆసక్తిని పిల్లల్లో పెంచే క్రమంలో (పెంపొందించే క్రమంలో) తల్లిదండ్రుల నుండి మొదలుకొని ప్రభుత్వం వరకు చిత్తశుద్ధి చూపాల్సిన అవసరం ఉంది. ఇది బాధ్యతగా తీసుకోవాల్సిన ఆవశ్యకత నెలకొని ఉన్నది. మాతృభాష కేవలం భావ వినిమయానికే కాదు ఇతర భాషలను నేర్చుకోవడానికి నూతన ఆవిష్కరణలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుంది. అభివృద్ధికి, ఆధునికతకు సాక్షీభూతంగా నిలుస్తున్న ప్రతి ప్రసార, ప్రచార మాధ్యమానికి భాషే ప్రాణమని, ఆ ప్రాణం మాతృభాష ద్వారానే ఆవిర్భవిస్తుందని గుర్తించాలి.

'మాతృభాష'పై మమకారమేది?



చక్రవర్తుల శ్రీనివాస్
8008791827

మాతృమూర్తి ఒడిని మన మొదటి బడి అని అంటుంటాం. అలానే మాతృభాషకు ఒడిగా, ఒరవడిగా మన బడులు నిలవాలి. ఓనమాల నుండి సకల ప్రక్రియల పరిచయం, సాహిత్యం పరిమళం పాఠశాల దశలోనే విద్యార్థికి అవగాహన కల్పించే విధంగా, ఆనాటి నుండి నేటి వరకు పాఠ్య పుస్తకాల రూపకల్పన జరుగుతూనే ఉన్నది. సమాజంలో మారుతున్న వివిధ పరిణామాల దృష్ట్యా మాతృభాషకు దేహమే తప్ప ప్రాణం, ఆత్మ లేవని నిర్ద్వంద్వంగా చర్చించుకోవచ్చునేమో! బడిలో మొక్కుబడిగా పాఠాలు, ప్రశ్న జవాబులు, పరీక్షలు తప్ప 'మాతృభాషా బోధన'కు మరోలక్ష్యం లేకుండానే ముందుకు సాగు సాగుతున్నదనడానికి వెనుకాడనక్కర్లేదేమో!తల్లిదండ్రులు, సమాజం, పాఠశాల, ఉపాధ్యాయుడు, విద్యార్థి, విద్యావిధానం వీటి సమాహారమే, వీటి కలయికే 'బడిలో తెలుగు'కు ప్రాణం పోసినా! తీసినా!తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటి భాషకు(వాతావరణానికి) దూరం చేశారు. పరభాష వ్యామోహం కావచ్చు, యాంత్రిక జీవన విధానం కావచ్చు , చేతులలో చరవాణీ విన్యాసం కావచ్చు, ప్రసారమాధ్యమాల ప్రలోభం కావచ్చు. వీరి మధ్య ఉండాల్సిన భావ వినిమయ తంత్రులను తెంపివేసింది. 'సమాజం మాట్లాడుకోవడం మానేసింది' అని సమాజమే అనుకుంటున్నది.

ఆధునిక జీవన విధానంలో 'సమయం లేదు' అనే ఓ నినాదాన్ని నెత్తికెత్తుకొని అవసరం మేరకే మాట్లాడుకోవడం, ముఖ్యంగా నిరక్ష రాస్యులు కూడా వరభాషా పదాలు అసంబద్ధంగా వాడైనా నాగరికులుగా చలామణి కావాలనుకునే తపన, బడిలో అడుగిడే పిల్లలకు ఏ పదాలు సరిగా పరిచయం కాక 'తడబడుతూ' వస్తున్నారు. మాతృభాష భవిష్యత్తుకు బాట వేస్తుందను భావనే సమాజ బాటలో కనుమరుగైంది. పాఠశాల(బడి)ని 'విద్యాలయం' అంటాం. బడిని చదువుల 'గుడి'గా చెప్పుకుంటాం, ఒప్పుకుంటాం. ఇప్పుడు ఆ చదువుల గుడిలో 'మాతృభాష' కనీసం ఓ సాధారణ భక్తునిగా కూడా క్యూలైన్లో లేదు. ఆ గుడిలో ఏ అర్చన జరగాలన్న మాతృభాషయే వాహకం(మాధ్యమం), ఏ మాలవేయాలన్నా మాతృ భాషయే సూత్రం. అది మరిచిన సోదర ఉపాధ్యాయులు మంత్రాన్ని, పూలని మాత్రమే చూపిస్తూ 'అంత:సూత్రాన్ని' విడిచారు. ఆంగ్ల మాధ్యమానికి 'మాతృభాష' ఎందుకని పెదిమలు విరిచారు. మస్తిష్కంలో ఆలోచనలకు అమ్మభాష పునాది అని మరిచారు. త్రిశంకు స్వర్గంలో విద్యార్థులను నిలిపారు.

మాతృభాషోపాధ్యాయుడు పాఠ్యపుస్తకానికే పరిమితమయ్యాడు. సిలబస్, పరీక్షలు, మార్కులే లక్ష్యంగా బోధన సాగిస్తున్నాడు. ఒకటవ తరగతి నుండి పది సంవత్సరాలు పాఠ్యపుస్తకాన్ని అనుసరిస్తున్నాడు. వచ్చిన వారికే వస్తున్నది, రానివారికి రావట్లేదు. నేర్పడం కనుమరుగైంది. నేర్పడం అవమానమైంది. తనకు రావడానికి విద్యార్థులకు నేర్పడానికి మధ్య గల వ్యత్యాసం గుర్తించి, తనకు తాను చేసే ప్రయత్నం దూరమైంది. 'కర్ణుని చావుకు కారణాలెన్నో' అను సామెత మళ్లీ వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు వినడం మానేశారు. చూడడం, ఆడడం మొదలు పెట్టారు. కారణాల లోతుల్లోకి వెళ్ళను. ఆ రణానికి ఎన్ని కారణాలో మనందరికీ తెలుసు. వినాలి అంటే ఆసక్తి ఉండాలి. ఉత్తమ జీవన విలువలు, ఉన్నత జీవన ప్రమాణాలు, ఉమ్మడి కుటుంబాలు అందించాయి. తద్వారా పిల్లల ప్రవర్తన సహజంగానే క్రమశిక్షణతో ఉండేది. 'వినడం' అనే ఒక సామర్థ్యం వారి నరనరాల్లో నిండి ఉండేది.మారిన కాలంలో పిల్లలు బడికి వెళ్ళేది పరీక్షల కోసం, మార్కుల కోసం, ర్యాంకుల కోసం,భవిష్యత్తులో డబ్బు సంపాదించంకోసం కొంతమంది, ఎందుకు వెళ్తున్నారో ఇంకా తెలియనివారు ఇంకాంతమంది. ముఖ్యంగా ప్రభుత్వ బడులలో పిల్లల 'ఉపస్థితే' ప్రధానమైన సమస్యగా మారి, ఈ స్థితికి కారణమైంది. పిల్లలని బడికి పంపడమే తల్లిదండ్రులకు ఒక టాస్క్ గా మారింది. వచ్చిన వారిని రోజంతా తరగతి గదిలో ఉండేలా చూడడమే ఉపాధ్యాయులకు ఒక పరీక్షగా మిగిలింది.ఒకప్పుడు ప్రపంచ యుద్ధాల ప్రభావం మాదిరిగా, 2020-2022 తర్వాత "కరోనాకు ముందు కరోనాకు తర్వాత విద్యార్థుల చదువు" అనేది అంశంగా మారింది.



విద్యార్థులు ప్రధానంగా, వినడానికి సముఖంగా లేకపోవడం, మౌఖిక భావ వినిమయ ప్రయత్నం చేయకపోవడం, ఉచ్చారణ పరమైన శ్రద్ధ వహించకపోవడం, పాఠ్యపుస్తకాన్ని కానీ, ఇతర పుస్తకాలను కానీ చదువకపోవడం, ఆలోచించి సొంతంగా రాయడానికి ప్రయత్నించక పోవడం, భాష నేర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకోకపోవడం లేదా గుర్తించక పోవడం, అను లోపాలను కలిగివున్నారు. భాష ఏమి చేయగలుగుతుందో, భాషతో ఎటువంటి భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చో ప్రతీ విద్యార్థికి తెలియాలి. ఇది ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకొని ఇంటి నుండి మొదలుకొని విశ్వవిద్యాలయం దాకా ఓ ప్రచార అంశంగా ఎంచుకోవాలి.మాతృభాష పట్ల ఆసక్తిని పిల్లల్లో పెంచే క్రమంలో (పెంపొందించే క్రమంలో)తల్లిదండ్రుల నుండి మొదలుకొని ప్రభుత్వం వరకు చిత్తశుద్ధి చూపాల్సిన అవసరం ఉంది. ఇది బాధ్యతగా తీసుకోవాల్సిన ఆవశ్యకత నెలకొని ఉన్నది. మాతృభాష కేవలం భావ వినిమయానికే కాదు ఇతర భాషలను నేర్చుకోవడానికి నూతన ఆవిష్కరణలు చేయడానికి ఎంతో ఉపయోగపడుతుంది. అభివృద్ధికి, ఆధునికతకు సాక్షీభూతంగా నిలుస్తున్న ప్రతి ప్రసార, ప్రచార మాధ్యమానికి భాషే ప్రాణమని, ఆ ప్రాణం మాతృభాష ద్వారానే ఆవిర్భవిస్తుందని గుర్తించాలి. పుట్టిన నుండి గిట్టేదాకా ప్రతిక్షణం మానసికోల్లాసానికి, విచక్షణకు, వికాసానికి,విద్యుత్తుకు భాష అనుసంధానకర్తగా నిలుస్తుందని తెలుసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ విశ్వంలో మనిషిని మనిషిగా చూపే ఏకైకశక్తి భాషేనని పిల్లలు గుర్తించేలా చూడాల్సిన, చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది.

విద్యావిధానాలు పాఠ్యపుస్తకాలు, బోధనా విధానాలకే పరిమితం కాకుండా మాతృభాషాధ్యయనం జీవికకు ఎలా దోహదపడుతుందో మార్గదర్శనం చేసేలా ఉండాలి. మాతృభాష మనుగడ బలోపేతం కావాలంటే 'బడులే' కేంద్రాలు. ఆ బడులలో తెలుగు పరిపుష్టం కావాలంటే ప్రభుత్వ పరంగా కీలక నిర్ణయాలు తీసుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలి. శాస్త్ర సాంకేతిక రంగాలలో దూసుకుపోతున్న దేశాలన్నీ 'మాతృభాషనే' నమ్ముకొని ముందుకు సాగుతున్నాయి అన్న యదార్థాన్ని గుర్తించాలి. 'తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు తీర్చిదిద్దబడటం ఎంత సత్యమో, 'బడులలో తెలుగు బాగుపడితే మన రాష్ట్రం విద్యాపరంగా అంతే ముందుకు సాగుతుందన్నది అంతే నిజం'. కాబట్టి బడులలో భాషోపాధ్యాయుల నియామకం, నియామక నిష్పత్తి, వారికి కేటాయించే పీరియడ్ల సంఖ్య ఒక కీలక అంశంగా నిలుస్తుంది. భాషాభివృద్ధికి వివిధ రూపాల్లో విద్యార్థులకు ప్రోత్సాహకాలు, పారితోషికాలు ఇవ్వాలి.

భాషావశ్యకతను తెలిపే కార్యక్రమాలతో రూపొందించిన విద్యా క్యాలెండర్‌ను ప్రకటించాలి. ఉన్నత చదువులలో, ఉద్యోగాలలో మాతృభాషకు ప్రాధాన్యత కల్పించే మార్గాలను రూపొందించి, ప్రాధాన్యతనివ్వాలి. మాతృభాషఅధ్యయనం ద్వారా కలిగే ప్రయోజనాలను శాస్త్రీయంగా విద్యార్థులకు తెలియజేసే ప్రణాళికలు రూపొందించాలి, వారికి చేరవేయాలి. ప్రభుత్వపరంగా అధికారికంగా ఇవన్నీ జరిగినప్పుడే బడులలో భాష సజీవంగా ఉండి వెలుగులను విరజిమ్ముతుంది. ఎటువంటి కట్టుబాటులు లేకుండా పరీక్షలు, మార్కులు, ర్యాంకులకే పరి మితమై, కేవలం ఒక బోధనాంశంగా మాత్రమే పరిగణించబడినంత కాలం మాతృభాష మనుగడ ముసుగుతో మసక బారే ఉంటుంది. అమ్మ భాషకు గుడి కేవలం బడి మాత్రమే. బడి అంటేనే (భావిభారత) భావి తెలుగు తల్లి బిడ్డలు.వారి భవిష్యత్తును తీర్చిదిద్దే భాషామతల్లి పరిమళాన్ని దశదిశలా వ్యాపింపచేద్దాం. మన బాధ్యతను మనం నిర్వర్తించుదాం! ■

విద్యార్థులంటే ర్యాంకులేనా?



విద్యాసంస్థలు దేశీయ, విదేశీయ అనుకరణలతో పలు అనేక విద్యావ్యవస్థలలో మార్పులు పిల్లలపై ఒత్తిళ్ల ప్రభావం చూపుతున్నది. వారిలో మానసికంగా ఒక ప్రత్యేకమైనటువంటి అదనపు బరువును వారి తలపై పెట్టడంతో సంతోషకరమైన, ఉల్లాసభరితమైన బాల్యాన్ని ఒక చరసాలలో బంధీ చేసినట్టుగా కొనసాగుతున్నది. మండెడు పుస్తకాలతో బడి సంచి మోయలేని బరువుతో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న నేటి విద్యార్థుల కష్టాలు చెప్పలేనివి.నాటి విద్యా వ్యవస్థలో విద్యతోపాటు ఆటాపాటలు ఉల్లాసంగా ఆడుకునే తరుణం నేటికాలంలో కరువైపోయింది. ర్యాంకుల వేటలో పిల్లలకు నియమిత టార్గెట్‌ను నియమించడం అది ఉపాధ్యాయుల కైతేనేమి తల్లి దండ్రులకైతేనేమి సాధారణమైపోయింది. ఈ పరిణామక్రమంలో విద్యార్థుల చదవంటే ర్యాంకులకేనా? చదువుంటే ఉన్నత ఉద్యోగాలేనా? అనే ప్రశ్న పిల్లలలో వెంటాడుతుంది! తల్లిదండ్రులు పిల్లలను మందలిస్తున్న విషయంలో 'ఫలానా అబ్బాయి ఎంత బాగా చదువుతున్నాడు? ఫలానా మన ఇంటి పక్కన అమ్మాయికి అంత పెద్ద ర్యాంకు వచ్చింది?' అని తమ పిల్లలను ఒక సందిగ్ధ వాతావరణంలోకి తీసుకుపోతున్నారు. ఒకరకంగా వారి ఉన్నతని కోరుకుంటూ తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు చేస్తున్నటువంటి కార్యక్రమం గొప్పదే. కానీ పిల్లల విద్య ప్రమాణస్థితులను గమనించడం లేదు. వారు ఏ రంగంలో నిష్ణాతులో గుర్తించడం లేదు. ఒకవైపు తల్లిదండ్రులు కావచ్చు, మరోవైపు ఉపాధ్యాయులు కావచ్చు ఎవరైనా గాని తమ పిల్లలకు సరైన మార్గదర్శకత్వం లభించక యాంత్రిక విద్య ప్రయాణంలోకి తెలిసి, కొనసాగుతున్న పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయి.



డా.చిటికెన కిరణ్ కుమార్
9490841284

ఇటీవల జూమ్ ప్లాట్‌పామ్స్‌లో పిల్లలకు సంబంధించి అభద్రత నెలకొన్న విషయం తెలిసిందే. ఈ జూమ్ ద్వారా పిల్లలకు విద్యాబోధన చేయడం అతిపెద్ద మొత్తంలో కరోనా సంభవించిన సందర్భంలో ఏర్పడింది. దీంతో మరో ప్రత్యామ్నాయం లేకుండా ఆన్‌లైన్ క్లాసులు దిక్కవడంతో నేటికీ కొన్ని ఆ విధానాన్నే కొన్ని విద్యాసంస్థలు అక్కడక్కడ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆన్‌లైన్ క్లాసులు వల్ల ఇతర కొన్ని దేశాలలో ఇంతకుముందే ఉపయోగించినప్పటికీ మన దేశంలో అంతగా ప్రాధాన్యత లేదు. దీంతో ఆన్‌లైన్ క్లాసులకు అలవాటు పడకపోవడం, సాంకేతిక పరమైన సాధనాలు అందరికీ అందుబాటులో లేకపోవడం, అవగాహన కూడా అంతంత మాత్రమే ఉండటం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్న మాట వాస్తవం. నేరుగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్న సందర్భంలోనే ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్య సహజం ఎన్నో అవంతరాలు ఉంటాయి. అలాంటి ఆన్‌లైన్‌లో క్లాసుల వరకు ఎంతోకొంత విన్నప్పటికీ సందేహాల నివృత్తి విషయంలో ఇదో సమస్యగా పరిణమించింది. ఇది విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను గందరగోళంలో పడేసింది. దీంతో ప్రతిభ విషయంలో వెనుకంజ వేశారని మాత్రం చెప్పొచ్చు. అదే సమయంలో కరోనా తప్పని పరిస్థితుల్లో ఈ విధానం కొనసాగిందన్న విషయం కూడా మన గమనంలో ఉండాలి.

కానీ ప్రస్తుతం కూడా కొన్ని విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు తప్పనిసరి చేస్తున్నాయి. ముఖ్యంగా చెప్పాలంటే ఆన్‌లైన్ క్లాస్‌లంటూ పిల్లల చేతిలో సెల్‌ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్ వారి చేతికిచ్చి తల్లిదండ్రులు పర్యవేక్షించడం లేదు. దీంతో ఇంటర్‌నెట్‌ను దుర్వినియోగం చేసుకుని పిల్లలు రకరకాల యాప్‌లు డౌన్లోడ్ చేసుకుంటూ, వివిధ రకాల సైట్లను ఓపెన్ చేస్తూ దారి తప్పుతున్నారు. వారిని ఓ కంట కనిపెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్న విషయం మరవకూడదు. ఆన్‌లైన్ క్లాసులు పిల్లలకు ఏ విధంగా ఉపయోగపడతాయనేది ఫలితాలు వచ్చేవరకు తెలియదు. కానీ ఇలా ఒకవైపు మండెడు పుస్తకాలతో పిల్లలకు టార్గెట్లు పెట్టి ప్రత్యేకమైనటువంటి బోధనలు పాఠశాల యాజమాన్యాలు చేయడం సరికాదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

> ప్రస్తుతం కూడా కొన్ని విద్యాసంస్థలు ఆన్‌లైన్ క్లాసులు తప్పనిసరి చేస్తున్నాయి. ముఖ్యంగా చెప్పాలంటే ఆన్‌లైన్ క్లాస్‌లంటూ పిల్లల చేతిలో సెల్‌ఫోన్, ట్యాబ్, ల్యాప్‌టాప్ వారి చేతికిచ్చి తల్లిదండ్రులు పర్యవేక్షించడం లేదు. దీంతో ఇంటర్‌నెట్‌ను దుర్వినియోగం చేసుకుని పిల్లలు రకరకాల యాప్‌లు డౌన్లోడ్ చేసుకుంటూ, వివిధ రకాల సైట్లను ఓపెన్ చేస్తూ దారి తప్పుతున్నారు. వారిని ఓ కంట కనిపెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్న విషయం మరవకూడదు. ఆన్‌లైన్ క్లాసులు పిల్లలకు ఏ విధంగా ఉపయోగపడతాయనేది ఫలితాలు వచ్చేవరకు తెలియదు.

విద్యాసంస్థల్లోనే కాకుండా ఇంటికెళ్లాక కూడా సెల్‌ఫోన్, యూట్యూబులలో ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థులను ఒత్తిడికి గురిచేయడం వల్ల పిల్లలు మానసికంగా బలహీనపడటమే కాదు, చదువుల్లోనూ రాణించలేరనేది నిపుణుల అభిప్రాయం. ముందు మన పిల్లల్లో ఉన్న సృజనాత్మకత ఏ రంగంలో ఉన్నదో వెలికితీయాలి. ఆ చొరవను ముందు తల్లిదండ్రులు తీసుకోవాలి.విద్యాసంస్థల్లో కూడా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలి. అప్పుడే వారు ఏ రంగంలో స్థిరపడే అవకాశముందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇది వారి ఉన్నతికే కాదు, సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుంది. ■